# సంగీత సిద్ధాంత సోపానములు

# Sangeeta Siddhanta Sopanamulu

మొదటి భాగము

Dr. Kovela Santa, M.A., M.A., Ph.D.

# Sangeeta Siddhanta Sopanamala

# సంగీత సిద్ధాంత సోపానములు

## మొదటి భాగము

**Dr. KOVELA SANTA**

**M.A., M.A., Ph.D.**

# సంగీత సిద్ధాంత సోపానములు

# Sangeeta Siddhanta Sopanamulu

By
Dr. KOVELA SANTA
M.A., M.A., Ph.D.

First Edition - 2000

Copies - 1000

Price Rs. 72/-

43741

All Rights Reserved

*For Copies*
Dr. KOVELA SANTA
8-2-269/19/S/C,
Banjara Hills, Road No. 2,
Hyderabad - 500 034. (A.P.)

*Printed at*
SAI RAM PROCESS
Phone : 3307622, 3398809.

# ప్రార్థన

1. శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే ॥

2. అగజానన పద్మార్కం గజేశం అహర్నిశం
అనేక దంతం భక్తానాం ఏకదన్తము పాస్మహే ॥

3. సరస్వతీ నమస్తుభ్యం  వరదే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్ భవతుమే సదా ॥

4. జ్ఞానానందమ యందేవం నిర్మల స్ఫటికా కృతిమ్
ఆధారం సర్వవిజ్ఞానం హయగ్రీవ ముపాస్మహే ॥

5. పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ రధాయచ
భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనవేనమః ॥

6. శ్రియః కాంతాయ కళ్యాణ నిధయే నిధయే ర్థినామ్
శ్రీ వేంకట నివాసాయ శ్రీ నివాసాయ మంగళం !!

# తొలిపలుకు

పారమార్థికంగానూ, ఐహికంగాను,.మనిషి ఉన్నతస్థితిని పొందే కళలలో అత్యుత్తమమైన కళ ఈ "సంగీతము" అని పెద్దలు చెప్పుచున్నారు.

"నారద సంహిత"లో పరమాత్మ చెప్పినట్లు వ్రాయబడిన శ్లోకం "నాహంవసామి వైకుంఠే, నయోగి హృదయే, నరవౌమద్భక్తాయత్రగాయంతే, తత్ర తిష్ఠామి నారదః".

"సంగీత కల్ప ద్రుమ" గ్రంధము నందు "జపకోటి గుణం ధ్యానం, ధ్యానం కోటి గుణోలయః లయకోటి గుణం గానం గానాత్పరతరం నహి"

ఇటువంటి గొప్ప మహత్తర గంధర్వ విద్యయైనటువంటి "సంగీతము"ను ఆరాధిస్తూ, ఆస్వాదించే అదృష్టమును నాకు కలుగజేసిన మా అమ్మగారు కీర్తి శేషురాలైన కోవెల అలివేలు మంగతాయారుగారికి, కృతజ్ఞతాంజలి సమర్పిస్తూ, ఈ పుస్తకమును గూర్చి క్లుప్తముగా వివరించుచున్నాను.

ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో 33 సంవత్సరములు మ్యూజికాలజిస్ట్ (Musicologist )గా నా బోధనానుభవముతో ఈ పుస్తకము వ్రాసితిని. ఇందు 4 ప్రకరణలు కలవు. వీటి యందు - పరిభాషాపదములు, సంగీతరచనలు, స్వరస్థానములు, రాగ త్రయోదశ లక్షణములు, 72 మేళ కర్తల పథకము, 35 తాళముల పథకము, పంచదశ గమకములు, మనోధర్మ సంగీతము, జీవిత చరిత్రలు, వాద్యముల వివరణ మొదలగునవి కలవు.


సంగీత విద్యార్థులకు, సంగీతాభిమానులకు ఈ నా ప్రయత్నము ఉపయోగపడునని నా అభిప్రాయము.

వ్రాత ప్రతులను తయారు చేయుటలోనూ, తదితర అనేక విషయములలోనూ అనేక విధముల సహకరించిన చి॥ వైజయంతికి, చి॥ చక్రవర్తికి అభినందన పూర్వక శుభాశీస్సులు.

ఈ గ్రంధముద్రణలో ఎంతో శ్రద్ధ చూపిన సాయిరాం ప్రోసెస్ యజమాని, శ్రీ సత్యనారాయణ గారికి నా అభినందనలు.

ఇందు ఏదైనా అచ్చులోపమున్ననూ, సంగీతజ్ఞులు తమ అమూల్యమయిన సలహా ఇచ్చిననూ, నా మలి ముద్రణలో సరిదిద్దు కొనగలనని తెలియ జేయుచున్నాను.

**కోవెల శాంత**




**Dr. KOVELA SANTA**

M.A., M.A., Ph.D.,

# BIO - DATA

| | | |
|---|---|---|
| NAME | : | **Dr. Kovela Santa** |
| PLACE OF BIRTH | : | Peddamukhtevi, Krishna Dist. Andhra Pradesh. |
| RESIDENTIAL ADDRESS | : | 8-2-269/19/S/C, Road No. 2, Banjara Hills, Hyderabad - 34. |
| EDUCATIONAL QUALIFICATIONS | : | M.A., M.A., Ph.D.,<br>Carnatic Music - Osmania University, Hyderabad, A.P.<br>M.A. Telugu Literature - Osmania University, Hyderabad, A.P.<br>M.A. Public Administration - Utkal University, Bubhaneswar, Orissa. |
| Ph.d., TOPIC | : | "Operas of Tyagaraja" |
| MUSIC QUALIFICATIONS | : | 1) ***Sangeeta Bhushan*** (Honors Division)<br>2) ***Sangeeta Visharada*** (First class) |
| OCCUPATION | : | Carnatic Musician - Retd. Musicologist in Carnatic Music in the Government College of Music and Dance, Hyderabad, for 33 years. |
| ADJUNCT DUTIES | : | a) Committee Member of the Intermediate Board / Syllabus Committee Member of the Education Dept.,<br>b) Professor of Carnatic Music, Osmania University (From 1981 to 87)<br>c) Examiner (Practicals)/Paper Setter (Theory)<br>- Andhra University (Vishakapatnam)<br>- Venkateshwara University (Tirupathi)<br>- Osmania University (Hyderabad)<br>- Gandharva Mahavidyalaya (Mumbai)<br>- Telugu Univeristy<br>- Nagarjuna University<br>- Intermediate Board<br>- Board of Examinations<br>- Government Examinations. |
| PUBLIC PERFORMANCES | : | Gave numerous performances all over the world in prestigious Sabhas and Associations.<br>Participated in Serial festivals organized by the Government of Andhra Pradesh and the Sangeetha Academy. |
| ACHIEVEMENTS | : | Live programmes (Krutees of Tyagaraja, Deekshitar & Syama Sastry) have been recorded twice by the Telugu Vijnanapeetham of Andhra Pradesh Sangeetha Academy for the preservation to the future generation. |

# సంగీత సిద్ధాంత సోపానములు
# Sangeeta Siddhanta Sopanamulu

**This Book is published with the financial Assistance of**

**Tirumala Tirupati Devasthanam's**

**under their Scheme Aid to Publish Religious Books**

నా గ్రంధము

సంగీత సిద్ధాంత సోపానములు

తెలుగు విశ్వ విద్యాలయము వారి ఆర్థిక సహాయముతో ముద్రింపబడినది.

# కర్ణాటక సంగీతం సిద్ధాంతం

## మొదటి ప్రకరణము


| | | |
|---|---|---|
| అ) | పారిభాషిక పదములు : | పేజీలు |
| | 1) సంగీతము 2) శృతి 3) స్వరము 4) సప్తస్వరములు 5) స్వరాంతర్గత స్థానములు 6) ఆరోహణ 7) అవరోహణ 8) స్థాయి 9) ఆవర్తము 10) ధాతువు 11) మాతువు 12) ప్రథమ, ద్వితీయ, తృతీయ కాలములు 13) తాళము, తాళాంగములు 14) అక్షర కాలము 15) సప్త తాళములు 16) పంచజాతులు 17) తౌర్యత్రికము 18) నాదము - పేజి 50 | 1-6 |
| ఆ) | గీతము మరియు స్వర పల్లవి యొక్క లక్షణములు | 7-11 |
| ఇ) | పైడాల గురుమూర్తి శాస్త్రి, పురందరదాసుల జీవిత చరిత్రలు | 11-12 |
| ఈ) | 35 తాళముల పథకము | 6 |


## రెండవ ప్రకరణము


| | | |
|---|---|---|
| అ) | పారిభాషిక పదముల వివరణ | 15 |
| ఆ) | 16 శుద్ధ వికృత స్వరాంతర్గత స్థానములు | 16 |
| ఇ) | రాగత్రయోదశ లక్షణములు వివరణ | 17 |
| | రాగలక్షణములు :- 1) మాయామాళవగౌళ 2) మలహరి 3) మోహన 4) కళ్యాణి 5) శంకరాభరణం 6) నాటకురంజి 7) దర్బారు 8) కాంభోజి 9) హంసధ్వని 10) వసంత 11) శ్రీ 12) సావేరి 13) శ్రీరంజని 14) హిందోళ | 18-36 |
| ఈ) | వర్ణ లక్షణములు : | 37-39 |
| ఉ) | జీవిత చరిత్రలు : పీఋ కుప్పయ్యర్ 2) తిరువత్తియూర్ త్యాగయ్యర్ 3) పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ | 40-49 |

## మూడవ ప్రకరణము


| | | పేజీలు |
|---|---|---|
| అ) | రాగ విభజన, జనక, జన్యరాగములు, ఔడవ, షాడవ సంపూర్ణ రాగములు, ఉపాంగ, భాషాంగరాగములు, 72 మేళ కర్తల పథకము; వివాది మేళములు. | 50-65 |
| ఆ) | దేశాది, మధ్యాది, చాపుతాళములు, తాళదశ ప్రాణములు, | 66-68 |
| ఇ) | రాగ లక్షణములు : శుద్ధ సావేరి 2)బిలహరి 3) కేదారం 4) పంతువరాళి 5)జగన్మోహిని 6) బేగడ 7) నాట 8) తోడి 9) శహన 10) మధ్యమావతి 11) నాదనామ క్రియ | 82 |
| ఈ) | కృతి, కీర్తనల యొక్క లక్షణములు :- | 96-100 |
| ఉ) | జీవిత చరిత్రలు : 1) త్యాగరాజు 2) ముత్తుస్వామి దీక్షితార్ 3) శ్యామ శాస్త్రి 4) భద్రాచలరామదాసు 5) అన్నమాచార్యులు | 103-131 |
| ఊ) | తంబుర, వీణ, వయొలిన్, మృదంగ వాద్యముల సమగ్ర వివరణ. | 132-141 |


## నాల్గవ ప్రకరణము


| | | |
|---|---|---|
| అ) | పారిభాషిక పదములు వివరణ :- 1) వాది 2)సంవాది 3) వివాది 4) అనువాది 5) ముక్తాయి - సంపకము | 143-144 |
| ఆ) | పంచదశ గమకములు | 145-147 |
| ఇ) | మనోధర్మ సంగీతము | 148-156 |
| ఈ) | రాగలక్షణములు 1) భైరవి 2) బహుదారి 3) ఖరహర ప్రియ 4) పూర్వ కళ్యాణి 5) ధన్యాసి 6) ఆరభి 7) పరజు 8) ఖమాస్ 9) కురంజి 10) హంస్వని 11) సామ | 157-169 |
| రచనా లక్షణములు: | 1) అష్టపది, 2) తిల్లాన 3) తరంగం 4) జావళి 5) పదము 6) దరువు | 170-176 |

| | | | పేజీలు |
|---|---|---|---|
| జీవిత చరిత్రలు | : | క్షేత్రయ్య, పచ్చిమిరియం ఆది అప్పయ్య నారాయణ తీర్థులు, జయదేవుడు, సదాశివ బ్రహ్మేంద్ర స్వామి. | 177-188 |
| వాద్య వివరణ | : | వేణువు, గోటు, వాద్యములు సమగ్ర వివరణ | 189-190 |
| వాద్య పటములు | : | | 192-193 |

**గమనిక :-**

తంబుర, వీణ, వైలిన్, మృదంగము, వేణు, గోటు - ఈ వాద్యముల పటములు (బొమ్మలు) చివరి పేజీలలో వేయబడినవి. ఏ వాద్యమునకు సంబంధించిన పటము, ఆ వాద్యము గూర్చి వివరించి వ్రాసిన చోట వేయాలి. కానీ ఆ ప్రకారము వేయలేదు. కనీసము, చివరి పేజీలలో వేసిననూ విద్యార్థులు గమనించుదురనే ఉద్దేశ్యముతో ఆ విధముగా వేయుట జరిగినది.

**త్యాగరాజు - సంగీతరూపకములు**

నేను వ్రాసిన నా సిద్ధాంత వ్యాస పుస్తకము "త్యాగరాజు - సంగీతరూపకములు". దీని యందు సంగీతరూపకముల వివరణతోపాటు అనేక సంగీతపరమైన విషయములు వ్రాయటమైనది. ఆ పుస్తకము సంగీత విద్యార్థులకు, సంగీత ప్రియులకు ఎంతో ఉపయోగకరమైనది.

**కోవెల శాంత**

**సూచన :-**

కొన్ని సంగీత పారిభాషిక పదముల సంస్కృత రూపాల వర్ణ క్రమం (Spelling) లో, అశ్రద్ధ జరుగుతూ ఉంటుంది. అవి ఏమిటంటే, సప్తస్వరములలో ప్రధమ స్వరం - షడ్జము.

సరియైన (Correct) రూపము

1) స = షడ్జము
షడ్జ [మ] ము అని అనకూడదు.

2) సంగీతానికి పునాది శబ్దములలో శ్రుతి ఒకటి శ్రుతి "శ్రు" అనియే వ్రాయవలెను.
"శృ" అని వ్రాయకూడదు.

శ్రుతి నుంచే శ్రవణం ఏర్పడుతుంది. ఈ విషయములు సంగీత విద్యార్థులు గమనింపవలసినదిగా కోరుచున్నాను.

**కోవెల శాంత**

# మొదటి ప్రకరణ

**పారిభాషిక పదములు :-**

1. సంగీతము :- "రాగస్వరశ్చ తాళశ్చ త్రిభి సంగీత ముచ్యతే" అను ప్రమాణముచే రాగ, స్వర, తాళముల చేరికయే సంగీతమని కొందరు పెద్దలు చెప్పిరి.

"గీతం వాద్యం తథా నృత్యం త్రయ సంగీతముచ్యతే" (సంగీతరత్నాకరము) అను ప్రమాణముచే గీత, వాద్య, నృత్యముల చేరికయే సంగీత మని సంగీత రత్నాకరము నందు పేర్కొనబడినది.

"సామవేదాదిదం గీతం సంజగ్రాహి పితామః"

సామ వేదము నుండి "సంగీతము పుట్టినది (సంగీత రత్నాకరం)

"సమ్యక్ గీతం సంగీతం"

**శ్రుతి :-**

"శ్రూయన్త ఇతి శ్రుతయః" అను ప్రమాణమున శ్రవణేంద్రియ ములకు (చెవులకు) వినుపించునట్టి ధ్వని విశేషము శృతి. శృతికి నాదము (పథానము. ఈ శృతులు 22. వీటినే ద్వావింశతిశృతులు అందురు.

స్వరము :- *శ్లో॥ స్వతోరంజయతి శ్రోత్రు చిత్తం*
*సుస్వర వుచ్యతే (సం॥రత్నాకరము)*

వినువారి చిత్తమును స్వయముగా రంజింప చేయును.

స్వర శబ్దార్థము :- స్వ = స్వయముగా, రం= రంజింప జేయునది స్వరము.

సంగీతమంతటికిని స్వరమే ఆధారము. స్వరములేనిచో సంగీతము నాదాత్మగా ఉండెడిది.

సప్త స్వరములు :- స,రి,గ,మ,ప,ద,ని

సప్తస్వరముల పేర్లు :- స = షడ్జము

రి= రిషభము

గ = గాంధారము

మ = మధ్యము

ప = పంచమం

ధ = ధైవతము

ని = నిషాదము

స్వరాంతర్గత స్థానము : షడ్జ, పంచమముల తప్ప మిగిలిన ఐదు స్వరములు అనగా రి,గ,ప,ద,ని వికృతి బేధములనొంది స్వరాంతర్గత స్థానములు ఏర్పడినవి. అవియే, సపతో కూడి ద్వాదశ స్వర స్థానములు మరియు షోడష స్వరములు.

**ద్వాదశ స్వర స్థానములు : (12)**

1. షడ్జము
2. శుద్ధరిషభము
3. చతుశ్రుతిరిషభము
4. సాధారణ గాంధారము
5 అంతర గాంధారము
6 శుద్ధ మధ్యమము
7 ప్రతిమ ధ్యమము
8 పంచమము
9 శుద్ధ ధైవతము
10 చతుశ్రుతి ధైవతము
11 కైశికి నిషాదము
12. కాకలి నిషాదము

షడ్జము:- సప్తస్వరములలో ప్రధానమయినది. మిగిలిన ఆరు స్వరములకు ఆధారమయినది. షడ్జములేనిచో ఏ ఇతర స్వరములకును, స్థానము ఏర్పడజాలదు. షడ్జము లేని రాగముండదు దీనికి కంపితగమకము ఉండదు. షడ్జము ప్రకృతి స్వరము. అచలస్వరము.

**ఆరోహణ**:- షడ్జము ననుసరించి తక్కిన స్వరములు వరుసగా హెచ్చు ధ్వనితో పోవుటను ఆరోహణమందురు.

ఉ :- స,రి,గ,మ,ప,ద,ని,సే ॥

**అవరోహణము** :- షడ్జము ననుసరించి తక్కిన స్వరములు క్రమముగా తగ్గు ధ్వనితో పోవుటను అవరోహణ మని చెప్పబడును.

ఉదా :- స̇, ని, ద, ప, మ, గ, రి, స ॥

**స్థాయి** :- షడ్జము నుండి నిషాదము వరకు గల భాగము స్థాయి. దీనినే 'అక్టేవు' అని అందురు. ఇవి ముఖ్యముగా 3 విధములు. అవి 1) మంద్రస్థాయి 2) మధ్యస్థాయి 3) తారస్థాయి. ఈ మూడు స్థాయిలే కర్ణాటక సంగీతము నందు వాడుకలో నున్నవి. చాలా వరకు రచనలన్నియు ఈ త్రిస్థాయిల యందే రచింపబడినవి. అనుమంద్రస్థాయి మరియు అతి తార స్థాయి తో కూడి మొత్తము 5 స్థాయిలు అగును (3+2)

1. అనుమంద్రస్థాయి :- స̤, రి̤, గ̤, మ̤, ప̤, ద̤, ని̤
2. మంద్రస్థాయి :- స̣, రి̣, గ̣, మ̣, ప̣, ద̣, ని̣
3. మధ్యస్థాయి :- స, రి, గ, మ, ప, ద, ని
4. తారస్థాయి :- స̇, రి̇, గ̇, మ̇, ప̇, ద̇, ని̇
5. అతి తారస్థాయి :- స̈, రి̈, గ̈, మ̈, ప̈, ద̈, ని̈

**ఆవర్తము** :- ఒక తాళమునందు గల క్రియలన్నింటిని పూర్తిగా ఒకసారి వేయుటకు ఆవర్తము అందురు.

**ధాతువు** :- సంగీతము నందలి స్వరవిభాగమును ధాతువు అందురు
ఉ :- స, రి, గ, మ

**మాతువు** :- సంగీతమునందలి సాహిత్య విభాగము నకు ధాతువు అందురు. వరవీణా.

**త్రికాలము** :- ప్రథమకాలము, ద్వితీయ కాలము, తృతీయ కాలము.

ప్రథమ కాలము :- క్రియకు ఒక హ్రస్వాక్షరము (ఒక స్వరము) నడచినచో అది ప్రథమ కాలము. ఇది గీతముల వరకే వర్తించును.

ద్వితీయ కాలము :- ప్రథమ కాలమునకు రెట్టింపు ఒక క్రియకు నడచుట. ద్వితీయ కాలము అనగా, 1 క్రియకు 2 హ్రస్వాక్షరములు ద్వితీయ కాలము ఇది గీతము వరకే వర్తించును.

తృతీయ కాలము :- ఒక క్రియకు, ద్వితీయకాలము నకు రెట్టింపు కాలము నడచుట తృతీయ కాలము. అనగా ఒక క్రియకు 4 హ్రస్వాక్షరములు నడచుట తృతీయ కాలము అందురు.

**తాళము, తాళాంగములు**

తాళము :- సంగీత రచనల యొక్క కాల ప్రమాణమును (వేగమును) తెలుపునది కాలము.

"తాళ" అను పదము నందు - తా అంటే తాడవం, ల - అంటే లాస్యము. త= తకారం శంకర బీజాక్షరము. లకారము శక్తి బీజాక్షరము. శివ శక్తి సంయోగము తాళము. తాండవం = శివుడు, లాస్యం = శక్తి - కనుక ఈ తాళమునకు ఆదికర్తలు పార్వతీ పరమేశ్వరులు.

తాళ అక్షరకాల సంఖ్యను తెలియ జేయు సంజ్ఞావిశేషమే "తాళాంగము"

తాళాంగములు :- శూళాది సప్త తాళములలో వచ్చు అంగములు మూడే. అవి 1) అనుధృతము 2) ధ్రుతము 3) లఘువు.

1) అనుధృతము :- దీని గుర్తు "U" (అర్ధచంద్రాకృతి లేక అరనున్న). సప్తతాళములలో ఇది ఝంప తాళమునందు మాత్రమే వచ్చును. ఒక ఘాత అనగా ఎడమ అరచేతి మీద కుడి చేతితోకొట్టుట. అక్షర కాల సంఖ్య = 1

2. ధృతము :- దీనిగుర్తు "o" (చంద్రాకృతి లేక నిండు సున్న) అక్షర కాలసంఖ్య = 2. ఇది సప్త తాళము లలో ఏక తాళమునందు మినహా అన్ని తాళముల యందు వచ్చును.

3. లఘువు :- పూర్వకాలములో ఇది 4 అక్షరకాల సంఖ్యతోయుండెను. దీని గుర్తు - 1 (ఒకటి) నష్త, తాళములన్నింటిలోను లఘువు కలదు. ఇది జాతిని బట్టి పంచలఘువులగా ఏర్పడెను. లఘువు అనగా ఘాత (దెబ్బ) వేసి వ్రేళ్ళను లెక్కించుట.

అక్షరకాలము :- సంగీతమునందు కాలప్రమాణను అక్షర కాలము అందురు ఉదా :- ఆది తాళము.

**సప్త తాళములు :- ఇవి ఏడు రకములు అవి.**

"ధ్రువో మత్య రూపకశ్చ ఝంపా త్రిపుట యేవచ
అట తాళైక తాళశ్చ సప్తతాళ ప్రకీర్తితః"

అనగా

1. ధ్రువతాళము
2. మఠ్యతాళము
3. రూపకతాళము
4. ఝంపతాళము
5. త్రిపుట తాళము
6. అట తాళము
7. ఏకతాళము

వీటినే తాళ సప్తకమని గూడా అందరు. ఐదు జాతుల యొక్క సంబంధముతో సప్త తాళములు 35 తాళములు అగు చున్నవి 7×5 = 35.

జాతి ఎల్లప్పుడు లఘువునకే ఉండును. ఈ జాతులు ఐదు విధములు :-

1. చతురశ్రజాతి = లఘువునకు 4 క్రియలు

2. త్రిశ్రజాతి = లఘువునకు 3 క్రియలు

3. మిశ్ర జాతి = లఘువునకు 7 క్రియలు

4. ఖండ జాతి = లఘువునకు 5 క్రియలు

5 సంకీర్ణ జాతి = లఘువునకు 9 లేక 11 క్రియలు

శ్రీ శార్ఙదేవుడు తన "సంగీత రత్నాకరము" లో 120 తాళములను పేర్కొని యింకను అనేక తాళములున్నట్లు పేర్కొనెను. ప్రాచీనులు అనేక తాళములున్నట్లు తమ గ్రంథములలో పేర్కొనిరి. కాని వీటిలో ఆచరణ యోగ్యమయినటువంటివి సూళాది 35 తాళములు మాత్రమే.

ధ్రువాది సప్త తాళములకు జాతి సంబంధము కలుగునప్పుడు 35 తాళములు ఏర్పడు చున్నవి. కనుక 7 × 5 = 35 తాళములు.
అనగా 7 తాళములు × 5 జాతులు

35 తాళముల పథకము

| తాళ | తాళములు | అంగములు | చతురశ్ర | త్రిశ్ర | మిశ్ర | ఖండ | సంకీర్ణ |
|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | | | జాతి | జాతి | జాతి | జాతి | జాతి |
| | | | 4 | 3 | 7 | 5 | 9 |
| 1. | ధ్రువ | IOII | 14 | 11 | 23 | 17 | 29 |
| 2. | మఠ్య | IOI | 10 | 8 | 16 | 12 | 20 |
| 3. | రూపక | OI | 6 | 5 | 9 | 7 | 11 |
| 4. | ఝంప | IUO | 7 | 6 | 10 | 8 | 12 |
| 5. | త్రిపుట | IOO | 8 | 7 | 11 | 9 | 13 |
| 6 | అట | IIOO | 12 | 10 | 18 | 14 | 22 |
| 7 | ఏక | I | 4 | 3 | 7 | 5 | 9 |

తౌర్య త్రికము :- తౌర్యత్రికము అనగా నృత్య, గీత, వాద్య మనెడి మత్తేభమునకు (ఏనుగు) తాళము అంకుశము. తౌర్య త్రికమునందులి హెచ్చుతగ్గులు తాళము ననుసరించియే యుండును.

నాదము :- ప్రాణాగ్నుల్ని సంయోగమువల్ల ఏర్పడు ధ్వని విశేషమును "నాదము" అని చెప్పబడును.

నాదశబ్దార్థము :- "న" కారము ప్రాణమనియు "ద"కారము అగ్ని అనియు చెప్పబడినది. ఈ నాదము రెండు విధములు 1) ఆహత నాదము 2) అనాహత నాదము. ఈ రెండింటి గురించి, తరువాత వ్రాయబడినది. ప్రాణాగ్నుల సయోగమే నాదము.

# గీతము

క్రీ.శ. 1635వ సంాలో వేంకటమఖి చే రచింపబడిన "చతుర్దండి ప్రకాశిక" యందు గీత, ప్రబంధములకు ప్రత్యేకాధ్యాయము వ్రాయబడెను. "ఊడా" అను రకమునకు చెందిన ప్రత్యేక రచనయే "గీతము" యగునని వివరించెను "ఊడ" అనునది దేశ్య పదము.

"ధాతు మాతు సమాయుక్తం గీత మిత్యుచ్యతేబుధైః" (లోచన కవి)

ధాతు మాతువుల యొక్క కలయికయే గీతము. ధాతు = స్వరము, మాతు = సాహిత్యము, స్వర, సాహిత్యముల సంయోగమే గీతము. గీతము అనుమాట సామాన్య అర్థము పాట అని కూడా అందురు. కాని ఇది సంగీతమునందు ప్రత్యేక రచన. పల్లవి, అనుపల్లవి, చరణము అను విభాగములు లేని సంగీత రచన. ఇందు సంగీతము, లయ సమానముగా ఉండును. కష్టమైన పదములు గాని, సంగతుల కానీ ఉండవు. విద్యార్థులు, సరళీస్వరముల నుండి గీతముల వరకు, 15వ మేళ కర్తయగు మాయా మాళవ గౌళ రాగము నందే అభ్యసించెదరు. గీతముల నుండే అనేక రాగములు ఏర్పడును. మరియు మాతువు యొక్క పరచయము ఏర్పడుచున్నది. సంపూర్ణ రాగములు, షాడవ, ఔడవ, భాషాంగ మరియు ఘనరాగముల యొక్క పరిచయము ఈ గీతములనుండి విద్యార్థులకు లభ్యమగుచున్నవి. ధాతువన బడెడి ప్రతి "స్వరములనుకు మాతువనబడెడి, ఒక్కొక్క సాహిత్యాక్షరము (హ్రస్వాక్షరము) సాధారణముగా ఉండును. ఈ సాహిత్యము దైవ స్తోత్రమునకు సంబంధించి యుండును. ఒక గొప్ప వ్యక్తి గురించెయో, గురువుల గురించియో రచింపబడిన

గీతములు చాలా తక్కువ నాట రాగమున శొంఠి వేంకట సుబ్బయ్యగారి మీద పైడాల గురుమూర్తి శాస్త్రి గారు గీతమును రచించిరి. ఈ గీతములు ముఖ్యముగా రెండు విధములు. అవి :-

1. సాధారణ గీతములు
2. లక్షణ గీతములు

సాధారణ గీతములు :- దీనినే సామాన్య గీతమనియు, లక్ష్యగీతమనియు, సంచారి గీతములనియు అందురు. దీని నడక క్రియకు ఒక అక్షర కాలముగా నుండును. గీతమునందు చెప్పబడినవన్నియు ఇది కలిగి యుండును.

**ఈ సాధారణ గీతములు 3 విధములు :-**

1. పిళ్ళారి గీతములు
2. ఘనరాగ గీతములు
3. రాగమాలికా గీతములు

1 పిళ్ళారి గీతములు :- శ్రీ మహావిష్ణువు, మహేశ్వరుడు విఘ్నేశ్వరుడు మొదలగు దైవముల స్తుతించుచూ వ్రాయబడిన గీతములు. ఉ:- శ్రీ గణనాథ, కమలజాదళ, పదమనాభా; వరవీణా మొదలగు గీతములు.

2 ఘనరాగ గీతములు :- ఘనరాగములు ఐదు నాట, గౌళ, ఆరభి, శ్రీ మరియు వరాళి. ఈ ఐదింటిని ఘనరాగ పంచకములని పిలుబడుచున్నవి. యీ ఘనరాగ పంచకము నందు రచింపబడిన గీతములను "ఘనరాగ గీతము" లని పిలువబడుచున్నవి. 1) అమరీకబరీ (నాట) 2) సకల సురాసుర (గౌళ) 3) రేరె శ్రీ రామచంద్ర (ఆరభి) 4) మీనాక్షి జయ కామక్షీ (శ్రీరాగం) 5) వందేమాధవ (వరాళి)

3 రాగమాలికా గీతములు :- వివిధ రాగములలో రచింపబడిన గీతములను రాగమాలికా గీతములందురు.

ఈ కాలమున ఇవి వాడుకలో లేవు. ఈ లక్ష్యగీతము లను రచించిన వారు శ్రీ పురందర దాసు, శ్రీ రామా మాత్యుడు, శ్రీ పైడాల గురుమూర్తి శాస్త్రిగారు. శ్రీ పైడాల

గురుమూర్తి శాస్త్రిగారు, వేయి గీతాలు నలుబదివేల రాగాలు వ్రాసినట్లు ప్రతీతి. వేంకట మఖిగారు లక్ష్య (సాధారణ), లక్షణ గీత కర్త.

**లక్షణ గీతము : -**

రాగము యొక్క సంపూర్ణ లక్షణమును, సాహిత్యమునందు యిమిడ్చి రచింపబడు గీతమును "లక్షణ గీత" మందురు. ధాతు (స్వరం), మాతు, (సాహిత్యం) తాళము మొదలగు విషయములలో లక్ష్యగీతము నందు వలెనే, లక్షణ గీతములకు అన్నియు వర్తించును. సాధారణముగా దీనియందు దైవస్తోత్రముతో కూడిన సాహిత్యమే ఉండును. ఇందలి సాహిత్యము దైవస్తోత్రముతో రచింపబడిననూ, గీతము యొక్క లక్షణములను క్రమపరచి చెప్పబడియుండును. గాన విద్యాధురంధర (నాట-ధ్రువ) ఒక చక్కటి ఉదాహరణ. ఈ లక్షణ గీతములలో అ రాగము జన్యరాగమయినచో దాని జనక రాగమును, భాషాంగ రాగమయినచో దాని అన్య స్వరమును వర్జ, వక్ర, గ్రహ, న్యాస, అంశస్వరములను, ఔడవ, షాడవ, సంపూర్ణ రాగముల స్వభావములను రచింపబడియుండును. "సంగ్రహ చూడామణి" గ్రంధకర్త అయిన గోవిందాచార్యులు 72 మేళ కర్తలకు, వాటి జన్యములయిన 264 జన్యరాగములకును లక్షణ గీతములు రచించిరి.

ఈ లక్షణ గీతములు రెండు రకములు :-

1) మేళ రాగ లక్షణ గీతములు 2) రాగాంగ లక్షణ గీతములు మేళ రాగ గీతములను గోవిందాచార్యులు చెప్పిరి.

రాగాంగరాగ లక్షణ గీతములను వేంకట మఖి చెప్పినట్లు సుబ్బరామ దీక్షితులు తన "సంగీత సంప్రదాయ ప్రదర్శిని'లో పేర్కొనిరి. అవి.

రాగాంగరాగ లక్షణ గీతములు. మూడు ఖండములుగా (భాగములుగా) పేర్కొనిరి.

1. సూత్ర ఖండము
2. ఉపాంగ ఖండము
3. భాషాంగ ఖండము

1. సూత్ర ఖండము :- రాగాంగ రాగము యొక్కస్వరములు, వాటి వికృతి బేధములు, ఏచక్రమునకు చెందినవి, దాని వరుస సంఖ్య మొదలగు విషయములు చెప్పబడినవి.
2. ఉపాంగ ఖండము :- రాగాంగ రాగములో జనించిన ఉపాంగ రాగముల పట్టిక వ్రాయబడెను.
3. భాషాంగ ఖండము :- అయా మేళములలో జనించిన భాషాంగ రాగము పట్టిక క్రమపరచి యుండును.

లక్షణగీతములు మంచి పాండిత్యము గల రచనలు. గ్రంథములను అచ్చువేయుట తెలియని కాలములో, విద్యార్థులు, రాగ లక్షణములను సులభముగా గుర్తుంచు కొనుటకు ఈ లక్షణ గీతములు ఎంతయో సహాయకారిగా నుండెడివి. గీతములు రచించుట, పాడుట ఒకప్పుడు గొప్ప విద్వత్తుగానెంచబడుచుండెను. పైడాల గురుమూర్తి శాస్త్రిగారు అను వాగ్గేయకారులు 1000 గీతములను రచించిరి. అందుచేతవారు, వేయిగీతాల పైడాల గురుమూర్తి శాస్త్రిగారు అనుబిరుదును పొందిరి. విద్యార్థులు ప్రారంభదశలో నేర్చుకొను పిళ్ళారి గీతములను వ్రాసిరి.

ప్రముఖ లక్షణ గీత వాగ్గేయకారులు :- గోవింద దీక్షితులు, వేంకట మఖి, గోవిందాచార్యులు, రామా మాత్యుడు, పురందర దాసువారు ముఖ్యులు.

# స్వర పల్లవి లేక జతి స్వరము

జతి స్వరమన్నను, స్వరపల్లవిగా పెర్కొనినను ఒకటే. అనేక రకములుగా (విధములుగా) ప్రస్తార క్రమములను ప్రదర్శించుటకై పల్లవి, అనుపల్లవి, చరణములలో నుండు భాగములను పలుమార్లు పాడుటచే స్వర పల్లవి అని పేరు వచ్చినది. దీనిలోని సంగీతము జీవముకలదియై, మంచి ఆకర్షనీయముగా ఉండును.

దీనియందు తకిట, తధీంగిణత వంటి జతులు ప్రారంభము నందుండుట వలన జతి స్వరమని కూడా పేరు వచ్చినది. సాధారణముగా గీతముల తరువాత విద్యార్థులు వీటిని నేర్చుకొందురు. ఇది నృత్య ప్రదర్శనలో ఒక ముఖ్యమైన అంశము. జతి స్వరము నందు సాధారణముగా సాహిత్యము ఉండదు. పల్లవి, అనుపల్లవి

చరణములు మాత్రమే యుండును. నృత్య విద్యార్థులు దీనిని తప్పక అభ్యసించెదరు. దీని నడక మధ్యమ కాలములో నుండును. చరణములు వేరు వేరు ధాతువులలో ఉండును.

జతి స్వరములో పల్లవి, చరణములే ఉండును.

హెచ్. హెచ్. స్వాతి తిరువాళ్ గారు రాగమాలికా జతి స్వరములను చాలా రచించిరి. జతి స్వరములను రచించిన వారిలో ప్రముఖులు పొన్నయ్య పిళ్ళే, వడివేలు పిళ్ళే, శివానంద పిళ్ళే గారలు.

## జీవిత చరిత్రలు

1. పైడాల గురుమూర్తి శాస్త్రి
2. పురందర దాసు

## పైడాల గురుమూర్తి శాస్త్రి

పైడాల గురుమూర్తి శాస్త్రిగారు క్రీ.శ. 18వ శతాబ్దమునకు చెందినవాడుగా చెప్పబడుతున్నారు. వీరిగురించిన పూర్తి వివరములు పెద్దగా తెలియుటలేదు. వీరు రామస్వామి దీక్షితులు వారి కాలము వారని, రామస్వామి దీక్షితులు వారికంటె వయసులో చిన్నవారని, తెలియు చున్నది. గొప్ప పండితుడు. మురికి నాటి త్రైలింగ బ్రాహ్మణుడు. తిరునల్వేని జిల్లా కయత్తారు అను గ్రామము నందు జన్మించెను. వీరు చిన్న తనము నుండీ మద్రాసులోనేనివసించెను. సంగీత, సాహిత్యములలో మంచి పాండితీ ప్రతిభగల గొప్ప పండితులు. చతుశ్శాస్త్ర పండితుడు 'వీరు, తన చిన్నతనములోనే మద్రాసు నందు మణలి చిన్నయా మొదలియార్‌చే బహు సన్మానములు పొందెను. సంగీతములో అతిసమర్థుడు. వీరు అనేక ప్రబంధకీర్తనలను రచించిరి. వీరు వెయ్యి గీతములు రచించుటచే "వెయ్యి గీతాల గురుమూర్తి శాస్త్రి' ' అని బిరుదు పొందిరి. వీరి ముద్ర స్వనామ ముద్ర. అనగా "గురుమూర్తి" అనేముద్ర. సంస్కృతములో యీయన రచించిన ధన్యాసి రాగములోని "నీరజనయన", మోహన

రాగములోని "సదాపతిం" వంటి కీర్తనలు, శహన రాగములోని "కంసాసుర" వంటి లక్షణ గీతములు చాలా ప్రసిద్ధి కలవి. వీరు గురించి ఇంకను పరిశోధన జరుప వలసియున్నది.

## పురందరదాసు (1484 - 1564)

భారతదేశపు సంగీత చరిత్రలో సంగీత పరముగాను
భక్తి పరముగాను ప్రత్యేక స్థానమును పొందిన
ప్రఖ్యాత వాగ్గేయకారులు పురందర దాసువారు.
శ్రీ త్యాగరాజస్వామి తరువాత యావత్ భారత దేశ వాసు
లందరికి తెలిసిన భక్త శిఖామణియైన మన
వాగ్గేయకారులు శ్రీ పురందర దాసువారు.

1484వ సంవత్సరమున బళ్ళారి జిల్లాలో హంపీ యొద్దగల "పురందర గడ" అనుగ్రామములో జన్మించెను. తండ్రి గొప్ప వజ్రాల వ్యాపారి. తండ్రి పేరు వరదప్ప నాయక్ (నాయక్ బహుశా వారి బిరుదై ఉండవచ్చు) తల్లి కమలాంబ. మధ్వ దేశ బ్రాహ్మణులు. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహమున కలిగిన వాడు కాబట్టి "శ్రీనివాస" అని పేరిడిరి. శ్రీనివాసు ఏకైక కుమారుడు. కాబట్టి ముద్దుగా "శీను, శీనప్ప, తిమ్మప్ప, తిరుమలయ్య" అని పిలిచెడివారు. చాలా గారాబముగా పెరిగెను. శ్రీనివాసు చిన్నతనము నందే కన్నడము, సంస్కృతము, నంగీతము నందు ప్రావీణ్యము సంపాదించెను. సరస్వతీ బాయి అనే బాలికతో 16వ ఏటనే వివాహము జరిగెను.

20 వ ఏట తల్లిదండ్రులు మరణించిరి. తండ్రి చేసిన వజ్రాల వ్యాపార బాధ్యతను వీరే కొనసాగించిరి. వ్యాపారము నందు విపరీతమయిన లాభములను గడించిరి. సాటి వ్యాపారస్తులు వీరిని "నవకోటి నారాయణుడు" అని పిలిచెడివారు. వీరిలో కఠినత్వము కూడా పెరిగెను. సుశీలత్వము మంచితనము, భక్తి కలిగిన భార్య కలిగియుండుట వారి అదృష్టము.

ఒకరోజు ఒక బ్రాహ్మణుడు శ్రీనివాసుని వద్దకు వచ్చెను. తన కుమారుని "ఉపనయనము కొరకు ధన సహాయమును ఆబ్రాహ్మణుడు అర్థించెను. "రేపు

రమ్ము"అని చెప్పెను. ఇట్లే అనేక దినములు చెప్పుచు గడిపెను. విసిగిపోయిన బ్రాహ్మణుడు శ్రీనివాసుని భార్యఅయిన సరస్వతి యొద్దకు వెళ్ళి జరిగిన దంతయు చెప్పి, సహాయము కోరెను. భక్తి పరురాలైన సరస్వతీబాయి తనముక్కున ఉన్న ముక్కెరను (ముక్కపుడక) తీసి బ్రాహ్మణునకు ఇచ్చి "దీనిని అమ్మి ఆ ధనముతో,, నీకుమారుని ఉపనయమును జరుపుము" అని చెప్పెను.

ఆ బ్రాహ్మణుడు ఆ నగను శ్రీనివాసుని యొద్దకు అమ్ముటకు వెళ్ళెను. అటువంటి ఖరీదయిన వజ్రము తన భార్యకే వుందని తెలిసిన శ్రీనివాసు వెంటనే ఒక సేవకుని, భార్య ముక్కెరను తీసుకొని రమ్మని పంపెను. సరస్వతి బాయికి ఏమి చేయాలో తోచలేదు. భర్త కఠినత్వము తెలిసిన దగుటచే మరణించుటకు విషమును కలుపుకొనెను. గిన్నెలో విషము కొలుపు కొనుచున్నప్పుడు తన ముక్కెరలాటిదే ఆ విషపు గిన్నెలో కనబడెనట. భగవంతుని అనుగ్రహమునకు ఆమె పొంగిపోవుచూ ఆ ముక్కెరను సేవకునికి ఇచ్చి భర్త వద్దకు పంపెను. అది చూచి శ్రీనివాసు ఆశ్చర్యముతో తన యింటికివెళ్ళి తన భార్య ద్వారా జరిగిన దంతయు తెలిసికొనెను. ఆ బ్రాహ్మణుని వెదుకుటకొరకు సేవకులను పంపెను. అటువంటి బ్రాహ్మణుడు కానరాలేదని సేవకులు చెప్పిరి. శ్రీనివాసునకు జ్ఞానోదమయ్యెను. ఆ వచ్చిన బ్రాహ్మణుడు పుండరీక విఠలుడేయని గ్రహించెను. తనకున్న సర్వ సంపదలను దాన ధర్మములు చేసెను. అఠాణా రాగములో "మోసహోన దెల్లో' అను మొదటి కీర్తన రచించిరి. చరణములో 30 సంవత్సరములు భగవంతుని యెడ నమ్మకము లేక కాలము వృధా చేసి, ప్రాపంచక సుఖముకై ప్రాకులాడి నందుకు చింతించినట్లు వ్రాసిరి. (త్యాగరాజస్వామి ఇదేవిధముగా అఠాణా రాగములో ఏలనీ దయరాదు" అని వ్రాసిరి). భారతదేశములోని అన్ని పవిత్ర క్షేత్ర, తీర్థములను సందర్శించిరి.

1525లో వ్యాసరాయల వారు శ్రీనివాసుని "హరిదాసు"గా ఆశీర్వదించిరి. అప్పటినుండి వాగ్గేయకారునిగా వీరిలోని ప్రజ్ఞ బయలు వెడలినది.

వ్యాసరాయ పీఠమునకు స్వాములయిన, సత్యధర్మ తీర్థులు వీరికి "పురందర దాసు" గా పేరిడిరి.

పురందర దాసువారి భజనలకు, భక్తి ప్రవచనములకు వేలాది ప్రజలు వచ్చెడి వారలు. కృష్ణ భక్తులయిన వీరికి భగవంతుడు ఎన్నోసార్లు దర్శన మిచ్చెనట. వీరికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె కలిగిరి. వారిపేర్లు వరదప్ప, గురురాయ, అభినవ, మధ్యపతి, మరియు రుక్మిణీ బాయి.

పురందర దాసు కొన్ని లక్షల రచనలను రచించిరి. 4,75,000 కీర్తనలు వ్రాసి నట్లు ప్రతీతి.

వీరు నారదాంశమని ప్రతీతి. త్యాగరాజస్వామి తన "ప్రహ్లాద భక్తి విజయం" లో పురందరదాసు స్వామికి అంజలి ఘటించిరి. పురందర దాసు వారి రచనలకు "దాసరి పదగళులు", "దేవర నామములు" అనిపేరు. వీరి కీర్తనలలో సామెతలు, ఉపమానములు సులభశైలిలో కాననగును. అపురూప రాగములగు మధుమాధవి, మారవి, మధుమాధవి, శ్యామకల్యాణి, వసంత భైరవి మొదలగు రాగములలో వీరు, రచనలను చేసిరి. వీరు స్వనామ ముద్రకారులు. పురందర విఠల వీరి ముద్ర.

క్రమ పద్ధతిలో సంగీతమును బోధించుటకు వీలుగా, మాయ మాళవ గౌళరాగములో స్వరావళులు, అలంకారములు, పిళ్లారి గీతములు, ఘనరాగగీతములు, ప్రబంధములు కీర్తనలను దేవర నామములను రచించిరి. స్వరావళిని మాయా మాళవగౌళ రాగములో బోధించుటను వీరే ప్రారంభించిరి. పురాణములలోని ఉపనిషత్తులలో సారమంతయు వీరి రచనలలో కాననగును. వీరిశుళాదులు, ఉగభోగములు ఎన్నదగినవి. వీరి రచలన్నియు మధ్యమ కాల రచనలు. కర్ణాటక సంగీత పురోభవృద్ధికి పునాది వేసిన వాగ్గేయకారుడు. ద్విధాతు ప్రబంధమునకు మల హరి రాగ గీతము చక్కని ఉదాహరణ. "కర్ణాటక సంగీత పితామహుడు" అని పురందరదాసు వారికి బిరుదు.

వీరు హంపీలోని మండపములో నివశించిరి. ఈ నాటికి ఆ మండపమునకు పురందరదాస మండప మని పేరు. వారు సన్యాసాశ్రమమును తీసికొనిరి. 2-1-1564 లో అనగా రక్తాక్షి నామ సంవత్సరము పుష్య అమావాస్య నాడు పరమ పదించిరి.

# రెండవ ప్రకరణము

1 గాంధార్వము :- సంగీతమును గాంధార్వమని భరతముని చెప్పెను. మరియు

"గాంధర్వమితి విజ్ఞేయం స్వర, తాళ పదాశ్రయమ్" స్వర, తాళ, పదముల చేరిక యే గాంధార్వమని నిర్వచించెను.

2. భరతము :- భ = భావము

ర = రాగము

తం = తాళము

అనగా భావ, రాగతాళముల చేరికయే భరతము. భరతముని వలన, సంగీతము భూలోకము నందు ప్రస్తరింప చేయబడినందున "భరతమని" కూడా పిలుబడినదని సంగీతజ్ఞులు చెప్పిరి.

3. మూర్ఛన :- "క్రమాత్ స్వరాణాం సప్తానాం ఆరోహశ్చావరోహణం మూర్ఛనేత్యుచ్యతే బుధైః"

క్రమముగా సప్తవస్వరములు, ఆరోహణ, అవరోహణల యందు ఉండునో దానిని మూర్ఛన అని అందురు.

4) వర్జ్యరాగము :- వర్జ్యము అనగా లోపించుట. ఏదైనా ఒక రాగమునందలి ఆరోహణయందుకానీ అవరోహణయందుగానీ లేక రెండింటిందు ఒక్క స్వరము లోపించినను దానిని వర్జ్య రాగ మందురు.

5) రాగము :- "యోసౌధ్వని విశేషస్తు స్వరవర్ణ విభూషితః
రంజకోజన చిత్తానాం సరాగః కథితోబుధైః"

స్వర, వర్ణ విభూషణముల అలకరింపబడి, వినువారి మనస్సును (చిత్తమును) రంజింప చేయునది రాగము.

6) వాగ్గేయ కారుడు :- సంగీత రచనలను, రచించెడి, రచయిత.

వాక్ + గేయము = వాగ్గేయము

వాక్ + పాట ( సంగీతము)

గేయము = రచన (సాహిత్యము)

సంగీత, సాహిత్యముల రెండింటి యందు సామర్ధ్యము కలిగి రచనలు చేసెడి వారిని వాగ్గేయ కారులందురు.

7) ముద్రలు :- వాగ్గేయ కారులు, తమ రచనలో వాడెడు అంకితములు. శ్రీ త్యాగరాజస్వామి, “త్యాగరాజ' అను ముద్ర వాడిరి.

8) మూర్ఛన కారక మేళము / రాగము :- గ్రహబేధమువలన, క్రొత్త మేళము/ రాగము కలుగును. ఒక్కొక్క స్వరమును, షడ్జముగా పెట్టుకొనిన, వేరు వేరు రాగములు వచ్చును.

**షోడశ స్వరములు**

(శుద్ధ వికృత స్వరాంతర్గ స్థానములు)

స్వరముల పేర్లు వీటిని, సంకేతములో వ్రాయు పద్ధతి

| | | |
|---|---|---|
| 1. | షడ్జము | స - |
| 2. | శుద్ధ రిషభము | రి$_1$ - ర |
| 3. | చతుశ్రుతి రిషభము | రి$_2$ - రి |
| 4. | షట్ఛ్రుతి రిషభము | రి$_3$ - రు |
| 5. | శుద్ధ గాంధరము | గ$_1$ - గ |
| 6 | సాధారణ గాంధారము | గ$_2$ - గి |
| 7. | అంతర గాంధారము | గ$_3$ - గు |
| 8 | శుద్ధ మధ్యమము | మ$_1$ - మ |
| 9 | ప్రతి మధ్యమము | మ$_2$ - మి |
| 10. | పంచమము | ప - |
| 11. | శుద్ధ ధైవతము | ద$_1$ - ద |
| 12 | చతుశ్రుతి ధైవతము | ద$_2$ - ది |
| 13 | షట్ఛ్రుతి ధైవతము | ద$_3$ - దు |

| | | |
|---|---|---|
| 14 | శుద్ధ నిషాదము | ని$_1$ - న |
| 15 | కైశికి నిషాదము | ని$_2$ - ని |
| 16 | కాకలి నిషాదము | ని$_3$ - ను. |

రాగత్రయోదశ లక్షణములు :- అనగా రాగమునకు గల 13 లక్షణములు. పూర్వకాలమున కొందరు 10 లక్షణములని మరికొందరు 13 లక్షణములని తెలిపిరి.

భరతముని దశవిధ లక్షణములను సార్ఙ్గ దేవులు త్రయోదశ లక్షణములను తెలిపిరి. ఈ రాగమును సక్రమముగా పాడుటకు కొన్ని లక్షణములను, పై లక్షణ కర్తలు పేర్కొనిరి.

**భరతముని చెప్పిన 10 లక్షణములు**

1. గ్రహము :- సంగీతమును అనగా రాగముకాని, రచనలు కాని, సంగతులు కాని మొదట ఏ స్వరమున ప్రారంభింప బడుచున్నవో ఆ స్వరమును గ్రహస్వరమందురు. గ్రహము అనగా గ్రహించుట (ప్రారంభించుట).
2. అంశస్వరము :- ప్రధానమయిన స్వరము. అనగా రంజకత్వము కొఱకు ఎక్కువ సార్లు ఉపయోగింపబడు స్వరము. దీనినే వాదిస్వరము, లేక జీవ స్వరము అనియు కూడ అందురు.
3. మంద్రస్వరము :- ఆధారషడ్జమనకు దిగువ వచ్చు స్వరము. ఉదా:- స̣ ధ̣ ప̣ మ̣
4. తారము లేక తారస్థాయి :- పై షడ్జమునకు తరువాత వచ్చు స్వరములుగాని, రాగములుగాని, సంగతులను కాని తారాస్థాయి అందరు. అనగా స్వరములకు పైన చుక్కఉన్నయెడల అది తారస్థాయి. ఉదా:- ṡ ṙ ġ ṁ
5 న్యాసము :- ముగింపు స్వరము. మరియు ఒకరాగమును గాని, సంగతులను గాని స్వరకల్పనను పాడిముగించు స్వరము.
6. అపన్యాసము :- ఒక రాగము గాని సంగతులనుగాని పాడునపుడు నడుమ నడుమ ముగించు స్వరమును అపన్యాస స్వరమందురు.

7. అల్పత్వము :- ఒక రాగములో కానీ, స్వరకల్పనలో కానీ అరుదుగా, అనగా చాలా కొద్దిసార్లు ఉపయోగించుస్వరము ఉదా :- శ్రీరాగములో ధైవతము.

8. బహుత్వము :- ఒక రాగములో తరుచుగా ఉపయోగింపబడు స్వరము.

9. షాడవము :- ఆరోహణ, అవరోహణల యందు క్రమముగా 6 స్వరములు వచ్చు రాగము. ఉదా :- శ్రీరంజని, ఆరో :- స రి గ మ ద ని స, అవ :- స ని ద మ గ రి స ॥

10. ఔడవము :- ఆరోహణ, అవరోహణల యందు క్రమముగా 5 స్వరములు వచ్చును. ఉదా :- మోహన,
ఆరో :- స రి గ ప ద స అవ :- స ద ప గ రి స ॥

### సార్ఙదేవులు చెప్పిన 13 లక్షణములు

భరతముని చెప్పిన 10 లక్షణములకు, సన్యాస, విన్యాస మరియు అంతరమార్గములను మూడింటినిచేర్చి, రాగత్రయోదశ లక్షణములని చెప్పిరి.

సన్యాస :- ఒక రాగమును పాడునప్పుడు, దానిని, పలు(చాలా) భాగములుగా భాగించి ఒక్కొక భాగమును ముగించు స్వరము.

విన్యాస :- ఒక రాగమును పాడునపుడు దానిని, అనేక విభాగములు చేసి, ఆయా భాగములలో రాగ కళలను చూపుటకై మాటి మాటికి (అనేక సార్లు) వచ్చు స్వరము.

అంతర మార్గము :- రాగమునకు చెందని స్వరము.

# రాగ లక్షణములు

# మాయా మాళవ గౌళ రాగము

15వ మేళ కర్త :- 3వ దగు అగ్ని చక్రములో 3వ రాగము.

“గో” ప్రస్తారం.

స్వర స్థానములు :- షడ్జము, శుద్ధ రిషభము, అంతరగాంధరము శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధ ధైవతము కాకలి నిషాదము. రాగాంగరాగము.

ఆరోహణ :- స రి గ మ ప ద ని స॥

అవరోహణ :- స ని ద ప మ గ రి స॥

సంపూర్ణ రాగము. పురాతన రాగము. అనేక జన్య రాగములు కలిగిన రాగము. ఈ రాగమును అన్ని వేళల పాడవచ్చును. శాంత, భక్తి, కరుణ రస గుణములు కలిగిన రాగము. రక్తి రాగము, కర్ణాటక, సంగీత విద్యార్థులు ఈ రాగమునందే సరళి, జంట, అలంకారములు నేర్చుకొందురు. ఇందు జన్యమైన మలహరి రాగమునందు అనేక గీతములను పురందర దాసువారు రచించిరి. ఇది మూర్ఛన కారక మేళము.

రిషభంగ్రహం చేస్తే 72వ మేళ కర్త రసిక ప్రియ, మధ్యమం గ్రహం చేస్తే 57వ మేళ కర్తసింహేంద్ర మధ్యమం వస్తుంది.

సంవాదులు :- స-ప, స-మ, రి-ద, గని

గాంధార, నిషాదములు జీవ స్వరములు.

హిందుస్థానీ, సంగీములో దీనిని పోలిన రాగము "భైరవ్" రాగము.

కొన్ని రాగ సంచారములు.

మామా మగ పమ గరిరీ, రిగరిసనా; సారిగా; గమ పద పాద దపామ పమ గరిసా సరిగమపదపా; / మపదపాద దపామ పమ గరిసా దపమగమా పా; దనీదపమ పదని సరి సారి రిగా రిసని రిసని దనిసా రిసనిదని, సారిగ రిసనా సని సారిగ రిగ రిసని దపమ గరిగా పమ గరి రిసా; సరి సారి నీ సారిగరి సనా నీ ధా నీ సా॥

ఈ రాగమునందులి రచనలు.

1. లక్షణ గీతం - రవికోటి తేజ - మఠ్యతాళము - వేంకట మఖి
2. కృతి - మేరుసమాన - ఆది - త్యాగరాజు
3. " - విడులకు మ్రొక్కెద - ఆది - త్యాగరాజు
4. " - తులసీ దళములచే - రూపకము - త్యాగరాజు
5. " - శ్రీ నాథ గురుగుహో - ఆది - ముద్దుస్వామి దీక్షితార్

6. " - శ్రీ నతాది - ఆది - ముద్దుస్వామి దీక్షితార్

7. " - దేవాదిదేవ - ఆది - మైసూరి సదాశివ రావు.

## మలహరి

15వ మేళ కర్తయగు మాయా మాళవ గౌళ రాగంలో మలహరి జన్యరాగము.

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధ రిషభము, అంతర గాంధారము, శుద్ధ మధ్యమము, శుద్ధ ధైవతము.

మూర్ఛన :-

ఆరోహణ :- స రి మ ప ద సే   సే ద ప మ గ రి స ॥

ఇది జన్యరాగము. ఉపాంగరాగము. వర్జ్యరాగము. పురాతన రాగము. ఈరాగము నందే అభ్యాసము కొఱకు పురందర దాసు వారు పిళ్ళారి గీతములను రచించిరి. అవి 1. శ్రీ గణనాధం 2 కుందగౌర 3. కెరయనీరను 4 పదమనాభా.

ఈ మలహరికి దగ్గరగా ఉండే రాగము అనగా పోలికలు కలిగిన రాగము సావేరి. సావేరి, మలహరి ఈ రెండు రాగములు మాయా మాళ వగౌళ జన్యములే. ఈ రెండు రాగములకు అవరోహణ యందు నిషాదము మాత్రమే భేదము.

మల = మలినము లేక మురికి   మలినము

హరి = హరించునది   హరించు రాగము

వాదిగ్రహస్వరములు స,మ,ద.

సంవాదులు := స=ప; రి=ద; స=మ; పస.

**రచనలు**

1. పిళ్ళారి గీతములు := పురందర దాసు.

2. పంచమాతంగ ముఖ గణపతి := దీక్షితర్

TIRUPATI
43741

# మోహన

28వ మేళ కర్తయగు హరి కాంభోజి యందు ఇది జన్యము. కాని కొంతమంది పండితులు 29వ మేళ కర్త జన్యము గానూ పేర్కొనుచున్నారు.

**మూర్ఛన :-**

ఆరోహణ :- స రి గ ప ద సే

అవరోహణ :- సే ద ప గ రి స ॥

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, పంచమము చతుశ్రుతి దైవతము. ఉపాంగ రాగము. ఔదవరాగము. అన్ని వేళల గానము చేయవచ్చును. వర్జ్యరాగము. మ, నిషాదములు వర్జ్యము. మంచి రక్తి రాగము. పేరుకు తగినట్లు మంచి మోహనమైన రాగము. రాగము విస్తారముగా పాడుటకు మంచి అనువైన రాగము. అన్ని రకములైన రచనలు ఈ రాగము నందు రచింపబడినవి. రిషభ, గాంధార, దైవతములు రాగచ్ఛాయా స్వరములు. ప్రాచీన కాలములో ఈ రాగమును 'రేగుప్తి' రాగముగా చెప్పిరి వారు. ప్రసిద్ధి రాగము. మంగళ కరమైన రాగము. త్రిస్థాయి రాగము. సర్వ స్వర మూర్ఛన కారక రాగము. సంగీత రూపకము లందు, నృత్య నాటికల యందు, నాటకమ... ల... జానపద సంగీతమునందు ఈ రాగము తప్పక కనిపించును. దీనిని హిందూస్తా... రాగములో "భూప్" అనియు "భూపాల్" అనియు అందురు.

సంవాదులు :- స=ప; రి=ద; గ-ద; ప=స;

ఈ రాగమునందు అన్ని స్వరములు జీవ, గ్రహ, న్యాస, స్వరములే.

ఈ రాగమునందు వాగ్గేయకారులందరూరచనలు చేసిరి.

గ ద ప గా రి = గారిససా సా;

దస రిగారి = గరిగపా గపదసే దాప

పద దారిస దాప పదా దపగపదా దసరిగారిససా సా - సాద సరిగరిగ రిససా దసరిగా సరిగరి గపగపరిస సాద రిసగరిరిస దాప - గపదస రిగపగారి రిగప గరిస గరిగ దసరిగా రిససా దరిసదాప గప దాప పద సాద దాసరిస సరిగప గరిస సదరి సదాప గా, పద దరిస దాప పదసదాస దపపగ పదాస గపద సదప గదప గారి రిగా రిససా సరిగా గరిరిస సరిగా సరి గరిగ రిససా సారిగపగారిస ధా రిసధాఫరి దాసా॥

రచనలు :-

గీతములు వరవీణా - రూపకం

స్వరజతి స్వామి దయ - ఆది

వర్ణము నిన్నుకోరి - ఆది - పల్లవి దొరై స్వామి అయ్యంగార్

" సరసిజాక్ష -అట - వీణ కుప్పయ్య,

కృతి ఎవరు - చాపు - శ్రీత్యాగరాజ స్వామి

" మోహనరామా - ఆది - శ్రీ త్యాగరాజ స్వామి

" నన్నుపాలింప - ఆది - శ్రీ త్యాగ రాజస్వామి

" భవనుత - ఆది - శ్రీ త్యాగ రాజస్వామి

" రామా నిన్నెనమ్మినా - ఆది - శ్రీ త్యాగ రాజస్వామి

" రారారాజీవలోచన ఆది - మైసూర్ వాసుదేవా చారి

తరంగం క్షేమంకురు - చాపు నారాయణ తీర్థులు

కృతి నాగలింగం - ఆది - దీక్షితార్

# కళ్యాణి

ఇది 65వ మేళకర్త, క,ట,ప,యాది సూత్రపు సంఖ్యలో సరిపోవునట్లు కళ్యాణికి ముందు "మేచ" చేర్చబడి మేచ కళ్యాణి అయినది. రుద్ర అను 11వ చక్రములో 5వ రాగము. ఇది పురాతన రాగము.

మూర్ఛన :-

ఆరోహణ :- స, రి, గ, మ, ప, ద, ని, స

అవరోహణ :- స, ని దప మ గ రి స ॥

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధారము, ప్రతి మధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కాకలి నిషాధము.

దీనికి వేంకట మఖి గారు పెట్టిన పేరు "శాంత కళ్యాణి" ఇందలి అన్ని స్వరములు తీవ్ర స్వరములే. దీని స్వరస్థానములకు పూర్తి విరుద్ధమయిన రాగము తోడి. అన్నియు కోమల స్వరములే. ఇది సంపూర్ణ రాగము. ప్రసిద్ధ ప్రతిమధ్యమ రాగము. ఉత్తమోత్తమ రాగము. చాలా జన్య రాగములు కలిగిన రాగము. శుభ ప్రదమయిన రాగము. మూర్ఛన కారక మేళ రాగము. అనగా ఈ రాగములోని రి,గ,మ,ప, ద,ని స్వరములను గ్రహబేధము చేసిన హరి కాంభోజి, నఠభైరవి. చ్యుత పంచమతోడి, ధీర శంకరాభరణము, ఖరహర ప్రియ, హనుమత్తోడి, వచ్చును. మనోధర్మసంగీతమునకు మిక్కిలి అనుకూలమైన రాగము. ధీరరస ప్రధానమయిన రాగము. ఆరోహణ, అవరోహణ, యందలి స్వరములన్నియు రాగచ్ఛాయ స్వరములే. సర్వస్వరగ మకవరీకరక్తి రాగము. అన్నిరకములైనరచనలు ఇందు రచింప బడినవి. వాగ్గేయకారులందరూ ఈ రాగములో తమ రచనలు చేసిరి. ఈ రాగము నందు షడ్జ, పంచమములు వర్జ్యము చేసిపాడినచో మంచి రక్తిగా, రంజకముగా ఉండును.

ఇది పెద్దరాగములో ఒకటి. దాటు ప్రయోగములు, జంటలు రంజకముగా ఉండును.

సంవాదులు :- స -ప; రిగ; గ-ని; మ-ని; జీవ స్వరములు లేక అంశస్వరములు :- స,గ,మ,ప,ని. గ్రహన్యాస స్వరములు :- స,రి,గ,మ,ప,ద,ని.

సంక్షిప్తరాగాలాపన

గదపదనిదపమగారి రిగారిససా, ని̣సరిగ సరిగారి గమపా; మ గమమరి గమపామ పదాప పదనిసని దనీ దపపా పాదప పా,గ మపా నీసనిద పపా నిసనీ దపామ పాదనీ పదనిదాని దపపా పదనిరి̇ దసా̇ ని దపమ -గగమమ దదనినిరి̇రి̇ - గ̇రి̇నిధపమగరి - గమదనిరి̇గ గ̇రి̇రీ̇ రిగమపామ గరీ పమగరిసా ని̣రిససా ధ̣సాని̣సా - సా̇రినిదపా పాదమగరీ దపమ గరిస నిసరిగారి సారిగరిగ రిసని ధనీసా॥

**కొన్ని ప్రసిద్ధి రచనలు**

1. గీతము - కమలజాదళ - త్రిపుట
2. వర్ణము - వనజాక్షిరో - ఆది
3. వర్ణము - వనజాక్ష - అట - పల్లవి గోపాలయ్యర్
4. కృతి - నిధి చాల - చాపు - శ్రీత్యాగరాజు
5. కృతి - శివేపాహిమాం - ఆది - శ్రీత్యాగరాజు
6. కృతి - నమ్మివచ్చిన - రూపకం - శ్రీత్యాగరాజు
7. కృతి - సుందరి నీ దివ్య - ఆది - శ్రీత్యాగరాజు
8. కృతి - అమ్మరావమ్మ -ఝంప - శ్రీత్యాగరాజు
9. కృతి - కమలాంబా - చాపు - ముత్తుస్వామి దీక్షితార్
10. కృతి - హిమాద్రి సుతే - రూపకం - శ్యామశాస్త్రి
11. కృతి - బిరానవరాలిచ్చి - రూపకం - శ్యామశాస్త్రి
12. జావళి - ఎంతటి కులుకే - రూపకం - పట్టాభిరామయ్య

## శంకరాభరణము

ఇది 29వ మేళ కర్త. 5వ చక్ర మగు బాణ చక్రములో 5వ రాగము. క,ట,ప,యాది సూత్రము ప్రకారము 72 మేళ కర్తల పథకములో ఇముడుట కొరకు "ధీర" అనే పదమును శంకరాభరణమునకు చేర్చిరి. కనుక ధీర శంకరాభరణముగా పిలువబడుచున్నది. ఈ రాగమునకు వేంకట మఖి పెట్టిన పేరు గోవిందాచారి పెట్టినపేరు ఒక్కటే. ఇది షడ్జ గ్రామ మూర్ఛనలలో ఒకటి.

ఇది పురాతన రాగము. రాగాంగరాగము సంపూర్ణ రాగము.

ఆరోహణ :- స రి గ మ ప ద ని సఁ

అవరోహణ :- సఁ ని ద ప మ గ రి స ॥

స్వరస్థానములు : షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధారము శుద్ధ మధ్యమము, పంచమము, చతశ్రుతి ధైవతము, కాకలి నిషాదము.

సర్వస్వర గమక వరీకరాగము. రక్తి రాగము. పెద్ద రాగములలో ఒకటి. మూర్ఛన కారక మేళము. రక్తి రాగములలో మంచి రంజకము కలిగిన రాగము. ఈ రాగము శాంతరస, భక్తి రస ప్రధానమయిన రాగము. సాంప్రదాయమైన రాగము. సంగీత లక్షణ కారులందరూ ఈ రాగమును తమ గ్రంథములందు పేర్కొనిరి. పాశ్చాత్య సంగీతములో దీనిని "మేజర్ దయటానిక్ స్కేలు" అందురు. ఈ స్కేలు పాశ్చాత్య సంగీతము నందు అతి ముఖ్యమయినది. అన్ని స్వరములు రాగచ్ఛాయాస్వరములే. చాలావ్యాప్తి చెందిన రాగము. అన్ని రకములయిన రచనలు ఇందు రచింపబడినవి. జంటలు దాటు స్వరములు ప్రసిద్ధ అలంకారములు. చాలా జన్య రాగ సంతతి గల జనక రాగము.

వాది స్వరములు :- రి, గ, మ, ప, ని

సంవాదులు :- స-ప; స-మ; రి-ప; రి-ద; గ-ద; గ-ని; మ-స;

గ్రహస్వరములు :- స, గ, ప,

న్యాస స్వరములు :- స, ప, మ, గ, ని

జీవ స్వరములు :- స, గ, మ, ప, ని

విస్తృత అలాపనకు మంచి అనువైన రాగము. త్రిస్థాయి రాగము. వివిధ కాలప్రమాణములలో పాడవచ్చును. శంకరాభరణ రాగమును, సకల రాగములలో చాల శ్రేష్ఠతరమైన రాగముగా పండితులు పేర్కొనుచున్నారు. మనో ధర్మ సంగీతమునకు చాలా చక్కటి రాగము. నారదుని రాగ విభాగము ప్రకారము దీనిని సూర్యాంశ రాగముగా పేర్కొనిరి. ఈ రాగమునందు అన్ని రకములయిన రచనలు కలవు. దీనిని హిందుస్థానీ రాగములో "బిలావల్" అందురు.

**క్లుప్తముగా రాగాలాపన**

మగరి సరిగమగా మగరిసా రిగమగామ గరిస, రీ, మగరి సరీగమాపా పామదపమగ మాపా దపమ పదాప పమ దపమగ మప దనిపా పాదప మగ మపదనిసరీస నిరిసపా దనిపా పదనీసా సదనీసా సని సారిసని దప పద నీసా సారిగరిసా సనిసరిస సరిగమగా మగరి సరి గామగరి రీమగగారి సానని సా; ని సరీ సరిగమ దపపా రీసా సారి సపసాద సాపా పామదపమగ రీ గమపదాప రిపని పా

మదపమగ రి సని సారిగ రీ,గ రినని దనీపా. సాదనీసా నిరినసాద నీసా।

**కొన్ని ప్రసిద్ధ రచనలు**

గీతము - శ్రీ గోవింద - మఠ్యతాళము.

వర్ణము - సామి నిన్నే - ఆది - వీణకుప్పయ్య

కృతి - చలమేల - అట - స్వాతి తిరునాళ్

కృతి - అక్షయలింగ - చాపు - ముత్తుస్వామి దీక్షితార్

కృతి - ఎదుట నిలచితే - ఆది - శ్రీ త్యాగరాజస్వామి

కృతి - స్వరరాగ - ఆది - శ్రీ త్యాగరాజస్వామి

కృతి - సరోజదళనేత్రి - ఆది - శ్యామ శాస్త్రి

కృతి - బుద్ధి రాదు - చాపు - త్యాగరాజు

కృతి - మనను స్వాధీనమై - చాపు - త్యాగరాజు

కృతి - ఈ వరకు జూచినది - ఆది - త్యాగరాజు

కృతి - ఎందుకు పెద్దల - ఆది - త్యాగరాజు

## నాటకురంజి

ఇది 28వ మేళకర్త యగు హరి కాంభోజి జన్యము.

మూర్ఛన

ఆరోహణ - స రి గ మ ని ద ని ప ద ని సా

అవరోహణ - స ని ద మ గ సా

(స ని ద మ గ మ ప గ రి సా)

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధారము, శుద్ధమధ్యమము, చతుశ్రుతి ధైవతము; కైశికి నిషాదము.

ఉపాంగ రాగము, వర్జ్యరాగము, అవరోహణ లో రిషభం వర్జ్యం, పంచమము వర్జ్యమయినప్పటికి 'నిదనిపదనిస; సరిగమపగరిస" అను సంచారములలో వాడ బడుచున్నది. గ మ ద ని రాగచ్ఛాయా స్వరములు, రక్తి రాగము. మనోధర్మ సంగీత ప్రదర్శనకు అనువైన రాగము. గమకవరీక రాగము.

సంవాదులు :- స-ప; రి-ప; గ-ద; మ-ని; మ-స; రి-ద;

### సంక్షిప్త రాగాలాపన

పామగ - మాగాసరిసని దనీసా - నిసరిగమా మా నిదానిప - నీదానీసా - గమనిదనిపదనిసా - దనిరిససనినిదదమా గమనిదని పదనిసరిగమసా - సారిగమ గాస సనిద దానిససనిద పాదపదనీదామా దనిసరిగా మపమగసా సారిసనిదనీ దనిసరిగమ సా దనిరి సనిదమా గమపగరిసా సారిసనిధ ధనిపాధ నీ సా॥

### రచనలు

వర్ణము - చలమేల - ఆది

కృతి - మనసు విషయ - ఆది - త్యాగరాజు

కృతి - బుధమాశ్రయామి - ఝంప - దీక్షితార్

కృతి - నీదుమూర్తి ని - ఆది - పట్నం సుబ్రహ్మణ్యయ్యర్

కృతి - పార్వతీ కుమారం - రూపకం - దీక్షితార్

కృతి - పరాకేల నరస్వతి - రూపకం - తిరుపతి నారాయణ స్వామి

## దర్బారు

ఇది 22వ మేళకర్తయగు ఖరహర ప్రియ రాగములో జన్యము. ఉపాంగరాగము.

మూర్ఛన :-

ఆరోహణ - స రి మ ప ద ని సా

అవరోహణ - స ని స ద ప మ రి గా గా రి స ॥

(స ని ద ప మ రి గా రి స)

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, సాధారణ గాంధారము శుద్ధ మధ్యమం, చతుశ్రుతి దైవతము, కైశికి నిషాదమము. షాడవ వక్ర సంపూర్ణము. వర్జ్యరాగము. రక్తిరాగము, దీర్ఘ గాంధారము ఈ రాగమునకు వన్నె తెచ్చును. ఆరోహణ యందు గాంధారములేద్ర. గ, నిలు రాగచ్ఛాయాస్వరములు. నీనీ దప, గాగారిస రాగరంజక ప్రయోగములు. ఇది అన్ని వేళల పాడవచ్చును. దీనికి నాయకి చాలా దగ్గరి రాగము. ఇందలి గాంధారమునకు దర్బారు గాంధారము అంటారు.

**స్వల్ప రాగాలాపన**

రీ పమరీగాగా రిసరీ రిసనిపాప ధనిసరీ రీపమా దపమరీ గాగారిస రీసారీ పమాప దనీపా మపదప పమరీ మపదనిసాపా మాపా దానిసా సా రీపమరీ గాగారిస రిసనిసదప మపదనిసరి రిమపదనిసా సరిమపదనీప పాదపపమమా మాపమ మరిరీ రీమ సరీస రిసని సా షధనిపపామ మాపమ మరిరీ రీమ సరీస రిసనిసా పదనిసరీ రిసనిసా ॥

**రచనలు :-**

| | | | |
|---|---|---|---|
| 1 | వర్ణము | - | చలమేల - ఆది - తిరువత్తియూర్ త్యాగయ్యర్ |
| 2. | కృతి | - | యోచన - ఆది - త్యాగరాజు |
| 3. | కృతి | - | ముందు వెనుక - ఆది - త్యాగరాజు |
| 4. | కృతి | - | నారదగురు స్వామి - ఆది - త్యాగరాజు |
| 5. | రామాభి రామ | - | చాపు - త్యాగరాజు |

## కాంభోజి

ఇది 28వ మేళకర్తయగు హరికాంభోజి జన్యము. ఇది పురాతన రాగము. క,ట,ప,యా,ది సూత్రము ప్రకారము 72 పథకములో ఇముడుటకు కొరకు "హరి" అనే పదము, 'కాంభోజి' కి ముందు చేర్చి "హరి కాంభోజి"గా పెద్దలు చెప్పిరి.

మూర్ఛన :-

ఆరోహణ :- సరిగమపదస

అవరోహణ :- సనిదపమగరిస ॥

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, చతుశ్రుతి దైవతము కైశికి నిషాదము. కాకలి నిషాదము అన్య స్వరము. వర్జ్యరాగము. ఆరోహణలో నిషాదము వర్జ్య స్వరము. ఇది భాషాంగ రాగము. ఏక అన్యస్వర భాషాంగ రాగము. షాడవ సంపూర్ణ రాగము. "సానిపదసా", సనిపా అను ప్రయోగములో కాకలి నిషాదము. ప్రసిద్ధ కర్ణాటక రాగము. పెద్ద రాగములో ఒకటి. సర్వస్వర గమకవరీక రక్తి రాగము. మనోధర్మ సంగీతమునకు మంచి అనువైన రాగము. అన్ని రకములయిన రచనలు, వాగ్గేయ కారులు రచించిరి. విస్తృతంగా పాడుటకు మంచి అవకాశమున్న రాగము. భక్తి, శృంగార రసాన్ని వ్యక్తం చేయకలిగిన రాగము. ప్రాచీన గ్రంథములలో కూడా ఈ రాగము పేర్కొన బడినది.

గ్రహన్యాస స్వరములు :- స,ప,మ,గ,ద.

సభారంభమున పాడదగిన రాగము.

అన్ని స్వరములు జీవ (అంశ) స్వరములే

సంవాదులు :- స-ప, స-మ; రి-ప; గ-ద; మ-ని; రాగరంజక ప్రయోగములు మగపదసా - పదసా పా - సదపమగరిస మగసా - పదమా మగరిగసా - పసదప - పదరిసదపా - పదసరిగసా;

"కాంభోజ అనేది ఒక ప్రాంతం (దేశం) పేరయి వుండవచ్చుని, అచట నుండి ఈ రాగం వచ్చినందున, ఈ రాగమునకు కాంభోజ అనే పేరొచ్చి ఉండవచ్చుని చెప్పుదురు

**సంక్షిప్త రాగాలాపన :**

నీదాపా; పాదపమగ గామగరీ మగరీసా! సనిపాధా,సా పధా;! సా,రిగ రిసనీధా, పధా; సా; పదసరిగమా;; సరి గామా; పాదప మగమా రిగమా సరిగమా దపమగ మపా పా ------ మపదాప పదా; సా----- సా;ని నిదప దా;సా సా,ని నిదప దసా పదసా మపదసా సాని దపమగరిస సరిగమపద మగపదసరిగమ గరిసా దసరీగరి సనిదప దాసా! దసరిరీ రిసనిదపా పదసరి గామగరీ మగరీసా సానిని దదప పాదమగ పదాసా సారిసీ దాపా పాదమాగా గామగరీ మగరీసా సనిపా - ధా; సరీసా॥

**కొన్ని ప్రసిద్ధ రచనలు :**

1. గీతం - మందర ధరే - ఆది
2. తానవర్ణం - తరుణి - ఆది - పొన్నుస్వామి
3. అటతాళ వర్ణం - సరసిజనాభ - వడివేలు మరియు స్వాతి తిరునాళ్
4. కృతి - ఎవరిమాట - ఆది - త్యాగరాజు
5. కృతి - మాజానకి - ఆది - త్యాగరాజు
6. కృతి - శ్రీ రఘు వరప్రమేయ - ఆది - త్యాగరాజు
7. కృతి - శ్రీ సుబ్రహ్మణ్యాయ - రూపకం - దీక్షితార్
8. కృతి - మరక తవల్లీ - ఆది - దీక్షితార్
9. కృతి - కైలాస నాథేన - చాపు - దీక్షితార్
10. కృతి - కొనియాడిన - ఆది - వీణకుప్పయ్యర్
11. కృతి - నీవే నన్ను - ఆది - కృష్ణయ్యర్
12. కృతి - నీ భజన - ఆది - ముత్తయ్యభాగవతార్
13. కృతి - ఏమయ్యరామ - ఝంప - భద్రాచల రామదాసు
14. కృతి - మరి మరి నిన్నే - ఆది - త్యాగరాజు

# హంసధ్వని

ఈ రాగము 29వ మేళ కర్తయగు ధీర శంకరాభరణము నందు జన్యము.

మూర్ఛన :-

ఆరోహణ :- సరిగపనిస

అవరోహణ :- సనిపగరిస ॥

స్వరస్థానములు : షడ్జము, చతుశ్రుతిరిషభము, అంతర గాంధారము పంచమము, కాకలి నిషాదము.

ఔడవ రాగము వర్జ్యరాగము, ఆరోహణ, అవరోహణముల యందు మధ్యమ, నిషాదములు వర్జ్యములు, ఉపాంగ రాగము. గ,నిలు జీవ స్వరములు రక్తి రాగము. అన్ని రకములైన రచనలు ఇందు రచింపబడినవి.

సంవాదులు : స-ప, రి-ప; గ-ని; ప-స; పంచమమును గ్రహంచేస్తే, నాగ స్వరావళివస్తుంది.

**సంక్షిప్తరాగాలాపన**

గాపాగారిసా - పనిధా - నిసరిసరి - గాపా - గపనిపా - గాపా నిపా సా సానిపా గపనిసా సానిపా గపనిసరిగ సాని రిసనిపా పాగనిపా - గరిసనిపా - గపనిసరిగ గరిసనిపా గారిసనిపా - గపనిసా - నిగరి - నిరిని - పనిప - గపనిసరిసా గపనిసరిగా - గరిపగరిసా - సానిరిసనిపా - పాగనిపా - పగరి పగరిసా - సాని రిసనిప పాగనిపా పాగరిస॥

1. వర్ణము = జలజాక్ష - ఆది - మానాంబుచావడి వేంకట సుబ్బయ్య
2. కృతి - పగవారు - ఆది - పట్నం సుబ్రహ్మణ్య య్యార్
3. కృతి - వాతాపి - ఆది - దీక్షితార్
4. కృతి = శ్రీ రఘుకుల - ఆది - త్యాగరాజు
5. కృతి - రఘునాయక - ఆది - త్యాగరాజు

6. కృతి - వినాయకా - ఆది - వీణకుప్పయ్యర్

7. కృతి - గజవదనా - వీణకుప్పయ్యర్

8. కృతి - మనసుకరుగదేమో - రూపకం - పట్నం సుబ్రహ్మణ్యయ్యర్

# వసంత

ఇది 17వ మేళ కర్తయగు సూర్యకాంత జన్యము. ఉపాంగరాగము.

మూర్ఛన

ఆరోహణ : సగమదనిసా

అవరోహణ : సనిదమగరిసా ॥

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధరిషభం, అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, చతుశ్రుతి దైవతము, కాకలినిషాదము.

ఔడవ షాడవ రాగము, వర్జ్యరాగము, ఆరోహణలో రిషభ, పంచమములు, అవరోహణలో పంచమము, వర్జ్యము, రక్తి రాగము, గమకవరీక రాగము, చిన్న రాగము, "గ,మ,ద,ని 'రాగచ్ఛాయా స్వరములు జీవ స్వరములు స,మ,ద గ్రహ, న్యాస స్వరములు.

సంవాదులు : స=మ; గ=ద; గ=ని; మ=స॥

సాయంకాల రాగము, మంద్ర దైవతమునకు క్రింద సంచారములు లేవు, మంద్రదైవతము నుండి తారమధ్యమము వరకు బాగుంటుంది, శృంగార, భక్తి రసము, ఇది ప్రాచీన రాగము.

**ముఖ్య సంచారములు**

మా; మా;; మగమదామ గమదామా గమ గరిసా;; సనిరిసనిద దనిసా సాని సమాగ మదామ దనిద దనిసా సనిరిసనిద సనిదమ గమదనిసరిసా సగమగ రిసని గరిసని రిసనిద సనిదమ గమదనిసా సనిదమగా మగరిరిస సమగమ దనిసనిద దామాగా మగమదామ గమా గరిస సని ధనిసాని గరిసా॥

1. వర్ణము - నిన్నుకోరి -ఆది
2. కృతి - సీతమ్మమాయమ్మ - రూపకము - త్యాగరాజు
3. కృతి - రామచంద్రం భావయామి - రూపకము - దీక్షితార్
4. కృతి - పరమ పురుష - ఆది - స్వాతి తిరునాళ్
5. కృతి - నటనం - అట - గోపాలకృష్ణభారతి
6. తిల్లాన - ధీ, ధీం - ఆది - పల్లవి శేషయ్య
7. అష్టపది - లలిత లవంగల - ఆది - జయదేవ

# శ్రీరాగము

ఇది 22వ మేళ కర్తయగు ఖరహ్రియ జన్య ఉపాంగ రాగము.

మూర్ఛన :-

ఆరోహణ :- సరిమపనిసా

అవరోహణ :- సనిపమరి గరిస (సనిపదనిపమరిగరిస)

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, సాధారణ గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, చతుశ్రుతి దైవతము, కైశికి నిషాదము. ఔడవ వక్రషాడవ రాగము. ఘనరాగము. ఘనరాగములు ఐదింటిలో ఆఖరిది. శుభప్రదమైన రాగము. "పదనిపమ" అన్నప్పుడు మాత్రమే "దైవత" ప్రయోగం వస్తుంది. ఈ ప్రయోగం కూడా చాలా అరుదు.

"శ్రీ" అనే ఒక అక్షరం పేరుగల రాగం ఇది ఒక్కటే. త్రిస్థాయిలో పాడవచ్చును. ఎల్లవేళల పాడవచ్చును. "ఎందరో మహానుభావులు" శ్రీ రాగమునకు వన్నె తెచ్చినది. శాంత, కరుణరసములు. వాది స్వరములు :- స,ప,మ

సంవాదులు :- స=ప; స=మ; రి=మ; మ=ని; మ=స; ప=స.

జీవ స్వరములు :- స,మ,ప,ని,గ.

గ్రహన్యాస స్వరములు : స,రి,మ,ప,ని.

కొన్ని ప్రసిద్ధి రచనలు

1. వర్ణం - సామినిన్నే - ఆది -
2. కృతి - ఎందరో మహానుభావులు - ఆది - త్యాగరాజు
3. కృతి - యుక్తము కాదు - ఆది - త్యాగరాజు
4. కృతి - నామకుసుమములచే - ఆది - త్యాగరాజు
5. కృతి - శ్రీవర లక్ష్మీనమస్తుభ్యం - రూపకం - దీక్షితర్

# సావేరి

ఇది 15వ మేళ కర్తయగు మాయామాళవగౌళ రాగజన్యము. ఉపాంగ రాగము.

ఆరోహణ :- సరిమపదస

అవరోహణ :- సనిదపమగరిస ॥

స్వంస్థానములు :- షడ్జము, శుద్ధ రిషభం, అంతర గాంధారము శుద్ధ మధ్యమము, శుద్ధ ధైవతము, కాకలి నిషాదము.

ఔడవ సంపూర్ణ రాగము. కరుణ రసప్రధానమయిన రాగము. వర్జ్య రాగము. ఆరోహణ యందు గాంధార నిషాదములు వర్జ్యములు. గమక, వరీక, రక్తి రాగము. ప్రసిద్ధి రాగము. మలహరి రాగము - సావేరి రాగమునకు , చాలా దగ్గర. సావేరి లో 'ని' ఉన్నది. మలహరిలో లేదు. అంతేతేడా. అన్నియుజీవ స్వరములే.

సంవాదులు :- స-ప; స-మ; రి-ద; మ-సా; ప-స; గ-ని;

## సంక్షిప్త రాగాలాపన

మా;;రి గరిసా సరిమాపా మప దప పమగా,రి సరిరి సనిధ సరిమప దనిదపమ గా;రి రిగరీసా; సారిమా ఘపదపపమ గారిసా సరిమప దా మపదనినిపదా పదరిసని పదా సరిమపదరిసని పదా మపదసా సా;నిదపమ గరిసరిమపదసా మపదసా రిగరి సానిదా పదాసా దగా రిసని దరిరిసని దపమ పదసా పదసరిమారి సరిపమ గరిసా మప దరిసనిదా దపమ గారి సరిపమగరి రిగరీసా సారిస నిదదా పాదసా॥

**కొన్ని ప్రసిద్ధ రచనలు**

1. వర్ణం - సరసుడా - ఆది.
2. కృతి - రామబాణ త్రాణ - ఆది - త్యాగరాజు
3. కృతి - శంకరి శంకురు - త్రిశ్రగతి ఆది - శ్యామా శాస్త్రి
4. కృతి - ఆపద్బాంధవుడు - ఆది - శ్యామా శాస్త్రి
5. కృతి - కరికల భముఖం - ఝంప - దీక్షితార్
6. పదం - బాగాయెనీవగలెల్ల - చాపు - క్షేత్రయ్య

# శ్రీరంజని

ఇది 22వ మేళ కర్తయగు ఖరహర ప్రియ జన్యము ఉపాంగరాగము.

మూర్ఛన :

ఆరోహణ :- స రి గ మ ద ని సఁ

అవరోహణ :- సఁ ని ద మ గ రి స ॥

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, సాధారణ గాంధారము, శుద్ధ మధ్యమము, చతుశ్రుతి ధైవతము, కైశికి నిషాదము. వర్జ్యరాగము, పంచమము వర్జ్యము షాడవ రాగము. కరుణ, శృంగార రస ప్రధానమయిన రాగము. ఎల్లవేళల పాడవచ్చును. హిందు స్థానీ సంగీతమున "భాగేశ్రీ" అని పిలువబడుచున్నది. రి, గ, ద, ని, రాగచ్ఛాయా స్వరములు. గమక, వరీక, రక్తి రాగము.

సంవాదులు :- స-మ; రి-ద; గ-ని; మ-స;

అన్ని స్వరములు గ్రహ, న్యాస స్వరములే.

మంద్ర మధ్యమము నుండి తారమధ్యమము వరకు పాడవచ్చును. మనోధర్మ సంగీతమునకు మంచి అనువైన రాగము.

### సంక్షిప్త రాగాలాపన

మమాగ రిగారి రీసా - రిగగమా నిదమ మగరీ గా,రి రిస నిసరిగారి రిస గమదమ మగారి - రిగమా - నిసరిగమా రీగమ గరిస రిగమా గమదని నిదదామా మగమా దాదా మదనిదనీ రిసనిద దనిసా; మదనిసా గమదనిసా గమదనీద నీసా నిసరీగరిస సాగరి సనిద నిసనినీ; దమా; దమగరిగా, గమగరిస నిధనిసా, నిసరిగా గమదనీ, సరిగమా మగరిస నిదమా గమదమగరీ సనిగారిస సరీసనిదనీసా ॥

### కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | |
|---|---|---|---|
| 1 | కృతి | - | మారు బల్క - ఆది - త్యాగరాజు |
| 2. | కృతి | - | సొగసుగా - రూపకము - త్యాగరాజు |
| 3. | కృతి | - | భువిని దాసుడనే - ఆది - త్యాగరాజు |
| 4. | కృతి | - | బ్రోచే వారెవరే - ఆది - త్యాగరాజు |
| 5. | కృతి | - | సరిఎవ్వరే - ఆది - త్యాగరాజు |
| 6. | కృతి | - | శ్రీ దుంద్గురే - ఖండ ఏక - దీక్షితార్ |

## హిందోళ

ఇది 8వ మేళ కర్తయగు హనుమత్తోడి జన్యము.

మూర్ఛన :-

ఆరోహణ :- స గ మ ద ని స

అవరోహణ :- స ని ద మ గ స ॥

స్వరస్థానములు :- షడ్జము, సాధారణ గాంధారము, శుద్ధ మధ్యమము, శుద్ధ ధైవతము కైశికి నిషాదము. ఔడవ రాగము గమక, వరీక, రక్తి రాగము వర్జ్యరాగము. రిషభ, పంచమములు వర్జ్య స్వరములు. ఔడవ రాగములలో చాలా ప్రసిద్ధి పొందిన రాగము. మిక్కిలి మనోహరమయిన రాగము. అన్నికోమల స్వరములగుట వలన చాలా కోమలంగా, రుచిగా ఉండే రాగము. త్రిస్థాయి రాగము. వాది స్వరములు స-మ. అన్ని స్వరములు జీవన స్వరములే మరియు గ్రహన్యాస స్వరములు.

మనోధర్మ సంగీతము పాడుటకు మంచి అనుకూలమైన రాగము. పూర్వము ఈ రాగమును చతుశ్రుతి ధైవతముతో పాడెడి వారట. ఇప్పుడు చాలా వఱకు అందరూ శుద్ధ ధైవతముతోనే పాడుతున్నారు. ఈ రాగము అన్ని వేళల పాడవచ్చును. హిందుస్థానీ రాగములో దీనిని "మాల్ కోస్" అంటారు.

**కొన్ని రచనలు**

1 కృతి - సామ జవరగమనా - అది - త్యాగరాజు
2. కృతి - మనసులోని - అది - త్యాగారాజు
3. కృతి - నీరజాక్షి కామక్షి - రూపకం - దీక్షితార్
4. కృతి - భజరే గోపాలం - అది - సదాశి బ్రహ్మేంద్ర.

# వర్ణ లక్షణము

స్వరావళి నుండి గీతములకు వరకు నేర్చుకొనిన తరువాత సంగీత విద్యార్థులు ఈ వర్ణములను నేర్చుకొందురు. సంగీత శిక్షణలో "వర్ణములు" చాల ముఖ్యమయినవి. ఇవి నేర్చుకొనుట వలన రాగము యొక్క జ్ఞానము ఏర్పడును. వర్ణములు అభ్యాస రచనలు మాత్రమేకాక సంగీత కచేరీల యొక్క రచనలుగా కూడా ప్రసిద్ధి పొందినవి. వర్ణములు నేర్చుకొనిన తరువాత ఏ రచననైనను సులభముగా పాడవచ్చును. వాయించవచ్చును. వర్ణములు రచించుటకు సంగీత పాండిత్యము, నైపుణ్యము చాలా అవసరము. వర్ణమును రచించుటకు ఆరాగము యొక్క లక్షణము పరిపూర్ణముగా తెలిసియుండవలెను. కృతుల కంటే వర్ణముల సంఖ్య చాల తక్కువ. వర్ణ రచయితలు బహుకొద్ది మంది మాత్రమే కలరు. ఇందు సాహిత్యము తక్కువగా ఉండును వర్ణములు ధాతు (స్వర) ప్రధాన రచనలు. భక్తి రసముగానీ శృంగార రసము కాని ఉండును. చాలా వఱకు నాయికా నాయక భావమే ఉండును. వర్ణమును ముఖ్యముగా 2 భాగములుగా విభజించిరి.

1. పూర్వంగము :- అనగా పల్లవి, అనుపల్లవి మరియు ముక్తాయి.
   పల్లవికి , అనుపల్లవికి సాహిత్యముండును.

2. ఉత్తరాంగము :- ఎత్తుగడ పల్లవి, ఎత్తుగడ స్వరములు ఉండును. (చరణము, చరణస్వరములు) చరణమునకు (ఎత్తుగడ పల్లవి) మాత్రమే సాహిత్యము ఉండును. కొన్ని వర్ణముల చరణ స్వరములకు కూడా సాహిత్యము ఉండును. కానీ చాల అరుదు. సాధారణము 4 ఎత్తుగడ స్వరము లుండును. చరణము మాత్రము 1 ఆవర్తము ఉండును. మరల చరణ సాహిత్యము పాడినతరువాత ఎత్తుగడ స్వరము పాడి చరణ సాహిత్యము పాడుట ఆచారము. అన్ని ఎత్తుగడ స్వరములకు ఇదే వర్తించును.

**వర్ణములు రెండు విధములు**

1. తాన వర్ణము

2. పదవర్ణము

తానవర్ణములకు, పదవర్ణములకు పైన చెప్పిన లక్షణములే వర్తించును.

1. తాన వర్ణములు వాడుకయందు 2 విధములు
2. పెద్ద వర్ణములు

1) చిన్న వర్ణములు :- ఆది, రూపక, ఝంప, త్రిపుట వంటి తక్కువ అక్షరములు గల చిన్న తాళములందు రచింపబడిన వర్ణములు చిన్న వర్ణములందురు.

2 పెద్దవర్ణములు :- ఎక్కువ అక్షరములు గల తాళములందురచింపబడినవి. అనగా ఖండజాతి అట, తాళము, ఉదా:- విరిబోణి, భైరవి రాగము - ఖండ జాతి అట తాళము. మరియు ఇంకొక ఉదాహరణ :- సరసిజనాభ - కాంభోజి రాగము-అట తాళము. భైరవి రాగములోని విరబోణి - పచ్చిమిరియం ఆది అప్పయ్య గారి రచన. కాంభోజి రాగములోని సరసి జనాభ శ్రీస్వాతి తిరునాళ్ గారి రచన.

తానవర్ణ సుప్రసిద్ధ రచయితలు :- పచ్చిమిరియం ఆది అప్పయ్య, కొంతి వెంకట సుబ్బయ్య, శ్యామశాస్త్రి, పల్లవిగోపాలయ్యర్, రామస్వామి దీక్షితులు, వీణకుప్పయ్యర్, తిరువత్తి యూర్ త్యాగయ్యర్, స్వాతి తిరునాళ్, మానాంబు చావడి వెంకటసుబ్బయ్య, మహావైద్యనాథయ్యర్, పట్నం సుబ్రహ్మయ్యర్, రామనాథ్ శ్రీనివాసయ్యంగార్, పల్లవి శేషయ్య, మైసూరి సదాశివరావు.

2) పదవర్ణము :- పదవర్ణములు ధాతు మాతు (స్వర, సాహిత్య) ప్రధాన రచనలు. పల్లవి, అనుపల్లవి, ముక్తాయి పూర్వ భాగము. చరణము, (ఎత్తుగడ పల్లవి) ఎత్తు గడ స్వరములు ఉత్తరభాగముగను చెప్పబడును. పదవర్ణములనే చౌక వర్ణములనియు వాడుటకలదు. పద వర్ణము సంపూర్ణగా సాహిత్యము కలిగి యుండును. దీనియందు ప్రతిభాగమునకును సాహిత్యము వుండి శృంగార రసముతో కూడి ఉండును. దీనికి చక్కని ఉదాహరణ :- 1) ఏమగువ - ధన్యాసి - ఆది - మైసూరు సదాశివరావు.

2) ఎంతనినే - ఖమాసు - రూపకం - సుబ్బరామదీక్షితార్. పదవర్ణములు నృత్యము లేక నాట్యము నందు ప్రదర్శించుటకు చాలా ఉపయోగింపబడుచున్నవి. ఇందలి సాహిత్యము శృంగార రసముతో కూడి యుండును. వీటి యందు అనేక విధములైన అభినయములను చేయుటకు ఎంతో అవకాశము కలదు. సాధారణముగా పదవర్ణములు నాయికా భావముతో ఉండెడివి. ఒక కాలమునందు రాజులు ఏలికలు. వారే సంగీత పోషకులు. కనుక సంగీత పోషకులను ప్రశంసించే విధముగా సుబ్బరామ దీక్షితుల వారు పదవర్ణమును రచించిరి. ప్రసిద్ధ పద రచయితలు :- కార్వేటి నగర గోవింద సామయ్య, కూవన సామయ్య, రామస్వామి దీక్షితులు, సుబ్బరామదీక్షితులు, ముత్తుస్వామి దీక్షితులు, వడివేలు, పల్లవి శేషయ్య, మైసూరు సదాశివరావు, స్వాతి తిరునాళ్, తంజావురు పొన్నయ్య సోదరులు, కుంభకుడి కృష్ణయ్యర్ మొదలగు వాగ్గేయకారులు. ప్రసిద్ధ పద రచయితలు.

సుబ్బరామ దీక్షితుల వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో కొన్ని అమూల్యమయిన చౌక వర్ణములు స్వర పరచి వ్రాయ బడినవి.

రాగమాలికావర్ణములు :- వేరు వేరు అంగములు వేరు వేరు రాగములలో ఉండును. నవరాగమాలిక, దిన రాగ మాలిక అనే రాగమాలికా వర్ణములు కలవు. ఉదా :- వలచివచ్చి - నవరాగమాలిక - ఆది - పట్నం సుబ్రహ్మణ్యయ్యర్.

# జీవిత చరిత్రలు

## వీణకుప్పయ్యర్

వీరు 18-19 శతాబ్దములకు చెందినవారు. శ్రీ త్యాగరాజుస్వామి ప్రీతి పాత్రులైన ముఖ్య శిష్యులు. మంచి పేరు, కీర్తి పొందినవారు. వీరు మ ద్రాసు సమీపములోని 'తిరువత్తియూరు' నందు జన్మించిరి. తండ్రి పేరు సాంబమూర్తిగారు. సాంబమూర్తిగారు అద్భుతమైన ప్రతిభ గలవారు. వీణావాదకులు మరియు గొప్పగాయకులు. "సాంబడు వాయించాలి, సాంబడే (ఈశ్వరుడే) వినాలి" అని ప్రజలు, సాంబమూర్తిగారి సంగీత ప్రతిభ గూర్చి చెప్పుకొనెడి వారట.

వీణకుప్పయ్యర్ తమిళ బ్రాహ్మణుడు. భరద్వాజస గోత్రికులు. వీరు చాలా చిన్న తనము నందే సంగీత సాహిత్యములలో గొప్ప పాండిత్యము సంపాదించిరి. వీరు వీణా వాద్యమునందు, గాత్రము నందు మంచి ప్రావీణ్యత పొందిరి. కనుకనే త్యాగరాజ స్వామి వారికి వీణకుప్పయ్యర్ గారంటే అమిత ప్రేమాభిమానములు. నారాయణ గౌళ రాగములో విశేష ప్రతిభ కలవాడగుటచే "నారాయణ గౌళ కుప్పయ్యర్" "పాట కుప్పయ్యర్" అని చెప్పుకొనిడి వారట. వీరు "గానచక్రవర్తి" అనే బిరుదు పొందిరి.

"నారాయణ గౌళ" ఉభయ వక్రరాగము. కష్టతరమైన రాగములో "మగువ" అనే అట తాళ వర్ణమును చక్కటి రంజక ప్రయోగములతో రచించిరి. కనుకనే "నారాయణ గౌళ కుప్పయ్య" అనే బిరుదు పొందిరి.

శ్రీ వేణు గోపాలుడు వీరి కులదైవము. ప్రతి సంవత్సరము 2 సార్లు ఉత్సవములు జరిపెడి వారు. ఆ సమయమునందు ప్రఖ్యాత విద్వాంసులకచేరీలు 10 రోజులు ఏర్పాటు చేసెడివారు. ఒకటి చైత్రపౌర్ణమికి, 2 వినాయక చవితికి, ఈ గాన సభల ఏర్పాటు జరిగెడిది. శ్రీ రాధారుక్మిణీ సమేతుడయిన వేణు గోపాలుని అలకంరించి తమ ఇంటి హాలులో పెట్టి పూజలు చేసెడి వారు. ఒక సారి ఉత్సవముల సమయములో శ్రీ త్యాగారాజస్వామి అచట నుండుట తటస్థించినది. ఆ జగన్మోహనుడైన వేణుగోపాలుని చూచి, తన్మయత్వముతో "వేణుగాన లోలునిగన

వేయికన్నుల కావలెనె" అనే కేదారగౌళ కృతిరచించిరి. వీణకుప్పయ్యర్ గారు తమ రచనల యందు "గోపాలదాస" అను ముద్రనే వాడిరి.

కుప్పయ్యగారు కొన్ని సంవత్సరముల తరువాత మద్రాసు నందే నివాస మేర్పరచుకొని, ముత్యాల పేటలోని రామస్వామి వీథిలో నివసించిరట. వీరి కుమారులు తిరవత్తియూర్ త్యాగయ్యర్ గారు ఎప్పటి వలెనే గాన సభలు ఉత్సవములు జరిపెడివారు. కుప్పయ్యగారికి ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు సంతానము లేదు. త్యాగరాజస్వామివారు వీరింటికి విచ్చేసి వెళ్ళిన తరువాత వీరికి కుమారుడు జన్మించెను కనుకనే తన కుమారునికి త్యాగయ్యర్ అని పేరుపెట్టిరి.

కుప్పయ్యగారు అనేక వర్ణములు, కృతులు తిల్లానలు రచించిరి. తానవర్ణ రచయితగా వీరికి గొప్ప పేరు. మంచి పాండిత్య ప్రతిభ కలవారు. వీరు తమ రచనలను తెలుగులోను, సంస్కృతములోను రచించిరి. రీతి గౌళ, నారయణ గౌళ రాగములలో అత్యద్భుతముగా వర్ణములు రచించిరి. కృతుల రచనల యందు, వారి గురువుగారైన శ్రీ త్యాగరాజ స్వామి యొక్క పోకడలు కనిపించును. కృతుల యందు చిట్ట స్వరములు వ్రాయుట వీరికి చాలా మక్కువ. మధ్యమకాల సాహిత్యములతో రచనలను అద్భుతముగా రచించిరి.

**వీరి శిష్యులలో ముఖ్యులు**

1. తిరువొత్తియూర్ త్యాగయ్యర్ (కుమారులు)
2. పల్లవి సీతారామయ్య
3. ఫిడేల్ పొన్ను స్వామి
4. కొత్త వాసల్ వేంకట్రామయ్యర్.

గురువుగారి వలెనే వీరు కూడా పంచరత్నములు వ్రాసిరి. అవి. 1 వేంకటేశ్వర పంచరత్నములు

1. మమ్ముబ్రోచు - సింహేంద్ర మధ్యమం - ఆది
2. నన్నుబ్రోవ - ముఖారి - ఆది
3. సరోజాక్ష - సావేరి - ఆది

4. నీవే దిక్కని - దర్బారు - అది

5. బాగునీరగను - శంకరాభరణం - రూపకము.

**శ్రీ కాళహస్తీశ్వర పంచరత్నకృతములు**

1. కొనియాడిన - కాంభోజి - ఆది

2. నన్ను బ్రోవరాదా - సామ - ఆది

3. బిరాన నను బ్రోవ - హంసధ్వని - ఆది

4. సామగానలోల - సాళగ భైరవి - అది

5. సేవింతమురా - శహన - ఆది

**శ్రీ తిరువత్తియూర్ త్రిపురసుందరీ అమ్మ వారిపై రచించిన 8 కృతులు**

1. తామసమేలనమ్మ - సురటి - రూపకము

2. నామొరాలకించి - ధన్యాసి - రూపకము

3. నిన్నే నెరనమ్మితి - భైరవి - రూపకము

4. పర దేవీ నీ పాదములే - సురటి - రూపకము

5. తల్లీ నా మీద ఇంతదయ - సురటి - రూపకము

6. నీ సహాయములేని - దేవగాంధారి - రూపకము

7. జో జో జో జో దేవి - కేదార గౌళ - రూపకము

8. నీ దివ్య పాదములకు - సురటి - రూపకము

ఇవి కాక మానస కీర్తన ఖమాసు రాగములో "పరమాత్ముని మానసముగన" వ్రాసిరి.

వీణ కుప్పయ్యర్ గారికి ముగ్గురు కుమారులు వారు కృష్ణ స్వామి, రామస్వామి, త్యాగయ్యర్. వీరిలో త్యాగయ్యర్ గొప్ప వాగ్గేయ కారులు. విద్వాంసులు.

కుప్పయ్యగారు త్యాగరాజు స్వామి గారి ముఖ్య శిష్యులలో ఒకరు. రచనలను రచించుటను అయ్యగారి వద్దనుండి నేర్చుకొనిన వారిలో ముఖ్య శిష్యులు. "కనికరము

లేకపోయే" (ఆనందభైరవి) "మనవ్యాలకింపవేదేవి' (ఖమాను), "నామొరలకించి" (ధన్యాసి) "ఇంత పరాకేలనమ్మ" (బేగడ), "జగదభిరామ" (కానడ), 'పరాకేల జేసేవు" (గౌరీ మనోహరి) మొదలగు కృతులు చాలా ప్రసిద్ధి పొందినవి. కుప్పయ్యర్ గారుకొవ్వూరి ఆస్థాన పండితులు. అనేక రచనలు చేసిరి. వీరు (1917లో పరమ పదించిరి (చనిపోయిరి).

## తిరువొత్తియూర్ త్యాగయ్యర్

వీరు 19వ శతాబ్దికి చెందినవారు. వీరు వీణ కుప్పయ్యగారి 2వ భార్యకుమారులు. వీణ కుప్పయ్యగారు త్యాగరాజస్వామి ముఖ్య, ప్రియ శిష్యులు. 20 సంవత్సరములు గురువు గారైన త్యాగరాజ స్వామితో ఉండుటచే, గురువుగారి బాణి, శైలి కుప్పయ్యగారికి అలవడినవి. కుప్పయ్యగారింటికి త్యాగరాజ స్వామి విచ్చేసి, వెళ్ళిన తరువాత కుమారుడు కలుగుటచే కుప్పయ్యగారు తన కుమారునికి త్యాగరాజ స్వామి పేరు పెట్టిరి. కుప్పయ్యగారు, సంగీత సాహిత్యములలో తన కుమారుని ప్రతిభావంతునిగా తీర్చి దిద్దిరి. త్యాగయ్యర్ మద్రాసులోని ముత్యాలపేటలో, నివశించుటచే "ముత్యాలపేట త్యాగయ్యర్" అనియు, స్వరకల్పనలో నిధి యగుటచే "స్వరసింహ" త్యాగయ్యర్ అనియు చెప్పబడెను. అన్ని విధముల తండ్రికి తగిన తనయునిగా పేరు తెచ్చుకొనిరి. తండ్రిగారివలెనె వీరు కూడా తమ రచనలయందు వేణు గోపాల ముద్రనేవాడిరి.

ప్రారంభదశలో, వీణ కుప్పయ్యగారి శిష్యులైన ఫిడేల్ పొన్ను స్వామి గారి వద్ద, త్యాగయ్యర్ గారు సంగీత శిక్షణ పొందిరి. తమ జీవితమంతయు సంగీతమునకే అర్పించిరి. పెద్ద విద్వాంసులందరూ, వీరి వద్దకు వచ్చి, తమ సందేహములను నివృత్తి చేసుకొనెడివారు. వీరు పల్లవి పాడుటలో, స్వరకల్పన చేయుటలో మంచి పాండిత్య ప్రతిభ గలవారు. వీరికి చాలా మంది శిష్యులు కలరు. వీరిలో ఎక్కువమంది పేరు ప్రఖ్యాతులు గలవారు. అటువంటి వారిలో పాన్నైపిళ్ళై ఒకరు. సంగీత విద్వాంసులకి, సంగీతాభిమానులకు వీరిల్లు కూడలి. (ముఖ్య ప్రదేశము)

అచ్చటచేరి సంగీతమును ఆరాధించి, ఆస్వాదించి, ఆనందించెడివారు. 1800 శతాబ్ది అఖరున, 1900 శతాబ్ది ప్రారంభములో వీరియొక్క ప్రతిభతో వారిల్లు సంగీత పీఠమయినది.

తంత్రివలెను వీరును గోకులాష్టమి, చిత్రపూర్ణిమ, వినాయకచవితి మొదలగు ఉత్సవములు జరిపెడివారు. పేరు ప్రఖ్యాతి పొందిన విద్వాంసులందరూ ఈ ఉత్సవములందు పాల్గొనెడెడివారు. ఆ ఉత్సవములలో పాల్గొనుట వారి అదృష్టముగా భావించెడివారు.

వీరి రచనలు ప్రత్యేకతను కలిగియున్నవి. రాగ భావముతో రసపుష్టితో నిండి యున్నవి.

తంత్రివలెను వీరు వైణికులు. (వీణ విద్వాంసులు). వీరిరువులు తాన వర్ణ వాగ్గేయకారులు. గాత్ర విద్వాంసులకి, వాద్య విద్వాంసులకీ కూడా ఈ వర్ణములు ఎంతో ఉపయోగకరమైనవి.

వీరు దర్బారురాగములో "చలమేల" ఆదితాళవర్ణమును రచించిరి. వీరీ వర్ణమును రచించినపుడు ఒక సంఘటన జరిగినది. అది విద్వాంసులందరూ శ్రీ సింగరాచార్యుల వారింటిలో చేరిరి. దర్బారు రాగములో వర్ణము వ్రాయవలెనని అందరూ అనుకొనిరి. మొదట ఇద్దరు విద్వాంసులు దర్బారు రాగములో వర్ణమును రచించిరి. అపుడు త్యాగయ్యర్ గారి వంతు వచ్చినది. త్యాగయ్యర్ గారు దర్బారు రాగములో "చల మేల" ఆది తాళ వర్ణమును వ్రాసి, సమర్పించిరి. వీరి వర్ణమును వినిన వెంటనే విద్వాంసులందరూ తమ దర్బారు రాగ వర్ణమును చించిపారవేసిరి. దీనికి త్యాగయ్యక్ గారి ప్రతిభే నిదర్శన.

రాగమాలికలను అద్భుతముగా రచించుట వీరి ప్రత్యేకత. మొట్టమొదట, భైరవి, అఠాణా, కాంభోజి కళ్యాణి మరియు సురటి రాగములలో నారాయణ తీర్థుల తరంగములకు బాణిని (Tune) కూర్చిరి. వీటికి చిట్ట స్వరములను, భైరవికి మకుట స్వరమును కూర్చిరి.

"శ్రీరమణ పద్మనయన"కు ధాతువును కూర్చిరి. వీరు రెండు పుస్తకములను రచించిరి 1) పల్లవి స్వరకల్పవల్లి 2) సంకీర్తనావళి. ఈ పుస్తకములను వీరు రచించినందుకు, సంగీతలోకమంతయు వీరికి ఋణపడియున్నది.

ఈ రెండు పుస్తకములు 1900 సంవత్సరములో మరియు 1917 సంవత్సరములో తెలుగులో ముద్రింపబడినవి. తరువాత ఇవి మరల ముద్రింపబడలేదు. 1971వ సంవత్సరములో కేంద్ర ప్రభుత్వ మరియు తమిళనాడు ప్రభుత్వ సహాయముతో, టి.వి. రంగనాథన్ గారు "పల్లవి స్వరకల్పవల్లి"ని ముద్రించిరి.

2వ పుస్తకమయిన "సంగీత రత్నావళి" మరల ఇంతవరకు ముద్రింపబడలేదు. కనుక వీరి రచనల యొక్క ప్రాముఖ్యత వెలుగు చూడలేదు. తన "స్వరకల్పవల్లి" యందు వివిధములైన తాళములతో ఎత్తుగడ పల్లవులకు 1/2, 1, 2, 4, 8 మరియు 16 అవృత్తములతో రచనలు కావించిరి. రకరకములయిన స్వర ప్రస్తారములను వ్రాసిరి. వీరి రచనలు సాధన చేసినచో సాధకులకు ఏ రాగములోనైనా, ఏ తాళములోనైనా ప్రతిభ ఏర్పడుననుట నిస్సందేహము.

"స్వరకల్ప వల్లి"యందు 53 కృతులు, 9 ఆదితాళ వర్ణములు, 5 అట తాళ వర్ణములు, కాళహస్తీశ, వేంకటేశ పంచరత్నములు మరియు రాగ మాలికలు కలవు. కానీ 5 ఆదితాళ వర్ణములు, 5 అట తాళ వర్ణములు మరియు 2 రాగ మాలికలు మాత్రమే, ఇప్పుడు కలవు. ఒక్కకృతికూడా నేడు కనిపించుటలేదు.

కానీ సంగీత రత్నావళి యందు, 4 వర్ణములు, కులదైవమైన వేణుగోపాలుని మీద అష్టోత్తరకృతులు (108) మొదలగు రచనలు కలవు. అష్టోత్తర కృతులు రచించిన ప్రప్రథమ వాగ్గేయ కారుడు. వీరి తరువాత సంగీత కళానిధి శ్రీ హరి కేశ నల్లూర్ ముత్తయ్య భాగవతార్ అష్టోత్తర కృతులను రచించిరి.

అష్టోత్తరమునకు ముందు 3 ప్రార్థనలను వ్రాసిరి. అవి 1) కాపాడు గణ నాథా ధన్యాసిరాగము 2) సరస్వతి నన్నెపుడు - కళ్యాణి రాగము 3) త్యాగరాజ స్వామి గురుని - ఖరహర ప్రియరాగములోను కలవు. ఈ కీర్తనయందు స్వామివారిని కీర్తించిరి. "కష్టములు తీర్చినను" పున్నాగవరాళి రాగముతో ప్రారంభించిరి. 108 కృతులను భగవంతునికి సమర్పించిరి. 108 అష్టోత్తరకృతులను 102 ఆది తాళములోనూ, 5 రూపకతాళములోను మరియు త్రిపుట తాళములో చేసిరి. 108 కృతులను వివిధ రాగములలో చేసిరి. వీరు రాగములను ఎంపిక చేసి కొనుటలో ప్రత్యేకతను కలిగి యున్నారు. 1 మొదలు ఐదు (5) ప్రథమ ఘన పంచకములు (నాట, గౌళ, ఆరభి,

వరాళి, శ్రీ) లోనూ, (రెండవ) ఐదును ద్వితీయ ఘన పంచకములలో (రీతిగౌళ, నారాయణ గౌళ, కేదారం, నాటకురంజి, బౌళి), నవరత్న మాలికను ఏర్పరచిరి. అష్టోత్తరకృతులలో ప్రసిద్ధరాగములు, అపూర్వ రాగములు వాడిరి. 19 శుద్ధ మధ్యమ రాగములు, 11 ప్రతి మధ్యమ రాగములు 8 ఇతర రాగములు వాడిరి. మిగిలిన 68కి జన్య రాగములు వాడిరి. 21 ప్రతి మధ్యమ జన్య రాగములు.

ఘోషిణి, సింహళమ్, శారదా భరణమ్, హంస నారాయణి, లోక రాక్షానునని, మేచకాంగి, పూష కళ్యాణి, శేష నాదమ్, సింహారవము, దేశియగానవారధి, గానకుసుమావళి, రత్నభాను, రత్నకాంగి, చూర్ణికా వినోదిని, హంసగిరి మొ॥ అపూర్వ రాగములలో రచించిరి. వీరికి ముందువారు గాని, తరువాతవారు గానీ ఈ రాగములు 2, 3 మినహా ఎవరూ ఉపయోగించలేదు. ముత్తయ్య భాగతార్ ఈ రాగములలో కొన్ని వాడిరి. అట్లు వాడుటకు త్యాగయ్యరే మార్గదర్శికులు (స్ఫూర్తి). ముత్తయ్య భావతార్ కంటే త్యాగయ్యర్ గారు పెద్దవారు.

వీరి రచనలలో చిట్ట స్వరములు కనిపించును. 50 కృతులను మధ్యమ కాల చిట్ట స్వరములను రచించిరి. మంచి చక్కటి భాషతో అందమైన చిట్ట స్వరములతో వీరు, కృతులను ఆకర్షణీయముగా రచించిరి.

వీరి కృతుల సాహిత్యమునందు - ఆది ప్రాస, అనుప్రాస, యతి మొదలగునవి అమర్చిరి. ఆది ప్రాసకు ఉదా:- కృతి "ఇటువంటి" పంతు వరాళి రాగ చరణంలో తల్లి - వుల్ల - చల్ల మొదలగునవి. ఈ విధముగా అనుప్రాసయతి కూడా తమ కృతుల యందు చూపెట్టిరి.

వీరు సాహిత్యములో ఇతి హాస పురాణగాధలు అమర్చిరి. మణిరంగురాగ కృతి "సరసీరుహనయన", యందు గజేంద్ర మోక్షము, ద్రౌపదివస్త్రాపహరణము మొదలైనవి వ్రాసిరి. ఇదే విధముగా అజా మీళో పాఖ్యానము, వామ నావతారము మొదలగునవియూ వారి కృతులలో రచించిరి. వీరి రచనలతో చిర స్థాయిగా సంగీత లోకములోనిలిచిరి.

# పట్నం సుబ్రహ్మణ్యయ్యర్

వీరు 1845వ సంవత్సరములో తంజావూర్‌లో జన్మించిరి. తండ్రి భరతం వైద్యనాథయ్యర్, తాత గారు, భరతం పంచనాథ శాస్త్రి. పట్నం సుబ్రహ్మణ్యర్ గారు పల్లవి విద్వాంసులు మరియు గొప్ప వాగ్గేయకారులు. అష్ట సహస్ర బ్రాహ్మణుడు. శ్రీ త్యాగరాజ స్వామి శిష్య పరంపరలోనివారు. వీరి తాతగారు పంచనాథ శాస్త్రిగారు, తంజావూర్ శరభోజి మహారాజావారి ఆస్థాన విద్వాంసులు.

మేనమామగారైన మెలట్టూర్ గణపతి శాస్త్రి గారి వద్ద వీరు ప్రప్రథమున సంగీతాభ్యాసమొనర్చి ప్రారంభించిరి. తరువాత మానాంబుచావడి వేంకట సుబ్బయ్యగారి వద్ద సంగీత విద్య నభ్యసించిరి. మానాంబు చావడి సుబ్బయ్యగారు త్యాగరాజస్వామి ప్రియ శిష్యులు మరియు బంధువు.

పట్నం సుబ్రహ్మయ్యర్ గారు అపారసాధన చేసిరి. కరకుగా, లాలిత్యం లేని వారి కఠిన గాత్రమును అపార సాధనతో పట్టుదలతో, గాత్రమును, సంగీతమును సాధించిన సంకల్పసిద్ధుడు. 30వ ఏట గురువుగారి ఆశీర్వచనముతో, సంగీత జ్ఞునిగా తన జీవనము ప్రారంభించిరి. 32 ఏట పెండ్లి చేసికొని, తిరువయ్యార్ వచ్చి స్థిరపడిరి. వారి పేరు ప్రఖ్యాతులు అన్నిచోట్లకు వెల్లడి అగుట ప్రారంభమయ్యెను. జమీందారులు, రాజులు, ధనికులు వారిని ఆహ్వానించి సన్మానించెడివారు. త్యాగరాజ స్వామి వారి యొక్క కృతులలోని అర్థ, భావ, సాహిత్య, లాలిత్యమును, చూపుటలో వీరికి ఎవరూ సమానము కారు. వీరికి వీరే సాటి.

వీరికి చాలా ఇష్టమైన త్యాగరాజ స్వామి కృతులు :- శుద్ధ సావేరి రాగములోని "దారిని తెలుసు కొంటి", బేగడ రాగ "నాదో పాసన" ఖరహరప్రియ "విడముసేయవే" మరియు మోహన రాగ "భవనుత". అపరూప రాగములను కూడా వీరు విస్తృత ఆలాపనచేసెడివారు. సంగీతజ్ఞులకు, సంగీత రసికులకు వీరి కచేరీ వీనులకు విందు గూర్చెడిది. అపూర్వరాగములయిన నారాయణి, సింహవాహిని, కన్నడ, మందారి రాగములను అద్భుతముగా పాడుటయే గాక, ఈ రాగములలో కృతులను రచించిరి. వారి సంగీతకచేరీల యందు ప్రతిభతో కూడిన తానము, పల్లవి ఎక్కువ చోటు

చేసుకొనెడివి. అప్పటికప్పుడు పల్లవిని, వివిధ గతులతో కూడిన తాళములను అద్భుతముగా, ప్రదర్శించెడివారు.

### వారి, బేగడ రాగ ప్రత్యేకత

బేగడరాగము వారికి చాలా ఇష్టమయిన రాగము. ఈ రాగము పాడుట వారి ప్రత్యేక నైపుణ్యము. వారిని బేగడ సుబ్రహ్మణ్యయ్యర్ అని పిలిచెడి వారు. అందులకు కారణము ఒక సంఘటన కలదు. అది ఒకసారి మైసూర్ మహారాజావారి దర్బారులో వీరి కచేరీ ఏర్పాటు చేయబడినది. 3 రోజులు వరుసగా ఈ రాగమునే పాడిరి. ఎట్లనని - 1) మొదటి రోజు విస్తృతముగా రాగాలాపన 2) రెండవరోజు తానమును 3) మూడవరోజు "రామనామమే జీవనము ఓమనసా" అనెడి పల్లవిని మరియు స్వరకల్పనను పాడి, మరచిపోలేని సంఘటనను సృష్టించిరి. కనుకనే వారిని బేగడ సుబ్రహ్మణ్యయ్యర్ అని పిలిచెడివారు.

ఇంకొక సంఘటన :- మైసూర్ మహారాజావారి ఆస్థానములో, సంగీత రసికులు "కన్నడ గౌళ" రాగమును పాడవలసినదిగా సుబ్రహ్మణ్యయ్యర్ గారిని కోరిరి. వారు అమోఘముగా ఆ రాగములో పల్లవినిపాడిరి. వెంటనే, రెండు చేతులకు రెండు బంగారు గొలుసులను (Bracelets) రాజావారు బహుకరించిరి. ఇదే విధముగా, విజయనగరం, మైసూర్, త్రివేంద్రం, రామానాథపురం, వరుషాచలం మొదలగు ఆస్థానములవారు, వీరిని సత్కరించి, సన్మానములు చేసిరి.

లయ (తాళము)లో గూడా వీరు గొప్ప ప్రతిభావంతులు. అష్టోత్తర శతతాళములలో, 32 మాత్రలు అనగా 128 అక్షరములుగల సింహనందన తాళము. ఈ సింహనందన తాళములో ఒక పల్లవిని రచించి, అత్యద్భుతముగా, గానము చేసి, సభాసదులను ఆశ్చర్య ఆనంద పరవశులుగా చేసిన ఏకైక సంగీత విద్వాంసుడు.

### వాగ్గేయ కారునిగా

వీరు మొత్తము 100 రచనలను చేసిరి. వీరి శైలి త్యాగరాజ స్వామి వారి శైలి. సంస్కృతము, మరియు తమిళములలో కృతులు రచించిరి. మరియు వర్ణములు, తిల్లానలు, జావళీలు రచించిరి. తన రచనలను, ఆది, రూపక, చాపు, ఝంపతాళము

లలో చేసిరి. తాను రచించిన వాటిని, విద్వాంసులకు వినిపించి, వారు అంగీకరించిన తరువాత శిష్యులకు నేర్పెడివారట. వీరు రచించిన కదనకుతూహల కృతి "రఘువంశసుధాంబుధి"కి చిట్ట స్వరము చేసిరి. ఈ రాగమునకు జీవము పోసిరి. ఆ చిట్ట స్వరము వారి అపార శక్తికి నిదర్శన. వీరిని చిన్న త్యాగరాజుగా పిలిచెడి వారట.

వీరి ముద్రలు:- "వేంకటేశ". "వరద వేంకటేశ", "ఆది వేంకటేశ", "శ్రీ వేంకటేశ" మరియు "శ్రీ వరద వేంకటేశ" అనియు కూడా కొన్ని రచనందు కనిపించును. చాలావరకు ఆయన రచనలన్నియు తెలుగులో ఉన్నవి. "నీ పాదములే" (భైరవిరాగము); "నిన్ను జూచి" (సౌరాష్ట్ర); "మరివేరె దిక్కెవరయ్య రామా" (షణ్ముఖ ప్రియ), "ఇంతకంటె" (కన్నడ), "పరిదానమిచ్చితే" (బిలహరి), మొదలగు కృతులు ప్రసిద్ధములు.

వారి ముఖ్య శిష్యులు.

చాలా ఓర్పుతో తమ శిష్యులకు సంగీతము నేర్పెడివారు. మంచి గురువు. వీరి ముఖ్య శిష్యులు.

1. రామానాధపురం శ్రీనివాస అయ్యంగార్ (పూచి శ్రీనివాసయ్యంగార్)
2. కాకినాడ సి.యస్. కృష్ణస్వామి అయ్యర్
3. జి. నారాయణ స్వామి అయ్యర్
4. మైసూర్ వాసుదేవాచార్యులు
5. గురుస్వామి అయ్యర్
6. టైగర్ వరదాచారి
7. ముత్యాలపేట శేష అయ్యర్ - మద్రాస్
8. యం.యస్. రామస్వామి అయ్యర్.
9. ఈనడి లక్ష్మినారాయణ
10. శేలం మీనాక్షి కుమార్తెలు - (పాప మరియు రాధ)

శేలం మీనాక్షి తమ కుమార్తెలకు సంగీతము నేర్పించుటకు పట్నం సుబ్రహ్మయ్యర్ గారిని మద్రాసునకు ఆహ్వానించిరి. వీరు 12సంవత్సరములు మద్రాసునందే నివశించిరి. చాలా కాలము చెన్నపట్నంలో నివశించుటచే పట్నం సుబ్రహ్మణ్యర్ అని ప్రజలు పిలిచెడివారు. ఈ విధముగా ఎప్పటికి పట్నం అని పేరు, వారి పేరులో చేరి పోయినది.

వీరు గణపతి ఉపాసకులు. వినాయక చతుర్థి ఉత్సవమును గొప్పగా జరిపెడి వారు. వీరికి సంతానము లేదు. తన సహోదరి మనుమని దత్తత తీసికొనిరి.

వారి 58వ సంవత్సరమున అనగా 31-7-1902వ సంవత్సరమున చనిపోయిరి. వారి రచనలు ఎప్పటికీ స్థిరస్థాయిగా నిలచిపోవును. వారి రచనల ద్వారా వారు సంగీత లోకములో నిలిచి పోవుదురు.

**నాదము :-** ఈ నాదము 2 విధములుగా విభజించిరి. 1) ఆహతనాదము 2) అనాహతనాదము

1) **ఆహతనాదము** :- ఇది గానము పుట్టుటకు ఆధారమై, శ్రుతి, స్వర, గ్రామ, మూర్ఛనాదుల ద్వారా ఆహ్లాదమును కలిగించుచున్నది.

2) అనాహతనాదము :- ఇది మునులచే ఆరాధింపబడుచున్నది. గురుముఖముగ ఉపదేశింపబడినదై యోగులచేత ఆరాధింపబడుచున్నది.

త్యాగరాజస్వామి తన, అనేక కృతులలో నాదము యొక్క గొప్ప తనమును విశదముగా వివరించినారు.

# మూడవ ప్రకరణ

రాగ విభజన, జనక, జన్యరాగములు; ఔడవ, షాడవ, సంపూర్ణ రాగములు; ఉపాంగ, భాషాంగరాగములు; 72 మేళ కర్తలు, పథకము; వివాది మేళములు.

**ప్రధానముగా రాగములు 2 రకములు**

1) జనకరాగములు 2) జన్యరాగములు

జనక రాగము :- ఆరోహణ, అవరోహణమునందు సప్త స్వరములు క్రమపద్ధతిలో కలిగియుండును. మరియు ఒకే స్వరస్థానములు కలిగి యుండును.

ఉదా :- ఆరోహణ యందు అంతరగాంధారమున్న ఎడల అవరోహణ యందు అంతర గాంధారమే ఉండును. అనేక జన్యరాగములకు జనక స్థానమునుకలిగి యుండును. దీనినే రాగాంగ రాగమనియు మేళకర్త రాగమనియు, మేళ రాగమునియు అందురు. ఉదా :- ధీర శంకరాభరణము, మాయా మాళవగౌళ మొదలైనవి.

జన్యరాగము :- జనక రాగమునుండి జనించిన దైతన జనక రాగము, ఏ స్వరములను కలిగియుండునో, అవే స్వరములను కలిగి యుండును. దీనినే ఉపాంగ రాగమనియు అందురు. ఉదా :- మోహన, శ్రీరంజని.

జన్య రాగములలోని రకములు.

43741

1) ఔడవ రాగము

2) షాడవ రాగము

3) సంపూర్ణ రాగము

4) ఏరెండింటినైనను కలిగి యున్న రాగము

ఇవి కాక, జన్యరాగములలోని రకములు భాషాంగరాగము, వక్రరాగము, నిషాదాంత్యరాగములు, ధైవతాంతరాగములు, పంచమాంత్య రాగములు; అనగా ని,ద,ప స్వరములతో ముగింపబడు రాగములు.

ఔడవ రాగము :- ఆరోహణ, అవరోహణల రెండింటి యందును 5 స్వరములు మాత్రమే యుండును. ఉదా :- మోహన రాగము,
ఆ :- స రి గ ప ద స ॥ అ॥ స ద ప గ రి స ॥

**ఔడవ రాగము 3 విధములు.**

1) ఔడవ - సంపూర్ణ రాగము :- ఆరోహణ యందు 5 స్వరములు, అవరోహణ యందు సప్తస్వరములు కలిగి యుండును. ఉదా:- బిలహరి ఆరో :- స రి గ ప ద స
అవ :- స ని ద ప మ గ రి స॥

2) ఔడవ-షాడవము :- ఆరోహణయందు 5 స్వరములు అవరోహణ యందు 6 స్వరములు కలిగి యుండును. ఉదా :- మలహరి,

ఆరో :- స రి మ ప ద స,

అవ :- స ద ప మ గ రి స ॥

3) ఔడవ, ఔడవము :- ఉదా :- ఆరో హంసధ్వని

ఆరో :- స రి గ ప ని స

అవ :- స ని ప గ రి స॥

షాడవ రాగము :- ఆరోహణ, అవరోహణ రెండింటి యందును 6 స్వరములు ఉండును. ఉదా :- శ్రీరంజని

ఆరో :- స రి గ మ'ద ని స ॥

అవ :- స ని ద మ గ రి స॥

**షాడవ రాగములు మూడు విధములు :**

1) షాడవ సంపూర్ణము :- ఆరోహణయందు 6 స్వరములు అవరోహణ యందు సప్త (7) స్వరములు కలిగి యుండును. ఉదా :- కాంభోజి,

ఆ:- స రి గ మ ప ద స ॥

అవ :- స ని ద ప మ గ రి స॥

2) షాడవ - ఔడవము :- ఆరోహణయందు 6 స్వరములు, అవరోణ యందు 5 స్వరములు కలిగి యుండును. ఉదా :- బహుదారి రాగము

ఆరో :- స గ మ ప ద ని స॥

అవ :- స ని ప మ గ స॥

3) షాడవ - షాడవము రాగము :- ఆరోహణ, అవరోహణ రెండింటి యందును 6 స్వరములు ఉండును. ఉదా :- మలయమారుతము

ఆరో :- స రి గ ప ద ని స॥

అవ :- స ని ద ప గ రి స ॥

సంపూర్ణ రాగము : జన్యరాగములలో కొన్ని సంపూర్ణముగా ఉండును. అనగా అన్ని స్వరములు ఉండును. కాని అటువంటి రాగములు వక్రముగనో లేక భాషాంగరాగముగనో యుండి, మేళ కర్తరాగమునకును, జన్యరాగములకును, భేదము చూపెట్టుబడును. ఉదా :- బేగడ,

ఆరో :- స గ రి మ ప ద నీ ద ప సి

అవ :- స నీ ద ప మా గ రి స ॥

భాషాంగ రాగము :- జనక రాగమునుండి జనించిన జన్యరాగము. తన జనక రాగ స్వరములనే కలిగియుండి, రంజకము కొఱకు అన్య జనకరాగముల నుండి ఒకటో, రెండో లేకమూడో స్వరములను (వికృత స్వరములు) ప్రయోగింపబడు రాగమునే భాషాంగ రాగమందురు.

# 72 మేళకర్తల పథకము

కర్ణాటక సంగీతమునందు జనక రాగములు (సంపూర్ణ రాగము) 72. వీటినే మేళ కర్త రాగములందురు. వీటిని గూర్చి ముందు పేజీలలో వివరింపబడినది. సప్త స్వరముల యొక్క శుద్ధ వికృతి బేధములచే ఏర్పడు షోడశస్వరముల ప్రస్తారమే 72 మేళ కర్తలుగా ఏర్పడినవి. వీటిగురించి శ్రీ వేంకటమఖిగారిచే వివరింపబడినది. ఈ 72 మేళ కర్తల రాగములకు ఒక పద్ధతిని (రూపమును) పథకమును వేంకట మఖిగా రేర్పరచిరి.

ఈ మేళకర్త (జనక) రాగములు రెండు భాగములుగా విభజింపబడినవి. అనగా 36+36=72. మొదటి 36 మేళము (1నుండి 36) లలో శుద్ధ మధ్యమమే వచ్చును. కనుక శుద్ధమధ్యమ మేళకర్తనియు, తరువాత వచ్చు 36 (37 నుండి 72) మేళకర్తలకు ప్రతి మధ్యమ మేళకర్తలనియు పేరు. వీటినే పూర్వ మేళ కర్తలు, ఉత్తర మేళ కర్తలనియు అందురు.

72 మేళ కర్తలను 12 చక్రములుగా భాగించిరి. అనగా ఒక్కొక్క చక్రము నందు 6 మేళ కర్తలుండును (6×12=72).

1. ఇందు చక్రము (చంద్రుడు ఒక్కడే కనుక ఇందు చక్రమనిరి)
2. నేత్ర చక్రము (నేత్రములు 2)
3. అగ్ని " (అగ్నులు 3)
4. వేద చక్రము (వేదములు 4)
5. బాణ చక్రము (పంచబాణములు)
6. ఋతు చక్రము (6 ఋతువులు)

   ఉ:- వసంత ఋతువు మొ॥

## ప్రతి మధ్యమ మేళ కర్తలు

| | | |
|---|---|---|
| 7. | ఋషి | (సప్త ఋషులు 7) |
| 8. | వసు చక్రము | (అష్టవసువులు) |
| 9. | బ్రహ్మ చక్రము | (నవబ్రహ్మలు) |
| 10. | దిశి చక్రము | (పది దిక్కులు (దశ దిశలు)) |
| 11. | రుద్ర చక్రము | (ఏకాదశ రుద్రులు) |
| 12. | ఆదిత్య చక్రము | (ద్వాదశాదిత్యులు) |

12 చక్రముల పేర్లను విద్యార్థులు కంఠస్థము చేయవలెను. 12 చక్రములకు ఆ పేర్లును పెట్టుటకు కారణములు వ్రాయబడినవి. ఈ 12 చక్రములను వేంకట మఖిగారే ఏర్పరచిరి.

సప్త స్వరములలో స-ప (షడ్జ పంచమము)లకు ఎటువంటి మార్పు (చలనము) ఉండదు. వీటిని అచల స్వరములు - ప్రకృతి స్వరములు అందురు. మిగిలినవి 5 స్వరములలో మధ్యమము 1-36 మేళకర్తలకు శుద్ధ మధ్యమము 37 నుండి 72మేళకర్తలకు ప్రతి మధ్యమము ఉండును. మిగిలినవి 4 స్వరములు రి-గ మరియు ద-ని, ఈ స్వరములు - వికృతి చెందుటచే (మార్పు) రాగముల మార్పులు కలుగుచున్నది. అవి

### రిషభములు - 3 జాతులు (రకములు)

1. శుద్ధ రిషభము
2. చతుశ్రుతి రిషభము
3. షట్శ్రుతి రిషభము

### మొదటి 6 చక్రములలో వచ్చు రిషభములు (6 x 6 = 36)

మొదటి 3 చక్రములలో అనగా 1వ మేళ కర్తనుండి 18వ మేళ కర్త వరకు - శుద్ధ రిషభము. 4,5, చక్రములలో (19 నుండి 30) చతుశ్రుతి రిషభము, 6వ చక్రము అనగా (31 నుండి 36 మేళములు) షట్శ్రుతి రిషభము.

**అనగా మేళకర్తలు**

| | | |
|---|---|---|
| 3 చక్రములు | 3×6 (18) | శుద్ధ రిషభము |
| 2 చక్రములు | 2×6 (12) | చతుశ్రుతి రిషభము |
| 1. చక్రములు | 1×6 (6) | షట్శ్రుతి రిషభము |
| **6** | **36** | |

**అదే విధముగా గాంధారమునకు 3 జాతులు (రకములు)**

1. శుద్ధ గాంధారము
2. సాధారణ గాంధారము
3. అంతర గాంధారము

**72 మేళకర్తల యందలి వీటి ప్రయోగము.**

| | | మేళకర్తలు |
|---|---|---|
| 1వ చక్రములో | శుద్ధ గాంధారము | 1 - 6 |
| 2వ చక్రములో | సాధారణ గాంధారము | 7 - 12 |
| 3వ చక్రములో | అంతర గాంధారము | 13 - 18 |
| 4వ చక్రములో | సాధారణ గాంధారము | 19 - 24 |
| 5వ చక్రములో | అంతర గాంధారము | 25 - 30 |
| 6వ చక్రములో | అంతర గాంధారము | 31 - 36 |

మిగిలన 6 చక్రములకు అనగా 7 నుండి 12 చక్రములకు ప్రతిమధ్యమముతో కూడి పై విధముగానే రి, గాం వర్తించును.

**ధైవత, నిషాదములు :-**

ఈ ధైవత నిషాదములు గూర్చి ఒక చక్రము తెలిసికొనినచో, అదే విధానము మిగిలిన 11 చక్రములకు వర్తించును.

**ధైవతములు - 3**

1. శుద్ధ ధైవతము
2. చతుశ్రుతి ధైవతము
3. షట్శ్రుతి ధైవతము

**మేళకర్తలు**

1. శుద్ధ ధైవతము
2. శుద్ధ ధైవతము
3. శుద్ధ ధైవతము
4. చతుశ్రుతి ధైవతము
5. చతుశ్రుతి ధైవతము
6. షట్శ్రుతి

**నిషాధము**

1. శుద్ధ నిషాదము
2. కైశికి నిషాదము
3. కాకలి నిషాదము
4. కైశికి నిషాదము
5. కాకలి నిషాదము
6 కాకలి నిషాదము

ఈపై ధైవత, నిషాదములు 12 చక్రములకు పై విధముగానే వర్తించును.

# 72 మేళ కర్తల పథకము

| పూర్వ మేళ కర్తలు లేక శుద్ధమధ్యమ మేళకర్తలు (1-36) | | మేళ కర్తల స్వరములు |
|---|---|---|
| శ్రీ గోవిందా చారి పెట్టిన నామములు | శ్రీ వెంకట ముఖి పెట్టిన నామములు | షడ్జ-రి-గాం-మ-పం-ధై-ని |
| | 1 ఇందు - చక్రము (ర గ) | |
| 1. కనకాంగి | కనకాంబరి | ష-శు-శు-శు-పం- శు - శు |
| 2. రత్నాంగి | ఫేనద్యుతి | ష-శు-శు-శు-పం- శు - కై |
| 3. గానమూర్తి | గానసామవరాళి | ష-శు-శు-శు-పం- శు - కా |
| 4. వనస్పతి | భానుమతి | ష-శు-శు-శు-పం- చ - కై |
| 5. మానవతి | మనోరంజని | ష-శు-శు-శు-పం- చ - కా |
| 6. తానరూపి | తనుకీర్తి | ష-శు-శు-శు-పం- ష - కా |
| | 2 నేత్ర - చక్రము (ర-గి) | |
| 7. సేనాపతి | సేనాగ్రణి | ష-శు-సా-శు-పం- శు - శు |
| 8. హనుమత్తోడి | జనతోడి | ష-శు-సా-శు-పం- శు - కై |
| 9. ధేనుక | దునిభిన్నషడ్జము | ష-శు-సా-శు-పం- శు - కా |
| 10. నాటక ప్రియ | నటాభరణము | ష-శు-సా-శు-పం- చ - కై |
| 11. కోకిల ప్రియ | కోకిలారవము | ష-శు-సా-శు-పం- చ - కా |
| 12. రూపవతి | రూపవతి | ష-శు-సా-శు-పం- ష - కా |
| | 3 అగ్ని చక్రము ( ర- గు) | |
| 13. గాయకప్రియ | గేయ హెజ్జిజ్జి | ష-శు-అం-శు-పం- శు- శు |
| 14. వకుళాభరణము | వాటివసంతభైరవి | ష-శు-అం-శు-పం- శు-కై |
| 15. మాయామాళవగౌళ | మాయామాళవగౌళ | ష-శు-అం-శు-పం- శు-కా |
| 16. చక్రవాకము | తోయవేగవాహిని | ష-శు-అం-శు-పం- చ-కై |
| 17. సూర్యకాంతము | ఛాయవతి | ష-శు-అం-శు-పం- చ-కా |
| 18. హాటకాంబరి | జయశుద్ధమాళవి | ష-శు-అం-శు-పం- ష-కా |
| | 4 వేద - చక్రము ( రి - గి) | |
| 19. ఝుంకారధ్వని | ఝుంకార భ్రమరి | ష-చ-సా-శు-పం- శు - శు |
| 20. నఠభైరవి | నారీరీతి గౌళ | ష-చ-సా-శు-పం- శు - కై |
| 21. కీరవాణి | కిరణావళి | ష-చ-సా-శు-పం- శు - కా |
| 22. ఖరహరప్రియ | శ్రీ రాగము | ష-చ-సా-శు-పం- చ - కై |
| 23. గౌరీమనోహరి | గౌరీవేళావళి | ష-చ-సా-శు-పం- చ - కా |
| 24. వరుణ ప్రియ | వీరవసంతము | ష-చ-సా-శు-పం- ష - కా |

| పూర్వ మేళ కర్తలు లేక శుద్ధమధ్యమ మేళకర్తలు (1-36) | | మేళ కర్తల స్వరములు |
|---|---|---|
| శ్రీ గోవిందా చారి పెట్టిన నామములు | శ్రీ వెంకట ముఖి పెట్టిన నామములు | షడ్జ-రి-గాం-మ-పం-ధై-ని |
| | 5 బాణ - చక్రము (రి- గు) | |
| 25. మారరంజని | శరావతి | ష-చ-అం-శు-పం-శు-శు |
| 26. చారుకేశి | తరంగిణి | ష-చ-అం-శు-పం-శు-కై |
| 27. సరసాంగి | సౌరసేన | ష-చ-అం-శు-పం-శు-కా |
| 28. హరికాంభోజి | హరికేదారగౌళ | ష-చ-అం-శు-పం-చ-కై |
| 29. ధీరశంకరాభరణము | ధీరశంకరాభరణము | ష-చ-అం-శు-పం-చ-కా |
| 30. నాగనందిని | నాగాభరణము | ష-చ-అం-శు-పం-ష-కా |
| | 6 ఋతు - చక్రము (రు- గు) | |
| 31. యాగ ప్రియ | కలావతి | ష-ష-అం-శు-పం-శు-శు |
| 32. రాగవర్ధని | రాగచూడామణి | ష-ష-అం-శు-పం-శు-కై |
| 33. గాంగేయభూషణి | గంగాతరంగిణి | ష-ష-అం-శు-పం-శు-కా |
| 34. వాగధీశ్వరి | భోగచ్ఛాయానాట | ష-ష-అం-శు-పం-చ-కై |
| 35. శూలిని | శైల దేశాక్షి | ష-ష-అం-శు-పం-చ-కా |
| 36. చలనాట | చలనాట | ష-ష-అం-శు-పం-ష-కా |
| ఉత్తరమేళకర్తలు లేక ప్రతిమధ్యమ మేళకర్తలు | | మేళకర్తల |
| 7 ఋషి - చక్రము (37-72) (రగ) | | స్వరములు |
| 37. సాలగము | సౌగంధిని | ష-శు-శు-ప్ర-పం-శు-శు |
| 38. జలార్ణవము | జగన్మోహనము | ష-శు-శు-ప్ర-పం-శు-కై |
| 39. ఝాలవరాళి | ధాళివరాళి | ష-శు-శు-ప్ర-పం-శు-కా |
| 40. నవనీతము | నభోమణి | ష-శు-శు-ప్ర-పం-చ-కై |
| 41. పావని | కుంభిని | ష-శు-శు-ప్ర-పం-చ-కా |
| 42. రఘుప్రియ | రవిక్రియ | ష-శు-శు-ప్ర-పం-ష-కా |
| | 7 వసు - చక్రము (ర-గి) | |
| 43. గవాంబోధి | గీర్వాణి | ష-శు-సా-ప్ర-పం-శు-శు |
| 44. భవప్రియ | భవాని | ష-శు-సా-ప్ర-పం-శు-కై |
| 45. శుభపంతువరాళి | శివపంతువరాళి | ష-శు-సా-ప్ర-పం-శు-కా |
| 46. షడ్విధమార్గిణి | స్తవరాజము | ష-శు-సా-ప్ర-పం-చ-కై |
| 47. సువర్ణాంగి | సౌవీరము | ష-శు-సా-ప్ర-పం-చ-కా |
| 48. దివ్యమణి | జీవంతిని | ష-శు-సా-ప్ర-పం-ష-కా |

| ఉత్తర మేళ కర్తలు లేక ప్రతిమధ్యమ మేళకర్తలు (1-36) | | మేళ కర్తల స్వరములు |
|---|---|---|
| శ్రీ గోవిందా చారి పెట్టిన నామములు | శ్రీ వెంకట ముఖి పెట్టిన నామములు | షడ్జ-రి-గాం-మ-పం-ధై-ని |
| | 9 బ్రహ్మ - చక్రము (ర - గు) | |
| 49. ధవళాంబరి | ధవళాంగము | ష-శు-అం-ప్ర-పం-శు-శు |
| 50. నామనారాయణి | నామదేశి | ష-శు-అం-ప్ర-పం-శు-కై |
| 51. కామవర్ధిని | కాశిరామక్రియ | ష-శు-అం-ప్ర-పం-శు-కా |
| 52. రామప్రియ | రమామనోహరి | ష-శు-అం-ప్ర-పం-చ-కై |
| 53. గమనశ్రమ | గమకక్రియ | ష-శు-అం-ప్ర-పం-చ-కా |
| 54. విశ్వంబరి | వంశవతి | ష-శు-అం-ప్ర-పం-ష-కా |
| | 10 దిశి - చక్రము (రి - గి) | |
| 55. శ్యామలాంగి | శ్యామళ | ష-చ-సా-ప్ర-పం-శు-శు |
| 56. షణ్ముఖప్రియ | చామరము | ష-చ-సా-ప్ర-పం-శు-కై |
| 57. సిమ్హేంద్రమధ్యమము | సుమద్యుతి | ష-చ-సా-ప్ర-పం-శు-కా |
| 58. హేమవతి | దేశిసింహారవము | ష-చ-సా-ప్ర-పం-చ-కై |
| 59. ధర్మవతి | ధామవతి | ష-చ-సా-ప్ర-పం-చ-కా |
| 60. నీతిమతి | నిషధము | ష-చ-సా-ప్ర-పం-ష-కా |
| | 11 రుద్ర- చక్రము (రి - గు) | |
| 61. కాంతామణి | కుంతలము | ష-చ-అం-ప్ర-పం-శు-శు |
| 62. ఋషభప్రియ | రతిప్రియ | ష-చ-అం-ప్ర-పం-శు-కై |
| 63. లతాంగి | గీతప్రియ | ష-చ-అం-ప్ర-పం-శు-కా |
| 64. వాచస్పతి | భూషావళి | ష-చ-అం-ప్ర-పం-చ-కా |
| 65. మేచకళ్యాణి | శాంతకళ్యాణి | ష-చ-అం-ప్ర-పం-చ-కై |
| 66. చిత్రాంబరి | చతురంగిణి | ష-చ-అం-ప్ర-పం-ష-కా |
| | 12 అదిత్య - చక్రము (రు - గు) | |
| 67. సుచరిత్ర | సంతానమంజరి | ష-ష-అం-ప్ర-పం-శు-శు |
| 68. జ్యోతిస్వరూపిణి | జోతిరాగము | ష-ష-అం-ప్ర-పం-శు-కై |
| 69. ధాతువర్ధిని | ధౌతపంచమము | ష-ష-అం-ప్ర-పం-శు-కా |
| 70. నాసికాభూషణి | నాసామణి | ష-ష-అం-ప్ర-పం-చ-కై |
| 71. కోసలము | కుసుమాకరము | ష-ష-అం-ప్ర-పం-చ-కా |
| 72. రసికప్రియ | రసమంజరి | ష-ష-అం-ప్ర-పం-ష-కా |

ఈగురుతుగల మేళములు కటపయాది సంఖ్యలకు భిన్నముగా నున్నవగును.

వివాది మేళములు :- షట్శ్రుతి రిషభము, శుద్ధ గాంధారము, షట్శ్రుతి ధైవతము; శుద్ధ నిషాదము ఈ 4 స్వరములు వివాది స్వరములు. ఈ 4 స్వరములలో ఏ ఒక్కటి గాని లేక 2 గాని స్వరములు కలిగియున్న దానిని వివాది మేళము అందురు ఈ వివాది మేళకర్తలు మొత్తము = 40.

| | | | |
|---|---|---|---|
| శుద్ధ గాంధారము | 1వ, మరియు 7వ చక్రములో | 2×6 | 12 |
| షట్శ్రుతి రిషభము | 6వ, మరియు 12వ చక్రములు | 2×6 | 12 |
| శుద్ధ నిషాదము ఒక్కొక్కటి 8 చక్రములలో | | 1×8 | 8 |
| షట్శ్రుతి ధైవతము 8 చక్రములలో ఆఖరున | | 1×8 | 8 |
| | | | 40 |

# కటపయాది సూత్రము

అయా మేళ కర్తల సంఖ్యను తెలిసికొనుటకు ఈ క,ట,ప, యాది సూత్రము ఏర్పరుప బడినది. ఈ సూత్రము వలన మేళకర్తల యొక్క సంఖ్యలను సులభముగా తెలుసుకొనవచ్చును.

# కటపయాది సంఖ్యాపఠకము

| కటపయాది సంఖ్యలు. | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కాది నవకము | క | ఖ | గ | ఘ | ఙ | చ | ఛ | జ | ఝ | ఞ |
| టాది నవకము | ట | ఠ | డ | ఢ | ణ | త | థ | ద | ధ | న |
| పాది పంచకము | ప | ఫ | బ | భ | మ | | | | | |
| యాద్యష్టము | య | ర | ల | వ | శ | ష | స | హ | | |

పైన దెలిపిన కటపయాది సంఖ్యలను గుర్తించుటకు. ఉదా :- మాయామాళవగౌళ. ఇందు మొదటి "మా" యను అక్షరము పాది పంచకములో 5వ అంకెకు సరియగును. రెండవ "య" అను అక్షరము యద్యష్టకములో 1వ అంకెకు సరియగును. గనుక మొదటి 5వ అంకె ఏకస్థానమును, రెండవ 1వ, అంకె దశ స్థానమునందును వేసిన మాయామాళవగౌళ 15వ, సంఖ్యయగును.

ఇటుల 72 మేళముల సంఖ్యలను కనుగొనుటలో సంయుక్తాక్షరములు గల మేళ సంఖ్య నిర్ణయించునపుడు యీ క్రింది విషయమును గమనింపవలెను.

ఉదా :- షణ్ముఖప్రియ, ఇందు మొదటి "ష" యను అక్షరము యాద్యష్టకములో 6వ, అంకెకు సరియగును. రెండవ ణ్ము, అనుసంయుక్తాక్షరములో, "ణ" హల్లును వదలి మకారమునే లెక్కించిన 'మ' యనునది పాది పంచకములో 5వ, అంకెకు సరియగును. గనుక మొదటి 6ను, ఏక స్థానమునను రెండవ 5ను, దశమ స్థానమునను బెట్టిన 56 అగును. ఈరీతిగా తక్కినయన్ని మేళముల సంఖ్యల నెఱుగదగును. పై పథకమునందు జూపిన, ఞ,న యనెడి యక్షరములు వచ్చినప్పుడు వాటి అంకెసున్న (0) యగుటచే నది దశమస్థానమందున్న లెక్కకు రానటుల దెలియదగును. ఉదా :-గానమూర్తి, ఇందు మొదటి 'గా' అను అక్షరము కాదినవకములో, 3వ అంకెకు సరియగుటచే ఏక స్థానము నను, రెండవ, న, యను యక్షరము (o) సున్నయగుచే దశమస్థానమునను యుంచిన '03' యగును. సంఖ్యకు ముందుగల సున్నకు విలువలేదు గావున. గానమూర్తి 3వ, మేళ మగును. ఇటులనే తక్కిన మేళముల సంఖ్యలన్నిటిని యూహించునది. అయితే యీ కాలమున వాడు 72 మేళకర్తలలో 5మేళకర్తలను మాత్రము, కటపయాది, గణితశాస్త్రమునకు వ్యతిరేకముగా సంయుక్తాక్షరములోని మొదటి హల్లునే లెక్కించుటయును, ఋ, అను ప్రాణాక్షరమును, రి, అనుప్రాణాక్షరముగా నెంచి లెక్కించుటయును ఈ క్రింద దెలుపు 4+1 = 5 మేళకర్త రాగముల సంఖ్యలద్వారా గుర్తెఱుంగునది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | చక్రవాకము | గణిత శాస్త్ర రీత్యా | 26వ, | మేళ మన్నను | 16వ, | మేళము |
| 2. | దివ్యమణి | " | 18వ | " | 48వ | " |
| 3. | విశ్వంభరి | " | 44వ | " | 54వ | " |
| 4. | చిత్రాంబరి | " | 26వ | " | 66వ | " |
| 5 | ఋషభప్రియ | " | 60వ | " | 62వ | మేళముగను |

లెక్కించుచున్నారు. కావున యిప్పటి కాలమున వాడు 72 మేళములలో పై 5 మేళములుగాక 67 మేళములే కటపయాది విధులను సరిగా ననుసరించుచున్నవి.

మేళ సంజ్ఞలు :- శ్రీ వెంకటమఖిచే ఒక్కొక్క చక్రములోగల 6 మేళ కర్తలకు యివ్వబడిన 6 సంజ్ఞలను చెప్పబడును. అవి (1) పా (2) శ్రీ (3) గో (4) భూ (5) మా (6) షా యగును.

# మూర్ఛన కారక మేళములు

72 మేళ కర్తలలో యే మేళకర్త నైనను షడ్జముగాక మిగిలిన స్వరములగు రిషభ, గాంధార, మధ్యమ పంచమ, ధైవత, నిషాదములలో ఏ 1గాని, 2 గాని, 3 గాని అంతకంటేక్కువగాని స్వరములను, గ్రహస్వరములు చేసిన మూర్ఛన గావించినచో, వాటిలో ఇంకొక మేళము ఏర్పడును. ఈ విధముగా ఏర్పడిన మేళ కర్తలను మూర్ఛన కారకమేళములని చెప్పబడును.

**ఈ మూర్ఛన కారక మేళములు మొత్తము 56.**

**మూర్ఛనా కారక మేళ పథకము.**

**ఆయా గ్రహస్వరములందేర్పడు మేళముల సంఖ్య**

| నం. | శుద్ధమధ్యమ మేళ కర్తలు | స | రి | గ | మ | ప | ధ | ని |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కనకాంగి | | 51 | ... | ... | ... | ... | ... |
| 2. | రత్నాంగి | | 53 | ... | 19 | ... | ... | ... |
| 3. | గానమూర్తి | | 54 | ... | 55 | ... | ... | ... |
| 4. | వనస్పతి | | ... | ... | 25 | ... | ... | ... |
| 5 | మానవతి | | ... | ... | 61 | ... | ... | ... |
| 6 | తానరూపి | | ... | ... | ... | ... | ... | ... |
| 7 | సేనాపతి | | 63 | ... | ... | ... | 17 | ... |
| 8 | హనుమ త్తోడి | | 65 | 28 | 20 | ... | 27 | ... |
| 9. | ధేనుక | | 66 | ... | 56 | ... | 35 | ... |
| 10. | నాటకప్రియ | | ... | 64 | 26 | ... | ... | 23 |
| 11. | కోకిల ప్రియ | | ... | ... | 62 | ... | ... | ... |
| 12 | రూపవతి | | ... | ... | ... | ... | ... | ... |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | గాయక ప్రియ | 69 | ... | ... | ... | ... | ... |
| 14. | వకుళాభరణము | 69 | ... | 21 | ... | ... | 58 |
| 15. | మాయామాళవగౌళ | 72 | ... | 57 | ... | ... | ... |
| 16 | చక్రవాకము | ... | ... | 27 | ... | ... | 59 |
| 17 | సూర్యకాంతము | ... | 7 | 63 | ... | ... | ... |
| 18 | హాటకాంబరి | ... | 48 | ... | ... | ... | ... |
| 19 | ఝుంకారధ్వని | ... | ... | ... | 2 | 53 | ... |
| 20 | నఠభైరవి | ... | 29 | 22 | 8 | 65 | 28 |
| 21 | కీరవాణి | ... | ... | 58 | 14 | 71 | ... |
| 22 | ఖరహరప్రియ | 8 | 65 | 28 | 20 | ... | 29 |
| 23 | గౌరీమనోహరి | 10 | 65 | 28 | 20 | ... | 29 |
| 24 | వరుణ ప్రియ | ... | ... | ... | 32 | ... | ... |
| 25 | మార రంజని | ... | ... | ... | 4 | ... | ... |
| 26 | చారుకేశి | ... | ... | 23 | 10 | ... | 64 |
| 27 | సరసాంగి | ... | ... | 59 | 16 | ... | ... |
| 28. | హరికాంభోజి | 20 | ... | 9 | 22 | 8 | 65 |
| 29 | ధీర శంకరాభరణము | 22 | 8 | 65 | 28 | 20 | ... |
| 30 | నాగానందిని | ... | 44 | ... | 34 | ... | ... |
| 31 | యాగప్రియ | ... | ... | ... | ... | ... | ... |
| 32 | రాగవర్ధని | ... | ... | 24 | ... | ... | ... |
| 33 | గాంగేయ భూషణి | ... | ... | 60 | ... | ... | ... |
| 34 | వాగధీశ్వరి | ... | ... | 30 | ... | 44 | ... |
| 35 | శూలిని | ... | 9 | 66 | ... | 56 | ... |
| 36 | చలనాట | ... | 45 | ... | ... | ... | ... |
| 43 | గవాంగబోధి | ... | ... | ... | ... | 18 | ... |
| 44 | భవ ప్రియ | ... | 34 | ... | ... | 30 | ... |
| 45 | శుభ పంతు వరాళి | ... | ... | ... | ... | 36 | ... |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 46 | షడ్విధమార్గిణి | ... | 70 | ... | ... | ... | ... |
| 51 | కామవర్ధని | ... | ... | ... | ... | ... | 1 |
| 53 | గమన శ్రమ | ... | 19 | ... | ... | ... | 2 |
| 54 | విశ్వంభరి | ... | 55 | ... | ... | ... | 3 |
| 55 | శ్యామలాంగి | ... | ... | ... | 3 | 54 | ... |
| 56 | షణ్ముఖప్రియ | ... | 35 | ... | 9 | 66 | ... |
| 57 | సింహేంద్ర మధ్యమము | ... | ... | ... | 15 | 72 | ... |
| 58 | హేమవతి | 14 | 71 | ... | 21 | ... | ... |
| 59 | ధర్మవతి | 16 | ... | ... | 27 | ... | ... |
| 60 | నీతి మతి | ... | ... | ... | 33 | ... | ... |
| 61 | కాంతామణి | ... | ... | ... | 5 | ... | ... |
| 62 | రిషభప్రియ | ... | ... | ... | 11 | ... | ... |
| 63 | లతాంగి | ... | ... | ... | 17 | ... | 7 |
| 64 | వాచస్పతి | 26 | ... | ... | 23 | 10 | ... |
| 65 | మేచకల్యాణి | 28 | 20 | ... | 29 | 22 | 8 |
| 66 | చిత్రాంబరి | ... | 56 | ... | 35 | ... | 9 |
| 69 | ధాతువర్ధని | ... | ... | ... | ... | ... | 13 |
| 70 | నాసికా భూషణ | ... | ... | ... | 46 | ... | ... |
| 71 | కోసలము | ... | 21 | ... | ... | 58 | 14 |
| 72 | రసికప్రియ | ... | 57 | ... | ... | ... | 15 |

## ఆ) మూర్ఛన కారక మేళములు

అమూర్ఛనాకారక మేళ వివరణ :- 72 మేళకర్తలలో మేళములగు 56 గాక మిగత 16 మేళములను అ మూర్ఛనాకారక మేళములని చెప్పబడును. వీటికి పేరువచ్చుటకు కారణము వీటిలో యేమేళములో యే స్వరమును గ్రహస్వరమును చేసినను యింకొక మేళము యేర్పడనట్టి మేళములగుటే యగును.

అమూర్ఛనా కారక మేళములు, వాటి సంఖ్యలు :- 1 తానరూపి (6) మే 2. రూపవతి (12 మే.) 3 యాగప్రియ (31మే) 4. సాలగము (37మే) 5 జలార్ణవము (38 మే) 6 ఝాలవరాళి (39 మే) 7 నవనీతము (40 మే) 8 పావని (44 మే) 9 రఘుప్రియ (42 మే) 10 సువర్ణాంగి (47మే) 11. దివ్యమణి (48 మే) 12. ధవళాంబరి (49 మే) 13. నామనారాయణి (50 మే) 14. రామప్రియ (52 మే) 15. సుచరిత్ర (67 మే) 16. జ్యోతిస్వరూపిటి (68 మే) యగును.

## ఆ) దేశాది, మధ్యాది చాపుతాళములు,

దేశాధి, మధ్యాది తాళములు :- ముఖ్యమైన 35 తాళములు కాక, వేరే క్రియలతోను, వేరే పేర్లతోను వాడబడుచున్న తాళములు.

ఇవి రెండు విధములు. (1) దేశాది 2) మధ్యాది.

1. దేశాది తాళములు :- ఇది విసర్జితము, 3 ఘాతలు (దెబ్బలు ) కలిగియుండును. విసర్జితములో 3/4 మాత్ర లేక 3 అక్షర కాలవ్యవధి అయిన తరువాత వెంటనే రచన (పాట) ప్రారంభమగును.

**ఉదాహరణ** :-

1. భువిని దాసుడనే - శ్రీ రంజని - శ్రీ త్యాగ రాజస్వామి
2. సరియెవ్వరే - శ్రీ రంజని - శ్రీ త్యాగరాజస్వామి
3. ఎంత వేడుకొందు ఓ రాఘవా - సరస్వతీ మనోహరి శ్రీ తాగ్య రాజస్వామి

ఈ దేశాది తాళము యొక్క నడక ( వేగము) నెమ్మదిగా ఉండును.

2. మధ్యాది తాళము :- ఇది దేశాది తాళము వలెనె / విసర్జితము 3 ఘాతలు (దెబ్బలు) కలిగియుండును. కాని దేశాది తాళము వలె నడక (నడచువేగము) అంతనెమ్మదిగాను ఉండదు. కొంచెము వేగముగా నుండును. ఈ మధ్యాది తాళము వేయునప్పుడు విసర్జితములో 1/2 మాత్రలేక 2 అక్షర కాలములు విశ్రాంతి (వ్యవధి) అయిన వెంటనే రచన (పాట) ప్రారంభమగును.

ఉదాహరణ :-

1. ఎందుకు నిర్దయ - హరికాంభోజి - త్యాగరాజు
2. రామానీయెడ - ఖర హర ప్రియ - త్యాగరాజు
3. మేరుసమాన - మాయామాళవగౌళ - త్యాగరాజు

# చాపుతాళము

35 తాళములుగాక, శాస్త్రమునందు చెప్పబడిన నామములు (పేర్లు) క్రియలు కలిగియున్న ఒకవిధమగు తాళము. కానీ చాలా కాలము నుండి ఈ తాళము మన పల్లె సంగీతము (జానపదము)లో ఉపయోగింపబడినట్లు తెలియుచున్నది. అదీ కాక, యక్షగానములలోను తత్వజ్ఞాన పాటలలోనూ దీనిని తరచు ఉపయోగింపబడుచున్నది.

ఇది ముఖ్యముగా 4 విధములుగా నున్నది.

1. త్రిశ్రచాపు - 3 అక్షర కాలము
2. ఖండ చాపు - 5 అక్షర కాలము
3. మిశ్ర చాపు - 7 అక్షర కాలము
4. సంకీర్ణ చాపు - 9 అక్షర కాలము

1) త్రిశ్రచాపు :- దీని అక్షర కాల విలువ 3 రెండు ఘాతలు (దెబ్బలు) కలిగియుండును. మొదటి ఘాతకు (దెబ్బకు) / అక్షరకము, 2 ఘాతకు 2 అక్షరకాలము కలిగియుండును. అనగా 1+2 = 3 ఉ:- స।రి।గ। రామచంద్ర నన్ను బ్రోవ - ఖమాసు రాగము.

2) ఖండ చాపు :- అక్షరాకల విలువ 5. 2 ఘాతలు కలిగియుండును. మొదటి ఘాతకు (దెబ్బకు) 2 అక్షరములు, రెండు ఘాతము 3 అక్షరములు కలిగి యుండును (2+3) ఉ:- సరి॥ సరిగ॥ ఉ॥ పరిదానమిచ్చితే - బిలహరి రాగము శ్రీ పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ గారి కృతి మంచి ఉదాహరణ.

3 మిశ్ర చాపు :- అక్షర కాల విలువ 7. రెండు ఘాతలు కలిగియుండును. మొదటి ఘాతకు 3 అక్షర కాలము; రెండవ ఘాతకు 4 అక్షరకాలము గలది (3+4) ఉ:- సరిగ - సరిగమ ॥ ఉ :- నిధి చాల సుఖమా - కళ్యాణి రాగము.

త్యాగరాజు

ఈ తాళములో 4+3 అక్షర కాలములు వేయుట కూడా కలదు. ఉ॥ నిన్ను వినాగమరి - పూర్వీకళ్యాణి శ్యామశాస్త్రి. ఈ కృతి మొదటి 4 అక్షర కాలములో 2 అక్షరములు తోసి "నినువినాగ" ప్రారంభించుదురు. శ్రీ శ్యామా శాస్త్రుల వారి రచనలలో కొన్ని ఈ రకమునకు చెందినవి కలవు.

చాపు తాళము అని వ్రాసియున్న ఎడల, సాధారణముగా దానిని "మిశ్రచాపుతాళము" అనియే అనుకొన వలయును.

4) సంకీర్ణ చాపుతాళము :- అక్షర కాల విలువ 9. రెండు ఘాతలు కలిగియుండును. మొదటి ఘాతకు 4 అక్షర కాలములు రెండవ ఘాతకు 5 అక్షర కాలములు ఉండును. ఉదా :- సరిగమ - సరిగమప ॥

# తాళదశ ప్రాణములు

తాళము :- సంగీత రచన యొక్క కాలప్రమాణమును తెలుపునది తాళము. ప్రతి జీవికి ప్రాణమున్నట్లు తాళమునకు ప్రాణమున్నది. ఆ ప్రాణము యొక్క భాగములు పది. వాటినే పండితులు "తాళదశప్రాణము"లని చెప్పిరి.

శ్లో॥ కాలోమార్గః క్రియాంగాని గ్రహోజాతిః కళాలయః
యతిః ప్రస్తారకం చేతి తాళ ప్రాణా దశస్మృతాః॥

1) కాలము, 2) మార్గము, 3) క్రియ, 4) అంగము, 5) గ్రహము, 6) జాతి, 7) కళ, 8) లయ, 9) యతి, 10) ప్రస్తారము.

మొదటి 5 ప్రాణములు మహాప్రాణములనియు (ముఖ్యప్రాణములనియు) తక్కిన (తరువాత) 5 ప్రాణములు ఉప ప్రాణములనియు అందురు.

## 1.

సంగీతము యొక్క వేగమును తెలుపునది కాలము. ఇది తాళ దశ ప్రాణములలోని, మహాప్రాణములలో మొదటిది. దీని వలననే అంగముల విలువ

తెలియచున్నది. ఈ కాల ప్రాణము 10 విధములుగా ఉండును. నూరు తామర రేకులను ఒక దానిపై ఒకటి పెట్టి (దొంతిగ) సూదితో ఒక్కసారిగా అన్ని రేకులను పొడిచి నట్లు పొడిచిన, అందు ఒక తామర రేకు తెగునట్టి కాలము క్షణము అందురు.

అట్టి 8 క్షణములు కాలము = 1 లవము అనియు

8 లవముల కాలము = 1 కాష్ఠ అనియు

8 కాష్ఠముల కాలము = 1 నిమిష అనియు

8 నిమిషముల కాలము = 1 కళ అనియు

2 కళలు = 1 చతుర్భాగమనియు అనియు

2 చతుర్మాగము లేక 4 కళలు = 1 అనుధృతమనియు (౧)

2 అనుధృతములు = 1 ధృతమనియు (0)

2 ధృతములు = 1 లఘువనియు (1)

2 లఘువులు = 1 గురువనియు (8)

3 లఘువులు = 1 ప్లుతమనియు

4 లఘువులు = 1 కాక పాదముగను పెద్దలగు పండితులు చెప్పిరి.

అనుధృతము, ధృతము, లఘువు, గురువు, ప్లుతము, కాకపాదము అను 6 అంగములు మాత్రమే ఇప్పుడు వాడబడుచున్నవి.

## 2 మార్గ ప్రాణము

ఒక దాని కొకొటి రెట్టింపు కాలప్రమాణముతో పాడుటను 'మార్గ' ప్రాణమందురు. ఇది తాళ దశ ప్రాణములోని మహాప్రాణములలో రెండవది. దీని యందు 6 విధములైన ప్రాణములున్నవి. వాటిని "షణ్మార్గము" లని అందురు.

ఇందు మొదటి 3ను పల్లవుల యందును. రెండవ 3ను సంగీత రచనల యందు వాడుచున్నారు. అవి.

1. దక్షిణ మార్గము
2. వార్తిక మార్గము

3. చిత్ర మార్గము

4. చిత్ర తర మార్గము

5. చిత్ర తమ మార్గము

6. అతి చిత్ర తమ మార్గము.

1. దక్షిణ మార్గము :- ఒక తాళాక్షరమునకు 8 మాత్రల కాలము

   8×4 = 32 అక్షర కాలము

2. వార్తిక మార్గము :- ఒక తాళాక్షరమునకు 4 మాత్రల కాలము 4×4 = 16

3. చిత్ర మార్గము :-ఒక తాళాక్షరమునకు 2 మాత్రల కాలము 2×3 = 8

4. చిత్ర తమ మార్గము :-ఒక తాళాక్షరమునకు 1 మాత్ర కాలము 1×4 = 4

5. చిత్ర తమ మార్గము :- ఒక తాళాక్షరమునకు 1/2 మాత్ర కాలము 1×2 = 2

6. అతి చిత్ర మార్గము :- ఒక తాళాక్షరమునకు1/4 మాత్ర కాలము 1×1 = 1.

1 మాత్ర అనగా 4 అక్షరములు (హ్రస్వ అక్షరములు).

ఈ 6 మార్గములలో, 3 మాత్రమే వాడుకలో నున్నవి అవి :-

1 అతి చిత్ర తమ :- ఉదా :- రామాయిక; మనసు కరుగ - రూపకము దీనిని త్రిశ్రజాతి రూపక తాళములో పాడిన చిత్ర తమ మగును.

2. చిత్ర తమ :- 1 క్రియకు 2 అక్షరముల కాలము. ఉదా:-రఘునాయకా.

3. చిత్ర తర :- 1 క్రియకు 4 అక్షరములు ఉదా :- సరోజ దళ నేత్రి.

   పై మూడుతాళమార్గములు స్వరావళి, జంట అలంకారములు, గీత, వర్ణ, పద, తిల్లాన, జావళి, రాగమాలిక, కృతి కీర్తనల వంటి, సంగీత రచనల యందు ఉపయోగింపబడుచున్నవి.

## 3 క్రియా ప్రాణము

తాళ దశప్రాణములలోని మహాప్రాణముల లో ఇది మూడవది. మనము చేయు ప్రతి పనియు "క్రియ" అందురు. ఒక ఆవర్తము నందు వచ్చుతాళాంగములు చూపించుట. ఘాతలు, అనుధృతము, ధృతము, అనగా విసర్జితములు, ఘాతలు, వ్రేళ్ళను లెక్కించుట మొదలగున వన్నియు 'క్రియ" యే. ఇది రెండు విధములు.

క్రియా ప్రాణములు రెండు విధములుగా విభజింపబడినవి. అవి.

1. మార్గ క్రియ
2. దేశ్యక్రియ

# మార్గ క్రియలు

మొదటి దగు మార్గ క్రియ రెండు విధములు. అవి 1) సశబ్ద క్రియ, 2) నిశబ్ద క్రియ.

1. సశబ్ద క్రియ :- ఎడమ అరచేతిపై కుడి చేతిలో శబ్దముకలుగనట్లు కొట్టుట "సశబ్ద క్రియ" ఇది 4 విధములు ఎ) ధృవము బి) శయ్యము/శమ్యము సి) తాళము డి) సన్ని పాతము.

   ఎ) ధృవము:- శబ్దమగునటుల చిటిక వేయుట.

   బి) శమ్యము / శయ్యము :- శబ్దమగునటుల కుడి అరచేతి యందు ఎడమ చేతితో ఘాత (దెబ్బ) వేయుట.

   సి) తాళము :- ఎడమ చేతియందు కుడిచేతితో ఘాత వేయుటను తాళము.

   డి) సన్నిపాతము :- అభిముఖముగా నిలుపబడిన రెండు హస్తములతో సమముగా ఘాత వేయుటను "సన్నిపాతము" అందురు.

2) నిశబ్ద క్రియ :- శబ్దము లేకుండా క్రియలను చేయుట నిశబ్ద క్రియలందురు. అనగా కుడి చేతి వ్రేళ్ళను ఎంచుట, క్రిందికి దించుట, విసరుట, చుట్టుట మొదలగు శబ్దరహితములగు క్రియలను "నిశబ్ద క్రియ" లందురు. ఇవి 4 విధములు.

   1. ఆవాపము
   2. నిష్క్రామము
   3. విక్షేపము
   4. ప్రవేశము.

   1) ఆవాపము :- ఊర్ధ్వముఖమున పైకెత్తబడిన పతాక హస్తము యొక్క చూపుడువేలు మొదలగు నాలుగు వ్రేళ్ళను ముడుచుట.

2) నిష్క్రామము :- పైన తెలిపిన ముడిచిన 4 వ్రేళ్లను క్రమముగా విప్పుటను నిష్క్రామ మందురు.

3) విక్షేపము :- ఆ హస్తమును కుడివైపు వెలుపలికి విదలించుట.

4) ప్రవేశము :- ఆ హస్తమును అప్రదక్షిణముగా ముందరికి క్రిందుగా రానిచ్చుట.

## దేశ్యక్రియలు

ఇది 8 విధములు. అవి (1) ధృవము / ధృవక 2) సర్పిణి (3) కృష్ణ (4) పద్మిని (5) విసర్జితము (6) విక్షిప్త (7) పతాక (8) పతిత.

1) ధృవము లేక ధృవక :- శబ్దముతో కూడిన కుడి హస్తపు "ఘాత" ధృవము ఇది ఒక్కటే సశబ్ద క్రియ. మిగిలిన 7 క్రియలు నిశబ్ద క్రియలే.

2) సర్పిణి :- పతాక హస్తము చేయి ఎడమ వైపునకు చేయించుట.

3) కృష్ణ :- ఆ చేతిని కుడివైపునకు తెచ్చుట

4) పద్మిని :- అరచేతిని క్రిందుగ జేసి అదోముఖముగా చేతిని క్రిందుగా చూచుట.

5) విసర్జిత :- పైన చెప్పిన చేతిని వెలుపలికి (బయటకు) విసరుట.

6) విక్షిప్త :- పైన చెప్పిన హస్తము యొక్క వ్రేళ్ళను ముడుచుట.

7) పతాకము :- పతాక హస్తముగా పట్టిన చేతిని మీదికి (పైకి) యెత్తుట.

8) పతిత :- అనగా పైన చెప్పిన మీదికి ఎత్తిన చేతిని (హస్తమును) క్రిందికి దించుట "పతిత" అని చెప్పబడును.

## 4 అంగ ప్రాణము

ఇది తాళ దశ ప్రాణములలో మహాప్రాణములలో నాలుగవది. తాళ అక్షరకాల సంఖ్యను తెలియుటకు ఉపయోగించు సంజ్ఞా (గుర్తులు) విశేషమును "అంగ" మందురు. అవి 6 మరియు 16 కలవు. 6 అంగములను షడంగములనియు, 16 అంగములను షోడశాంగములనియు అందురు.

## 6 అంగములు (షడంగములు)

1. అనుధృతము U ఘాత (కొట్టుట) 1/4 మాత్ర అనగా 1 అక్షరం
2. ధృతము O కొట్టుట, విసురుట 1/2 మాత్ర 2 అక్షరములు
3. లఘువు I ఘాత వేసి వ్రేళ్ళను లెక్కించుట 1 మాత్ర - 4 అక్షరములు
4. గురువు 8 కొట్టి, ఎంచి విసరుట, 2 మాత్రలు - 8 అక్షరములు
5. ప్లుతము 8 కొట్టి, ఎంచి, చుట్టి విడుచుట 3 మాత్రలు, 12 అక్షరములు
6. కాకపాదము + సర్పిని, కృష్ణ, పతాక, పతితతములు చేయటు 4 మాత్రలు i.e., 16 అక్షరములు.

## పై షడంగ వివరణ

1. అనుధృతము :- ఎడమ అరచేతి మీద కుడి చేతితో కొట్టుటను (ధ్రవక), ఘాత, లేక తట్టు అందురు.
2. ధృతము :- పై విధముగా కొట్టి, విసరుట.
3. లఘువు :- ఘాత (దెబ్బ) వేసి వ్రేళ్ళను లెక్కించుట జాతిని బట్టి వ్రేళ్ళను లెక్కించ వలయును.
4. గురువు :- అనుధృతము వేసి, 3 వ్రేళ్ళను ఎంచి, 4 అక్షరముల కాలము క్రిందికి విడచుట గురువు.
5. ప్లుతము :- అనగా అనుధృతము (ఘాత) వేసి 3 వేళ్ళను ఎంచి కుడిచేతిని, ఎడమ చేతి చుట్టూ 1 మాత్ర (4 అక్షరములు). చుట్టి కుడిచేతిని 1 మాత్రా కాలము క్రిందికి విడుచుటను ప్లుతము అందురు.
6. కాక పాతము :- అనగా ఇది 1 నిశబ్ద క్రియ అగును. కుడిచేతిని 1 మాత్రాకాలము ఎడమ ప్రక్కకు పెట్టి, తరువాత 1 మాత్రా కాలము కుడివైపునకు త్రిప్పుట కొనివచ్చి, ఆ తరువాత ఆ కుడిచేతిని 1 మాత్రా కాలము మీదికెత్తి, అట్టు ఎత్తిన కుడిచేతిని 1 మాత్రా కాలము క్రిందికి దించుటను కాక పాదము అని చెప్పబడును. ఈ కాక పాదము పూర్తిగా నిశ్శబ్ద క్రియలచే వేయబడినది.

**షోడశాంగములు :- 16 అంగములు**

| షోడశాంగముల పేర్లు | అంగసాంజ్ఞలు | అక్షర కాలములు. |
|---|---|---|
| 1. అనుధృతము | U | 1 |
| 2. ధృతము | O | 2 |
| 3. ధృత విరామము | UO | 3 |
| 4. లఘువు (చతురశ్ర) | I | 4 |
| 5. లఘు విరామము | UI | 5 |
| 6. లఘు ధృతము | OI | 6 |
| 7. లఘు ధృత విరామము | UOI | 7 |
| 8. గురువు | 8 | 8 |
| 9. గురు విరామము | U8 | 9 |
| 10. గురు ధృతము | O8 | 10 |
| 11. గురు ధృతము విరామము | UO8 | 11 |
| 12. ప్లుతము | $8^I$ | 12 |
| 13. ప్లుత విరామము | $U8^I$ | 13 |
| 14. ప్లుత ధృతము | $O8^I$ | 14 |
| 15. ప్లుత ధృత విరామము | $UO8^I$ | 15 |
| 16. కాక పాదము | + | 16 |

# 5 గ్రహ ప్రాణము

తాళ దశ ప్రాణములలో మహాప్రాణములలోని ఐదవది. తాళము యొక్క ఆవర్తములో సంగీతమును ప్రారంభించు స్థలము (తావు) నకు "గ్రహమని" పేరు దీనినే తమిళములో "ఎడుప్పు" అనియు తెలుగులో "ఎత్తుట" అనియు చెప్పబడును.

ఇవి రెండు విధములు.

1. సమగ్రహము
2. విషమ గ్రహము.

1. సమగ్రహము :- తాళమునందు మొదటి దెబ్బ మీద సంగీతము ప్రారంభించుతావునకు "సమము" లేక "సమగ్రహము" అందురు. అనగా సంగీతము (అనగా ఏదైనా ఒక కీర్తనగాని, పాటలోని పల్లవినిగాని, మరి యే యితర భాగము) తాళము ఒకేసారి ప్రారంభించుట.

   ఉదా :- కాలహరణ - శుద్ధసావేరి - రూపకం - త్యాగరాజు

2. విషమగ్రహము :- కృతి (పాట)ని, తాళమును ఒకేసారి (సమముగా) ప్రారంభించక (ఎత్తక) ముందుగాని, వెనుకగాని ప్రారంభించుటను "విషమగ్రహ" మందురు. ఇది రెండు విధములు అవి.

1. అతీత గ్రహము
2. అనాగత గ్రహము.

   అతీత గ్రహము :- తాళము ప్రారంభించుటకు ముందుగానే పాట ప్రారంభింపబడును. అనగా పాటను (పల్లవిగాని, రచనలలోని ఏ భాగము కానీ) తాళము ప్రారంభించు తావునకు (మొదట ఘాతకు) ముందే ప్రారంభింపబడును. దీనినే "అతీత గ్రహము" "అతీతము" అందురు.

   తాళము యొక్క చివరి విసర్జితములో సంగీతము (స్వరము లేక సాహిత్యము) ప్రారంభింపబడును.

   1) ఉదా :- విరిబోణి - భైరవి - అటతాళవర్ణము. చరణములో 2, 3 చరణములు. 2వ చరణము 'దా'॥ 3వ చరణము "మప"॥ గారిస.

2) వినాయకుని - మధ్యమావతి - ఆదితాళము - త్యాగరాజు ఈ కృతి చరణములో "త్యాగరాజుని" అనుచోట "త్యా" అను సాహిత్యము (అక్షరము) తాళమునకు ముందే వచ్చును.


3) జావళి - అపదూరుకు - ఖమాస్ - ఆది - దీని యందు "అప" అను సాహిత్యము తాళమునకు ముందే వచ్చును.

అనాగతగ్రహము :- తాళము ప్రారంభించిన తరువాత 'పాట (కీర్తనలోని పల్లవిగాని, ఏ ఇతర భాగముగాని) ప్రారంభింపబడును. దీనినే "అనాగతగ్రహము" లేక "అనాగత ఎడుప్పు" అందురు.

1) ఉదా :- శ్రీగణపతిని - సౌ రాష్ట్ర - ఆది - త్యాగరాజు; శ్రీ గణపతిని.

2.

గ్రహవృక్షము




సమగ్రహము, అనాగత గ్రహము, అతీత గ్రహమునకు "గ్రహత్రయ" మని పేరు.

## 6. జాతి ప్రాణము

ఇది తాళ దశ ప్రాణములలోని ఉపప్రాణములలో మొదటిది. జాతి లఘువునకు మాత్రమే వర్తించును. అనగా తాళాంగములలో లఘు సంబంధమైన దానిని "జాతి" అని అందురు. జాతులు 5 విధములు అవి :-

1) త్రిశ్ర జాతి లఘువు 3 అక్షరములు లేక స్వరములు

2) చతురశ్ర జాతి లఘువు 4 అక్షరములు లేక స్వరములు

3) ఖండ జాతి లఘువు 5 అక్షరములు లేక స్వరములు

4) మిశ్ర జాతి లఘువు 7 అక్షరములు లేక స్వరములు

5) సంకీర్ణ జాతి లఘువు 9 లేదా 11 అక్షరములు లేక స్వరములు

కొన్ని సంస్కృత గ్రంథములో

| | |
|---|---|
| చతురశ్ర జాతి లఘువు | మనుష్యలఘు మగను |
| త్రిశ్ర జాతి లఘువు | స్వర లఘు మగును |
| మిశ్ర జాతి లఘువు | హంస లఘు మగును |
| ఖండ జాతి లఘువు | దేశ్య లఘు మగును. |
| సంకీర్ణ జాతి లఘువు | చిత్ర లఘువుగను వ్రాయబడినది. |

చతురశ్ర పంచజాతి లఘువులుగాక మరియొక పద్ధతిలో 5 లఘువులు చెప్పబడినవి. అవి :-

(1) దివ్యలఘువు 6 (2) సింహలఘువు 8 (3) వర్ణలఘువు 10 (4) వాద్యలఘువు 12 (5) కర్ణాటక లఘువు 16 అక్షర కాలములు కలిగియుండునని పండితులు చెప్పిరి.

చతురశ్ర జాతి ప్రాముఖ్యము :- 5 జాతులలో చతురశ్ర జాతి (4 అక్షరము) కామధేనువు యొక్క స్వరూపము. కనుక మిగుల శ్రేష్ఠమయినది. దీనిలోనే గీత, వర్ణ, పద, కీర్తన, కృతులు విశేషముగా రచింపబడెను. చతురశ్ర జాతి ప్రాముఖ్యము ఈ విధముగా స్పష్టమైనదని సంగీత శాస్త్రజ్ఞులు చెప్పిరి.

ఇది తాళ దశప్రాణములలోని ఉపప్రాణములలో రెండవది. లఘువు వలెనె, కళ యొక్క విలువ ఆయాగతి బేధమును బట్టి మారుచుండును. తాళముయొక్క, అక్షరకాలములోని సమాంతర భాగములు "కళ" లని చెప్పబడును. ఈ కళలు హ్రస్వాక్షర ప్రమాణముననుసరించి లెక్క చేయవలెను. కళలు సాధారణముగా మూడు విధములు. అవి

1) ఏక కళ 1 అక్షర కాలము

2) ద్వి కళ 2 అక్షర కాలములు

3) చతుష్కళ 4 అక్షర కాలములు

అనగా తాళములో క్రియకు ఒక అక్షరము విలువో, 2 అక్షరముల విలువో, 4 అక్షరముల విలువో "గతి" బేధమును బట్టి నిర్ణయింపబడును.

ఒక అక్షర కాలమునకు యెన్ని కళల చొప్పున, నడచు చున్నదను విషయము ఆయా రచనాశైలిని బట్టి నిర్ణయింపబడును.

ఏకకళ, ద్వికళ, చతుష్కళ - ఇవి అనేక బేధముల నొంది చచ్చత్పుటాది తాళముల యందు ఉపయోగింపబడుచుండినట్లు తెలియచున్నది. ఈ కళల యొక్క మార్పునే గతి బేధమని కూడా చెప్పబడును.

గతి :- తాళమునకు అధారమై, లీనమై, నిర్ణీత సమయములందు కలుగు ధ్వని విశేషమును "గతి" అని చెప్పబడెను. వీటికి కూడా పంచగతి బేధములుండి అక్షర కాలమొకటి వరుసగా 3, 4, 5, 7, 9 కళల వంతున నడచుట గతి బేధము అగుచున్నది. వీటినే త్రిశ్రగతి, చతురశ్ర, గతి, ఖండగతి, సంకీర్ణగతి అందురు.

## 8 లయ ప్రాణము

తాళమునందలి నడక యొక్క కాలమునకు "లయ" అని పేరు. అనగా గానముతో చేరి తాళము సమముగా నడచుట "లయ". ఈ లయ మూడు విధములు.

1. విళంబలయ 2. మధ్యలయ 3. ధ్రుతలయ

1. విళంబలయ :- చాలా నెమ్మదిగా నడచును. అనగా తాళమున కేర్పడియున్న, అక్షర కాలములతో మందగతిగా నడచుట "విళంబలయ" అందురు. చౌకకాల రచనలన్నియు విళంబలయ రచనలే.

ఉదా :- ఓ రంగసాయి - కాంభోజి - త్యాగరాజు

2. మధ్యలయ :- తాళమునకు ఏర్పడియున్న అక్షర కాలముతో విళంబలయకు రెట్టింపు వేగము గలిగి సమగతిని నడచునది "మధ్యలయ"

ఉదా :- అన్యాయము సేయకురా - కాపి - ఆది - త్యాగరాజు

3. ద్రుతలయ :- మధ్యలయకు రెట్టింపు వేగము గలిగి త్వరిత గతిని నడచునది "ద్రుతలయ" అందురు.

ఉదా :- "రమించు వారెవరురా"- సుపోషిణిరాగము - ఆది తాళము త్రిశ్రగతి - త్యాగరాజు.

పై మూడింటికి త్రికాలమనియు చెప్పుదురు.

మొదటి కాల స్వరము క్రింద అర్థగీత ఉండదు. 2వ కాల స్వరముల క్రింద ఒక అర్థగీత ఉండును. 3వ కాల స్వరముల క్రింది 2 అర్థగీతలు ఉండును.

## 9 యతి ప్రాణము

ఒక తాళములోగల అంగముల యొక్క వ్యత్యాసమైన చేరికకు 'యతి' అని చెప్పబడును. సార్ఙ దేవుడు యతులను మూడు విధములని చెప్పిరి. అవి

1. సమయతి
2. గోపుచ్ఛయతి
3. స్రోతో వహయతి.

కానీ ప్రస్తుత కాలములో ఈ యతులు 6 విధముగా వాడుకలో కలవు. అవి :-

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | సమయతి | 2. | గోపుచ్ఛయతి | 3. | స్రోతోవహయతి |
| 4. | డమరుయతి | 5. | మృదంగ యతి | 6. | విషమ యతి |

1. సమయతి :- తాళ ఆవర్తములో గల అన్ని అంగములు ఒకే పద్ధతిగా ఉన్నచో (ఒకే జాతి కలవిగా) దానిని సమయతి లేక పిపీలిక యతి అందురు.

ఉదా :- (పిపీలిక యతి అనగా చీమలు బారులు తీరి ఒక విధముగా నున్నట్లు) అన్ని అంగములు ఒకే విధముగా ఉండును.

2. గోపుచ్ఛయతి :- అనగా ఆవు తోక అని అర్థము. ఆవుతోక మొదలు లావుగా ఉండి రాను రాను (క్రిందికి) సన్నగా ఉండును. అనగా ఏదైన ఒక తాళ

ఆవర్తనములోని అంగములు ఆవుతోక వలె మొదలు పెరిగి రాను రాను తగ్గుచూ పోవును. కనుక దీనిని గోపుచ్ఛయతి అని పేరు కలిగినది. ఉదా :- = (8421)


ఉదా :- త్యాగరాజయోగ వైభవం.

రాజయోగ వైభవం

యోగ వైభవం


వైభవం

వం



ఈ కృతి ముత్త స్వామి దీక్షితులు వారిది - ఆనంద భైరవి రాగం రూపక తాళము

3. స్రోతోవహయతి :- మొదట ఆవర్తములోని అంగములు నది వలె మొదట తక్కువగా యుండిరాను రాను పెరుగుచు పోవును. ఉదా :-



రి స

గ రి స

మ గ రి స


ప మ గ రి స

ద ప మ గ రి స

ని ద ప మ గ రి స

స ని ద ప మ గ రి స

4. డమరు యతి :- ఒక ఆవర్తములోని అంగముల మధ్య సన్నముగను ఇరువైపుల (రెండు ప్రక్కల) పెరిగియు ఉండును. డమరుకమువలె ఉండుట చేదీనికి డమరు యతి అని పేరు వచ్చినది.




ఉదా : - దా, పామ పాదా,

దీనికి వేగ మధ్యమనియు వాడుట కలదు.

5 మృదంగ యతి :- అనగా మృదంగము యొక్క ఆకారము వలె ఆవర్తలోని అంగములు నడుమ పెరిగి రెండువైపుల కుఱుచగా ఉండుదానికి దీనిని మృదంగ యతిఅని అందురు.

దీనికే "యవ మధ్యయతి" అని కూడా చెప్పబడును.



ఉదా :- పదానీ; దా;;;నీ; దాప॥

6. విషమయతి :- తాళ ఆవర్తములో గల అంగములు ఒక పద్ధతిలో నుండక, ఇష్ట మెచ్చిన రీతిలో ఉండును.

# 10 ప్రస్తార ప్రాణము

స్వరము కలుపుట, తీసి వేయుట ఎట్లు ప్రస్తరించి చున్నామో అదే విధముగా అంగములను, అక్షరకాల విలువలను కలిపి తీసివేసి ప్రస్తరించుట. స్వర ప్రస్తారమెట్లు అపరిమితమో అట్లే ప్రస్తార ప్రాణము అపరిమితము. అనగా ఒక తాళములోని అంగములను వాటి అంతర్గత అంగములతో వీలైనన్ని విధములుగా ప్రస్తరించి తాళ బేధములను కల్పించుట 'ప్రస్తార'' మనబడును.

ప్రస్తారము అనగా విస్తరింప చేయుట అని అర్థము.

ఈ తాళ ప్రస్తారము ముఖ్యముగా 14 బేధములు.

అవి :-

1. నష్టము
2. ఉద్దిష్టము
3. పాతాళము
4. మహా పాతాళము
5. అనుధృత మేరువు
6. దృత మేరువు
7. ద్రుత శేఖర మేరువు
8. లఘు మేరువు
9. గురు మేరువు
10 ప్లుత మేరువు
11. కాక పాద మేరువు
12. సంయోగ మేరువు
13. ఖండ ప్రస్తారము
14. యతి ప్రస్తారము

ఇవి ప్రస్తుతము వాడుకలో లేవు. షోడశాంగ ప్రస్తారము అనగా అనుద్రుతము నుండి కాక పాదము వరకు 16 అంగములు. తాళ ప్రస్తారమును కనిపెట్టి వ్రాసిన లక్షణ కారుడు శ్రీ శ్యామ శాస్త్రి ఒక్కడే.

# రాగ లక్షణములు

## శుద్ధ సావేరి

ఇది 5వ చక్రమగు బాణ చక్రములో 5వది యగు 29వ మేళకర్త ధీరశంకరాభరణమునందు జన్యము.

ఆరోహణ :- స రి మ ప ద స ॥

అవరోహణ :- స ద ప మ రి స ॥

స్వరస్థానములు :- షడ్జము. చతుశ్రుతి రిషభము, శుద్ధ మధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము. వర్జ రాగము, ఆరోహణ, అవరోహణ, రెండింటి యందు గాంధార నిషాదములు వర్జములు. రక్తి రాగము. వరీక రాగము. ఔడవ రాగము. ఉపాంగ రాగము. దాటు స్వర ప్రయోగములు, జంట స్వర ప్రయోగము ఈ రాగమునకు అందము నిచ్చును. ఈ రాగమునకు, దీక్షితుల వారి సాంప్రదాయములో "దేవక్రియ" అని వాడిరి. కాని త్యాగరాజు సాంప్రదాయములో దేవ క్రియ వేరే రాగము.

### క్లుప్తముగా రాగాలాపన

సా; సాడదపమగరీరీ దపపమరీ రీరిమ సరీస రీసారీమాపా పాదపమ మపదస దాప దదపామా దపపమరీసా రిపామపా పాదసా సరిగరిసద దసరిసదప పదసదప మరీ పాదసాదపాపా పదాప మపదసా పాదసదాపమా పదపాప పమరీరీ రిరీససా రిమరీస రిమసమరీస ధాస షధా ష ధాసా ॥

**కొన్ని ప్రసిద్ధ రచనలు**

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయ కారుడు |
|---|---|---|---|---|
| 1. | గీతము | అనలేక | త్రిపుట | |
| 2. | కృతి | దారిని (తిరువత్తియూర్ పంచరత్నం) | ఆది | త్యాగరాజు |
| 3. | " | కాలహరణ | రూపకము | త్యాగరాజు |
| 4. | " | శ్రీ గురుగుహ | రూపకము | ముత్తు స్వామి దీక్షితులు |
| 5. | " | ఏకామ్రేశనాయికే | ఆది | ముత్తు స్వామి దీక్షితులు |
| 5. | " | శ్రీ రఘు కులాబ్ధి | త్రిపుట | పల్లవి శేషయ్య |
| 6. | " | సామజవరదా | రూపకము | రామ్నాడ్ శ్రీనివాసయ్యం గార్ |
| 7. | " | జననీ పాహి (నవరాత్రి కీర్తనలో 7వది) | చాపు | హెచ్.హెచ్. స్వాతి తిరునాళ్ |

# బిలహరి

5వ చక్రమగు బాణ చక్రములో 5వ రాగమగు ధీర శంకరాభరణము నందు ఈ బిలహరి రాగము జన్మించినది.

ఆరోహణము :- స రి గ ప ద సా

అవరోహణము :- సఀ ని ద ప మ గ రి స॥

ఆరోహణ యందు చతుశ్రుతి రిషభము, అంతరగాంధారము, పంచమము, చతుశ్రుతి ధైవతము. వీటితో పాటు శుద్ధ మధ్యమము కాకలి నిషాదమము కూడ అవరోహణయందు వచ్చును. సుబ్బరామ దీక్షితుల వారి, వేంకట మఖిగారి లక్షణ గీత ప్రకారము ఆరోహణ సరిమగపదనిస అని. కాని ఇప్పుడు పైన వ్రాసిన మూర్ఛనే వాడుకలో నున్నది. ఆరోహణలో మధ్యము, నిషాదములు వర్జములు. కనుక ఇది ఔడవ సంపూర్ణ రాగము. భాషాంగ రాగము. కాకలి నిషాదము స్వకీయ స్వరము. కైశికి నిషాదము అన్యస్వరము. ప ద ని ద ప - ప ని ద ప - ప ద ని ప అనుసంచారములలో అన్యస్వరము ఉపయోగింపబడుచున్నది. రచనలలో కాకలి నిషాద ప్రయోగములే ఎక్కువ వచ్చును. త్యాగరాజస్వామి కృతులలో కైశికి నిషాద

ప్రయోగము చాలా అరుదు. అలాపన యందు కైశికి నిషాదము ప్రయోగింప బడుచున్నది. అన్ని సమయములయందు ఈ రాగము పాడవచ్చును. మంచి రక్తి రాగము. రిషభ, ధైవత, నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. అన్ని స్వరములు జీవ స్వరములే వ్యాప్తి చెందిన రాగము. వీర రస ప్రధాన మయిన రాగము. ఉత్సాహమును కలుగచేయును. దాటుస్వర, జంట స్వర ప్రయోగములు రంజికము కలిగించును. గమక, వరీక. రక్తి రాగము. ఈ రాగములో "నా జీవాధార అని పాడి చనిపోయిన వ్యక్తిని త్యాగరాజస్వామి" బ్రతికించిరి.

**క్లుప్తముగా రాగసంచారములు**

పాపమగరిసా, సారిసధ్పసా సగారిగా గమపదాప దపసా సారిస దపసా సారిసదాపా పాదదపమ గరిగారి గరిసన్ధసా సరిగా పాపమ మామగారి మగరీసా రీగాపా మగపాదా సాసనినిదదాసా గపదసాని దపదా పాదసారి గామగ రిసని దాపా దారిస సానిదా సనినీదా పానిదదా పమగరీ గాపాదసా సరిగా రిసని దాస సరిగప పమగరిగారి రిసనిదా దాసా రిగారి రిగమగామరీస సరిగపమగరీసా సరిగరి సనిదపా పాదరీ సనిదాపా దపపమమగరిగారి రిగదపమగ రీసా సన్ధాప్సా॥

**కొన్ని ప్రసిద్ధ రచనలు :-**

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | స్వరజతి | రారవేణు గోపాబాల | ఆది | |
| 2. | వర్ణము | ఇంత చౌక | ఆది | వీణకుప్పయ్యర్ |
| 3. | కృతి | దొరకునా | ఆది | శ్రీ త్యాగరాజస్వామి |
| 4. | " | కనగొంటిని | ఆది | |
| 5. | " | నా జీవాధారా | ఆది | |
| 6 | " | తొలిజన్మమున | ఝంప | |
| 7. | " | ఇంతకన్నానంద | రూపకము | |
| 8. | " | నరసింహ | చాపు | |
| 9 | " | శ్రీ బాలసుబ్రహ్మణ్యాయ | " | ముత్తుస్వామి దీక్షితార్ |
| 10. | తరంగం | పూరయమమకామం | " | నారాయణ తీర్థ |

# కేదారము

29వ మేళకర్తయగు ధీర శంకరాభరణము నందు జన్యము.

ఆరోహణ :- స మ గ మ ప ని స ॥

అవరోహణ :- స ని ప మ గ రి స ॥

ఇందు వచ్చు స్వరములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, కాకలినిషాదము. ఆరోహణ యందు రిషభ, ధైవతములును అవరోహణ యందు ధైవతము వర్జస్వరములు. వక్రరాగము ఆరోహణ మాత్రమే వక్రము. వక్ర ఔడవ, షాడవ రాగము. ఉపాంగరాగము. రెండవ ఘనరాగములకు చెందిన రాగము. మధ్యమ, నిషాదములు రాగచ్ఛాయ స్వరములు అన్ని సమయములందు పాడవచ్చును. కాని ఇది ఉదయమున పాడదగిన రాగము.

**క్లుప్తముగా రాగ సంచారములు :-**

సాసాసనిసా సరీససా మగారి సరీససా గమపదపమగరి సరీససా సనిరిసస నినీప పాసాని సపామ మమగారి సరిరిగాసా గామారిసా గామాపా పానిసా నిపా పానిని పామ మగారి సరిరిగాసా సమగమపనీప పానిసాని పామ మగారి గామపా సానిపా పనిసనినిప పమగరిసా గమపని సారిననిపా పసాని సారిరిగాస సామమగరి సరీససా నిసమమగరిసనిపా పానిసాని పామ పనిసాగరి సనిపా పనిసనిపమ పమగరిసా సారిగాస గమపమమగరిసా నిరిసని సనిపాసాపామ మగారి సారిగాససా॥

**కొన్ని ప్రసిద్ధ రచనలు.**

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | కృతి | రామానీపై | ఆది | త్యాగరాజు |
| 2. | " | ఆనందనటన | మిశ్రఏక | ముత్తుస్వామి దీక్షితులు |
| 3. | " | సమయమిదే | రూకపము | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |
| 4 | " | భజన సేయవే | " | అనయ్య |
| 5. | " | నీవేనా జీవమని | " | పల్లవి శేషయ్య |
| 6. | " | మరచేవాడనే | ఆది | త్యాగరాజు |
| 7. | " | దురుసుగా | రూపకము | గర్భపురి |

# పంతువరాళి

ఈ రాగము 9 వ చక్రమగు బ్రహ్మచక్రములో 3వ రాగము. అనగా 51వ మేళకర్త. ప్రతి మధ్యమ మేళకర్తలలో ప్రసిద్ధి రాగము. దీనికి వేంకట మఖిగారు "కాశీరామ క్రియ" అని పేరిడిరి. గోవిందాచారి గారు పెట్టిన పేరు కామవర్ధని. ఈ పేరే ఇప్పుడు వాడుకలో నున్నది.

వేంకట మఖిశ్లోకం :- "పూర్ణాపంతువరాళ్యాఖ్యాషడ్జగ్రహసమన్వితాః"

ఆరోహణ :- స రి గ మ ప ద ని స

అవరోహణ :- స ని ద ప మ గ రి స॥

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధ రిషభము, అంతర గాంధారము, ప్రతి మధ్యమము, పంచమము, శుద్ధ ధైవతము, కాకలి నిషాదము. సంపూర్ణ రాగము షడ్జ గ్రహము. అన్నివేళల పాడవచ్చును. స్వరస్వర గమకవరీక రక్తి రాగము. ఆరోహణ, అవరోహణ యందున్న అన్ని స్వరములు రాగచ్ఛాయా స్వరములు. షడ్జము, పంచమ, నిషాదములలో రచనలు సాధారణముగా ఆరంభింపబడును. ప్రాచీన గ్రంథములలో ఇది "రామక్రియ" అని కానవచ్చును. భక్తి రసమును ఈ రాగమునందు బాగా చూపించవచ్చును.

త్యాగరాజస్వామివారు, కొవ్వూరి పంచరత్నములో ఒకకృతిని (శంభోమహాదేవ) ఈ రాగములో వ్రాసిరి. నౌకా చరిత్రలో కూడా ఈ రాగములో ఒక కీర్తిన (చూడరె చెలులారా) వ్రాసిరి.

### క్లుప్తముగా రాగ సంచారములు

పమగమగరిగా పాదపమగరిగా రిగమమా దపపామగరీసా సారిగా గమగరిగా గరీగ మాపమ గరి సానిసరి సారినీ రిగా రిగమపామ దపమ గరీ గాపమగ పమరి పమగరిసా పమగమారి గామాపా పాదదపమపదా సనిదనిమా దాదా పా మపద పాద మాదానీ దానీసా సనిదనిదపమ దానీరీసా నిని సరి సారిని సారిగా గరిసనిసరిగా పదని సరిగా సారిగా పమగారీసా సరిగరిసనిదనీదపమగమారిగా సానిధపమగరీసా సానిదనీ ధనీసా ॥

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
| --- | --- | --- | --- | --- |
| 1. | వర్ణము | సామినిన్నే | ఆది | షట్కాల నరసయ్య |
| 2. | కృతి | శంభోమహాదేవ | రూపకము | శ్రీ త్యాగరాజు |
| 3. | " | నిన్నెనెరనమ్మినాను | " | " |
| 4. | " | అప్పరామభక్తి | " | " |
| 5. | " | వాడేరా దైవవము | ఆది | " |
| 6. | " | రఘువరనను | " | " |
| 7. | " | శివశివ అనరాదా | " | " |
| 8. | " | సారసాక్ష | " | స్వాతి తిరునాళ్ |
| 9 | దరువు | నారదముని (ప్రహ్లాద భక్తి విజయం) | చాపు | శ్రీ త్యాగరాజు |
| 10. | కీర్తన | ఎన్నగాను | రూపకం | భద్రాచలరామదాసు |
| 11. | పదము | వద్దంటే | " | క్షేత్రయ్య |

# జగన్మోహిని

ఇది, 15వ మేళకర్తయగు మాయామాళవ గౌళవ రాగమునందు జన్యము.

మూర్ఛన :-

ఆరోహణము :- స గ మ ప ని సా

అవరోహణము :- స ని ద ప మ గ రి సా॥

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధ రిషభము అంతర గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, కాకలి నిషాదము. ఉపాంగరాగము. వర్జ్య రాగము. ఆరోహణ యందు రిషభ, ధైవతములు అవరోణయందు ధైవతము వర్జ్యములు. రక్తి రాగము. ఔడవ షాడవరాగము వాది స్వరము షడ్జము. జీవ స్వరములు స, గ, మ, ప. ఈ రాగము. భక్తి రసము. సంవాది స్వరములు, స-ప; స-మ; గ-ని; ప-స ॥

రిషభము తప్ప అన్ని స్వరములు గ్రహన్యాసాదులే.

సంక్షిప్త రాగ సంచారములు.

మామగరీసా :- పగాగమ - గమపా - గమపనిసని పమా - మాపనీప పమ - పని సారిస సనిపామ గమపనీపనిసా - గమపనిసా - నిసగా - గమాగరి సనిపా - పనిసగరిస నిరసనిపమ - గమపనిపమమ గమపమగమాగసాగా సాసా॥

రచనలు -

శోభిల్లు సప్త స్వర - రూపకం - త్యాగరాజు

# బేగడ

5వ చక్రమగు బాణ చక్రములో 5వ రాగమగు ధీరశంకరాభరణ రాగమునందు ఈ బేగడ జన్యము (జనించినది). భాషాంగరాగము.

ఆరోహణ :- స గ రి గ మ ప ద ప స

అవరోహణ :- స ని ద ప మా గ రి స ॥

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధరము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కాకలి నిషాదము, కైశిక నిషాధం అన్యస్వరం. ఉపాంగరాగము. వక్రషాడవ సంపూర్ణ రాగము. గమక వరీకరక్తి రాగము. అన్ని సమయము లందు పాడవచ్చును. పట్నం సుబ్రహ్మణ్యముగారు ఈ రాగమును అఖండముగా పాడిరి. అందుచేత వారికి "బేగడ సుబ్రహ్మణ్యయ్యర్" అని బిరుదతో, పిలువబడిరి. వేంకట మఖిగారు ఈ రాగమును భాషాంగరాగముగా నుడివిరి. పదనీదప, సనీదప ప్రయోగములు కైశిక నిషాదము సనిదప అనప్రయోగములపుడు కాకలి నిషాదము. మనోధర్మ సంగీతమునకు మంచి అవకాశమున్న రాగము. రిషభము గ్రహ స్వరము కాదు. గ,మ,ని,స,ప గ్రహస్వరములు. జీవ స్వరములు మ, ని.

**క్లుప్తముగా రాగ సంచారములు**

గమ పదప దపమగరీస రిసధ్ధ ధ్పసా గరిగా గామ; దపప రీస గమపదాప పదనీదా దానిదపా దపమా దపమగగా పమమారి గమపదాపసా రిసనిస దాపా దపసా నిసగరిగా గామగరీ గరిసా సారిస దాప దపసా సారిసనిసద పదాప! పదారీ;; రిసనీ దాపా మామా దపమగా! గాప మమారిగా గామాదారీ రీగరిసా నీ దపా పదనీ దాపా మాగరీసా రిసనిసదాపా దపసా!!

**కొన్ని ప్రసిద్ధ రచనలు :-**

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | వర్ణము | ఇంతచాలా | ఆది | వీణకుప్పయ్య |
| 2. | కృతి | నాదోపాసన | " | శ్రీ త్యాగరాజు |
| 3. | " | తనవారి తనము | " | " |
| 4. | " | సుందరి | రూపకము | " |
| 5. | " | నీవేరా కులధనము | చాపు | " |
| 6. | " | త్యాగరాజాయనమస్తే | " | " |
| 7. | " | అనుదినమును | " | రామ్నాడ్ శ్రీనివాసయ్యం గార్ |
| 8. | " | ఇంత పరాకేల | " | వీణకుప్పయ్య |
| 9. | " | అభిమాన మెన్నడు | " | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |
| 10. | " | వల్లభనాయకస్య | " | ముత్తుస్వామి దీక్షితులు |
| 11. | " | దయానిధే | ఆది | శ్యామశాస్త్రి |
| 12. | పదము | ఇద్దరివలెనె | త్రిపుట | క్షేత్రయ్య |
| 13. | జావళి | ఇది నీకు | చాపు | పట్నం |

# నాట

ఇది, 6వ చక్రమగు ఋతు చక్రములో 6వ మేళమగు అనగా 36వ మేళకర్తయగు చలనాట యొక్క జన్యము.

ఆరోహణము :- స రి గ మ ప ద ని స

అవరోహణము :- స ని ప మ రి స !!

ఇందువచ్చి స్వరములు :- షడ్జము, షట్ర్శుతి, రిషభము, అంతర గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, షట్ర్శుతి ధైవతము కాకలి నిషాదము. అవరోహణము నందు ధైవత, గాంధారములు వర్జ్య స్వరములు ఉపాంగ రాగము. సంపూర్ణ ఔడవ రాగము షట్ర్శుతి రిషభం, షట్ర్శుతి ధైవతం ఉండుట వలన ఈ రాగాన్ని వివాది రాగం అందురు. సంపూర్ణ ఔడవ రాగము అవరోహణలో ధైవతము లేదు. రి,మ,ని

రాగచ్ఛాయా స్వరములు. ఘనరాగము. సభారంభమున పాడదగిన రాగము. సాయం కాలము పాడదగిన రాగము. "సంగీత రత్నాకరము", "సంగీత మకరందము", "సంగీత సమయ సారము" నందు పేర్కొనబడినది. "ఆదినాట, అంత్యసురభి" అనే నానుడి. సంగీత కచేరి అరంభంలో నాటతోనూ, సమాప్తం సురభితో చేయాలి నాట శుభప్రదమైన రాగము. వీర రసప్రధాన రాగము.

**క్లుప్తముగా రాగాలాపన**

పప సనిపా పమగమ పాపా గమపా మామాగ పమమ రీసా సన్రిసన్ఫా పాసా నిసరీస సరీస సారిగామ పా నిసమమా పమమా గమపనీపసాని సరీససా రీససానిసారి సనిప పానినిపపమమా పమమరిరీ గమపామ పనీప పనిసరినీ సనిపా సానిపమరీ నిపమరీ పమరీసాసాని సరీస సనిపా మపనీ పనిసా నిసరీసా!!

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | గీతము | అమరి | ఏక | |
| 2. | " | ఆరే ఆనక | ధృవరూపకము | |
| 3. | " | హరి హర | ఆది | |
| 4. | వర్ణము | సుముఖము | అట | పదివేలు పిళ్లె |
| 5. | కృతి | జగదానంద (పంచరత్నం) ఆది | త్యాగరాజు | |
| 6. | " | నిన్నే భజన | " | " |
| 7. | " | స్వామి నాథ | " | ముత్తుస్వామి |
| 8. | " | పవనాత్మజ | ఝంప | " |
| 9 | " | సనసీరూహాసనా | ఆది | " |
| 10. | " | కరిముఖవరదా | " | జి.యన్.బి. |

# తోడి

ఇది మేళ కర్తరాగము. 2 వ చక్రమగు నేత్ర చక్రములో రెండవది. దీనికి వేంకట మఖి గారు పెట్టిన పేరు జనతోడి. శ్రీ గోవిందాచారి గారు పెట్టిన పేరు హనుమత్తోడి. ఇప్పుడు వాడుకలోనున్న పేరు హనుమత్తోడి. క,ట,ప,యా,ది సూత్రమునకు సరిపోవుటకు "హనుమ" చేర్చబడి హనమత్తోడి అయినది.

సుబ్బరామ దీక్షితులవారి "సంగీత సాంప్రదాయ ప్రదర్శిని"లో "తోడి షడ్జగ్రహఃపూర్వసాయంకాలేప్రగీయతే" అని వేంకట మఖి శ్లోకమును పేర్కొనిరి.

ఆరోహణ :- స రి గ మ ప ద ని స

అవరోహణ :- స ని ద ప మ గ రి స!!

ఇందు వచ్చు స్వరస్థానములు :- షడ్జము, శుద్ధరిషభము, సాధారణముగాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధ ధైవతము, కైసికి నిషాదము. ఇది మూర్ఛన కారక మేళము. షడ్జేతర స్వరములన్నియు గ్రహస్వరములు. (అనగా గ్రహ బేధము చేసి) మూర్ఛన గావించినచో వాటిలో ఇంకొక మేళము ఏర్పడును. సంపూర్ణ రాగము. ప్రసిద్ధ శుద్ధ మధ్యమ రాగము. అతి సున్నితమైన రాగము. చాలా జన్యరాగ సంతతి గల జనకరాగము. సర్వ స్వర గమక వరీకరక్తి రాగము. షడ్జ, పంచమములు వర్జము చేసి పాడినచో ఈ రాగమునకు అందము చేకూరును. చాలా వ్యాప్తి కల రాగము. విస్తృతమైన ఆలాపనకు వీలయిన పెద్ద రాగము. అన్ని వేళల పాడవచ్చును. అన్ని రకములయిన రచనలు ఇందు రచింపబడినవి. పార్శ్వదేవుడుతన "సంగీత నియమ సారము" నందుతోడిన రాగాంగరాగముగా పేర్కొనిరి. నారదుని "రాగ విభాగము" ప్రకారము దీనిని సూర్యాంశ రాగముగా పేర్కొనిరి. ఈ రాగము సార్ఙదేవుని సంగీత రత్నాకరమునందు పేర్కొనబడినది. వివిధ కాల ప్రమాణములలో పాడదగినరాగము. భావపూరితమైన రాగము. రక్తి రాగములలో మిగుల రంజనము గల రాగము. ఉత్తమోత్తమరాగము. ఇందు జంటస్వర దాటు స్వర ఆహత, ప్రత్యాహత, ప్రయోగములు మంచి రంజక ములుగా నుండును. త్రిస్థాయిరాగము. గ, మ, ద రాగచ్ఛాయా స్వరములు.

ఈ రాగమును వెంకట మఖిగారు ఔత్తర రాగమనిరి. (ఉత్తర దేశమునుండి వచ్చిన రాగము). దీనిని దేశ్య రాగమనికూడా (దేశీయ రాగం) చెప్పబడినది. ఇందు సప్త స్వరములు గ్రహ, న్యాస, స్వరములగా గల రచనలు గలవు. శ్రీత్యాగ రాజస్వామి తన రచనల యందు ఈ రాగమును అద్భుతముగా చిత్రించి, రాగ స్వరూప మునుపరిపూర్ణముగా పోషించిరి. వాగ్గేయకారులందరూ ఈ రాగమునందు రచనలు చేసిరి. త్యాగ రాజాస్వామి సప్త స్వరములను గ్రహస్వరములుగా తీసికొని కృతులను

వ్రాసిరి. తోడిసీతారామయ్యగారు ఈ రాగమును 8 రోజులు పాడినట్లు పెద్దవారు వ్రాసినారు.

**క్లుప్తముగా రాగ సంచారములు**

గాపమగరిసా సరిగారీసా సానినిధధా ధనిసా సరిపమగా పమగారీసా గాగరిరీ నిరిగమగారి పమగారీసా సరిగమా మా మాగ గరిరీ రిగమా గమపా పాదనీదపా దపమగమపదపా పాదనీ దాప మపదపాదని దపమా దపపమగా గమపదపా పాదని దపమ పాగమాగపామదాపా! పాగమా నినిపదా మదమద మద నిసనినిదదాపా దాపా గమపదనీ నిదదా దనిసాని నిదదా మదనిసాని నిదదా దనిసరిసా సా;; సానిదపమగా గమపదని సరిసా దనిసా గమపదనిసా సరిగారీసా సనిదా దనిసరిగారి రీమగ గరిరీ సా! సారిగారి రిగమా నిసరిగమా గమపదనిప రిగమా మాగ గరిరీ రిగ మాపమ మగగా పమగరిసా సరిగమ పమగారీసా సారిగా సారినిసా దదనిసారిని దపమగా గమదని రినిదమగరీగా గమదమ గమగా పమగరిసా సారిగరిస నిధధా ధానీసా!

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | లక్షణ గీతము | | | వేంకట మఖి |
| 2. | స్వరజాతి | రావేహిమగిరి | ఆది | శ్యామశాస్త్రి |
| 3. | వర్ణము | ఏరానాపై | ఆది | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |
| 4. | " | కనకాంగి | అట | పల్లవి గోపాలయ్య |
| 5. | " | కొలువమరెగద | ఆది | త్యాగరాజస్వామి |
| 6. | " | రాజువెడలె | రూపకం | " |
| 7. | " | ఎందుకుదయ | త్రిపుట | " |
| 8. | " | కర్ధను వారికి | ఆది | " |
| 9. | " | ఆరగింపవే | రూపకం | " |
| 10 | " | నిన్నే నమ్మినానురుఖంప | శ్యామశాస్త్రి | |
| 11. | " | పార్వతి నినునే | " | శ్యామశాస్త్రి |
| 12. | " | కమలాంబిక | రూపకము | దీక్షితార్ |
| 13 | " | ఏమి చేసితే | త్రిపుట | త్యాగరాజు |
| 14 | " | నినువినా సుఖము | రూపకము | " |
| 15 | " | చేసినదెల్ల | ఆది | " |

# శహన

5వ చక్రమగు బాణచక్రములో 4వ రాగమగు హరికాంభోజి అనగా 28వ మేళకర్త యొక్క జన్యరాగము.

ఆరోహణ :- స రి గ మ ప మ దా ని స

అవరోహణ :- స ని ద ప మ గా మ రీ గ రి స!!

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి ధైవతము, అంతర గాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కైశికి నిషాదము ఉపాంగరాగము. ఉభయ వక్ర సంపూర్ణము. సర్వస్వరగమక వరీక రక్తి రాగము. కరుణా రసము ఉట్టి పడురాగము.

దేశీయ రాగము. ఎల్లప్పుడు (అన్నివేళల) గానము చేయ వచ్చును. ఈ రాగమునకు నిషాద, గాంధార, ఋషభములే జీవ స్వరములు. మధ్యమము అంశ స్వరము.

రి, గ, ద, ని రాగచ్ఛాయా స్వరములు. మధ్యమ స్థాయి నిషాదము చాలా ముఖ్యమయిన స్వరము. కరుణ రస ముట్టి పడు రాగము. నారాయణ గౌళ, ద్విజావంతి దగ్గరిరాగములు. దేశ్యరాగము.

ఈ రాగమునకు "శహన" "సహన" 'శాన' అని కూడా అందురు.

**క్లుప్తముగా రాగ సంచారములు :-**

సారిగారి రీరీ గా,మ పామ మగ గమారి రిగగరిసా దనిసారిస నిసాధ నిసరీరీ రిగమ పాద పమమా పామ గమారి రీరీరి గమపా పా,ద పా,ద మపామ దాదా రిగమ పా,దనీ దపమ దాదా రినీదపమదాదా దనిసారిస నీ రిసనిసాద నిసరీసా సాదనిసరీరీ రిస నిరిస దనీదపమ దని సరీరీ రిగమ గామరి రిగమపామ మగ గమారి రిగ గరిసా నిసరిగరిస నిరిస నిసాద దసనిదపా రిగమపదని సరినీదపమ గమ రిగమగామగరీ రిగగరిసా నిన గామగ రీరీ గరిసా నిసాధ దనీదపమ దనీ రిసనిసా!!

**కొన్ని ప్రసిద్ధ రచనలు :-**

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | లక్షణ గీతము | కంసాసుర | మత్యతాళము | పైడాల గురుమూర్తి |
| 2. | స్వరజతి | వారిజాక్షి | అట తాళము | సుబ్బరామ దీక్షితులు |
| 3. | వర్ణము | కరుణించ | ఆది | తిరువత్తియ్యూర్ త్యాగయ్య |
| 4. | కృతి | గిరిపై | ఆది | శ్రీ త్యాగరాజు |
| 5. | కృతి | రఘుపతే | రూపకము | త్యాగరాజు |
| 6. | " | ఈ వసుధ | ఆది | " |
| 7. | " | నిజముగా | " | " |
| 8. | " | ఏమానతి | రూపకము | " |
| 9. | " | ఊరికేకల్గునా | చాపు | " |
| 10. | దివ్యనామకీర్తన | శ్రీ రామ రామ | ఆది | " |
| 11. | ప్రహ్లాద భక్తి విజయము | వందనము | ఆది | " |
| 13. | కృతి | రామాయికనన్ను | రూపకము | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |
| 14. | పదము | మేరగాదు | త్రిపుట | క్షేత్రయ్య |
| 15 | " | అత్తవారూరికి | " | " |

# మధ్యమావతి

ఇది 22 మేళకర్తయగు ఖరహర ప్రియరాగ జన్యము.

మూర్ఛన :-

ఆరోహణ :- స, రి, మ, ప, ని, ॅస

అవరోహణ :- ॅస, ని, ప, మ, రి, స !!

ఇందు వచ్చు స్వరములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, శుద్ధమధ్యమము, పంచమము మరియు కైశికి నిషాదము.

వర్జ్యరాగము - గాంధార, ధైవతములు ఆరోహణ అవరోహణ రెండింటి యందును. వర్జ్యస్వరములు ఔడవ రాగము. మూర్ఛన కారక మేళము. అనగా

| | | |
|---|---|---|
| మధ్యమావతి యొక్క | రిషభం గ్రహం చేస్తే | హిందోళ |
| " | మధ్యమం గ్రహం చేస్తే | శుద్ధసావేరి |
| " | పంచమం గ్రహం చేస్తే | ఉదయరవి చంద్రిక |
| " | నిషాదం గ్రహం చేస్తే | మోహన వస్తాయి |

ఉపాంగరాగము, గమక వరీకరాగము. రాగాలాపన, స్వరకల్పన, నెరవుకు మంచి అవకాశము గలరాగము. రక్తి రాగము మధ్యమనిషాదములు జీవ స్వరములు శుభప్రదమైన రాగము. కచేరీల యందు అనగాగాన సభల యందు ఈ రాగమును పాడుదురు. అకాల రాగములు అపస్వర దోషములను ఈ రాగము పాడుటచే ఆ దోషము తొలగిపోవునని పెద్దలు చెప్పుదురు. అన్ని స్వరములు గ్రహ, అంశ, న్యాస స్వరములే. భక్తి, కరుణ రస ప్రధానమైన రాగము సంపూర్ణ సంవాదిత్వముగల రాగము.

## క్లుప్తముగా రాగ సంచారములు

పామారీసా సా; రిమపమరీ, సా,! నిసరీ; స రిసరీ సన్రిసన్పా పసానిసా నిసరిమా రిసన్నిపా పన్నిసరీరిసన్నిపా పన్నిసారిస సన్నిన్నీ పన్నీస్థా నిసరిమపా రిమపనీపమపా పని సారిస నీ రిసనిపా నినిపమరి మరిసనిప పనిసరిమపా నీనీ రిసనిపా పనీసా సారిసనీ నీసని పాపనిసా రిరీరీ రిమపమరీసా నిసరిమా మరిసానిసాని పాపమరీస సని పనిసా ॥

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారుడు |
|---|---|---|---|---|
| 1. | తానవర్ణము | | ఆది | |
| 2. | • కృతి | అలకలల్లలాడగ | రూపకము | త్యాగరాజు |
| 3. | కృతి | ధర్మసంవర్ధిని | " | ముత్తుస్వామి దీక్షితార్ |
| 4. | " | రామకథాసుధ | ఆది | త్యాగరాజు |
| 5. | " | వినాయకునివరె | " | " |
| 6. | " | అడిగి సుఖము | చాపు | " |
| 7. | " | నాదుపై పలికేరు | ఝంప | " |
| 8. | " | శరణు శరణనుచు | ఆది | " |
| 9. | " | వేంకటేశానిను | ఆది | " |
| 10. | మంగళాష్టకం | శ్రీమద్ కాకర వంశ | " | " |

వాలాజీపేట వెంకట రమణ భాగవతార్.

# నాదనామ క్రియ

ఇది 15వ మేళ కర్తయగు మాయా మాళవగౌళ రాగ జన్యము. నిషాదాంత్యరాగము.

మూర్ఛన :-

ఆరోహణ :- స, రి, గ, మ, ప, ద, ని

అవరోహణ :- ని, ద, ప, మ, గ, రి, స, ని, సా

ఇందువచ్చి స్వరస్థానములు :- షడ్జము, శుద్ధరిషభము, అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధ ధైవతము, కాకలి నిషాదము.

షడ్జ, పంచమములు వాది స్వరములు

అన్ని స్వరములు గ్రహ న్యాస స్వరములే. ఉపాంగ రాగము. కరుణ రస ప్రధానమయిన రాగము. జానపద సంగీతమునందు ఈ రాగము ఎక్కువగా వాడుదురు. విస్తారరాగాలాపనకు అనువయిన రాగము కాదు. ఈ రాగము మధ్యమ శృతిలో పాడినచోరంజకముగా ఉండును.

**ప్రసిద్ధ రచనలు**

| నెం. | రచన | నామము | తాళము | వాగ్గేయకారులు |
|---|---|---|---|---|
| 1. | కృతి | ఇంతపరాకా | | |
| 2. | కీర్తన | ఏ తీరుగనును | ఆది | రామదాసు |
| 3. | పదం | పయ్యెదపై | త్రిపుట | క్షేత్రయ్య |

# కృతి

"కీర్తన" రచన నుండి "కృతి" విస్తరింప బడినది. కృతి యందు "ధాతువు"నకు ప్రాధాన్యత నీయబడినది. ఇది సంగీత మాధుర్యమును గలిగిన ముఖ్యరచన. కృతి రచయిత తన ఇష్ట ప్రకారము, తన కృతి రచన యందు మాతువు (సాహిత్యము)లు

రాగము, తాళము ఏర్పరచుకొనవచ్చును. మాతువు (సాహిత్యము) దేవతాస్తుతిగానైనను, రాజుస్తుతిగానైనను, వేదాంత పరముగానైనను ఉండవచ్చును. సంగీమునకు విశేష ప్రాముఖ్యము నిచ్చు రచన. ఇది సంగీతమాధుర్యము కలిగియుండును. కృతులలోని సంగీతము అనేక సంగతులతోను, గమకములతోను, సంగీత సౌందర్యము తోను నిండి యుండును. సాహిత్యము చాలా తక్కువగా ఉండును. కృతులు "Pure musical forms".

"కృతి నవరసయుత" రచన. కృతి లక్షణమును త్యాగరాజ స్వామి వారు శ్రీ రంజని రాగములో "సొగసుగా మృదంగ తాళము" అనుకృతిలో "యతి విశ్రమ సద్భక్తి విరతి ద్రాక్షరస నవరసయుత కృతిచే"అని పేర్కొనిరి. త్యాగరాజ స్వామివారి కృతులకు ఒక ప్రత్యేకతకలదు. దానిని "సంగతి" అందురు. రాగభావమును విస్తరించుటకు "సంగతులు" కృతులలో అమర్చిన వారు శ్రీ త్యాగరాజు స్వామివారే. త్యాగరాజు స్వామివారి కృతుల యందలి సాహిత్యమునకు ఒక ప్రత్యేకత కలదు. "కృతి" పల్లవిలో ఒక అభిప్రాయము చెప్పి, అనుపల్లవిలో దానిని విస్తరించి చరణములో ఉపమనోపమేయ పూర్వకముగా విశదీకరించి తన సిద్ధాంతమును తెలుపుట కలదు.

కృతులు ధాతు ప్రధాన రచనలు "కృతి"కి సంగీత ప్రపంచములో ఒక ప్రత్యేకమయిన స్థానములు కలదు. కృతి యందు సంగీతముకే ప్రముఖ స్థానము. కృతికి ముఖ్యముగా 3 అంగములు కలవు.

1. పల్లవి
2. అనుపల్లవి
3. చరణము

ఈ చరణములు 1 గాని అంతకంటే ఎక్కువ గాని ఉండును. కృతులలో కొన్ని అముఖ్యాంగములు కలవు. అవి.

1. చిట్ట స్వరము
2. శోల్ కట్టు స్వరము
3. స్వర సాహిత్యము
4. స్వరాక్షరము

5. మధ్యమ కాల సాహిత్యము

6. మణి ప్రవాళ సాహిత్యము

1. చిట్ట స్వరము :- సాధారణముగా మధ్యమ కాలములో ఉండును. కృతిలో అను పల్లవి తరువాత పాడబడును. మరియు చరణము చివర కూడా పాడుట కలదు. ఉదా :- "రఘువంశ సుధాంబుధి చంద్ర" కదనకుతూహల రాగం ఆదితాళం :- సారిమగారిస.

2. శోల్‌కట్టు స్వరము :- ఇదియు చిట్ట స్వరమువలెనే యుండును. కాని చిట్ట స్వరములోని కొన్ని స్వరములకు బదులు జతులను కూడా జతపరచి రచించుదురు. ఈ జతులు పాడునపుడు వాటి క్రిందగాని, పైనగాని యుండు స్వరముల ననుసరించి స్వరములకు బదులుగా జతులు పాడవలయును. ఉదా :- శ్రీ ముత్తుస్వామి దీక్షితులు వారు ఇట్టి కృతులను రచించిరి.

1) కేదార రాగం - ఆనంద నటన ప్రకాశం -

పానీనీస తకఝుణుత సనీనీఝుంతరిత సమగమ

2) గౌళరాగం - శ్రీమహాగణపతి రవతుమాం.

3) స్వర సాహిత్యము :- చిట్టస్వరము సాహిత్యము కలిగి యుండును. సాధారణముగా అనుపల్లవి తరువాత మరల చరణము చివరను పాడుదురు. అనుపల్లవి తరువాత స్వర భాగమును పాడి, చరణము పాడిన తరువాత, చిట్ట స్వరమునకు రచింపబడిన సాహిత్యమును పాడుట కలదు.

ఉదా :- 1) మరి వేరే గతి యెవ్వరమ్మ

2) ఓ జగదంబ ఆనంద భైరవి రాగం

4) స్వరాక్షరము :- స్వరముల క్రిందనుండు సాహిత్యమునందు అచటచట పై నుండు స్వరముల వంటి అక్షరములే సాహిత్యమునందు రచింపబడి, అవి మిగతా సాహిత్యమునకు సరిపోవు అర్థము నిట్లు నట్లుగా ఉండును. అనగా పైని స్వరములు, వాని క్రింద వచ్చు సాహిత్యాక్షరములు అర్థము ఒకే విధముగా ఉండుమ.

ఉదా :- 1) సరిగ పని నిదానిం స్వరం.

సరిగ పని నిదానిం (చి) సాహిత్యం

2) నీ దారిని దపగ మనిని స్వరం

నీ దారిని దపగ మానిని యున్నది సాహిత్యం

3) సరిపాగా ఇచ్చెనె సాదాపాగా ఇచ్చెరా

సరిగపాగ ఇచ్చెనె సాదాపాగా ఇచ్చెరా

ఇటువంటి స్వరాక్షరములు గల రచనలు చేయుటకు అపారమైన సంగీ సాహిత్యముల పాండిత్యము ఉండవలయును. చాలా కొద్దిమంది వాగ్గేయ కారులే ఇటువంటి రచనలు చేసిరి. వారిలో స్వాతితిరునాళ్ శ్రీ మైసూరు సదాశివరావు మొదలగు వారు ముఖ్యులు.

5) మధ్యమకాల సాహిత్యము :- ఇది కూడా అనుపల్లవి తరువాతనో లేక చరణము చివరనో ఇది రచింపబడును. ధాతు, మాతువులు రెండు మధ్యమకాలములో ఉండును. కొన్ని కృతులలో చరణమంతయు మధ్యమ కాలములోనే యుండును. శ్రీ ముద్దుస్వామి దీక్షితులవారి కృతులు మధ్యమ కాల సాహిత్య కృతులకు మంచి ఉదాహరణములు.

6) మణిప్రవాళ సాహిత్యము :- ఒక భాషలో రచింపబడు కృతులలో అనగా ఒక కృతి లోని సాహిత్యమునందు అచటచట 2లేక 3 యితర భాషలతో కూడిన సాహిత్యము జతపరచి అర్థము చెడకుండునట్లు రచింపబడును.
ఉదా :- వేంకటా చలపతే - కర్ణాటక కాపీ రాగము - ముద్దు స్వామి దీక్షితులు.

కృతులు యందు ఈ అముఖ్యాంగములు లేకున్ననూ, ఎటువంటిలోపము ఉండదు. మూడు ముఖ్యాంగములగు పల్లవి, అనుపల్లవి మరియు చరణములకు ఈ 6 అముఖ్యాంగములు రంజకత్వము కలుగ జేయును.

చాలా వరకు కృతులు తెలుగునందేరచింపబడెను. సంస్కృతము తమిషము మళయాళములందుకూడా కృతులు రచింపబడెను. కృతుల రచయితలను వాగ్గేయ కారులందురు. వాక్ + గేయము = వాగ్గేయము.

కృతులు రచించిన ప్రముఖులు :- సంగీత త్రిమూర్తులగు శ్రీ త్యాగరాజు, ముత్తస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, వీణ కుప్పయ్యర్, పట్నం సుబ్రహ్మణ్యయ్యర్, స్వాతి

తిరునాళ్, సుబ్బరాయ శాస్త్రి, పల్లవి గోపాలయ్యర్, పల్లవి శేషయ్య, మైసూరి సదాశివ రావు, శ్రీ కె వాసుదేవా చారి, యల్ ముత్తయ్య భాగవతార్, మొదలగు వారు.

# కీర్తన

కీర్తించేది కీర్తన. నవ విధ భక్తి మార్గములలో కీర్తన ఒకటి. కీర్తనయే నామ సంకీర్తన.

శ్లో ॥ శ్రవణం కీర్తనం విష్ణోస్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మని వేదనం
ఇతిపుం సార్పితా విష్ణౌ భక్తిచ్చేన్నవ లక్షణా
క్రియతే భగవత్సద్ధాతన్మ స్వేదిత ముత్తమమ్।

(భాగవతం 7వ పుట 23, 24-56 శ్లో)

కీర్తన యందలి సాహిత్యము భక్త రసప్రధానమై యుండును. కీర్తన పురాతన రచన ఇది సాహిత్య ప్రధానమయిన రచన. ఇందుపల్లవి, అనువల్లవి మరియుచరణములు ఉండును. కొన్ని కీర్తనలలో పల్లవి చరణములు మాత్రమే యుండును. ప్రాచీనమైన కొన్ని కీర్తనలలో చరణము ఒకటి గానే యుండి, ఆ చరణమునకు 4 లేక 8 లేక 12 అవర్తములు గలిగి ధాతు బేధము కలిగియుండును. ఇవి మొట్ట మొదట సంస్కృతములో రచింపబడెను. తరువాత కన్నడ భాషలో పురందర దాసువారు కీర్తనలను (దేవర నామములు) రచించిరి. తరువాత అనేకమంది వాగ్గేయకారులు తెలుగు తమిళ భాషలందు కీర్తనలను రచించిరి.

ఈ కీర్తనలలోనే పలు రకములుయిన కీర్తనలు రచింపబడినవి. కీర్తనలోని రకములు.

1. ఏక ధాతు కీర్తనలు
2. ద్వి ధాతు కీర్తనలు

1) ఏక ధాతు కీర్తనలు :- పల్లవి, చరణములన్నియు ఒకే ధాతువులోనే ఒకే పద్ధతిలోనే పాడవలయును.

ఉదా :- ఏ తీరుగనను - నాదనామక్రియ - ఆది - రామదాసు

2) శ్రీ రామ జయరామ - యదుకుల కాంభోజి -ఝంప - త్యాగరాజు

2) ద్విధాతు కీర్తన :- ఇందులో పల్లవి ఒక ధాతులోను, అనుపల్లవి చరణములు మరొక ధాతులోను ఉండును.

ఉ :- వందనము రఘు నందన - శహన - ఆది - త్యాగరాజు

భక్తి మార్గమునకు చెందిన కీర్తనలు 2 విధములు.

1. ఆధ్యాత్మిక కీర్తనలు
2. శృంగార కీర్తనలు

1) ఆధ్యాత్మిక సంకీర్తనలలో భక్తి రస భావము వెల్లడగును.

2) శృంగార కీర్తనలు :- అంతరముగా భక్తి , బాహ్యమునకు శృంగారం వెల్లడి యగును. దీనినే మధుర భక్తి అందురు. ఉదా:- గోపికల భక్తి.

## కీర్తనలలోని మరి కొన్ని రకములు

1. నిందాస్తుతి కీర్తనలు :- ఇవి బాహ్యమునకు నిందించు చున్నట్లు ఉన్ననూ, అంతరమున కీర్తించుచూ ఉండు కీర్తనలు. ఇట్టివి శ్రీ త్యాగరాజ స్వామి అనేకములు రచించిరి.

2. దివ్య నామ కీర్తనలు :- ఇది పల్లవి, కొన్ని చరణములు కలిగి యుండును. చరణము లందలి ధాతువు ఒకే విధముగా ఉండును. కొన్నిటి యందు పల్లవి, చరణములకు ఒకే విధమగు ధాతు వుండును. త్యాగరాజ స్వామి అనేక దివ్య నామ కీర్తనలను రచించిరి.

3. ఉత్సవ సంప్రదాయకీర్తనలు :- ఉత్సవములో పాడుకొనెడి కీర్తనలు త్యాగరాజు స్వామి, ఉత్సవ సంప్రదాయ కీర్తనలనేకములు రచించిరి. ఉదా:- ఉయ్యాల లూగవయ్య నీలాంబరి - ఝంప తాళము - త్యాగరాజు.

4. వసంతోత్సవకీర్తనలు :- భగవంతునికి వసంతోత్స వము జరుగు నప్పుడు పాడుటకు రచించిన కీర్తనలు. శ్రీత్యాగరాజ స్వామివారు వీటిని రచించిరి.

5. సంక్షేపరామాయణ కీర్తనలు :- ఇవిక్లుప్తముగా రామాయణ కథ్యాప్రకారము ప్రత్యేక ముగా శ్రీ త్యాగరాజునిచే రచించ పడిన కీర్తనలు.

6. మానస పూజ కీర్తనలు :- ఇవి వీణ కుప్పయ్య గారిచే రచింపబడినవి. ఇది ఒక రకమయిన ప్రత్యేక రచనలు. వీణ కుప్పయ్య గారు శ్రీ త్యాగరాజుస్వామి ప్రియ శిష్యులు.

7. ఆధాత్మ రామాయణ కీర్తనలు :- 18వ శతాబ్దము అనగా క్రీ.శ. 1730-1780 కాలమునకు చెందిన మునిపల్లె సుబ్రహ్మణ్యకవిచే ఇవి రచింపబడినవి. వీటియందు పల్లవి, అనుపల్లవి మరియు చరణలు ఉండును. "వినవే, శౌరిచరితము, గౌరీ" అని శివుడు - పార్వతి దేవికి, శ్రీరాముని యొక్క పరతత్వము చెప్పినట్లు వర్ణింపబడిన కీర్తనలివి. ఇది 6 కాండలు గల గ్రంథము యుద్ధ కాండతోముగియును. ఈ గ్రంథము తిరుపతి వేంకటేశ్వరస్వామికి అంకిత మీయబడెను.

8. భక్తి రస కీర్తనలు :- సంస్కృతమునందు, సదాశివబ్రహ్మేంద్రుల వారిచే రచింపబడినవి. అనేకమంది భక్తిలచే రక రకములుయిన భక్తి రసప్రధానమయిన కీర్తనలు రచింపబడినవి.

కీర్తనలయందు, సంగీత శైలి ఉన్నతస్థాయిలో ఉండవలెనని, నియమము కాని అవసరముగానీ లేదు. వాద్యములందు కీర్తనలయందలి సాహిత్యర్థమునువిని అనందించే అవకాశము లేదు. కీర్తనలు వైదిక గానమునకు చెందినవి.

## కీర్తన చయితలలో ముఖ్యులు

శ్రీ అన్నమాచార్యులు, శ్రీ పురందరదాసు శ్రీ భద్రాచల రామదాసు, శ్రీ త్యాగరాజు, శ్రీ తూము నరసింహ దాసు, శ్రీముని పల్లె సుబ్రహ్మణ్యకవి, శ్రీ అరుణాచల రాయర్

(రామనాటకీర్తనలు) శ్రీ గోపాలకృష్ణ భారతి (నందనార్ చరిత్ర) శ్రీ కవికుంజర భారతి (స్కంద పురాణ కీర్తనలు) శ్రీవీణ కుప్పయ్యర్, శ్రీ సదాశివబ్రహ్మేంద్ర మొదలగు వారు కీర్తనల రచనల యందు ప్రసిద్ధులు.

## జీవిత చరిత్రలు

1) శ్రీ త్యాగరాజు 2) శ్రీ ముత్తుస్వామి దీక్షితార్ 3) శ్రీ శ్యామశాస్త్రి 4) శ్రీ భద్రాచల రామదాసు 5) శ్రీ అన్నమాచార్యులు

## శ్రీ త్యాగరాజస్వామి

శ్రీ త్యాగరాజస్వామి జననము సంగీతములోకమునకు నూతన శకారంభము.

శ్రీ త్యాగరాజస్వామి ముత్తాతగారు పంచనదము గారు. వీరిది కర్నూలు జిల్లా కంభము తాలూకా, కాకర్ల అనుగ్రామము. క్రీ.శ. 1600 ప్రాంతములో, తంజావూరి దగ్గరలో నున్న తిరువారూరు (తిరువాలూరు) అనుపుణ్యక్షేత్రమునకు వలసవచ్చిరి. వారి ఆఖరి కుమారులు గిరిరాజ బ్రహ్మం గారు. అనగా మన త్యాగరాజ స్వామి తాతగారు. గిరిరాజ బ్రహ్మంగారి కుమారులు రామబ్రహ్మంగారు (త్యాగరాజస్వామి తండ్రిగారు). రామబ్రహ్మంగారికి 3 కుమారులు పంచాపకేశుడు (జ్యేష్ఠుడు) 2) రామనాథము 3) త్యాగరాజు. వీరు భరద్వాజస గోత్రులు. ములక నాటి బ్రాహ్మణులు ఇంటిపేరు కాకర్ల వారు. ఇంటి పేరుగురించి "నౌకా చరిత్ర"లో "కాకర్లాంబుధి చంద్రుడు శ్రీ కరుడగుత్యాగరాజు" అని శ్రీ త్యాగరాజ స్వామే వ్రాసిరి. త్యాగరాజ స్వామి తండ్రిగారైన రామబ్రహ్మంగారు వేద, సంస్కృత విద్యలలోనూ రామాయణ ప్రవచనములలోనూ, చాలా గొప్పవారు. తంజావూరి ప్రభువులైన శరభోజీ ఆదర మందిరి. శరభోజీ రామబ్రహ్మంగారికి తిరువయ్యారు నందలి, తిరుమంజన వీధిలో గృహము, కొద్ది ఈనాము భూముల ఇచ్చిరి.

రామబ్రహ్మంగారు సకుటుంబ సమేతముగా కాశీయాత్రకు బయలు దేరుటకు నిశ్చయించుకొనిరి. కాశీ కంటే తిరువయ్యారు పవిత్రమయినదని, భగవంతుడు కలలో కనపడిచెప్పెనట. రామబ్రహ్మం దంపతులు, కుమారుల అవినీతి చర్యలకు

దుఃఖించుచుండెడి వారట. ఒకనాడు, తిరువారూరు లో వెలసియున్న త్యాగరాజ స్వామి స్వప్నములో కనిపించి వంశపావనుడు, భక్తాగ్రగణ్యుడు, సంగీత కళానిధియగు కుమారుడు (వాల్మీకి అంశతో) జన్మింపగలడని అనుగ్రహించెను. అదే త్యాగరాజ స్వామిజననము. సంగీతమునకు స్వర్ణయుగము.

శ్రీ త్యాగరాజు తంజావూరి జిల్లాలోని తిరువారూరులో శక సంవత్సరము, సర్వజిత్ నామ సంవత్సరము 1689వైశాఖ శుద్ధ షష్టి - సోమవారం - పుష్యమీ నక్షత్రమున కటక లగ్నములో (కర్కాటక) జన్మించిరి. అనగా 1767 మే 4వ తేదీ, కొత్త వీధి 6వ నెంబరు ఇంటిలో జన్మించిరి. ఈ వివరములు, స్వామివారి శిష్యుడైన వాలాజీపేట వేంకటరమణ భాగవతార్ గారు సేకరించిన తాళ పత్రములో కలవు. వీరి జననము దక్షిణ భారతదేశ సంగీత చరిత్రకు నూతన శకోదయం.

త్యాగరాజస్వామి తల్లిగారి పేరు సీతమ్మ గారని కొందరు, శాంతమ్మగారిని కొందరు వ్రాసిరి. నరసింహభాగవతార్ గారి పుస్తకము "త్యాగరాజకీర్తనలు", 1908లో ముద్రింపబడినవి. అందు పీఠికలో త్యాగరాజ స్వామితల్లి పేరు శాంతమ్మ అని వ్రాసిరి.

ఆమెకు తల్లి తండ్రులు నామకరణమొనర్చిన పేరు శాంతమ్మ అనియు, వివాహమయిన తరువాత రామబ్రహ్మము పేరునకు సీతమ్మ పేరు జతగా, సీతారాముల పేర్లువలె యుండునని, సీతమ్మగా పెద్దలు మార్చి యుందురని కొందరి అభిప్రాయము. (Great composers Book II P. Samba Murthy P 184).

రామబ్రహ్మముగారు పుత్రుల విద్యాసౌకర్యము కొఱకు తననివాసమును "తిరువయ్యారు"కు, మార్చి అచట రాజావారి వేదశాస్త్ర పాఠశాలయందుకుమారులను చేర్చెను. త్యాగరాజస్వామి ఏకసంధాగ్రాహియై, కృష్ణ యజర్వేదము మొదలగునవి అధ్యయనము చేసెను. మరియు సంస్కృత, సాహిత్య పటిమతోనూ, జ్యోతిష్య మందారి తేరి, పంచాంగ గణితము చేయు శక్తి నార్జించెను.

నారాయణ తీర్థ, రామదాసు, పురందరదాసాది వాగ్గేయకారుల కీర్తనలు తల్లిగారు పాడుకొనుచున్నందున, సంగీత సంపద చిన్న శిశువుగా నున్నప్పటి నుండి, త్యాగరాజునకు ఉగ్గు పాలతో అలవడినది.

తండ్రి రామబ్రహ్మముగారు, తమ కుమారుని లోని ప్రతిభ చూచి 1782లో తంజావూరి అస్థాన విద్వాంసులయిన శ్రీ శొంఠి వేంకటరమణయ్య గారి వద్ద, సంగీత శిక్షణ మిప్పించిరి. ఏక సంతాగ్రహియై, సంగీత శాస్త్రమునందు అత్యద్భుత పాండిత్యమును సంపాదించెను. వీణలో కూడ మంచి ప్రావీణ్యము పొందెను. అతి తక్కువ కాలములో పల్లవి జ్ఞానము ఏర్పడినదట. (పల్లవి, మనోధర్మ సంగీతము నందు ఒక అంశము).

త్యాగరాజస్వామికి 8వ ఏట. ఉపనయనము జరుపబడినది. 18వ ఏట పార్వతి అనునామెతో వివాహము జరుపబడినది. పెండ్లి అయిన 2 ఏండ్ల తరువాత రామబ్రహ్మము గారు మరణించిరి. ఇంటిలోని ఉత్తరపు వాటా, ఏకనాథ విగ్రహము వీరి వాటాలోనికి వచ్చినవి. ఉంఛవృత్తితో, దైవ ఆరాధనతో, సంగీతోపాసనలో కాలము గడుపు చుండిరి. దైవయోగమున, పార్వతి మరణించగా, అమె చెల్లెలు కమలాంబనే మరల వివాహమాడిరి.

తల్లి, తనకుమారుని వైభవము చూచుటకు అధ్యాత్మిక ఐశ్వర్యము అనుభవించుటకు చిన్నకుమారుడైన త్యాగరాజు స్వామి వద్దనే నివశించెను.

త్యాగరాజు గారికి ఒక కుమార్తె కలిగెను. ఆమెకు సీతాలక్ష్మి అని పేరిడిరి. ఆమెన్ను, అమ్మాళ్ అగ్రహార నివాసి అయిన కుప్పుస్వామయ్య కిచ్చి వివాహము చేసిరి. వారికి ఒక కుమారుడు కలిగెను. "త్యాగయ్య" అని త్యాగరాజు స్వామి పెట్టిరి.

త్యాగరాజస్వామి 18వ ఏటనే, శ్రీరామ కృష్ణయ తీంద్రుల వారు, రామషడాక్షరీ మహామంత్రమును, అంగన్యాస కరన్యాస పూర్వకముగా ఉపదేశించి వెడలిపోయిరి. కొంత కాలమునకు, రామకృష్ణా నందులు వారు మరలవచ్చి, త్యాగరాజ స్వామిని, పంచనదీశ్వరాలయమునకు తీసికొని వెళ్ళి, "నారదోపాస్తి" మంత్రమును ఉపదేశించి, రామషడాక్షరీ మంత్రమును పునశ్చరణ గావించి, 96 కోట్లు దీక్షగా జపించినచో సిద్ధి కల్గి రామ సాక్షత్కారము కలుగనని చెప్పివెళ్ళిపోయిరి. "నౌకా చరిత్ర" ప్రారంభములో 3వ కందపద్యములో "మ్రొక్కెద శ్రీరామ కృష్ణ మోదాఖ్యునకున్" అని గురువును స్మరించిరి.

"నారదోపాస్తి" మహామంత్రము పునశ్చరణ చేయుచుండిరి. ఒకరోజు "నారద మహర్షి యతి రూపములో వచ్చి, త్యాగరాజ స్వామిగానము విని ఆనందభరితుడై, "స్వరార్ణవము" "నారదీయము" అను అపూర్వ సంగీత గ్రంథములను ఒసగెను. ఆ గ్రంథముల వలన, సంగీత శాస్త్ర సందేహము లన్నియు తీరునని చెప్పి అంతర్ధానమయ్యేను. నాదరమహర్షియే తనకు దర్శన మిచ్చెనని గ్రహించి పరవశముతో 1) శ్రీనారద నాదసరసీరుహ (కానడ) 2) వరనారద (విజయశ్రీ) 3) రాజిల్లు వీణకల్గురాయా (భైరవి) మొదలగు నారద పంచరత్నములను రచించెను.

పంచనదీశ్వర ఆలయ ప్రాంగణమున రోజుకు 1లక్షా 25వేలు చొప్పున తారక మంత్రమును జపము చేసిరట. త్యాగరాజస్వామికి 35 సంవత్సరములు వయస్సు వచ్చుసరికి 96 కోట్లు తారకమంత్రము పూర్తి చేయగనే శ్రీరాముడు - లక్ష్మణునితో దర్శన మిచ్చి అంతర్ధానమైరి. అంత, త్యాగరాజు ఆనందముతో "ఏల నీదయరాదు" (అఠాణా) అను రచనతో శ్రీ రామచంద్రుని అనేక విధముల కీర్తించిరి. ఆ రోజునుండి శ్రీరాముని, తనరచనలతో కీర్తంచక, ఒక రోజుకూడ భుజించ లేదట.

వారు ఉపయోగించిన భాష, శిష్ట వ్యావహారికి భాష. స్వామివారి ఎత్తు 5 అడుగుల 9 అంగుళములు. దీర్ఘమైన కఠము, మంచి ఛాయ, సన్నగా మంచి ముఖవర్ఛస్సుతో నుండెడి వారట. ఎప్పుడూ జపమాల చేతి యందుండెడిదట.

వాల్మీకియే, త్యాగరాజస్వామిగా అవతరించెనని అందరి నమ్మకము. వాల్మీకి, శ్రీ మద్రామాయణమును 24 వేల శ్లోకములతో రచించిరి. వాల్మీకాంశయైన త్యాగరాజు 24 వేల కీర్తనలతో రామాయణమును రచించినట్లు పెద్దలు చెప్పుచున్నారు. వాల్మీకి శ్రీమద్రామయణమును, "పాఠ్యే మథురమ్" చేసినారని, "గేయంచ మధురమ్" చేయుటకు, వాల్మీకి - త్యాగరాజుగా అవతరించి, శ్రీ మద్రామయణమును, కీర్తనారూపంగా వ్రాసినారిన కీ॥శే॥ ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారి అభిభాషణ.

శ్రీ త్యాగరాజ స్వామి ప్రియతమ శిష్యులగు వాలాజీ పేట వేంకటరమణ భాగవతారు, తమ గుర్వష్టక శ్లోకములో "మృదుగిరా, వాల్మీక జన్మామునిః" (మృదువైన వాక్యములను పలుకుటలో త్యాగయ్య వాల్మీకి) అని త్యాగయ్య గారిని స్తుతించినారు. ఇది ప్రత్యక్షర సత్యము.

త్యాగయ్య గారి రచనలు ద్రాక్షా పాకముగ ఉండును. త్యాగయ్య గారి, విశేష కీర్తిని, తమ ఆస్థాన విద్వాంసుల ద్వారా వినిన, తంజావూరి మహారాజు 2వ శరభోజి, అమూల్యమయిన కానుకలతో త్యాగరాజుని తమ ఆస్థానమునకు, కచ్చేరీ, చేయుటకు ఆహ్వానించెను ప్రాపంచిక సుఖములను కోరని త్యాగయ్య "నిధిచాల సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా?" (కల్యాణి రాగం) రచనతో తనలోతాను ఆత్మపరిశోధన చేసుకొని, రాజాహ్వానమును కానుకలను తిరస్కరించెను. అందులకు మహారాజు, కోపగించి, బలవంతముగ తీసికొని రమ్మని భటులను పంపెను. వెంటనే రాజునకు శూలనొప్పి ప్రారంభమయి భరింపలేక పోయెను. ఇది త్యాగయ్యగారి ఎడనొనర్చిన అపరాధముగా తెలిసికొని, తానే పాదచారియై త్యాగయ్య వద్దకు బయలు దేరగానే, శూలనొప్పి పోయినదట. ఇది తెలిసిన త్యాగరాజుగారి అన్నగారు జపేశ్యుడు, తమ దారిద్ర్యమును తీర్చుటకు ప్రయత్నించని త్యాగరాజుగారిపై, ఆగ్రహముతో, త్యాగయ్య పూజించు, శ్రీ రామపంచాయతన విగ్రహములను కావేరిలో పడవేసెను. శ్రీ రాముని అనుగ్రహమున అవి కావేరీనది యందు దొరకెను. అప్పుడు "కనుగొంటిని శ్రీరాముని నేడు" (బిలహరి) "రారామాయింటి దాకా" (అసావేరి), ఎట్లా దొరికితివో (వసంత) అనే కీర్తనలతో ప్రార్థించి, స్వామిని తన పూజామందరమునకు తెచ్చిరి.

1834లో కాంచీపుర మఠాధిపతులగు శ్రీ ఉపనిషద్బ్రహ్మేంద్ర స్వాములవారు, త్యాగరాజస్వామివారి యొక్క గొప్పతనములు విని, కంచికి ఆహ్వానించిరి, త్యాగయ్య గారు శిష్య సహితముగా కాంచీపురము బయలు దేరిరి. ఈ సందర్భములో ముఖ్యమయిన ప్రదేశములను గూడా సందర్శించవలసినదిగా శిష్యులు అయ్యగారిని వేడుకొనిరి. అందులకు అంగీకరించి వాలాజీపేట, తిరుపతి, పుత్తూరు, షోలింగార్, మద్రాసు,తిరువోత్తియూర్, కొవ్వూరు, నాగులాపురం, కంచి, శ్రీ రంగము, లాల్గుడి, నాగపట్టణము, తపస్తీర్థము, ఘటికాచలము మొదలగు తీర్థముల సేవించి, అచట దైవముల మీద కృతులు వ్రాసిరి.

స్వామి వారి కృతులలో పంచరత్నములు జాతి రత్నములు. వీటియందలి సాహిత్య పుష్టి, సంగీత శైలి అపూర్వము. వీటి కేఘన రాగపంచకమందురు. ఇది యొక ప్రత్యేకమయిన శైలి, ఇటువంటి శైలి 'నభూతో నభవిష్యతి' ముఖ్యముగా

ఘన రాగములు ఐదు ఇవి 1) నాట 2) గౌళ 3) ఆరభి 4) వరాళి 5) శ్రీ రాగము. ఈ రాగములందు వ్రాయబడినవే ఘనరాగ పంచరత్నములు. ఈ ఘన రాగ పంచరత్నములే కాక, మరికొన్ని పంచరత్నములు వ్రాసిరి. అవి :-

1. కొవ్వూరు
2 తిరువొత్తియూర్
3. నాగపురి పంచరత్నములు
4. శ్రీ రంగం
5. నారద

# త్యాగరాజస్వామి వారి ప్రజ్ఞా విశేషములు

కృతి రచనకు ఒక విశిష్ఠ సంగీతసాంప్రదాయమును సృష్టించిన బ్రహ్మ. పల్లవి సూత్రము గానూ, అనుపల్లవి వ్యాఖ్యగానూ, చరణము భాష్యముగానూ రూపుదిద్దిన సంగీత శిల్పి. వారి కృతులలో రస భావ పుష్టి అనన్య సాధారణమైనవి. సంగతుల ప్రయోగము స్వామివారి కృతుల యందు ప్రత్యేకత సంతరించుకొన్నవి. స్వామి వారి కృతులు ద్రాక్షాపాకమునకు పోల్చబడినవి.

అపూర్వరాగములలోను, నూతన రాగములలోనూ కృతులను రచించిరి.

వేదోపనిషత్తులలోని సారాంశములు, పురాణ ఇతి హాసములలోని ధర్మములు, నీతులు, దేశీయోచ్చారణములు శబ్దాలంకారములు, అనుప్రాసలను వారి కృతుల యందు ఎంతో సామర్థ్యముతో వాడిరి.

తోడిరాగమంటే స్వామి వారికి చాలా ప్రీతి. ఆ రాగములో

| | |
|---|---|
| స - షడ్జమంతో ప్రారంభమయ్యేకృతి | ఎందుదాగినాడో |
| రి - రిషభంతో ప్రారంభమయ్యే కృతి | దొరకునాయని |
| గ - గాంధారము ప్రారంభమయ్యే కృతి | బృందావనలోల |
| మ - మధ్యమము ప్రారంభమయ్యే కృతి | కద్దను వారికి |
| ప - పంచమంతో ప్రారంభమయ్యే కృతి | చేసిన దెల్ల |

ద - ధైవతము ప్రారంభమయ్యే కృతి దాచుకోవలెనా

ని - నిషాదముతో ప్రారంభమయ్యే కృతి నీదయ రావలె

స - తారషడ్జము ప్రారంభమయ్యే కృతి తప్పిబ్రతికి పోవ

పై స్వర అష్టకముతో తోడిరాగ సంపూర్ణ స్వరూపము కనబడును.

ఇదే ప్రకారము కర్ణాటక సంగీతమునకు మాతృక అయిన ఖరహర ప్రియరాగములోను, హరికాంభోజి రాగములోను కృతులను రచించిరి.

దక్షిణదేశ వాగ్గేయ కారులలో రచనలను మొట్టమొదటి సారిగా దేశాది తాళములలో రచించిన ఘనత శ్రీ త్యాగ రాజస్వామి వారిదే.

రేవ గుప్త రాగములో "గ్రహ బలమేమి" అనే కృతిలో "గ్రహ" అను పదము ప్రతి ఆవర్తములో అనేక అర్థములతో వాడిరి. అనుగ్రహ, విగ్రహ, అగ్రహ, నిగ్రహ, మరియు అగ్రేసరులు అనే పదములుఎంతో సామర్థ్యముతో వాడిరి.

ఆరభిరాగములో "నాద సుధారసంబిలను" అనే కృతిలో కోదండము రాగమనియు, అందు అలంకరించిన గంటలు - సప్త స్వరములనియు, అందున్న త్రాడు, - త్రిగుణము (దర, నయ, దేశ్యములు) అనగా ఘన, నయ, దేశ్యరాగములు) నిరతగతి - బాణ పరంపర అనియు అందలి సంగలులు (నెరవల్) - విచిత్రములయిన సంగతులనియు (పలుకులనియు) అట్టి కోదండ ధారి రాముడే నా దాత్మ అనియు వర్ణించి తన ప్రతిభ చూపిరి.

వారి రచనలయందు సూక్తులు, సామెతలు, లోకోక్తులు, మనను నుద్బోదిస్తూ, సంగీతమును చాటిచెప్పిన కృతలెన్నియో కలవు. ఇవియే కాక దివ్యనామ కీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు మొదలగు అపాత మధురములగు కృతులకు సృష్టికర్త త్యాగబ్రహ్మ. సంగీతముతో నాదోపాసన చేసి ముక్తి పొందవచ్చును, అని బేగడ రాగంలో "నాదో పాసన" అనే కృతిలో చెప్పిరి.

# త్యాగరాజ స్వామి కృతులలో మహిమలు

1. పునర్జీవితుని చేసిన కృతి :- "నాజీవాధార" బిలహరి. ఇది పాడి చనిపోయిన వ్యక్తిని బ్రతికించిరి.
2. దొంగల పోరు తప్పుట :- "ముందు వెనుక ఇరుప్రక్కల తోడై" దర్బారు రాగ కృతి.
3. దీపం వెలిగించిన రాగం :- "జ్యోతి స్వరూపిణి" రాగాలాపన
4. వేంకటేశ్వర స్వామి ముందరి తెరతొలగిన రాగం - కృతి "తెరతీయగరాదా" - గౌళిపంతురాగం.
5. రధం ఊరేగింపు ఆగిపోయినపుడు "వినరాదనామనవి"- దేవగాంధారిరాగం.

ఇవికాక, ఒకదానికొకటి సంబంధముతో కూడిన 100 కృతులను మాలిక (దండ) వలె శ్రీరామునికి భక్తితో అర్పించిరి. ఈ విషయము స్వామివారే "అపరాధములనోర్వ" అనే రసావళి రాగంలో చెప్పిరి.

| | కృతులు | | రాగము |
|---|---|---|---|
| 1. | అతిసులభమైనవి - | వినవే ఓ మనసా- | వివర్ధిని రాగము |
| 2. | సులభమైనవి - | సుజన జీవనా - | ఖమాను |
| 3. | మధ్యమ శైలి - | ఎవరనీ - | దేవామృత వర్షిణి |
| 4. | కష్టమైన శైలి - | నా జీవాధారా - | బిలహరి |
| 5. | అతి కష్టమైన శైలి - | దారిని తెలిసికొంటి - | శుద్ధసావేరి |
| 6. | ధాతు కీర్తన - | కొలువైయున్నాడే - | భైరవి |
| 7. | ఆలాపన పద్ధతిలో - | ఓ రంగసాయి - | కాంభోజి |

*(The Great Comprens Book II)*

స్వామి వారి కృతి "నాదతనుమనిశం" చిత్తరంజని రాగం సామగాన పరిమాణము చూపబడినవి.

స్వామి వారి కృతులు మృదు, మధుర, మనోజ్ఞ, మంజుల రూపమును ధరించినవి.

పోతన భాగవతమును, నిత్యపారాయణ చేసెడివారట. అది చదివిన కారణమున, అంద లిముఖ్య ఘటములగు, ప్రహ్లాద చరిత్ర మరియు గోపికల కథలను "ప్రహ్లాద భక్తి విజయము" "నౌకా చరిత్ర"లను సంగీతరూపకములుగా వ్రాసిరి. మరియు "సీతారామ విజయము" వ్రాసిరనియు, అందలికొన్ని కీర్తనలు విద్వాంసులు పాడుచున్నారు. కాని "సీతారామ విజయము" అనెడి సంగీతరూపకము మాత్రము ప్రస్తుతము అందు బాటులో లేదు.

"ప్రహ్లాద భక్తి విజయము" ప్రపత్తి పరంగాను (శరణాగతి) "నౌకాచరిత్ర" మధుర భక్తి పరంగాను స్వామివారు వ్రాసిరి.

"గేయ నాటక మార్గదర్శి" "భూలోక నారద" అని త్యాగరాజ స్వామివారికి బిరుదులు కలవు.

వారి కృతులలో స్వనామ ముద్రనే వాడిరి. 59 రకముల స్వనామ ముద్రలు వారి రచనలందు కాననగును.

స్వామివారి నాదోపాసనకు ఆకర్షితులులై అనేక మంది శిష్యులు వారివద్దకు చేరి, కొలిచితరించిరి 240 మంది ముఖ్యులు. వారిలో అతి ముఖ్యులు 25 మంది. అతి ముఖ్యులలో ముఖ్యులు.

1. వాలాజీ పేట వేంకటరమణ భాగవతార్
2. వీణకుప్పయ్య
3. సుబ్బరాయ శాస్త్రి ( శ్యామ శాస్త్రి గారి కుమారులు)
4. మానాంబు చావిడి వేంకట సుబ్బయ్య (స్వామి వారి మేనత్త కుమారుడు)
5. వాలాజీ పేట కృష్ణ భాగవతార్
6. తిలస్థానం రామయ్యంగారు
7. సాజిరి సీతారామయ్య
8. అయ్యా భాగవతార్
9. గణేశయ్యర్

## మంత్ర, జ్యోతిష్యములలో స్వామి వారి శిష్యులు

1. వాలాజీపేట పాట్టి జోస్యయ్యర్
2. కుంభకోణం అరావముదయ్యంగార్

క్రితం జన్మలో భగవంతుని ఆనతి ప్రకారమె, ఇప్పుడు ఈ జన్మలో, ఆ పనులన్నియు నిదానముగా చేసినట్లు, గాన వారిధి రాగములో "దయ జూచుటకిది" వేళరా కీర్తన చరణములో "మును నీవాన తిచ్చిన పనులాసగిని, నేనిదానముగా సల్పినాను" అని స్వామియే వ్రాసిరి.

త్యాగరాజస్వామి వైరాగ్యము మహోన్నతస్థాయి అందుకొన్నది. అ 1847 పరాభవనామ సంవత్సరము పుష్యశుద్ధ దశమి" శ్రీ రాముడు, అయ్యగారికి "నిన్ను పదిపూటలలో కరుణించెద" అని చెప్పి అంతర్ధానమయ్యెను. మరునాడు ఏకాదశి భజన గోష్ఠిలో, శిష్యులకు, మిత్రులకు 10 దినములకు ఒక అద్భుతము జరుగును. మీరందరు తప్పక రావలయు"నని చెప్పిరి.

పుష్య బహుళ చతుర్థి ఉదయము, పరమహంస బ్రహ్మనందేంద్రస్వామి వారి ద్వారా త్యాగరాజస్వామి సన్యాసాశ్రమమును స్వీకరించిరి. సన్యసించిన తరువాత నాద బ్రహ్మనంద స్వామి గా పిలువబడిరి. మరునాడు ఉదయము 11 గం॥లకు శ్రీరామ చంద్ర భగవానుని వద్దకు పోవుచున్నట్లు చెప్పిరి; అది చూచుటకు భక్తులు, విద్వాంసులు, శిష్యులు, మిత్రులు అచట చేరిరి. వీరందరూ భజన చేయుచుండగా మరునాడు ఉదయము అనగా పుష్య బహుళపంచమి (8-1-1847). ఆఖరి కృతి "పరమాత్ముడు వెలిగె" వాగధీశ్వరిరాగంలో గానము చేసిరి. వారు చెప్పిన సమయమందు యోగ సమాధిలో కూర్చొనిరి. విచిత్రనాదము స్వామి వారి కపాలమునుండి వినవచ్చినది. అద్భుతమైనకాంతి, వారి కపాలము నుండి ఉత్తరదిశగా పైకి వెళ్ళిపోయినది. సమాధి చేసిన గర్భ మండపమును "బృందావనము" అని అందురు. అక్కడ త్యాగరాజ స్వామి విగ్రహప్రతిష్ఠ 7.1.1952న జరిగినది. ఈ బృందావనము సంగీత విద్వాంసులందరికి, పవిత్ర యాత్రాస్థలముగా ఖ్యాతి పొందినది.

1827లో త్యాగరాజస్వామి వారి షష్ఠిపూర్తి సందర్భములో, శిష్యుడు వాలాజీపేట వేంకట రమణ భాగవతార్, తన స్వదస్తూరితో వ్రాసిన పోతన భాగవలిఖతప్రతిని,

స్వామి వారికి బహూకరించెను. "అదియు, మరియు స్వామివారి వీణయు ఇప్పుడు, మధుర సౌరాష్ట్ర సభయందు కలవు.

త్యాగరాజ స్వామి పులకించి పూజించిన సీతారాముల విగ్రహములను గురవమ్మగారు (స్వామి వారి మనుమని భార్య) తనతో పాటు పుట్టింటి తీసికొని వెళ్ళిరి. అవి ఇప్పుడు తంజావూర్, వరాహ అయ్యర్ వీధిలో పెద్ద దక్షిణ పువీధిలో 1407 నంబరు ఇంటిలో పూజ లందుకొనుచున్నవి.

## శ్రీ ముత్తుస్వామి దీక్షితులు

శ్రీ రామస్వామి దీక్షితులు, సుబ్బలక్ష్మి దంపతులకు 40 సంవత్సరముల వరకు సంతానము కలుగలేదు. వైదీశ్వరాలయములోను, ముత్తుకుమార స్వామి సన్నిధిలోనూ తపస్సు చేసిరి. శ్రీ రామస్వామి దీక్షితుల వారు సంగీతములో, వేద శాస్త్రములలోను మహాపండితులు. హంసధ్వని అనే రాగమునకు సృష్టి కర్తవీరే. వీరి తపస్సునకు మెచ్చి, దైవము కలలో వచ్చి ముత్యపుమాలను ఇచ్చెనట. వీరు పరమానందముతో తిరువారూరికి వచ్చిరి. 24 మార్చి 1776లో తిరువారూరులో వీరికి కుమారుడు కలిగెను. శ్రీ ముత్తు కుమారు స్వామి అనుగ్రహము చేపుట్టుట వలన ముత్తుస్వామి అని పేరిడిరి మన్మధనామ సంవత్సరము, ఫాల్గుణ మాసం, కృత్తికా నక్షిత్రము. 2 సంవత్సరముల తరువాత వేంకట వైద్యనాథుడు (చిన్న స్వామి), బాలాంబ అను బాలిక, బాలస్వామి అను ఆఖరివాడు పుట్టిరి.

చిన్నవయసునందే, తెలుగు, సంస్కృతము సంగీతమును తండ్రిగారి వద్ద నేర్చుకొనిరి. కావ్యము, నాటకము, అలంకారము వ్యాకరణము మొదలగు వాటియందు కూడా ప్రావీణ్యమును గడించిరి. వీణవాద్యమునందు నైపుణ్యము సంపాదించిరి. తన సంగీత సంపదతో పరాశక్తిని ఉపాసించిరి. దీక్షితులు వారికి చిన్నవయసు నందే వివాహము చేసిరి. కాని వారు ఎల్లప్పుడు భవగధ్యానములో యుండుట చూచి, తల్లిదండ్రులు అందమైన పిల్లను మరల పెండ్లి చేసిరి. మరల పెండ్లి చేసిన పరధ్యానము తగ్గునవే ఉద్దేశముతో 2వ వివాహము చేసిరి. అయినను దీక్షితుల వారి మనసు మారలేదు.

మణలి చిన్నయా మొదలి యారు జమీందారుగారు, రామస్వామి దీక్షితులు వారి సంగీతమును వినిముగ్ధులైరి. జమీందారు గారు మణలికి రావలసినదిగా రామస్వామిగారిని కోరిరి. అపుడు రామస్వామిగారు తన కుమారులతో సహా మణలి వెళ్ళి, అచలనే స్థిరపడిరి. అచటనే చతుర్దండి ప్రకాశిక, జ్యోతిష్యం, మంత్ర శాస్త్రము మొదలగునవి నేర్చుకొనిరి.

రామస్వామి దీక్షితుల వారికి మంత్రోపదేశము చేసిన శ్రీ చిందంబర నాథయోగి మణలి వచ్చిరి. ముత్తుస్వామి భక్తి శ్రద్ధలు చూచి, యోగిగారు కాశీకి వెడలి పోవచూ, దీక్షితుల వారిని, వారిరువురి భార్యలను కాశీకి తీసికొని వెళ్ళిరి. యతీంద్రులు శ్రీవిద్యా శోడషాక్షరీమహా మంత్రమును దీక్షితుల వారికి ఉపదేశించిరి. 5 సంవత్సరములు దీక్షితుల వారు ఆ మంత్రమును జపించిరి. గురువుగారైన యతీంద్రులు చాలా సంతోషించి "నీకు మంత్రసిద్ధి అయినది, నీవింక మీ ఊరికి వెళ్ళవచ్చునని" చెప్పిరి. కాని దీక్షితుల వారు "నాకు సిద్ధి అయినట్లు తెలియలేదు" అని అనిరట. అపుడు యత్రీందులు "రేపు నీవు గంగలో మోకాటి లోతు నీటిలో నిలబడి, రెండు చేతులు నీళ్ళలో వెల్లకిలపెట్టి ఏది కావలయునని ధ్యానింతువో, అది, నీవు నీ చేతిని ఆకాశము వైపు ఎత్తగనే లభించును" అని చెప్పిరి. అదే విధము, మరునాడు గంగలో నిలుచుని వీణను కోరుకొని చేతులు ఎత్తిరట. వెంటనే ఒక వీణ చేతిలో ఉండెనట, సాధారణ వీణలకంటె చిన్నదిగాను, యాళి ముఖము పైకి వంచబడియున్నది. ఈ వీణ ఇప్పుడు దీక్షితుల వంశము వాడైన బాలస్వామి దీక్షితుల ఇంటిలో ఉన్నది.

దీక్షితులవారు "గురుగుహ" మంత్రమును జపించి, తిరుత్తణి స్కంద పర్వతమెక్కిరి. ఒక వృద్ధుడు ఎదురుగా వచ్చి "ముత్తు స్వామీ! నోరు తెరువు" అని చెప్పి, పటికబెల్లమును నోటిలో వేసి ఆశీర్వదించి, అంతర్ధానమయిరి. 'నెమలి మీద కూర్చొనిన స్కందుడు దర్శనమిచ్చెను. దీక్షితులు వారు స్కందునే గురువుగా ఎంచి, మాయమాళవరాగములో "శ్రీనాదా దిగురు గుహోజయతి' అనే కీర్తన, రచించి పాడిరి. అనాటి నుండి ధారా ప్రవాహము వలె దీక్షితులు వారిలో సంగీత ప్రవాహము పొంగి ప్రవహించినది.

తిరుత్తణి నుండి, దీక్షితులవారు కాంచీపురము వెళ్ళిరి. ప్రతి దినము కామాక్షి దేవాలయమునకు వెళ్లిడివారు, "నీరజాక్షి కామాక్షి" "కంజదళాయ తాక్షి", "శ్రీవరలక్ష్మి" మొదలగు కీర్తనలను రచించిరి. అనేక తీర్థ యాత్రలు చేసి, తండ్రిగారిని చూచుటకు తిరువారూర్ వెళ్ళిరి. దీక్షితుల వారి, శివకీర్తనలను వింటూ తల్లి మరణించిన కొంతకాలమునకు తండ్రి మరణించిరి.

ఒకరోజు ఒక మిత్రుడు దీక్షితుల వారితో, చక్రవర్తి మీద (రాజుగారి మీద) కీర్తనలు వ్రాసి, కనకాభిషేకము పొందవలసినదిగా కోరెను. "నేను భోగరాజును పాడను, భోజరాజును పాడను, నాత్యాగరాజును మాత్రం పాడతాను" అని, "త్యాగ రాజయోగ వైభవం" "త్యాగ రాజంభజరే" మొదలగు 8 కీర్తనలను పాడిరి. విపరీతమయిన దారిద్ర్యమను భవించుచుండిరి. పూజానైవేద్యమునకు, పిల్లల భోజనమునకు కూడా ధనము లేదు. అటువంటి సమయములో రెండు బండ్ల నిండా బియ్యం, పప్పు మొదలగునవి వచ్చినవి. దైవాను గ్రహమునకు దీక్షితులు వారు సంతోషపడి, పదకొండు కీర్తనలను పాడిరి. "కమలాంబ" "మహిమను బోధించు "నవావరణ" కీర్తనలు మంత్రసిద్ధి పరమైనవి. ఇది చూచి 2వ భార్య, నగల యందు వ్యామోహముతో దీక్షితుల వారిని నగలు కోరినది. "హిరణ్మ యీం" అని లలిత రాగములో కీర్తన పాడిరి. మహాలక్ష్మి అమెకు (2వ భార్యకు) కలలో కనిపించినది. ఆమెకు ఆభరణముల పిచ్చిపోయినది. దీక్షితుల వారు, వెంటనే "మంగళ దేవతాయా" అనే ధన్యాసి రాగకీర్తన పాడి, దేవిని ప్రార్థించిరి.

తమ్ముడు చిన్నస్వామి చనిపోయిన వార్త విని, మనశ్శాంతి కొఱకు యాత్రకు బయలు దేరి, నాగపట్టణం, మధ్యకాశి, మన్నార్ గుడి మొదలగు దివ్యక్షేత్రములు దర్శించి, ఆచటి దైవముల మీద కీర్తనలను వ్రాసిరి. కేవళూరులో అక్షయ లింగ దర్శనార్థం వెళ్ళగా పూజారులు తలుపుల మూసివేసిరి. అప్పుడు "అక్షయ లింగ విభో" అని పాడిన వెంటనే తలుపులు తెరుచుకొన్నవి.

తమ్ముడు బాలుస్వామిని చూచుటకు ఎట్టయాపురం బండిలో బయలు దేరిరి. ఆ ప్రదేశము వర్షములేక బీటలు బారియున్నది. అది చూచి దీక్షితులవారు" "ఆనందామృత కర్షిణి" అని పాడి "వర్షయ వర్షయ" అనిన వెంటనే కుండపోత గా

కుంభవృష్టి కురిసినది "స్థంభయ స్థంభయ" అనిన వెంటనే నిలిచినది. అది వినిన ఎట్టయాపురం రాజు సకలమర్యాదలతో స్వాగతము పలికిరి.

ఒకసారి పట్టపు టేనుగు అన్నియు ధ్వంసము చేయమొదలు పెట్టినది. దీక్షితుల వారిని శరణు జొచ్చిరి. ఎటువంటి అపాయము ఎవరికీ జరుగదని చెప్పి, విభూతి ఇచ్చిరి. ఏనుగు మీద విభూతి చల్లిన వెంటనే అది సాధువు జంతువుగా మారిపోయినది.

## నవగ్రహకృతుల అవతరణ

శుద్ధ మత్తళం తంబిఅనే శిష్యుడు భరింపరాని కడుపునొప్పి తో విపరీతముగా బాధపడుట చూచి, అఠాణాలో "బృహస్పతే", యదుకుల కాంభోజిలో "దివాకర తనూజం" రచించిరి. ఈ కృతులను కొద్ది సార్లు పాడగానే తంబియప్పన్‌కు కడుపు నొప్పి తగ్గిపోయింది. తరువాత మిగిలిన గ్రహములపై కూడా కృతులను రచించిరి.

### 1. నవగ్రహ కృతులు :

| నెం | గ్రహము | వారము | కృతి | రాగము | తాళము |
|---|---|---|---|---|---|
| 1. | సూర్య | ఆది | సూర్యమూర్తే | సౌరాష్ట్ర | ధృవ |
| 2. | చంద్ర | సోమ | చంద్రం భజామి | అసావేరి | మఠ్య |
| 3. | అంగారక | మంగళ | అంగారక మాశ్రయా | సురటి | రూపకము |
| 4. | బుధ | బుధ | బుధమాశ్రయామి | నాటకురంజి | ఝంపె |
| 5. | బృహస్పతి | గురు | బృహస్పతే | అఠాణ | త్రిపుట |
| 6. | శుక్ర | శుక్ర | శ్రీశుక్రభగవంతం | ఫరజు | అట |
| 7. | శనైశ్చర | శని | దివాకరతనుజం | యదుకులకాంభోజి | ఆది |
| 8. | రాహు | - | స్మరామ్యహం | రమామనోహరి | రూపకము |
| 9. | కేతు | - | మహాసురం | చామరము | రూపకము |

### 2. నవావర్ణ కృతులు :

| నెం. | పాట మొదలు | రాగము | తాళము |
|---|---|---|---|
| 1. | కమలాంబికే | తోడి | రూపకము |
| 2. | కమలాంబాం భజరే | కళ్యాణి | ఆది |

| | | | |
|---|---|---|---|
| 3. | శ్రీ కమలాంబికాయ | శంకరాభరణం | " |
| 4.. | శ్రీ కమలాంబికాయై | కాంభోజి | అట |
| 5. | శ్రీ కమలాంబికాయాం | భైరవి | ఝంపె |
| 6. | కమలాంబికాయా | పున్నాగవరాళి | ఆది |
| 7. | శ్రీ కమలాంబికాయాం | శహన | త్రిపుట |
| 8. | శ్రీకమలాంబికే | శ్రీ | ఖండ ఏక |
| 9. | శ్రీకమలాంబాజయతి | ఆహిరి | తిశ్ర ఏక |

షోడశ గణపతుల పై కృతులనురచించిరి. అనగా తిరువారూరులోని, మరియు చుట్టు ప్రక్కల గ్రామముల యందలి 16 వినాయకులపై కృతులను రచించిరి. ప్రసిద్ధి పొందిన హంస ధ్వని కృతి "వాతాపిగణపతిం" 16 కృతులలోనేదే.

వీరి రచనలయందు రాగముద్ర, వాగ్గేయకారముద్ర, క్షేత్రముద్ర, ప్రబంధ ముద్ర, రాజముద్ర మొదలగు అష్టముద్రలు కలవు.
వీరి రచనలు నారికేళపాకము

## వీరి పంచ లింగ స్థలకృతులు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | చింతయమాం | భైరవి | రూపకము | కంచి క్షేత్రము |
| 2. | జంబూపతే | యమునాకళ్యాణి | త్రిశ్ర ఏక | తిరువానైక్కావల్ క్షేత్రము |
| 3. | అరుణాచల నాథం | సారంగ | | తిరువణ్ణామలై |
| 4. | శ్రీ కాళహస్తీశ | హంస్వని | ఝంపె | కాళహస్తి |
| 5. | ఆనంద నటన | కేదారం | మి.ఏక | చిదంబరం. |

వీరు తానవర్ణములను, రాగమాలికలను, అపురూప రాగములలో లక్షణ గీతములను రచించిరి.

దీక్షితుల వారి తమ్ములగు చిన్నస్వామి, బాలుస్వామి, దీక్షితుల వారి కృతులను, రాజాస్థానములు మొదలగు చోట్ల పాడి ప్రచారము చేసిరి. చిన్నస్వామి గొప్పపండితుడు. తమ్ముల వలన వీరి కీర్తనలు మంచి ప్రచారము పొందినవి. 300 లేక 400 కృతులను రచించినట్లు సంగీతజ్ఞులు చెప్పుచున్నారు. ఒకమణి ప్రవాళ కృతి రచించిర. కృతులను

సంస్కృతములో రచించిరి. చాలా వరకు ప్రతి కృతియందు ఆరాగము పేరును సాహిత్యములో ఇమిడ్చిరి.

వీరిముఖ్యశిష్యులు :- తిరుకడైయూర్ భారతి, అవుడైయార్ కోయిల్ వీణ వేంకటరామయ్యర్, తేవూర్ సుబ్రహ్మణ్య అయ్యర్, కోరనాడు రామస్వామి, విల్లివనం అయాస్వామి, వృద్ధమద్ధళం తుంజియప్పన్, వడివేల్, పొన్నయ్యా, శివానందం, సహోదరులు, తిరువారూరుకమలం, అమ్మణ్ణి మొదలగువారు.

1835 సం॥ దీపావళి పండుగరోజున దీక్షితుల వారు మీనాంబికపై పాడి వీణ వాయించిరి. బాలు స్వామి "మీనాక్షి" అనే కృతిని పాడిరి. ఆ కృతిలోని "మీన లోచని పాశమోచని" అను సాహిత్యము వినుచున్న దీక్షితుల కన్నుల నుండి నీరు కారినది. రెండు చేతులను వారి శిరస్సు మీద జోడించి "శివే పాహి, శివే పాహి, శివే పాహి ..... ఓం శివే" అనుచూ పరమ పదించిరి. వారి శరీరమును అలంకరించి, వారికృతులను పాడుచూ చేయవలసిన క్రియలు చేసిరి.

## శ్రీ శ్యామ శాస్త్రి జీవిత చరిత్ర

వీరు సంగీత త్రిమూర్తులలో ఒకరు. శ్యామ శాస్త్రి తంజావూరు జిల్లా తిరువారూరులో (శ్రీనగర్ అనికూడా పేరు) 26వ తేది ఏప్రిల్ 1762న (26-4-1962) జన్మించిరి. చిత్ర భాను సంవత్సరము, కృత్తికా నక్షత్రమున జన్మించిరి. గౌతమ గోత్రము "వీరి పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కంభంతాలూకాకు చెందిన వారు. తమిళనాడుకు వలస వచ్చి స్థిరపడిరి. తాతగారి పేరు శ్రీ వేంకటాద్రిఅయ్యర్ గారు. తండ్రి గారు శ్రీ విశ్వనాథ అయ్యర్‌గారు తల్లి గారిపేరు వెంగ లక్ష్మి. తండ్రి గారికి 26 సంవత్సరములు తల్లిగారికి 20 సంవత్సరములు వయస్సులో వీరు జన్మించిరి. వేంకట సుబ్రహ్మణ్యమని కుమారునికి పేరిడిరి. కాని ముద్దుగా శ్యామ కృష్ణ అని పిలిచెడివారు. అందువలననే శ్యామ శాస్త్రి తమ కృతులకు "శ్యామకృష్ణ" అని ముద్రనిడిరి.

**వీరుపుట్టుటకు ముందు జరిగిన విచిత్ర సంఘటన :**

తిరువారూరులోనే వేరే వీధి యందు, నివశించెడి ఒకబ్రాహ్మణుడు, ప్రతి నెల ఆఖరి శనివారమున శ్రీ వేంకటా చలపతి స్వామి సమారాధన జరుపుచుండెడివారట. అట్టి సమారాధనములలో ఒకరోజు "వేంకటాచలపతి" ఒక బ్రాహ్మణుని మీద ఆవేశించి "మీకు ఒక సంవత్సరములో కుమారుడు కలుగును" అని చెప్పి, 100 మంది బ్రాహ్మణులకు లేదా కనీసము 25 మంది కైననూ సమారాధనము జరుపవలయునని చెప్పెను. వారదే విధముగా చేసిరి. సంగీత వెలుగైన శాస్త్రిగారు జన్మించిరి. వీరి వంశము వారు అర్చకులు. వీరివంశములో ఎవరికీ సంగీతము వచ్చిన వారు కానీ తెలిసిన వారు కానీలేరు. కానీ శ్యామశాస్త్రి గారు తమ మేనమామ వద్ద కొంతవరకు సంగీతము సాధన చేసిరి.

వీరు, చిన్న తనము నందే సంస్కృత, ఆంధ్ర భాషలలో పాండిత్యమును గడించిరి.

**సంగీత స్వామి అనుగ్రహము :-**

సంగీత స్వామి, సంగీతములోనూ, భరత శాస్త్రములోనూ మహాపండితులు. శ్యామ శాస్త్రుల వారు తంజావూరులో నుండగా, సంగీత స్వామి బిక్షకు వచ్చిరట. శ్యామశాస్త్రి గారిని చూచి, వారిలోని ప్రతిభ వృద్ధి చేయవలెనని, నిర్ణయించుకొని, సంగీతమర్మములను (రహస్యములను) శ్యామశాస్త్రి గారికి బోధించిరి. శాస్త్రిగారు అతి స్వల్ప కాలములోనే ప్రావీణ్యత గడించిరి. సంగీత స్వామి, శ్యామశాస్త్రిగారిని దీవించి కాశీకి బయిలు దేరిరి. బయిలు దేరుటకు ముందర శ్యామశాస్త్రిగారిని పిలిచి "నీవు సంగీతములో చక్కటి ప్రావీణ్యము గడించితివి. ఇక మంచి సంగీతము విన వలయును. తంజావూరి ఆస్థాన విద్వాంసులు పచ్చిమిరియం ఆది అప్పయ్యగారి సంగీతము వినము" వారితో స్నేహము చేయి, కాని నేర్చుకొనవద్దు" అని చెప్పివెళ్ళిపోయిరి.

గురువుగారి అనతి ప్రకారము ఆది అప్పయ్యగారితో స్నేహము చేసికొనిరి. అప్పయ్యగారికి శ్యామశాస్త్రి గారనిన అమిత ప్రేమ. ఎంతో వాత్సల్యముతో "కామాక్షి" అని శాస్త్రి గారిని పిలిచెడి వార' .

# తమలపాకుల కథ

శ్యామశాస్త్రిగారికి తమలపాకులనిన చాలా ఇష్టము. అది అప్పయ్యగారితో సంభాషించు సమయములో, శాస్త్రిగారినోటిలోని తమలపాకుల రసము (ఎంగిలి) అప్పయ్యగారి బట్టలపై పడెను. తన అజాగ్రత్తకు బాధపడి, క్షమించమని కోరుతూ, అప్పయ్యగారి బట్టలపై పడిన తమల పాకుల ఎంగిలి రసమున, నీటితో తుడవ బోయెను అప్పుడు "శ్యామా ఇది కామాక్షి అనుగ్రహము దీని కొఱకే చాలా కాలముగా ఎదురుచూచు చున్నాను, ఇప్పుడు నిజసంగీత మర్మములను తెలిసికొంటిని". అని అప్పయ్యగారు చెప్పిరట.

## భక్తాగ్రేసరునిగా, వాగ్గేయకారునిగా - శ్యామశాస్త్రిగారు

శ్యామశాస్త్రిగారు మహాభక్తులు కామక్షి ఉపాసకులు

ఆది శంకరులు, కామాక్షి నిపూజించుటకు వీరి పూర్వీకులను నియమించిరి. అదే గుడిలో బంగారు కామాక్షి దేవిని వంశాచారముగా శాస్త్రులుగారు పూజించెడివారు. దేవీ ఉపాసకులు. ఎన్నోసార్లు కామాక్షీ అమ్మవారు శాస్త్రిగారికి ప్రత్యక్షమయిరి. శుక్రవారములోను, పండుగ దినములలో, అమ్మవారిని భక్తి పారవశ్యముతో, కన్నుల వెంట ఆనందాశ్రువులు రాగా, తన్మయులై పూజిస్తూ, అద్భుతమైన కృతులకు కర్త అయిరి.

వాగ్గేయకారునిగా :- స్వరజతులను, వర్ణములను, కృతులను రచించిరి. వీరి రచనలన్నియు గొప్ప పాండిత్య ప్రతిభతో కూడినవే. వీరి రచనలు కదళీపాక రచనలు. అపూర్వరాగములను అతి సులభ పద్ధతిలో రచించిరి. "జననీ నతజన పాలని" వీరి మొట్ట మొదటి కృతి. ఇది సంస్కృతములో రచించిరి. వీరు సంస్కృతములోనూ, తెలుగులోనూ తమ రచనలను రచించిరి. చౌక కాలములోను, మధ్యమ కాలములోను రచనలను రచించిరి. 300 రచనలు చేసిరి. వీరు తమిళమునందు కూడా రచించిరి. "తరుణమిదమ్మ" గౌళిపంతురాగకృతి ప్రసిద్ధమైనది. ఏ క్షేత్రము దర్శించిన ఆక్షేత్ర దైవములపై రచనలను చేసిరి. "ఆనంద భైరవి రాగము" - మరియు "చాపు తాళము" చాలా ఇష్టమని వీరు రచనలను బట్టి తెలియచున్నవి. వీరు అపూర్వ

రాగములలో అనగా మాంజి - "బ్రోవవమ్మ", కలగడ - "పార్వతి"; చింతామణి - "దేవి బ్రోవ" అనుకృతులను రచించిరి.

**స్వరజతులు :**

వీరి 3 స్వరజతులు ప్రసిద్ధి పొందినవి. అవి

| | | | |
|---|---|---|---|
| 1. | రావేహిమగిరి | తోడి | ఆది |
| 2. | కామాక్షీ | భైరవి | చాపు |
| 3. | కామాక్షీ నీ పద | యదుకుల కాంభోజి | చాపు |

పై మూడింటియందు, సంగీత సాహిత్యములు ఉన్నతముగా, ఉన్నవి. భైరవి రాగ స్వరజతిలోని 8 చరణములు, సప్తస్వరములతో ఆరంభింపబడినవి. ఆరోహణ క్రమములో ఉన్నవి. వారి పాండిత్య ప్రతిభకు ఇది చిన్న ఉదాహరణ.

తాన వర్ణము :-

సామిని రమ్మనవే - ఆనంధ భైరవి - అట తాళము.

నవరత్న మాలిక :

| | | | |
|---|---|---|---|
| 1. | సరోజ దళ నేత్రి | శంకరాభరణము | ఆది తాళము |
| 2. | దేవీ మీన నేత్రి | శంకరాభరణము | ఆది తాళము |
| 3. | మరి వేరే గతి | ఆనందభైరవి | చాపు |
| 4. | నన్నుబ్రోవులలిత | లలిత | మిశ్రలఘు |
| 5. | మాయమ్మ | ఆహిరి | ఆది |
| 6 | దేవీ నీ పాద సారస | కాంభోజి | ఆది |
| 7 | మీనలోచనీ బ్రోవ | ధన్యాసి | చాపు |

8,9 ఈ కృతులు అందుబాటులో లేవు (దొరకలేదు).

## స్వరాక్షర కృతులు

స్వరాక్షములు వచ్చు కొన్ని కృతులను వీరు అద్భుతముగా రచించిరి. స్వరాక్షములు వచ్చు కొన్ని కృతులు :

| | | | | |
|---|---|---|---|---|
| 1. | దేవీబ్రోవ స్వరాక్షరములు | చింతామణి | ఆది | నీదా సుదుగాదా నీదా |
| 2 | దేవీనిన్నే స్వరాక్షరము | కాంభోజి | ఆది | పదసా రస పదస |
| 3. | దురుసుగా | సావేరి | ఆది | దురుసుగా |

ఇవి కాక అనేక అపురూప రాగకృతులు మొదలగునవి 300 రచించినట్లు పెద్దవారు చెప్పుచున్నారు. వీరి కృతులన్నియు అమ్మవారిని స్తుతించుచున్నవే.

**తాళ ప్రావీణ్యత :**

విలోమచాపు తాళము :- వీరు తాళ శాస్త్రములో అఖండ ప్రతిభ కలవారు. వీరికి చాపు తాళమనిన చాలా ఇష్టమని వీరి రచలన వలన తెలియుచున్నది. సాధారణ చాపు తాళము 3+4. కానీ విలోమ చాపు 4+3. అతికష్టమయిన ఈ తాళము నందు 2 కృతులు రచించిరి.

స్థాపిత తాళము :- కృతులను ఒక తాళములో రచియించి, దానినే వేరొక తాళమునకు కూడా సరిపోవునట్లు రచించుట. ఉదా :- శంకరి శంకరు - సావేరి రాగము. ఇది రూపక తాళమునకును మరియు త్రిశ్రగతి ఆది తాళమునకును సరిపోవును.

శాస్త్రిగారి రచనలు కదళపాకమునకు చెందినవి.

## బొబ్బిలి కేశవయ్యతో పోటీ

బొబ్బిలి ఆస్థాన విద్వాంసులు కేశవయ్య, సంగీతములో మహాపండితుడు. ఇతనికి భూలోక చాపచుట్టి అని బిరుదు దేశ దేశములకు వెళ్ళి విద్వాంసులను ఓడించెడివాడు.

అదే విధముగా తంజావూరు ఆస్థానమునకు వెళ్ళి సంగీత విద్వాంసులను పోటీకి పిలిచెను. విద్వాంసులందరూ పోటికి భయపడి, శ్యామశాస్త్రిగారికి విషయము తెల్పిరి. ఆరోజు సాయంకాలము, కామాక్షి దేవిని ప్రార్థించి, "దేవి బ్రోవ సమయమిదే" అను కృతిని రచించిపాడిరి. దేవికరుణించి నట్లు తలచిరి. ఈ కృతికి పల్లవి, చరణము మాత్రమే కలవు. అను పల్లవి లేని కృతులుండవు.

మరునాడు మహారాజా దర్బారు నందు పోటీప్రారంభించిరి. ఇద్దరి పాండిత్యమును విని, ఎవరు జయించిరో నిర్ణయించుటకు కష్టముగా తోచెను. కేశవయ్యగారు "సింహ నందిని" తాళములో పల్లవి పాడిరి. వెంటనే "శరభ నందన" తాళములో శాస్త్రిగారు పాడి, కేశవయ్య గారిని పాడమనిరి. కేశవయ్యగారు పాడలేక ఓడిపోయిరి.

## అప్పుకుట్టితో పోటీ

నాగపట్టణములో అప్పుకుట్టి అనే సంగీత విద్వాంసుడు ఉండెను. ప్రతి విద్వాంసుని ఓడించేడివాడు. ఒకసారి శాస్త్రిగారు నాగపట్నం వెళ్ళిరి. అక్కడివారు, అప్పుకుట్టి విషయము చెప్పి నీలాయతాక్షి గుడిలో పోటీ పెట్టిరి. అప్పుకుట్టి తాను ఓడిన ఎడల తంబురా, తాళములను ఇచ్చివేసి, నట్టువనార్, ఉద్యోగము ఒదులుకొందుననియు, శాస్త్రిగారు ఓడిన, వెంటనే శాస్త్రిగారు నన్యసించవలయుననియు షరతుపెట్టిరి. అప్పుకుట్టి ఓడిపోయెను. అప్పుకుట్టిమైసూరుకు వెళ్ళి పోయెను. రాజావారి ఆస్థానములో చేరిరి. రాజావారికి శాస్త్రిగారిని గురించి అప్పుకుట్టి చెప్పెను. శాస్త్రిగారిని ఆహ్వానించి కనకాభిషేకమునకు తీసికొనిరావలసినదిగా అప్పుకుట్టిని పంపిరి. నరస్తుతి చేయననియు మరియు చివరి దశ ఆసన్నమయినదనియు శాస్త్రిగారు అప్పుకుట్టిని పంపివేసిరి.

## జ్యోతిష్యము

జ్యోతిష్యశాస్త్రములో శాస్త్రిగారుమంచి ప్రతిభాశాలి. ఒకరోజు దారి బోవు వానిని చూచి, "నీవిక 8 దినములే బ్రతుకుదువు" అని చెప్పెనట. అదే విధముగా అతను మరణించెను.

తంజావూరు సంస్థాన జ్యోతిష్యుడు, శాస్త్రిగారి స్నేహితుని జాతకముచూచి చనిపోవునని, చెప్పెను. శాస్త్రిగారి స్నేహితుడు, శాస్త్రిగారి వద్దకువచ్చి దు:ఖముతో జాతక విషయము చెప్పెను. శాస్త్రిగారు స్నేహితుని జాతకము పరిశీలించి "భాధపడకు నీ వింకా 10 సంవత్సములు జీవింతువు" అని చెప్పిరి. అదే విధముగా జరిగినది.

మనోజి యప్ప వీధిలో, శాస్త్రిగారు, స్నేహితునితో కలిసి వెళ్ళుచుండిరి. టపాకాయల షాపువాడు శాస్త్రిగారిని చూసి, "కామాక్షి గుడి పూజారి పోవుచున్నాడని" హాస్యాస్పదముగ మాట్లాడెను. అది వినిన శాస్త్రిగారు "బహుశ అతనికి అవసాన కాలమాసన్నమైనది కాబోలు" నని అనిరట. అనిన ఒక గంటలో షాపువాడు టపాకాయలతో సహామండిపోయెనట. తరువాత శాస్త్రిగారు అది చూచి చాలా బాధపడిరి.

శాస్త్రిగారు ఆజాను బాహులు. చక్కటి శరీరచ్ఛాయ. అందమైన రూపురేఖలు. తెల్లటి జరీ పంచె కుంకుమబొట్టు, బంగారు రుద్రాక్షమాల, చెవులకు వజ్రపు దుద్దులు, మంచి రంగుకల శాలువ, చేతిలో వెండి పొన్నుకర్ర, అందమైన పాదరక్షలు ధరించెడివారు. వారిని చూడగానే ప్రతివారు మర్యాద ఇచ్చెడివారు. త్యాగయ్య గారు, శాస్త్రిగారు మంచి స్నేహితులు.

## అవసాన దశ

శాస్త్రిగారి భార్య మహా ప్రతివ్రత. పేరు మీనాక్షి. ఆమె చనిపోయిన సందర్భములో పరామర్శించుటకు వచ్చిన వారితో, తమిళములో "శాగ అంజినాళ్, శత్త ఆరునాళ్" అని చెప్పిరి. అనగా "చచ్చుటకు ఐదు (అంజి) దినములు, చచ్చిన 6 దినములు" అని అంజిఅనగా భయపడుట అని కూడా వేరొక అర్థము. అందు వలన శాస్త్రిగారి భార్య చనిపోవుటకు భయపడినదని శాస్త్రిగారు చెప్పుచున్నారని అనుకొనిరి. కాని శాస్త్రిగారు చెప్పినది. "నేను మృతి నొందుటకు ఇంకా ఐదు దినములున్నవి. నా భార్య చనిపోయిన 6వ దినమున నేను చనిపోవుదును" అని అర్థము.

శాస్త్రిగారి భార్యచనిపోయిన 6వ దినమున తన పెద్దకుమారుడగు సుబ్బరాయశాస్త్రిని పిలిచిరి. తలను కుమారిని కుడి తొడ మీద పెట్టుకొని, తను

సొంఙ్ఞచేసినపుడు కర్ణమంత్రమును కుడిచెవిలో చెప్పవలసినదిగా కుమారునికి చెప్పిరి. అటులనే శాస్త్రిగారు సొంఙ్ఞచేయగానే సుబ్బరాయ శాస్త్రిగారు మంత్రమును పఠించిరి. శాస్త్రి గారి ఆత్మ పరమాత్మలో చేరిపోయినది. వారు చనిపోవునాటికి 65 సంవత్సరములు. వ్యయసంవత్సరము మకర మాసము శుక్లదశమి, మధ్యాహ్నము 2 గంటల తరువాత పరమ పదించిరి (6-2-1827).

### శాస్త్రిగారి వంశము మరియు శిష్యులు

శాస్త్రిగారికి ఇద్దరు కుమారులు 1) సుబ్బరాయ శాస్త్రి 2) పంజు శాస్త్రి.

తండ్రి మరణానంతరము పంజు శాస్త్రి మీనాక్షి అమ్మవారి గుడి అర్చకత్వమును వహించిరి.

సుబ్బరాయశాస్త్రి తండ్రికితగిన తనయుడుగా, తండ్రిగారివద్ద మరియు త్యాగరాజస్వామి వారి వద్ద శిష్యరికము చేసి గొప్ప ప్రతిభాశాలికాగలిగెను.

శాస్త్రిగారికి శిష్యులు చాలా తక్కువ కనుకనే శాస్త్రిగారి రచనలు అన్నియు ఈ రోజున మనము పొందలేక పోయాము.

శాస్త్రిగారు పూజించిన శ్రీ చక్రము మనవడి - మనవడి కుమారుని వద్ద పూజలందుకొనుచున్నది.

# కంచెర్ల గోపన్న

### ( శ్రీ భద్రాచల రామదాసు క్రీ.శ 1620 - 1680)

రామదాసు గారు ఆంధ్రులందరికీ చిరపరిచితుడు . తెలియని వారులేరు. రామదాసుగారు 1620 ప్రాంతమున జన్మించిరి. తండ్రిగారి పేరు లింగన మంత్రి గారు. తల్లిగారి పేరుకామంబ. తెలుగు నియోగిబ్రహ్మణులు హైదరాబాదు రాష్ట్రములోని, "నేలకొండపల్లి" యందు జన్మించిరి. తల్లి తండ్రులు వీరికి గోపన్న అని పేరునిడిరి. వీరి ఇంటిపేరు కంచెర్ల వారు. వీరికి చిన్నతనము నుండి అపారమైన భక్తి. రామనామ భక్తి రసాన్వితన కీర్తనల ద్వారా రచించి మనకందించిన భక్త

శిఖామణి. వీరికి, రఘునాధ భట్ట చార్యులువైష్ణవ మిచ్చిన గురువు. గోపన్న గారికి కబీరు గారు రామ తారకమంత్ర ఉపదేశమును చేసిరి. రామతారక మంత్రమును ఉపదేశము పొందిన ఆనందముతో "తారకమంత్రము కోరిన దొరకెను" అని ధన్యాసి రాగములో కీర్తన రచించిరి.

## సమకాలీక భక్త వాగ్గేయ కారులు

రామదాసుగారు, నారాయణ తీర్థులకు సిద్ధేంద్ర యోగికి, క్షేత్రయ్య గారికి సమకాలీకులు, రామదాసుగారు, కబీరు దాసుగారికి శిష్యులు

గోపన్నగారు సంస్కృత ఆంధ్రభాషలలో మంచి ప్రావీణ్యము కలవారు. కీర్తనలలోని ఛందోరీతులను బట్టి దేశీయ, గేయ రీతులను బాగా తెలిసిన వారని చెప్పవచ్చును.

వీరికి వివాహమును జరిపిరి. కొన్నాళ్ళకు ఒక కుమారుడు కలిగెను. తల్లిదండ్రులనిన వీరికి ఎంతో భక్తి. వారి మరణానంతరము, వారిని పోగొట్టు కొనిన దు:ఖముతో తన ఆస్తినంతయు దానధర్మములు చేసిరి. సంసారము గడుచుట కష్టమయ్యెను. వీరి మేనమామలు అక్కన్న, మాదన్న. వారు హైదరాబాదును పరిపాలించెడి అబుల్ హాసన్‌తానాషా గారి వద్ద మంత్రులు "తానిషా" బిరుదు. మేనమామల యొక్క సహాయముతో "భద్రాచలము" నందు తహసీలు దారుగా ఉద్యోగము పొందెను. గోపన్న గారు భద్రాద్రి రాముని దర్శించి మహాదానంముతో ఉప్పొంగిపోయిరి. తాను వసూలు చేసిన పన్నుల ధనమును, భద్రాద్రి రామాలయ మరమ్మత్తులు, శ్రీ సీతారాములకు అభరణములు చేయించి, రామకైకర్యమున అధనమును వినియోగించిరి. ఈ విషయము "తానీషా"కు తెలిసినది. నవాబు అగ్రహావేశుడయ్యెను రాజద్రవ్య అపహరణ నేరం మీద క్రీ.శ. 1665లో గోపన్నకు 12 సంవత్సరములు కఠినకారాగార శిక్షవేసెను. ఈ విషయము ఆనంద భైరవిరాగములో "ఏటికిదయరాదు" అనే కీర్తన 2వ చరణమందు "పంద్రేండేండ్లాయనె, శ్రీ రాములు, బందిఖానలో యున్నాను" అనే వారే వ్రాసికొనిరి. కఠిన శిక్షలు అనుభవించుచు కూడా, రామనామ మాధుర్యము ఆయన మరిచిపోలేదు. ఆ 12 సంవత్సరములలో అనగా 1677 వరకు అనేక బాధలను అనుభవిస్తూ, అనేక కీర్తనలను కారాగారమునందే

రచించిరి. "దినమే దినము సీతారామ స్మరణే పావనము" అనే కాపీ రాగ కీర్తన నిదర్శనము. శ్రీ రామచంద్రుని వర్ణించుచూ, వేడుకొనుచూ, బాధల భరించలేక, శ్రీ రాముని దెప్పుతూ అనేక కీర్తనలను రచించిరి. వైరాగ్య పరముగా కూడా వీరు కీర్తనలను రచించిరి. ఆనంద భైరవి రాగం మన సంగీతచరిత్రలో మొట్టమొదటి ఉపయోగించ వాగ్గేయకారుడు రామదాసుగారే. ఈ రాగంలో 8 కీర్తనలు వ్రాసిరి.

రామదాసుగారు దండక ప్రబంధమును చూర్ణికా ప్రబంధకమును, కూడా వ్రాసిరి. మరియు దాశరధీ శతకమును, ఇంకామరి కొన్ని గ్రంథములను రచించెను.

12 సంవత్సరములు జైలులో బాధలు అనుభవించి, రాముని కరుణపొందలేనని తలచి నిరాశతో విషముత్రాగుటకు రామదాసుగారు నిర్ణయించి కొనిరి. విషమును త్రాగుటకు సిద్ధపడిరి. ఆ విషము అమృతమయ్యెను. రామదాసుగారి ఆరాధ్యదైవము శ్రీ రాముడు, లక్ష్మణ సహితుడై మారువేషముతో 6 లక్షల వరహాలను తానాషాకు చెల్లించెను. రసీదు పొంది, రామదాసు గారిని తానాషాయే బంధవిముక్తిని చేసిరి. ఈ నాటికిని, శ్రీ రాముని ముద్రాంకితములగు బంగారు కాసులు భద్రాచల దేవాలయము నందు కలవు. ఇంకను కొన్ని రామముద్రాంకితకాసులు కొందరి కుటుంబము యందు పూజింపబడుచున్నట్లు పెద్దవారు చెప్పుచున్నారు.

తానాషా, రామదాసుని చెరవిడిపించుటయే కాక, భద్రాచలమును జాగీరుగా ఇచ్చి, శిలాశాసము చెక్కించెను. రామదాసుగారు గోల్కొండ నవాబు వద్ద ఉద్యోగము చేయుట వలన పారశీక, ఉర్దూ భాషలలో కూడా పండితుడని పెద్దలు చెప్పిరి.

బంధవిముక్తుడయిన గోపన్నగారు భద్రాచలమును జాగీరుగా పొందుటచే భద్రాచలములోనే నివశింపసాగిరి.

## రామదాసు గారి మహిమలు

వీరు సాధు సంతర్పణ, బ్రాహ్మణ సంతర్పణ చేయు చుండెడివారు. ఆ సంతర్పణ కొరకై అన్నము వార్చుటకు గుంటను త్రవ్వి, దానియందు గంజిని వార్చిరి. రామదాసుగారి కుమారుడు ఆడుకొనుచు ప్రమాద వశమున గంజి గుంటలో పడి మరణించెను. ఆ సమయమునందు అది చూచిన ఒకరు, రామదాసునకు ఈ

విషయమును చెప్పెనట. సమారాధన జరుపవలసినదిగా చెప్పి, కుమారుని మృత దేశమును భుజముపై వేసికొని, శ్రీ రామ సన్నిధికి తీసికొని వెళ్ళిరి "కోదండ రామ" అని పాడి విలపించిరట. అచట సమారాధనముగిసేటప్పటికి కుమారుని రామకీర్తన ద్వారా బ్రతికించికోగలిగిన నాటి నుండి "రామదాసు" అని గోపన్న గారిని పిలువదొడగిరి.

"భద్రగిరి" "రామదాసు" ముద్రలుగల చరణములను బట్టి 100 లేక 108 కీర్తనల వరకు ఉండవచ్చని కొందిర అభిప్రాయము; 130 లేక 140 వరకూ ఉండవచ్చని కొందరి అభిప్రాయము.

రామదాసుగారి జీవిత చరిత్ర తెలుగు వారందరికీ, రంగస్థల నాటకములు ద్వారాను, హరికథలు ద్వారా, యక్షగానములుగాను, రచింపబడిన చరిత్ర ద్వారా రామదాసు గారు రామభక్తాగ్రగణ్యునిగా చిరపరిచితులు.

రామదాసు చరిత్రను, హరికథలుగా, యాదవ దాసు రచించెను. సింగరి దాసు, నరసింహదాసు, కృష్ణదాసు మొదలగు వారు యక్షగానములుగా రచించిరి.

రామదాసు కీర్తనలేని భజన గోష్ఠి ఉండదు. కీర్తన అంటే రామదాసు గారే గుర్తుకు వచ్చుదురు. ప్రసిద్ధ సప్తతాళములలనూ, సుమారు 30, 40 రాగములోనూ, వీరి సంగీత రచనలు కనిపించుచున్నట్లు పెద్దవారు చెప్పుచున్నారు. కృష్ణ పరంగా కూడా వీరు కొని కీర్తనలను రచించిరి.

"జాతస్య మరణం ధృవం" పుట్టిన ప్రతిజీవి చనిపోయి తీరవలసినదే. కాని కలియుగములో రామదాసుగారు "బొందితో స్వర్గము" అనగా ఈ శరీరముతో వైకుంఠము వేంచేసిన భక్త శిఖామణియని పెద్దలు చెప్పిరి. ఆనంద భైరవి రాగములో "తరలి పోదాము చాలా దయయుంచండి యిక ఈ జన్మకు రాము, మదిలో నుంచండి" అని సహచరులైన భక్త, మిత్ర పరివారమందరి వద్ద సెలవుతీసుకొని, వైకుంఠమునకు ఏగిరి.

## శ్రీ అన్నమాచార్యులు

శ్రీ అన్నమాచార్యుల వారు కీ.శ. 1408 - 1502 కాలమునకు చెందినవారు. నందవరీక తెలుగు బ్రాహ్మణులు జన్మస్థానము తాళ్ళపాక గ్రామము.

భారద్వాజ గోత్రులు :- తండ్రి నారాయణ సూరి. తల్లి అక్కమాంబ. వేంకటేశ్వర వరప్రసాదమున పుట్టిన కారణజన్ముడు. 1408 క్రీ.శ. వైశాఖ పూర్ణిమ నాడు వైశాఖ నక్షత్ర మందు జన్మించెను. చిన్నతనము నందే, వేంకటేశ్వరుని భక్తితో వింత వింత కీర్తనములు రచించెను.

తల్లిదండ్రులు వదెనలు, చెప్పేడి ఇంటి పనులతో విసుగు చెంది 6వ ఏట శ్రీ వేంకటేశ్వరు స్వామిని దర్శించుటకు తిరుపతి బయిలు దేరెను. ఊరి పొలిమేరలలో నున్న గంగమ్మ (దేవత)కు నమస్కరించి, కొండ ఎక్క ప్రారంభించెను. మోకాళ్ళ పర్వతం ఎక్కుచు, అలసిపోయి, ఆకలితో నిద్రించెను. అమ్మవారు శ్రీ మహాలక్ష్మి కలలో కనిపించెనట. చెప్పులు లేకుండా కొండ ఎక్కితే అలసట పోవుననియు, స్వామిదర్శనము కలుగుననియు చెప్పి, ప్రసాదము తినిపించి అంతర్ధానమయ్యెను. అప్పుడు అన్నమాచార్యులు; ఆశువుగా అలిమేలు మంగాదేవిపై ఒక శతకము చెప్పెను. మరియు ఇప్పుడిటు కలగంటి అనే వారి కీర్తన ద్వారా తెలియు చున్నది. అదీగాక ఈ విషయము (స్వామి ప్రత్యక్షమయినట్లు) వారి సంకీర్తనల రాగిరేకుమీద చెక్కింపబడియున్నది. అప్పటి నుండి అనేక రచనలు చేసిరి. కుమారుని వెదికి కొంటూ కొన్ని నాళ్ళకు తల్లిదండ్రులు అక్కడకు చేరిరి వారి కోరికపైనీ, గురువు ఆజ్ఞతోనూ, తిరుమలమ్మ (తిమ్మక్క) అక్కలమ్మ అనే యిద్దరిని అన్నమయ్య వివాహము చేసికొనిరి. అనేక పుణ్యక్షేత్ర్యములను దర్శించెను. వేంకటేశ్వరునికి అంకితముగా అనేక శృంగార కీర్తనలను రచించెను. 32,000 పాటలను (సంకీర్తనలు) రచించి, శ్రీ వేంకటేశ్వరుని పాద పద్మములకు అర్పించి, అర్చించి, తరించిన భాగవతోత్తముడు వీరి రచలనను తాళ్ళపాక వంశీయులు రాగిరేకులు మీద వ్రాయించి, తిరుపతి దేవాలయమున సంకీర్తనల భండాగారములో భద్రపరచినారు. వీరి పదముల రచనా శక్తి అనంతమైనది. కనుకనే వీరిని "పదకవితాపితామహుడు" అని స్తుతించినారు. సంకీర్తనాచార్యుడు. ఈ భక్త శిఖామణి రచనలను తన కోవెలలో (గుడిలో) సంకీర్త భండారములో కొన్ని వందల ఏండ్లు రాగిరేకులలో భద్రపరచి, తన భక్త పక్ష పాతమును వేంకటేశ్వరుడు చాటుకొన్నాడు. ఇవి నిబద్ధమైన గేయ ప్రబంధములు. ఈ రచలన యందు అసాధారణ భావనాశక్తి భావములను చూడవచ్చును. అన్నమాచార్యులు నందవరీక, నియోగిబ్రాహ్మణుడు. శ్రీ ఆదిశఠగోపయతీంద్రులు

వారు అన్నమయ్యకు విశిష్టాద్వైత సిద్ధాంతోపదేశమును చేసిరి. అనగా అన్నమయ్య వైష్ణవ మతమును స్వీకరించిరి. అన్నమయ్యకు చిన్నతనము నందే పంచసంస్కారములు "విష్ణు" అను ఆచార్యుడు, వేంకటేశ్వరుని ఆజ్ఞాగానొనరించెను. అన్నమాచార్యులు, తన భగవద్భక్తి, తపశ్శక్తితో గూర్చినవే ఆధ్యాత్మశృంగారమైన 32 వేల పదములు (పాటలు) వీరు రచించిన కీర్తనలు రాగిరేకులపై నుండుట మనము తిరుపతిలోనేటికి చూడవచ్చును.

అన్నమాచార్యుల కుమారులు పెదతిరుమలా చార్యుడు, మనములు చిన్నతిరుమలయ్య, చిన్నన్న (చిన్నతిరువేంగళనాథుడు). వీరును, అన్నమార్యుల సంప్రదాయమును అనుసరించిరి. అన్నమాచార్యులు సంస్కృతములో రచించిన "సంకీర్తన లక్షణము"ను, వీరి మనుమడు చినతిరుమలాచార్యులు తెనింగించెను. వీరి రచనలు అర్థ, భావ శృంగార భక్తిరస ప్రధానములు. కనుకనే వీరికి "పదకవితా మార్గదర్శి"; "సంకీర్తన చార్య" "ద్రావిడాగమ సార్వభౌమ" అనియు బిరుదలొసగబడెను. అన్నమయ్య ద్విపదగా రామాయణమును రచించినట్లు చిన్నన్న పేర్కొనినాడు.

1450 ప్రాంతములో టంగుటూరులో పాలకుడుగా ఉన్నసాళ్వ నరసింగరాయలు అన్నమాచార్యులను కీర్తించి, "మీ సహాయము నాకు గలుగ, ఏలుదు ధర యెల్లనేక చక్రముగా అని తనకోర్కెను తెలుపుకొనెను. అన్నమయ ఆశీస్సుల వలన శత్రువులను జయించి పెనుగొండలో పట్టాభిషేకము చేసికొనెను. 1487వ సంవత్సరమున సాళువ నరసింగ రాయడు అన్నమాచార్యులను అనేక విధములుగా సన్మానించెను. "వేంకటపతి మీద నుడువు పదముల రీతినాపై నొక్కపదము చెప్పుమా" అని వేడుకొనెను. కాని అన్నమయ్య గారు, రాయలు వారికోర్కెను తిరస్కరించిరి. దానికి రాయలుకోపించి, మూరు రాయర గండ" అనెడి సంకెల వేయించి, చెఱసాలలో పెట్టెను. అప్పుడు అన్నమాచార్యులు "సంకెల విడువేళ, జంపెడు వేళ..... విడిపించగతిగాక ... మరిలేదు తెరగు" అని ఒక్క సంకీర్తనము చెప్పగానే, వెంటనేశృంఖలము లూడి నవి (సంకెళ్ళు) అని మనమడు చిన్నన్న వ్రాసిరి.

## మహిమలు

"మరులుంక" అనే గ్రామములో ఒక మామిడి చెట్టు పుల్లని పండ్లుకాసేదట. అన్నమాచార్యుల వారు, ఆ పండ్లను స్వామికి నైవేద్యము ఇచ్చేడివారు. ఒకరోజు అన్నమాచార్యుల వారు ఆ పండ్లు తినిరి. ఆ పుల్లదనం కనబడిన వెంటనే, ఆ చెట్టు స్పృశించి (తాకి) స్వామిని ప్రార్థించి, ఈ పులుపుకాయ చెట్టు తీయని దానినిగా జేయమని వేడుకొనెను. వెంటనే అలాగే (కోరికొననట్లుగా) అయినదట.

ఈ మహిమ కథ విన్న ఒకగాయకుడు, అన్నమాచార్యుల వారి వద్దకు వెళ్ళి తన పెండ్లికి "కాసువీసం" కలిగేట్లు దీవించివసినదా "నానుడి"లో అడిగాడట. అలాగే జరుతుందిలే అని అన్నమా చార్యులు చెప్పిరి. ఆ గాయకుడు ఎచ్చటి వెళ్ళిన "కాసువీసమే" కానీ, దానికి మించి యెవ్వరూ ఇవ్వలేదు. అప్పుడు అతను తన కోరకలోని తెలివి తక్కువ తనమునకు బాధపడి, మరల అన్నమయ్యగారి వద్దకు వెళ్ళి, పెండ్లికి, కావలసిన ధనం చేకూరేటట్లు ఆశ్వీరదించమని కోరగా అన్నమాచార్యులు వారు తథాస్తనెను. అప్పుడు ఒకరాజుగా రాగాయకుని పిలిచి అడిగిన ధనమును ఇచ్చెనట.

అన్నమయ్య వారిది మధురభక్తి. అదియే ప్రణయము అనగా శృంగారము. నాయికా నాయక పరముగా, అనగా అన్నమాచార్యులు నాయికగా తాదాత్మ్యం చెంది, (తానెయై) నాయకుడైన శ్రీ వేంకటేశ్వరుని ఆరాధించి తరించిరి.

అమ్మవారిని కీర్తించుచూ, వేదాంత పరముగాకూడా కీర్తనలు రచించిరి.

అన్నమాచార్య రచనలు :- ఆధ్యాత్మ సంకీర్తనములు, శృంగార సంకీర్తనములు రాగ, తాళముతో, 32,000 కలవని ఆయన మనుమడు చిన్నన్న తన అన్నమాచార్య చరిత్రలో వ్రాసెను. ఇవికాక ద్విపద ప్రబంధము, రామయణము, సంస్కృతములో వేంకటాద్రి మహాత్మ్యము తెలుగున శృంగార మంజరి, 12 శతకములు, యింకా అనేక భాషలలో అనేక ప్రబంధాలు, సంస్కృతములో సంకీర్తన లక్షణమును అన్నమాచార్యుల వారు రచించిరి.

అన్నమాచార్యులవారు సంస్కృతములో సంకీర్తన లక్షణమును రచించెను.

దిగువ తిరుపతిలోనూ, కొండపైని స్వామి సన్నిధిలోనూ కాపురముండెడి వారు. ఆరోజులలోనే భాగవత సాంప్రదాయముగా వాడుకలో ఉత్సవ పద్ధతిని రచించిన భాగవతోత్తముడు. దానిలో తోడయము, మంగళము, శరణు, హెచ్చరిక తెలిపే కీర్తనలు ధూప దీపాలంకార నైవేద్యాది ఉపచారముల కీర్తనములు, పవ్వళింపు, దివ్యనామ సంకీర్తనము, వసంతోత్సవ కీర్తనములు స్వామిని మేలుకొలుపుటకై కీర్తనములు మొదలగునవియున్నవి. ఇవిగాక విడి కీర్తనములు గలవు. భజన పద్ధతికి ఇతడేమూల పురుషుడు.

### అన్నమాచార్యులు - పురందరదాసుల కలయిక

పాండురంగ విఠల్ భక్తుడయిన పురందరదాసు, అన్నమా చార్యుల కీర్తనల తలచినంతమాత్రమున భూత భేత పిశాచములు పారిపోయి శుభములు కలుగననియు మహిమలు విని, అయనను దర్శించి కీర్తించెనట.

అన్నమాచార్యులవారు 1502 వ సంవత్సరమున ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు, సంకీర్తనములు పాడుతూ పరమపదించెను. చనిపోవునాటికి 95 ఏండ్ల వయస్సుండవచ్చు.

## సంగీత వాద్యములు

### తంబురా వాద్యము

ఇదిశ్రుతి వాద్యములలో ప్రధాన మగు శ్రుతి వాద్యము. భారతీయ శాస్త్రీయ సంగీతములయందు అనగా కర్ణాటక, హిందూస్థానీ సంగీత కచేరీలయందు ఉపయోగించెడి ప్రధాన శ్రుతి వాద్యము "తంబూర". ఇది తత (తీగ) వాద్యమునకు చెందినది. సంగీత కచేరీలకే కాక, హరికథాకాలక్షేపములకు తంబురను ప్రధాన శ్రుతి వాద్యముగా వాడుదురు. తంబురను శ్రుతి చేయుటకు మంచి జ్ఞానము కావలయును' ' నారద, తుంబురలలో తుంబురుడు ధరించెడు వాడుకనుక అది "తంబుర' అనే పేరు వాడుకలోనికి వచ్చినదని పెద్దల అభిప్రాయము.

ఇది వీణను పోలియుండును. కానీమెట్లు సొరకాయ బుర్రయాళి ఉండవు.

## తంబుర ముఖ్యముగా 2 రకములు

1. దక్షిణ దేశపు (కర్ణాటక సంగీతపు) తంబుర

2. ఉత్తరదేశపు (హిందుస్థానీ) తంబుర

కర్ణాటక (దక్షిణ దేశపు) తంబురను ముఖ్యముగా పనస కర్రతో తయారు చేయుదురు. ఏగిస కర్రతో కూడా తయారు చేయదురు. పీట, బిరడాలు, మాత్రము చందనపు కర్రగాని బ్లాక్‌వుడ్ కాని ఉపయోగింతురు.

హిందుస్థానీ (ఉత్తర దేశపు) తంబురను మీరజ్ తంబుర అని కూడా అందురు. కుండను సొరకాయతోనే తయారు చేయుదురు.

ముఖ్యముగా తంబురలకు 4 భాగములు ఉండును.

1. కుండ
2. దండి
3. పీట (బ్రిడ్జి)
4. బిరడాలు

దండియు, కుండయు ఒకదంతపు ముక్కతో కలుప బడియుండును. దండి చివరి భాగములో 4 బిరడాలు అమర్చబడి యుండును.

తంత్రులు లేక తీగలు :- తంబురలకు ముఖ్యముగా 4 తీగలు ఉండును. 3 ఉక్కుతంత్రులు 1 ఇత్తడి తంత్రి ఉండును.

### తీగలపేర్లు

| | | |
|---|---|---|
| 1. పంచమము | మంద్రస్థాయి పంచమము | ప |
| 2. సారణి | మధ్యస్థాయి షడ్జము | స |
| 3. అనుసారణి | షడ్జము | స |
| 4. మంద్రము | మంద్రస్థాయి షడ్జము | స |

ఈ 4 తంత్రుల చివరి భాగమును పీట వెనుక భాగమున ముడివేసి, రెండవ చివరి భాగమును పీట మీదుగా బిరడాలకు చుట్టి బిగించి వలయును.

వారి వారి శ్రుతుల బిట్టి తీగల, గేజ్ మారును. మీ గురువులను చూపవలసినదిగా అభ్యర్థించండి శ్రుతి చేయు పద్ధతి. 2 విధములు.

1. పంచమ శ్రుతి

2. మధ్యమ శ్రుతి

1. పంచమ శ్రుతి :- 2,3, తీగలు (అనగా మధ్య నుండు తీగలు) మధ్యషడ్జములుగాను, 1వ తంత్రిని మంద్రపంచమము (ప)గాను 4వ తంత్రిని మంద్రషడ్జముగాను (స) గాను శ్రుతి చేయుదురు.

2. మధ్యమ శ్రుతి :- పై పంచమ శ్రుతి యందుగల 1వ తీగ (మంద్ర పంచమము - ప) మంద్ర మధ్యమముగా (మ) గా శ్రుతి చేసినచో దానిని శ్రుతి అందురు.

శ్రుతి వేయు విధానము :- మధ్యవేలితో, 1వ తంత్రి అనగా మంద్ర పంచమమును (ఫ) చూపుడువేలితో మిగిన మూడు తంత్రులను మీటుచు శ్రుతి వేయవలయును.

జీవాళి :- ఊలుగాని, ధారమునుగాని పీటకును, తీగలకును మధ్యగాదూర్చి ఎడను చేతితో జరుపుతూ (చేస్తూ) కుడిచేతితో అదే తంతిని మీటవలయును అప్పుడు "జిల్లు) మనెడి శబ్దము వచ్చును. అప్పుడు ధ్వనిలో మార్పువచ్చును.

## తంబురలలోని రకములు

1. తంజావూర్ తంబుర

2. మీరజ్ తంబుర

3. సప్త తంత్రీ తంబుర

4. అష్టతంత్రి తంబుర

**6. a) Electronics Tambura, b) Automatic Tambura**

1, 2 రకములు మొదట్లో చెప్పబడినవి.

**ఎక్‌తార్ తంబుర** :- ఒకేతీగ ఉండును. దీనిని మధ్యషడ్జమముగా శ్రుతి చేసిపాడుదురు. ప్రస్తుతము దీనిని సాధువులు మాత్రమే తత్వములు పాడుటకు ఉపయోగించు చున్నారు.

**సప్తతంత్రీ తంబుర** :- 7 తీగల తంబుర. షట్కాల గోవింద మారర్ దీనిని వాడినట్లు చెప్పిరి.

**అష్టతంత్రి తంబుర** :- ప్రస్తుతము మనము ఉపయోగించుచున్న తంబురలాగే యుండి, 4 తీగల క్రింద మరో 4 తీగలుండును. పై తీగలు మీటి నపుడు క్రింది తీగలుకూడా కదలింపబడును.

**కరెంట్ తంబుర** :- దీనిని ప్రస్తుము మనము ఉపయోగించె పద్ధతిలో శ్రుతులు అమర్చబడి, విద్యుత్ వల్ల గాని, బ్యాటరీలవల్లగాని ఉపయోగించుదురు.

# వీణ

ఇది పవిత్ర పురాతన వాద్యము. సంగీత వాద్యములన్నింటిలో ఇది రాజువంటిది. సకల కళామతల్లి సరస్వతీ దేవి ఈ వీణ ధరించినది. నారదాది దేవతలు ఈ వీణను ధరించి ఆరాధించిరి. నారదుల వారి వీణపేరు "మహతి". సర్వలోకముల వారికి ఆరాధ్యవాద్యము.

దక్షిణ భారతదేశము నందలి వీణలు అత్యుత్తమైనవి. ఇవి పనస క్రఱ్ఱతో చేయుదురు. పనసకఱ్ఱను కొన్ని సంవత్సరములు భద్ర పరచి వీణను తయారు చేయుదురు. జాక్ ఉడ్‌తో మరియు బ్లాక్ ఉడ్‌తో కూడా తయారు చేయచున్నారు. ఇది రక రకాల పరిమాణంలో (సైజు) తయారు చేయుదురు. పరిమాణము ఎంత ఎక్కువుగా ఉండునో ధ్వని కూడా అంత గంభీరముగా ఉండును.

**వీణ ముఖ్యముగా 3 భాగములు**

1. కుండ
2. దండి
3. యాళి

1. కుండ :- పైన వ్రాసిన కఱ్ఱలతో కుండను తయారు చేయుదురు. కుండలలోపలి భాగమును కోరుదురు (తొలుచుదురు) అదే ఆకారముతో అదే కఱ్ఱతో చేసి, ఆకుండకు అంటించుదురు. దీని యొక్క వ్యాసము (చుట్టుకొలత) 1 అడుగు ఉండును. వీణ సైజును బట్టి ఉండును. తీగెల చివరి

కొసలను పెట్టుటకు, ఏర్పాటు ధ్వని రంధ్రములో, కంచు బిళ్ళ, ప్రక్కపీట, శ్రుతి సరిచేయు పూసలు, తాళపు తీగలు మొదలగునవి బొమ్మలో చూడవలయును.

దండి :- కుండ చేయబడిన కఱ్ఱతోనే దీనిని తయారు చేయుదురు. మెట్లను అమర్చె దానిని దండి అందురు. దీనికే బిరడాలను కూడా అమర్చుదురు. ఈ పొడిగాటి దండిపై ఇరుప్రక్కల మైనమువంటి దానిని గోడవలె రెండు వైపుల అంటించుదరు. వాటిపై ఇత్తడితోనో కంచుతోనో మెట్లను అమర్చుదురు. ఆ మెట్లు 24. అవి 24 స్వరస్థానములు. అనగా 2 స్థాయిల స్వరములు. మొత్తము బిరడాలు 7 ఏర్పరచబడును. అందులో 3 తాళపు తీగెలు (ఒకసారి విద్యార్థులు వీణను చూడవలయును). కుండను, దండిని కలుపుచు ఒక దంతము అంటించుదురు.

3 యాళి :- ఇది ఒక జంతువు పేరు. యాళి యొక్క తలవలె ఉండు దానిని, క్రింది వైపునకు వంచి ఉండును. దండి చివరి భాగమున క్రిందివైపు ఒక సొరకాయబుఱ్ఱ అమర్చబడి యుండును. ఇది ధ్వని పెంపొందింపచేయును. వీణవాయించు నపుడు ఎడమతొడ మీద ఈ సొరకాయ బుఱ్ఱ ఆపుగానుండును. ఇది స్క్రూలతో బిగింపబడి, తీసి, పెట్టుటకు వీలుగా ఉండును.

దండి చివరి రెండు ప్రక్కల 2×2 = 4 బిరడాలు, 3 బిరడాలు (తాళపు తీగెలు) ఉండును. 4బిరడాలకు వాయించు తీగెలు వేయుదురు. మొత్తము 4+3 = 7 తీగెలు ఉండును.

## వాయించు తీగల పేర్లు

| | | | |
|---|---|---|---|
| 1. | సారణి | స (షడ్జము) | ఉక్కుతీగె |
| 2. | మంద్ర పంచమము | ప̣ | ఉక్కు తీగె |
| 3. | మంద్ర షడ్జము | స̣ | ఇత్తడి తీగె |
| 4. | అనుమంద్రము | స̤ | ఇత్తడి తీగె |

శ్రుతిని బట్టి తీగెల గేజి ఉండును.

**తాళపు తీగెలు**

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రక్క సారణి | స | ఉక్కుతీగ |
| 2. | ప్రక్క పంచమము | ప | ఉక్కుతీగ |
| 3. | హెచ్చు సారణి | సం | ఉక్కుతీగ |

**వీణవాయించు విధానము**

కుడిచేతి చూపుడు వ్రేలు, మధ్యవ్రేలు - తీగెలను ఒక దాని తరువాత ఒకటి మీటుటకును ఉపయోగపడును. ఎడమ చేతి చూపుడు వ్రేలు, మధ్యవ్రేలుతో మెట్లను వాయించుదురు. తీగెలను గోళ్ళ తోనో లేక ఇనుప తొడుగ (ముదరాబు) తోనో బ్రిడ్జి వద్ద మీట వలెను.

**వీణ, మీటుటకు గల పేరు**

గోటు మీటు, లోమీటు, వెలిమాటు, కత్తిరిమీలు, తోడుమీటు, తడమీటు, అర్ధమీటు, దొడ్డమీటు, సన్నమీటు, అబద్ధపు మీటు, కూటమీటు, విడిమీటు, ప్రక్కమీటు, ఇవి అన్నియు తెలిసికొనవలెనన్న ప్రాక్టికల్‌గా వీణ విద్వాంసుల వద్దకు వెళ్ళి తెలిసికోవలెను.

**వీణలోని రకములు**

1. ఏరకరాగ మేళ వీణ :- దీనిలో ఒక రాగమును మాత్రమే వాయించగలరు. వేరే రాగము వాయించవలెనన్న, ఆరాగాను సారము మేళమును సరిచేసి వాయించెడి వారు ఇది పూర్వము వాడెడివారు.

2. సర్వ రాగమేళ వీణ :- ఇది ప్రస్తుతము వాడుకలో ఉన్న వీణ దీనిని రామామాత్యుడు కనిపెట్టెను.

3. మధ్యమేళ వీణ :- ఇది సర్వరాగ మేళ వీణ వంటిదే.

4. అచ్యుతరాజేంద్రమేళ వీణ :- రామామాచ్యుడు, శ్రీ అచ్యుత రాజేంద్రుని ఆస్థానమందుండి ఆయన ప్రోత్సాహము వలన యీ వీణను కనిపెట్టను. కనుక దీనికి "అచ్యుత రాజేంద్ర మేళ వీణ" యని పేరువచ్చినది.

5. చలవీణ :- ఇది భరతునిచే కనిపెట్టబడినది.

6. ధృవ వీణ :- ఇదియు భరతునిచే కనిపెట్టబడినది.

విజయనగరము బొబ్బిలి (సాంప్రదాయము) బాణిలో వీణను నిలబెట్టివాయించుట గలదు. నారదుడు దేవలోకమునుండి ఈ వీణను భూలోకమునకు తీసికొని వచ్చెనని పెద్దలు చెప్పుదురు. కనుకనే వ్యాదములన్నింటిలోనూ, ప్రప్రథమమున సృష్టింబడినదగుట చేత ప్రథమస్థానము యీయబడినది.

# వయొలిన్ (ఫిడేలు) వాద్యవివరణ

ఇది తంత్రీ వాద్యములలో ముఖ్యవాద్యములలో ఒకటి. ఇది మొట్టమొదట విదేశీయులచే కనిపెట్టబడినను, ఇప్పుడు ప్రాముఖ్యమైన వాద్యము. ఈ వాద్యము ప్రపంచమందంటనూ ప్రదర్శింపబడుచున్నది. కర్ణాటక, హిందుస్థానీ, పాశ్చాత్య సంగీతములలో సోలో కచేరీ చేయుటకు అర్హత కలిగియున్నది. మరియు ముఖ్యమైన ప్రక్కవాద్యము.

## వైలె నందలి భాగములు

1) A - తల (Scroll) బిరడాలు పెట్టెడి భాగపు వంపు.

2) BB - చెవులు (Pegs) బిరడాలి పెట్టె

3) C - మెడ (Neck)

4) D - వ్రేళ్ళు అనుకొనెడి బల్ల (Finger Board)

5) E - పీట (Bridge)

6) F,F - ధ్వని రంధ్రములు (F- Holes)

7) G - బట్టన్ (Button)

8) H - బట్టన్ (Button)

9) I - నట్ (Nut)

10) J - 4 తంత్రులు

11) K.K. - ధ్వని నిచ్చు బల్ల (గర్భము)

12) L.L. - వంపులు Ribs)

13 వెనుకభాగము (BACK)

**విల్లునందలి భాగములు (BOW)**

1. కర్ర (Stick)

2 నట్ (Nut)

3. సీల (Screw)

4. వెంట్రుకలు (Hair)

5. తల (Hed)

అడుగబల్ల, మెడ, ప్రక్కలు, బ్రిడ్జీలు - "సికమూర్" అనే చెక్కతోను; పై బల్ల, బేస్ బార్, సౌంగ్ పోస్టులు "పైను" అను కఱ్ఱతోను; తోక, నట్లు బిరడాలు "ఎబొనీ" తోను చేయబడును. గొఱ్ఱెనరములు, ఉక్కుతీగెలు - తంత్రులుగా వాడబడును.

విల్లు :- వయొలిన్‌కు ఉపయోగించునది. దీనితోనే వైలిన్‌పై వాయించుదురు. దీనికి గుఱ్ఱపు వెంట్రుకలను అమర్చుదురు. ఈ వెంట్రుకల బిరిసెక్కులుకు "రోజిన్" అను దానిని ఉపయోగించుదురు.

## వైలిన్ యొక్క పరిమాణము (సైజు)

ఇది ముఖ్యముగా 3 విధములు

1. నిండు సైజు

2. ముప్పాతిక సైజు (3/4)

3. అర్ధసైజు (1/2)

ఇవి కాక 7/8 సైజు కలివి కూడా కలవు.

తీగెలు (తంత్రులు) వివరణ :- 4 తీగెలు ఉండును. అవి.

1. మంద్రషడ్జము స

2. తగ్గు పంచమము (మంద్ర పంచమము ప

3. మధ్యషడ్జము (సారని) స

4. మధ్య పంచమము ప

**తంత్రుల తయారీ విధానము**

1 వ తంతి (తీగె) :- పట్టు, లేక నరము లేక ఉక్కుతీగె మీద జల్తారు చుట్టుదురు.

2, 3వ తీగెలు :- నరము లేక ఉక్కుతీగలపై జల్తారు చుట్టి తయారు చేయుదురు.

4 వ తీగె :- ఉక్కుతీగె.

తక్కువ శ్రుతి చేయునపుడు మందముగల (లావు) తీగెలను; హెచ్చుశ్రుతి చేయునపుడు తక్కువ మందము (సన్న) గల తీగెలను ఉపయోగించుదురు.

**2 విధములు శ్రుతి చేయుదురు.**

1. పంచమ శ్రుతి

2. మధ్యమ శ్రుతి

పంచమ శ్రుతి :- మంద్రషడ్జ, మంద్ర పంచమ, మధ్యషడ్జ, మధ్య పంచమములుగా శ్రుతి చేయదురు.

మధ్యమ శ్రుతి :- మంద్ర పంచమమును, మధ్యపంచమ స్వరములను, 1 పూర్ణ శ్రుతిని తగ్గించినచో (శుద్ధ మధ్యమము)గా చేయబడినచో ఆ శ్రుతిని మధ్యమ శృతి అందురు.

ఎడమ చేతి వ్రేళ్ళతో తీగెలను అదుముటయు, కుడిచేతితో విల్లు ( ) ముందు, వెనుకలకు త్రిప్పుటయును, సమముగా నుండి అయాస్వరములు నడచుగతిని,

ఆయా కాలములను అనుసరించి రెండు చేతులను ఒక దానికొకటి అనుబంధముగా నుండవలయును.

సప్త తంత్రుల వయొలిన్ :- కొందరు విద్వాంసులు 7 తీగెలె వయొలిన్‌కి వేసి వాయించుచున్నారు. 1 తంతికి మరొకతంతని చేర్చి వేయుదురు. నాదము రెట్టింపుగా వినబడును. కాని సప్త తంత్రుల వయొలిన్ వాడుట చాలా అరుదు. 4 తంత్రుల వయొలిన్ మాత్రమే వాడుకలో కలదు.

# మృదంగ వాద్యము

మృత్ + అంగము = మృదంగము. పూర్వము దీనిని మట్టితో చేసిరి వారట. కనుక మృత్ = మట్టితో చేసిన అంగము. సంగీత కచేరీల యందు ముఖ్యప్రక్క వాద్యములలో ఇది ఒకటి. త్రిపురాశురుని జయించిన మహాదేవుడు నాట్యమాడెనట. ఆ నాట్యము కొఱకు బ్రహ్మమృదంగమును కనిపెట్టినట్లు చెప్పిరి. ప్రప్రథముగా గణపతి మృదంగము వాయించినట్లు పురాణ కథ.

అవనద్ధ (చర్మ) వాద్యములలో ముఖ్యమైన వాద్యము. సంగీత కచేరీల యందు, హరికథా కాలక్షేపములలోనూ, భజనలయందు, వీధి నాటకములందు మృదంగము ముఖ్యమైన వాద్యము. విధిగా దీనిని ఉపయోగించుందురు. ఇది ముఖ్యమైన లయ వాద్యము. దీని యందు పాండిత్యము, నైపుణ్యము సంపాదించుట చాలా కష్టము. సంగీతసభల యందు తని ఆవర్తము నందు తమ ప్రతిభను మృదంగ విద్వాంసులు ప్రదర్శించుదురు.

మృదంగము తయారు చేయు పద్ధతి :- పనసకఱ్ఱ, ఏగిన కఱ్ఱ, చందనపు కఱ్ఱ, తాటి కఱ్ఱ, రేలకఱ్ఱ, వీటిలో ఏవి అందుబాటులో ఉండునో వాటితో చేయుదురు. కాని బాగా పండిన పనసకఱ్ఱ చాలా ముఖ్యమయినది. దీనియందు ధ్వని చాల వినసొంపుగా ఉండును. ఒకే కఱ్ఱలో, లోపల తొలచుదురు (గుల్లవలె). దీని పొడవు 18, 20 లేక 22 అంగులముల పొడవుండును. దీని ఆకారము, అడుగు తీసిన 2 పూలతొట్లను కలిపినచో ఎట్లు ఉండునో, అదే విధముగా ఉండును. రెండు, చివరల సన్నముగను, మధ్య కొంచెం లావుగను ఉండును. రెండు చివరల (ఇరుప్రక్కల).

నుండు రంధ్రములకు (తలలకు) చర్మపు మూతలు బిగింపబడును. బిగించునవియు చర్మపుత్రాళ్ళు, కుడిమూత కంటె, ఎడమ మూత వ్యాసము 1/2 అంగుళము యెక్కువగా ఉండును. ఈ మూతల చుట్టునూ వలయాకారముగ చర్మపు జడలుండును. ఈ జడలను కండ్లులేక బొద్దులందురు. ఈ బొద్దల చుట్టూ 16 రంధ్రములుండును. ఈ కండ్లనుండి 1/4 అంగుళము వెడల్పు 1/8 అంగుళము మందము గల చర్మము యెక్కించి రెండు చివరలను (రెండు ప్రక్కల నుండు మూతలను) 16 రంధ్రముల నుండి బిగువుగా బిగించుదురు. ఈ చర్మపు తాళ్ళలో చిన్న చిన్న కఱ్ఱ ముక్కలుండును. ఇవి శృతి హెచ్చు, తగ్గులకు ఉపయోగించుదురు. ఇరు ప్రక్కల నుండు మూతలను కుడి ముఖము, ఎడమ ముఖము అనిపిలుచుదురు. కుడి, ఎడమ మూతలను మేక చర్మముతో తయారు చేయుదురు.

కుడిముఖము :- ఇది 3 రకములగు పొరలతో చేయబడును. అడుగున (1వది) యుండు, చర్మము, మనకు కనిపించదు. దానిని "ఒత్తుడు" చర్మమందురు. దానిపై నుండి చర్మము (2వది) "పాట" (మీటు) చర్మమందురు. దీనిమీద మధ్యలో నల్లటి పదార్థమును అంటించుదురు. దీనినే "కరణి" అందురు. మూడవ చర్మమగు "రెప్ప చర్మము"ను, ఆఖరున అంటించుదురు. పై దానికి ఆవుదూడ చర్మమును, లోపలి దానికి మేక లేక గొఱ్ఱె చర్మమును అంటించుదురు.

కుడిమూతలో, కుడిచేతి వ్రేళ్ళతో రెప్ప చర్మమును తట్టిన, పలుకు దానిని "మీటు" అనియు; కరణి మధ్యభాగమును తట్టిన, పలుకునది "నాటు" అనియు; రెప్పను, పాట చర్మమును ఒకేసారి తట్టిన "సాటు" అనియు అందురు.

ఎడమ ముఖము :- ఎడమ మూత యందు 2 పొరలుండును. బయట పొర, గేదె చర్మముతోను, లోపలి పొర మేక చర్మముతోను చేయుదురు. మధ్యలో గోధుమ రవ్వను తడిముద్దగా చేసి అంటించుదురు. లేదా అన్నములో మెత్తని కచ్చిక బూడిదను కలిపి, వుండచేసి అంటించుదరు. వాయించుట ముగిసిన వెంటనే దీనిని తీసివేయుదురు. దీనిని "బోనము" "బోఇము" అందురు.

కరణి :- పూర్వము, కరిణిని తయారు చేయుటకు మేంగనీసు పొడి, మెత్తని అన్నము, చింతపండు రసము కలిపి మెత్తగా నూరి వుండగా చేసి అంటిచెడి వారు.

ప్రస్తుతము, చిట్టెపు రాళ్ళమెత్తని పొడి, అన్నము కలిపి మెత్తగా నూరి వుండగా చేసి అంటించు చున్నారు. దీనినే తమిళములో సోరు, కరణై, మరుందు అని పిలుచుదురు. ఈ "కరణి"ని కుడిమూత "పాట" చర్మము నందలి మధ్యభాగమున వేయుదురు. దీని పరిమాణము ఆయా మూతల సైజు ననసరించియుండును. ఇది మృదంగము నకు అతిముఖ్యమైన అంగము. ఈ కరణి వలన మంచి శ్రావ్యమైన ధ్వని ఏర్పడును.

**మృదంగము రెండు విధములు :-**

1. తగ్గు శృతి మృదంగము
2. హెచ్చు శృతి మృదంగము.

1. తగ్గు శృతి మృదంగము :- ఇది పురుషుల గాత్రమునకు ఉపయోగించుదురు.

2. హెచ్చు శృతి మృదంగము :- ఇది స్త్రీల గాత్రమునకు ఉపయోగించుదురు.

శృతి చేయుటకు ఉపయోగించు పరికరములు :- 1 సుత్తి, 2 అంగుళములు పొడవు 1/2 అంగుళము వ్యాసముగల పిడిని వుపయోగించుదురు. శృతిని హెచ్చింప తలచినచో, కుడిమూతల చుట్టూ వలయాకారముగ నుండు చర్మపు బొద్దులపైన పిడిని వుంచి, సుత్తితో అన్నివైపుల క్రిందికి కొట్టుచూ, శ్రుతిని హెచ్చించుదురు. శ్రుతిని తగ్గింప తలచినచో, పిడిని, బొద్దుల క్రింద నుండి సుత్తితో పైకి కొట్టుచూ, శ్రుతిని తగ్గించుదురు.

మృదంగ విద్యార్థులు నోటితో జతులు నేర్చు కొనిన పిదప, అవి మృదంగము మీద అభ్యాసము చేయుదురు.

# నాల్గవ ప్రకరణము

1. పారి భాషిక పదములు

అ) వాది· ఆ) సంవాది ఇ) వివాది ఈ) అనువాది ఉ) ముక్తాయి.

అ) వాది స్వరము :- ముఖ్యమయిన స్వరము. రాగము, స్వరకల్పన మొదలగు వాటియందు జీవ స్వరము వలె మాటి మాటికి ప్రయోగింపబడు స్వరమును వాది స్వరము అందురు. దీనిని రాజుగా పోల్చుదురు.

బి) సంవాది స్వరము :- వాది తరువాత స్థానము సంవాది. మంత్రిగా పోల్చుదురు. ఏదైనాఒక రాగములో 2 స్వరములు మధ్య 8 గాని లేక 12 గాని శ్రుతులు వున్నచో, అట్టి 2 స్వరములు పరస్పరము (ఒకదానికొకటి) సంవాది స్వరములగును.

అ) శుద్ధ స్వరములలో సంవాదులు :- (స-మ); (స-ప); (శు.రి - శు.ధై); (శుగాం - శు.ని)

ఆ) వికృత స్వరములోని సంవాదులు :- (సా.గాం. - కై.ని); (అ.గా. - కా.ని); (చ.రి. - ప్ర.మ)

ఇ) వివాది స్వరము :- 2 స్వరముల మధ్య ఒక శ్రుతి ఉన్నచో అట్టి రెండు స్వరములు పరస్పరము (ఒకదానికొకటి) వివాదులగును. దీనిని శత్రువుతో పోల్చిరి.

అ) శుద్ధ స్వరములోని వివాదులు :- (శు.రి.- శు.గాం.) (శు.ధై - శు.ని) ములు శుద్ధ స్వరములోని వివాదులు.

ఆ) వికృత స్వరములోని వివాదులు :- (సా.గాం లేక షరి. అం.గాం.( కై.ని - లేక ష.ధై - కా.ని) ములు వికృత స్వరములలోని వివాది స్వరములు.

ఈ) అనువాది స్వరములు:- వాది, సంవాది, వివాది స్వరములు కాని స్వరములను "అనువాది స్వరము"లని చెప్పబడును. ఇది సేవకునితో పోల్చబడినది.

ఉ) ముక్తాయి :- అనగా మూడు పర్యాయములు (3 సార్లు) అని అర్థము. మనోధర్మ ముఖ్యాంశములలో నొకటియగు స్వరకల్పన యందు ఇది ఒకటి. ఇది ముఖ్యముగా లయకు సంబంధించినది. జతులు రూపముతో మృదంగము మీద, స్వరముల రూపములో సంగీతము నందు ఉపయోగించుదురు. సంగీత విద్వాంసులు తమ ప్రతిభ చూపుటకు స్వరకల్పన యందు ముఖ్యముగా ఈ ముక్తాయిలను వేయుదురు. ఉదా :- తదిగిణత = 5 అక్షరములు. ముక్తాయి అనగా 3 సార్లు = 5×3 = 15 అక్షరములు. తదిగిణత = 5 = గరిసనిద = 5 స్వరములు. 3సార్లు = గరిసనిద - గరిసనిద - గరిసనిద. ఇది 15 అక్షరముల ముక్తాయి.

# పంచదశ గమకములు

గమకము :- భారతీయ శాస్త్రీయ సంగీతము నందు గమకము నకు అత్యంత ప్రాధాన్యత నీయబడినది. రాగమునకు ఇది వెన్నెముక లాంటిది.

ఏదైనా ఒక స్వరమును, దాని సహజమైన ధ్వనియందే (శ్రుతి యందే) కాక, ప్రక్కనున్న స్వరచ్ఛాయను కూడా పొందుటను గమకమందురు.

గమకము లేని సంగీతమును :- చంద్రుడు లేనిరాత్రి; నీరు లేని నది; వాసన లేని పువ్వు; ఆభరణములు లేని స్త్రీ, వీటితో సంగీతజ్ఞలు పోల్చిరి.

భరతుని "నాట్య శాస్త్రము"లోను, పార్శ్వ దేవుని "సంగీత సమయ సారము" లోను ఈ గమకముల గూర్చి నిర్వచించిరి. నారదుల వారు తమ "సంగీతమకరందము" లో 19 గమకములను నిర్వచించిరి.

శార్ఙ్గదేవులు తమ "సంగీత రత్నాకరము" నందు 15గమకములను - వాటి నిర్వచనములను చెప్పిరి.

పంచదశ గమకములు :- 1. కంపితము 2 లీనము 3 ఆందోళితము 4. ప్లావితము, 5 స్ఫురితము, 6. తిరుపమ, 7 ఆహతము, 8 వళి, 9 ఉల్లసితము 10. హుంపితము, 11. కురుళము, 12. త్రిభిన్నము 13. ముద్రితము 14. నామితము 15. మిశ్రితము

1. కంపితము :- దీని అర్థము కదలించుట, ఒక అక్షర కాల స్వరమును కదిలించునపుడు, ఇంకొక స్వరము ఛాయ రాకుండా ప్రయోగింపబడు స్వరము. ఉదా :- శ్రీ రాగములోని "గ" గాంధారము).

2. లీనము :- ఒక స్వరము 2 అక్షర కాలము కదలించి, దాని ప్రక్కన, దగ్గర నున్న స్వరములచ్ఛాయను చూపించుట (లయింపచేయుట) లీనము అందురు.

3. ఆందోళితము :- ఒక స్వరమును 4 అక్షర కాలము వరకు కదలించి దానికి మీద స్వరచ్ఛాయను రప్పించుట ఉదా :- రి దద; సరిసపప - సరిసమమ.

4. ప్లావితము :- ఒక స్వరమునందు 12 అక్షర కాలము కదలించి దాని సమీప స్వరచ్ఛాయను రప్పించుట ప్లావితము. లీనము, ఆందోళితము, ప్లావితము ఈ మూడును కంపిత భేదములే.

5. అ) స్ఫురితము :- ఆరోహణ క్రమములోని సస రిరి మొదలగు జంటస్వరము నందలి, రెండవ స్వరములను కొట్టుటమే స్ఫురితము. ఉదా :- సస అను జంటలో 2వ 'స' ను కొట్టిన "సనిస" అని వినిపించును. అదియే స్ఫురితము.

ఆ) ప్రత్యాఘాతము :- ఆవరోహణ క్రమములో వచ్చెడి జంట స్వరములలో 2వ స్వరమును కొట్టి దానికి మీద స్వరము యొక్క ఛ్ఛాయను రప్పించుట. ఉదా :- "సస" అనునది "సరిస" అగును.

6 తిరుపము :- ఒక స్వరమును అదిమి (నొక్కి) బట్టుటయే తిరుపము)

7 ఆహతము :- అనగా కొట్టుట. ఇది 2 విధములు.

అ) రవ ఆ) ఖండింపు

అ) రవ :- ఒక స్వరము పై నుండి క్రిందికి దిగునప్పుడు పై స్వర ఛ్ఛాయతో వేగముగా క్రింది స్వరమునకు దిగుటకు "రవ్వ" అందురు.

ఆ) ఖండింపు :- ఒక స్వరమునుండి, 2వ స్వరము విడిచి తరువాత స్వరమును ఖండించు, ఖండించిన స్వరచ్ఛాయను గలుగ జేయుట 'ఖండింపు' అనబడును. ఉదా :- మరి.

8) వళి :- ఏదైన ఒక స్వరమును వక్రముగా సుడియించి లేక 2 లేక 3 స్వరములు ఛాయలను రాజేయుట "వళి" అందురు.

9 ఉల్లసితము:- దీనికే "జారు" అని అందురు. ఇది 2 విధములు 1. ఎక్కుజారు 2. దిగు జారు

1 ఎక్కు జారు :- ఒక స్వరమునుండి దానికి పైగల స్వరమునకు వెళ్ళుట ఎక్కువ జారు అందురు.

2. దిగుజారు :- పై విధముగా అవరోహణ యందు మీది స్వరము నుండి క్రింది స్వరమునకు దిగుట దిగుజారు అనబడును.

10 హంపితము : ఒక స్వరము నుండి 4,5,7 స్వరముల వరకు సమయమునకు తగినట్లు, క్రిందినుండి నాదమును పెంచుకొనియో, లేక పై నుండి క్రిందికి నాదము తగ్గించు కొనియో పలుకునట్లు సేయుట హంపితము. హంపిత మనగా ధ్వనిని వర్ధిల్లచేయట హంపితమునే "గుంభిత మనియు " అందురు.

11) కురుళము :- ఇది 2 విధములు.

1. ఒదిగింపు, 2) ఒరయిక.

1. ఒదిగింపు :- ఒక స్వర స్థానమందే దానిపై స్వరము గాని లేక రెండవ స్వరము గాని పలకునట్లు చేయుట "ఒదిగింపు" అందురు. ఇది వీణలోనే పలికించ గలదు.

2. ఒరయిక :- ఒక స్వరమునుండి మరియొక స్వరమునకు దిగునపుడు మీది స్వరముల యొక్క ఛాయను కనుపించునటుల రాచుకొని దిగుటను "ఒరయిక" లేక "ఒరిక' అని చెప్పుదురు.

12) త్రిభిన్నము :- ఇది వీణా వాద్యములోనే పలికించుట సాధ్యము. వీణా వాద్యములో మీద 1-2-3 తంత్రులను ఎడమ చేతివ్రేళ్ళతో అదిమి కుడిచేతి వ్రేళ్ళతో ఒకేసారి రంజకమునకై మీటుట త్రిభిన్నము అని అందురు.

14) ముద్రితము :- ఇది గాత్రము నందే సాధ్యపడును. నోటిని మూసికొని స్వరములను కదలించి పాడుటకు "ముద్రిత" మని చెప్పబడును.

14) నామితము :- నాదము తగ్గించి సూక్ష్మ ధ్వనితో పాడుట లేక వాయించుట వలన గలుగు స్వరముల కదిలింపును "నామిత" మందురు.

15) మిశ్రితము :-పైన తెలుపబడిన గమకములో నేవేనిరెండు మూడు గమకములు కలిసి వచ్చునట్లు చేయుట మిశ్రితము అందురు.

ఈ పై పంచదశవిధ గమకములలో చాలా వఱకు భైరవి రాగ ప్రఖ్యాత అటతాళ వర్ణము "విరిబోణి"లో కనిపించును. ఏవో కొన్ని గమకములు మినహా మిగిలినవన్నియు వాద్యమునకు గాత్రమునకు సమానముగా వర్తించును.

# మనోధర్మ సంగీతము

భారతీయ సంగీతములో మనోధర్మ సంగీతమునకు ప్రత్యేకత, ప్రాధాన్యత కలదు. ప్రధానముగా, సంగీతము భారతదేశములో 2 విధములు :-

1. కల్పిత సంగీతము
2. మనోధర్మ సంగీతము

1) కల్పిత సంగీతము :- సంగీతజ్ఞులచే (వాగ్గేయకారులు) రచింపబడిన సంగీత రచనలు. వీటిని కంఠస్థలము చేసి పాడుదురు. తన సొంత ప్రతిభ ఏమీ చూపించవలసిన పనిలేదు.

2) మనోధర్మ సంగీతము :- ఈ మనోధర్మ సంగీతమునకు, భారతీయ సంగీతములో ఒక ప్రత్యేకత కలదు. ఇది సంగీత కచేరీల యందు ముఖ్యమైన భాగము. సంగీతజ్ఞుడు తన ప్రతిభను చూపుటకు, అప్పటి కప్పుడు కల్పించునట్టి, సంగీతము. ఎవరి చేతో రచింపబడిన రచనలు పాడు నట్టిది కాదు, ఇది సంగీతజ్ఞుని పరిపక్వతకు చిహ్నము. మనోధర్మ సంగీత ప్రదర్శన, కళాకారుని, అద్భుత మేథాశక్తికి నిదర్శన, తన ప్రతిభను ప్రదర్శించుటకు ఈ మనోధర్మసంగీతము ప్రధానయినది. రాగము యొక్క లక్షణము నందలి జీవస్వరములు, న్యాసస్వరములు, రాగరంజిక ప్రయోగములు విశేష ప్రయోగములను, గాయకుడు రాగరంజికముగా ప్రదర్శించును. పూర్వకాలమున, విశేష ప్రతిభతో ఒక రాగమును అనేక దినములు పాడిన వారిని, అదే రాగమును బిరుదుగా చేర్చి పిలుచుటను పెద్దలు తెలిపిరి. ఒక రాగమును రోజుల తరబడి పాడి, ఆ రాగమును బిరుదుగా పొందున వారు :-

1. తోడి సీతారామయ్య (8రోజులు తోడి రాగమున పాడిరి)
2. అఠాణా అప్పయ్య
3. శంకరాభరణం నరసయ్య
4. నారాయణ గౌళకుప్పయ్య (వీణకుప్పయ్య)
5. బేగడ సుబ్రహ్మణ్యయ్యర్
6. తోడి సుందరరావు

వీరందరూ రాగములను విస్తృతముగా పాడి ప్రత్యేకతను సాధించిరి.

మనోధర్మ సంగీతము, ముఖ్యముగా 5 భాగములు

1. రాగాలాపన,
2. తానమ్
3. పల్లవి
4. నిరవల్ (నెఱవు)
5. స్వరకల్పన.

1. రాగాలాపన :- పద్ధతి దీనికి తాళము ఏమీ ఉండదు. దీనికి పరిమితి లేదు. రాగాలాపన అమితమైనది. ఇది భారతీయ సంగీతములో ముఖ్యమైనది. రాగాలాపన చేయుటకు, ఆ రాగము యొక్క చాలా రచనలు (వీలైనన్ని), దాని లక్షణములు, జీవ స్వరములు, న్యాస స్వరములు, రాగరంజక ప్రయోగములు, విశేష ప్రయోగములు, అనేకమైన విషయములన్నిటిలో విస్తృత ఆలాపన చేయవచ్చును.

ఈ రాగాలాపన 4 భాగములు అవి :-

1. అక్షిప్తిక (Introduction)
2. రాగవర్థిని (Development)
3. స్థాయి
4. మకరిణి (conclusion)

1. అక్షిప్తిక :- దీనిని "అయిత్త" మనియు పిలుచుదురు. అక్షిప్తిక అనగా రాగ పరచియము. దీనిని మధ్యస్థాయి షడ్జములో ప్రారంభించిమంద్ర, మధ్య తారస్థాయిలో రంజికసంచారములతో పాడి మధ్యస్థాయి షడ్జమునకు వచ్చి ఆపవలయును. ఇదే విధముగా త్రిస్థాయిల యందు స్వల్పముగా రాగాలాపన చేయుటను అక్షిప్తమని చెప్పబడును. అక్షిప్తిక అనగా సంక్షిప్త రాగాలాపన అని అర్థము. రాగస్వరూపమును తెలియజేయునది అక్షిప్తిక.

2. రాగవర్థిని : ఇది రాగాలాపన యందు 2వ భాగము మరియు ముఖ్యమయిన భాగము. ఇది 4 భాగములు. ప్రతి భాగమునకు ప్రారంభము, అంత్యము

(ముక్తాయి) ఉండును. అంత్యమునే "విదారి" అనికూడా అందురు. ఈ రాగవర్ధినికే "కరణము" అనుపేరు కలదు.

ప్రధమ రాగవర్ధిని (మొదటి రాగవర్ధిని) :- ఇది మధ్యస్థాయి షడ్జములో ప్రారంభించి, చాలవారకు మంధ్ర స్థాయిలో సంచరించుచూ, మధ్యస్థాయి షడ్జమునకు వచ్చిముగించుదానిని ప్రధమ రాగవర్ధని అందురు. ఆ,యా, స్వరములకు సరియైన గమకములతోనూ, విశేష సంచారములతోను, రక్తి ప్రయోగముల తోను రాగము యొక్క మనోజ్ఞ రూపము ప్రకాశించునట్లు ఆలాపన చేయవలెను. చాలా వఱకు ఈ ప్రధమ రాగవర్ధని విళంబ కాలము. (చౌక కాలము)లో ఉండును. అప్పుడప్పుడు కొన్ని మధ్యమ కాల సంచారములు వచ్చును.

ద్వితీయ (రెండవ) రాగవర్ధని :- ఇది మధ్యస్థాయి సంచారములతోనే ఉండును. అప్పుడప్పుడు ఇతర స్థాయిల యందుసంచారములు చూపినను మధ్యస్థాయికి వచ్చి ముగింపవలయును. గాయకుని భావనాశక్తి, సామర్థ్యము తో రాగమును ఆలాపించుట ద్వితీయ (రెండవ) రాగవర్ధని అందురు.

తృతీయ (మూడ) రాగవర్ధని :- ఇది ముఖ్యముగా తార స్థాయి సంచారములతో ఉండును. 2వ రాగవర్ధని యందుగల రాగ సంచారములన్నియు కూడా వచ్చును. ఇది మధ్యస్థాయి పంచమము నుండి తారస్థాయి షడ్జము వఱకు, అచట నుండి తారస్థాయి షడ్జమునకు వచ్చి ముగింపవలెను.

చతుర్థ (నాల్గవ) రాగవర్ధని :- ఇది 2, 3 రాగ వర్ధనుల వలె రాగమును సంచరించుచూ, మూర్ఛన ప్రస్థారమును త్వరత గతిని చూపుటలో ప్రత్యేకతను, విశిష్టతను చూపును. ఈ మూర్ఛన ప్రస్థారములు పంచదశ (15) గమకములు కలిగియుండును.

3 స్థాయి సంచారములు :- ఏ స్వరమును స్థాయిగా చేసుకొని రాగమును సంచరింతురో తిరిగి అదే స్వరమునకు వచ్చి ముగించుటను స్థాయి సంచారము అందురు. ఇది 2 విధములు.

1. అరోహణ స్థాయి:-
2. అవరోహణ స్థాయి :-

అరోహణ స్థాయి సంచారము :- మధ్యస్థాయి షడ్జముతో ప్రారంభించి మంద్ర స్థాయిలో మధ్యమ కాలముతో ప్రస్తరించి మధ్య స్థాయి షడ్జమునకు వచ్చి చేరుట, రెండవది, రిషభమును స్థాయి స్వరముగా జేసికొనిపై తక్కిన స్వరములు లేవియు తాకక మరల మంద్రస్థాయిలోనే సంచరించి, తరువాత మధ్యస్థాయి గాంధారమునకు వచ్చినిలిచి, గాంధారమును స్థాయీ స్వరముగా తీసికొని, ముందరి వలె క్రిందికి సంచారములు చేసి మ,ప,ద,ని మొదలగు తక్కిన స్వరములను స్థాయి స్వరములుగా జేసికొని ప్రస్తరించుటను అరోహణ స్థాయి సంచారమని పేరు. ఈ సంచారములు షడ్జము నుండి స్థాయీ స్వరములు, అరోహణ క్రమములో నుండుట వలన దీనికి పేరు వచ్చినది. శ్రీ శ్యామ శాస్త్రులవారి భైరవి రాగస్వర జతి "కామాక్షి" చరణ ప్రారంభ స్వరములు అరోహణ క్రమములోనే ఉండుట వలన దీనికి చక్కటి ఉదాహరణ అగుచున్నది.

అవరోహణ స్థాయి సంచారము :- స్థాయీ స్వరములు అవరోహణ క్రమములో నుండి, ఆ స్వరములపై ననే సంచారములను చేయుటను అవరోహణ స్థాయీ సంచారమందురు.

మకరణి :- రాగ ఆలాపనను ముగించు భాగమును "మకరణి" అందురు. రంజనమైన జీవ స్వరమును స్థాయిగా పెట్టుకొని, ఆ స్థాయిని స్వల్పముగా జూపించి, ఏదైనా ఒక స్వరము నందు ముగించి, తిరిగి ఆలాపన జేసి మొదటి స్థాయి స్వరమునకు వచ్చి ముగించవలయునని, 4 వ సారి మంద్రము నుండి తారము వరకు ఆలాపించి మధ్య షడ్జమున అలావనను ముగించవలయునని భరతమునీంద్రులు చెప్పిరి. దీనినే 'మకరిణి' లేక 'వర్తని' అని చెప్పిరి. పై విషయములు అన్ని రాగములకు వర్తించునని వేంకట మఖి చెప్పిరి.

తాయము :- ఒక స్వరమును స్థాయిగా తీసికొని పాడుట రాగములందలి గ్రహస్వరములను వాది సంవాదులుగా పాడుటను తాయ మందురు. ఒక్కొక్క స్వరమును, వరుసగా గ్రహస్వరముగా జేసికొని ఆరోహణ, అవరోహణ క్రమమున సంచరించి, అన్యరాగ చ్ఛాయాలను (కళలను) చూపించి, తిరిగి ఆధార షడ్జమునకు వచ్చి ప్రధాన రాగ కళను చూపించి, ముగించుటను "తాయ ఆలాపన" అందురు.

# తానమ్

ఇది రాగాలాపన తరువాత భాగమే ఈ తానమ్. దీనిని "మధ్యమ కాలము" అనికూడా అందురు. రాగాలాపన అయిన తరువాత విళంబ కాలములో, ఈ పాడబడు తానమ్ ఎంతో మనస్సును అహ్లాదపరచేదిగా ఉండును. అకార, అంకారాదులు ను చేర్చి ద్రుతకాలములో పాడవలయును. అయితే యీ ఆలాపనలో విళంబ కాలమే ప్రధానమైనను, మధ్య మధ్య, మధ్యమ కాల, ధృత కాలములలో కూడా అలాపించవచ్చును. ధృతకాల తానమునకు "ఘనమ్" అని కూడా అందురు. తానము నందు అవర్తములుగా లేక పోయినప్పటికి, ఒక విధమైన లయతో కూడి యుండును. అలాపన చేయుటలో తానం, తానం, తా అనంతా అనియే ఆలాపించ వలెనని పూర్వాచారుల అభిమతము. ఈ తానములు 2 విధములు అవి.

1) శుద్ధ తానములు

2) కూట తానములు

1) శుద్ధ తానములు :- ఒకే రాగము యొక్క స్వరూపము వచ్చునట్లు చేయు తానము అనగా మేళకర్త ఉపాంగ రాగముల తానము పాడుట.

2) కూట తానములు :- భాషాంగరాగములకు పాడు తానము. అనగా అన్యస్వరములు ప్రయోగించి పాడు తానము. మరియు తానములు 8 రకములుగా విభజించిరి. అవి 1) మానవ తానము 2) అశ్వతానము 3) గజతానము 4) మర్కట తానము 5) మయూర తానము 6) కుక్కుట తానము 7) మండూక తానము 8) చక్రతానము.

తానములకు మరియొక విభజన కలదు. అవి 1 చక్రతానము, వక్రతానము, మిశ్రతానము, గంభీర తానము, విద్యుత్తానము ఈ తానములను రాగమాలికగా పాడుటయు అలవాటు నందున్నది.

# పల్లవి

పల్లవి యొక్క ప్రతి పదార్థము :-

ప = పదము

ల = లయ

వి = విన్యాసము

పదము = మాటలు

లయ = కాలము

విన్యాసము = హెచ్చుతగ్గులతో విస్తరించుట.

మనోధర్మ సంగీతములో పల్లవి చాలాముఖ్యమైన భాగము. దీని యందు విద్వాంసుడు, తన పాండిత్య ప్రతిభ కల్పనాశక్తిని చూపుటకు మంచి అవకాశము కలదు.

పల్లవి, పరిపూర్ణముగా తాళ బద్ధమయినది. పల్లవి పాడుటలో అఖండ ప్రజ్ఞావంతులు కొందరు కలరు. పల్లవి శేషయ్య, పల్లవి గోపాలయ్య మొదలగు వారు పల్లవి పాడి అఖండమైన పేరు ప్రఖ్యాతులు పొందిరి. రాగము, తానము పాడిన తరువాత పల్లవి పాడుదురు. పల్లవిలో రెండు భాగములున్నవి.

1) ప్రధమాంగము.

2) ద్వితీ యాంగము

ఈ రెండు భాగములను కలుపు మధ్యమ కేంద్రమునకు "పదగర్భ" మని పేరు. "అరూఢి" అనియు మరియొక పేరు కలదు. పల్లవిలోని సాహిత్యము భక్తి పరముగా గానీ, సాధారణముగా గానీ ఉండవచ్చును. పల్లవుల అంగములు సమముగా నుండవచ్చును. హెచ్చు తగ్గులు గను ఉండవచ్చును. పెద్ద పల్లవులు, చిన్న పల్లవులు కూడా కలవు. ఎక్కువ విస్తరించి పాడుపల్లవులు పెద్ద పల్లవులు. కొద్ది సమయములు పాడు పల్లవులు చిన్న పల్లవులు. కొన్ని జంట పల్లవులును గలవు. అనగా రెండు వేరు వేరు పల్లవులు ఒకటిగా చేసి పాడుదురు. కొన్ని పల్లవుల సాహిత్యములలో ఆయా

పల్లవి రాగముయొక్క పేరును, తాళము యొక్క పేరును చేర్చబడియుండును. దీనిని సాహిత్యాక్షర పల్లవి అందరు. అనులోమ, ప్రతిలోమ పల్లవులు :- అనగా తాళము ఒకేరకముగా నుండి పల్లవిని మాత్రము ద్వితీయ, తృతీయ కాలములో పాడుట.

తాళమాలిక పల్లవి :- పల్లవి ఒకే మాదిరిగా నుండి వేర్వేరు తాళములు వేయుచు స్వరములను పాడుట.

రాగతాళ మాలిక పల్లవి :- తాళమును రాగమును మార్పు చేయుచు కల్పనస్వరములను వేసి పాడునది.

కొందరు పల్లవి చివర కొద్దిగా దురితము జేసి కల్పనస్వరములను పాడి ముగింతురు.

కనుక పల్లవులను ఈ క్రింది భాగములుగా భాగింపవచ్చును.

1. స్వరస్థాన పల్లవి ఉదా :- సరిగపాగా యిచ్చెనే - సాదాపాగా ఇచ్చితి మోహన - ఆది.
2. యతి పల్లవి :- పాళుపదం కూడుత్తానే - కాంభోజి - ఆది.
3. విచిత్ర పల్లవి.
4. హాస్యవల్లరి
5. భక్తి పల్లవి. మహిమ తెలియతరమా - రామ - శంకరాభరణం - రూపకం.
6. శృంగార పల్లవి - తిరిగి చూడరాదటవే - ఓలలనామణి - కల్యాణి - రూపకం.
7. ఎత్తిపాడుపు పల్లవి - నక్క వినయములు జేసేవారికి ఎక్కువ మరియాద ఈ సదరిన.
8. శోల్‌కట్టు పల్లవి - పల్లవిలో జతులను చేర్చినది.
9. రాగముద్ర పల్లవి - పల్లవి సాహిత్యములోరాగ నామమున జేర్చినది.
10. రాగమాలికా పల్లవి
11. జంటపల్లవి
12. షట్కాల పల్లవి
13. మధ్యమ కాల పల్లవి
14 చౌక పల్లవి.

పదము, లయ, విన్యాసము - ఈ మూడును చేరినది పల్లవి. ఈ మూడు పదములు మొదటి యక్షరమే పల్లవి అనబడును. సుప్రసిద్ధ వాగ్గేయకారుడైన శ్రీ పట్నం, సుబ్రహ్మణ్యయ్యర్ 108 తాళములలో మిక్కిలి పెద్దదైన "సింహనందన" అను ఆవర్తమునకు 128 అక్షరకాలములు గల ఒక తాళములో అపూర్వమైన ఒక పల్లవిని రచించి ఒక గానసభలో అత్యద్భుతంగా పాడి సభికులచే విశేషమన్ననల నొందినట్లు తెలియుచున్నది. ఈ పల్లవి పాడుట అనే పద్ధతి సుమారు 200 సంవత్సరములకు ముందే అమలు నందున్నట్లు తెలియుచున్నది. కాని శాస్త్రయుక్తమైన ఒక పద్ధతిని కనిపెట్టినది మాత్రము 18వ, శతాబ్దమునకు చెందిన శ్రీపచ్చిమిరియం ఆదిఅప్పయ్యగారనే చెప్పవచ్చును. కృతి రచనలు యేర్పడినప్పటినుండే నిరవల్ను, కల్పనస్వరములను అభివృద్ధి చేయుటకు గాయకులు ప్రారంభించిరి. దీనిని బట్టి రాగాలాపనయే వీటన్నిటికంటే అతిపురాతనమైనదని స్పష్టపడుచున్నది. పల్లవిని పాడు క్రమమెటులనగా : 35 తాళములలోగాని, మరి యే ఇతర తాళములోగాని పల్లవిని పాడునపుడు దాని ప్రారంభము ఆ తాళముయొక్క అతీత, అనాగత, సమగ్రహములలో నొకదానికి సరిపోవునటుల చూచుకొనవలెను. మరియు పదగర్భము తప్పకుండునట్లును, సాహిత్యక్షరములుయే యే తావులందు యే అక్షరము లుండువలెనో అవి తప్పకుండునట్లును విచిత్ర కల్పనలతో సాహిత్యమును ప్రస్తరించుతూ వరుసగా 1 లేక 2, లేక 3 లేక 8 ఆవర్తముల వంతున పల్లవిని పాడి ముగించవలెను. ఇట్లు పాడుటలో గాయకుని శక్తికితగినట్లును, వచ్చిన సంగతులు రానీయకను, రాగ, తాళ విధులు తప్పకను, వినువారికి యింపుగా నుండునట్లును పాడవలెను. ఇట్లు పాడనపుడు మధ్యమకాలములో పాడుచూ, యెడ, నెడ మధ్యమ, ద్రుతకాలములో పాడుట సమంజసముగా నుండును. అయితే అతి విళంబ (చౌక) కాలముగను, అతిద్రుత (దురిత) కాలముగాను పాడుట దోషమని ప్రాచీనుల యభిమత మగును. పల్లవి యందుగల మాతువు (సాహిత్యము) యే భాషలోనైన వుండవచ్చును. లేక మణిప్రవాళము వంటి వివిధ భాషలలో కూడ నుండ వచ్చును. అది దేవతాస్తుతికి చెందియుండుటే సంప్రదాయ మగును. కాని యీ కాలములో పల్లవి సాహిత్యము, హాస్యరస, ప్రేమ, ఎత్తిపొడుపులకును, ప్రాపంచక విషయములకును సంబంధించి కూడా యుండటం

కలదు ఉ॥ గానలోలకరుణ, అను తోడి రాగము, ఆది తాళములోని పల్లవి దేవతాస్తుతి గల పల్లవికిని ఉదాహరణ.

## 4 నిరవల్

అనగా ఏదైనా ఒక పల్లవిలోగాని, తదితర సంగీత రచనలో కానీ యుండు, సాహిత్యము నందలి కొంత భాగము తీసికొని రాగ, తాళ, నియమములననుసరించి రకరకములైన కల్పనలతో ప్రస్తరించుటను "నిరవల్" అందురు. దీనినే సాహిత్య ప్రస్తారమని గూడా అందురు.

## 5 కల్పన స్వరము

ఇది మనోధర్మ సంగీతమునందలి చివరిది. గమక యుక్తమైన, రాగ భావముతో కూడిన అనేక విధములయిన స్వర సంచారములను మనోధర్మ రంజకముగా తాళానుగుణముగ వేయుట స్వరకల్పన, పల్లవియందు గాని, సంగీత రచనయందుగాని సాహిత్య భాగమును తీసికొని, అందుకు నియమించుకొనిన తాళములో స్వరములను కల్పించివేయుట స్వరకల్పన.

యీ దిగువ నుదహరింపబడిన ముఖ్యవిషయములను గమనించుట విధియగును. 1) మొదటి కల్పన స్వరములను కాల (1/4) ఆవర్తములోను తరువాత అర (1/2) ఆవర్తములోను తదుపరి 1, 2, 4, 8 ఆవర్తములలోను స్వరములను పెంచుతూ ఆయారాగ, తాళవిధులననుసరించి స్వరములను కల్పించి పాడుట. (2) మొదటి ప్రథమ కాలములోను, తదుపరి ద్వితీయ కాలములోను, పిమ్మట తృతీయ కాలములోను స్వరము లను కల్పించి పాడుట. (3) త్రిస్థాయిలందును స్వరములను కల్పించి పాడుట. (4) న్యాసస్వరము పల్లవి యొక్క ప్రారంభ స్వరము క్రింది స్వరముగా నుండునట్లు పాడుట. (5) చివర పాడునట్టి ముక్తాయిలు న్యాసస్వరముతో ముగించుట. (6) గతి బేదముతో, స్వరకల్పన చేయుట.

ఉ ॥ సమగ్రహములో

బాలకనక మయ - అఠాణా రాగం - ఆది తాళము పల్లవి యగు "బాలకనకమయ" అనుచోట సమగ్రహంలో స్వర కల్పన బాగుంటుంది.

అతీత గ్రహములో స్వర కల్పనకు ఉదాహరణ. కొలువమరెగద - తోడి రాగకృతి "తంబుర చేకొని" అనుచట స్వరకల్పన చాలా రంజకముగా ఉండును.

అనాగత గ్రహములో

లలిత శ్రీ ప్రవృద్ధే - భైరవి రాగకృతిలో "కన్నతల్లి శుభవదనే" అనుచుట స్వరకల్పన చాలా రంజకముగా ఉండును.

# రాగలక్షణములు

## భైరవి

ఇది 4 వ చక్రమగు వేద చక్రములోని, 20వ మేళకర్తయగు నఠభైరవి జన్యరాగము. ఈ భైరవి రాగమును వేంకటమఖిగారు నారీ రీతి గౌళగా పేర్కొనిరి.

మూర్ఛన :-

ఆరోహణ :- స రి గ మ ప ద ని సं

అవరోహణ :- సं ని ద ప మ గ రి స !!

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి ఋషభము, సాధారణ గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధ దైవతము, కైసికి నిషాదమము. ఇది భాషాంగరాగము. చతుశ్రుతి దైవతము అన్యస్వరము. ఆరోహణయందే అన్యస్వరము. అన్ని స్వరములు రంజనము నిచ్చు జీవ స్వరములు. సప్త స్వరములు క్రమ ఆరోహణ, అవరోహణ కల జన్యరాగము. ఇది పెద్ద రాగములలో ఒకటి. సర్వ స్వర గమక, వరీక, రక్తి రాగము. జంట స్వర, దాటు స్వర ప్రయోగములు ఈ రాగమునకు ప్రసిద్ధ అలంకారములు. ఇది శాంతరస, భక్తిరస ప్రధాన రాగము. ప్రాచీన రాగము. రిషభము విశేష న్యాస స్వరము అన్యస్వరమగు చతుశ్రుతి దైవతము కూడా విశేష న్యాస స్వరముగా వచ్చును. "పదనిదనీ" ప్రయోగమును చౌక కాలములో పాడినచో

వచ్చు ధైవతములు రెండునూ అన్యస్వరమగు చతుశ్రుతి ధైవతములే. భాషాంగ రాగములో అన్యస్వరము న్యాసస్వరముగా వచ్చుట, చాలా అరుదు. భైరవిలో స్వకీయ, అన్యస్వరములు రెండింటికిని సమానమైన పాధాన్యత కలదు. ఇది ఏక అన్యస్వర భాషాంగరాగము. ఈ రాగమునందు అన్నిరకములైన రచనలు రచింపబడినవి. మతంగముని విభజించిన రాగముల ప్రకారము ఇది శుద్ధ రాగముగా చెప్పవచ్చును. తోడి తరువాత సున్నితమైన రాగము. రాగాలాపనకు మంచి అవకాశము గల రాగము బాగా వ్యాప్తి కలిగిన రాగము. ఈ రాగము సంగీత రత్నాకరము నందు పేర్కొనబడినది.

## కొన్ని రాగరంజక ప్రయోగములు

రిమగరి దాపామగరిసా సారినీధ నిసరీ రీగమ్ పదాపా పాదమ పా నీదాదాపా పాదనీద దనీసా సారినిదపమగరిస రీగా గగమ పదా పాదమ పాదా నీనీనీదాపా దనీసా మపదనీసా సానినిదపా దానీసా నీరీసా నిసరిగరిగసారి గపామాగారి సారిని పాపా పమపా సనిసాప పమపా దనీదప పమగారీ సా పాదమ పా దనీద సా గరిసనీద దానీసా రిసనిసా !!

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | గీతము | శ్రీరామ చంద్ర | ధృవ | |
| 2 | స్వరజతి | కామాక్షి | చాపు | శ్యామశాస్త్రి |
| 3 | వర్ణం | విరిబోణి | అట | పచ్చిమిరయం ఆదిఅప్పయ్య |
| 4 | కృతి | కొలువై | ఆది | త్యాగరాజు |
| 5 | " | చేతులారా | ఆది | త్యాగరాజు |
| 6 | " | శ్రీరఘువర | ఆది | |
| 7 | " | ఉపచారము | ఆది | త్యాగరాజు |
| 8 | " | రక్షబెట్టరే | ఆది | త్యాగరాజు |
| 9 | " | తనయుని బ్రోవ | ఆది | త్యాగరాజు |
| 10 | " | ఉపచారములనురూపకం | త్యాగరాజు | |
| 11 | " | చింతయ మాం | రూపకం | ముత్తుస్వామి దీక్షితులు |

| | | | | |
|---|---|---|---|---|
| 12 | " | బాలగోపాల | ఆది | ముత్తుస్వామి దీక్షితులు |
| 13 | " | లలితే | ఆది | త్యాగరాజు |
| 14 | తరంగము | జయజయ | రూపకం | నారాయణ తీర్థులు |
| 15 | పదము | ముందరి | చాపు | క్షేత్రయ్య |

## ఘరజు

ఇది జన్య రాగము. 15వ మేళకర్తయగు మాయా మాళవగౌళలో జన్యము.

మూర్ఛన :-

ఆరోహణ :- స గా మ ప ద ని స

అవరోహణ :- స ని ద ప మ గ రి స !!

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధరిషభము, అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధదైవతము, కాకలి నిషాదము, షాడవ సంపూర్ణ రాగము. ఆరోహణ యందు రిషభము వర్జ్యము భాషాంగరాగము. షడ్జగ్రహము, దేశియ రాగము. రక్తిరాగము. అన్ని సమయములందు పాడవచ్చును. ఈ రాగమునకు గాంధారము అంశస్వరము మరియు జీవ స్వరముగాను న్యాసస్వరముగానూ ఉన్నది. ఈ రాగమునందు మంద్రస్థాయి నిషాదమునకు క్రిందను, తారస్థాయి గాంధారమునకు మీదను సంచారములు కనబడుట లేదు. భక్తి రస ప్రధానమయిన రాగము.

### కొన్ని రాగరంజక ప్రయోగ సంక్షిప్త రాగాలాపన.

సా సనిదామపా మగమదా మగమదామ మాగరిసా గమదని సారిస నిదపామగమదా దనీసా దనిసారిసారి సనిదనీ మద నిసా దనిసాగ గమదనిసారి సనిదపా మదనిసా సామగమాగరిసా సనిదపా మగమదా మగరిసా సనిదనీసా !!

### కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | కృతి | శ్రీ శుక్ర భగవంతం | అట తాళము | ముత్తుస్వామి దీక్షితులు |
| 2 | " | చింతయేమహాలింగ మూర్తిం | ఆది | ముత్తుస్వామి దీక్షితుల |

| | | | |
|---|---|---|---|
| 3 | " త్రిలోకమాతా | చ॥ | శ్యామశాస్త్రి |
| 4 | " ఈశ్వరా నను రక్షింప | చ॥ | కృష్ణ స్వామి అయ్యర్ |
| 5 | పదము వద్దంటె వంటె వా | రూపకము | కృష్ణస్వామి అయ్యర్ |
| 6 | తిల్లాన ఉదన తొంతొం | ఆది | కుప్పుసామయ్య |
| 7 | తిల్లాన తానొంతనన | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్య గార్. |

# హంసధ్వని

4వ చక్రమగు వేద చక్రములో 4వ మేళ మగు 22వ మేళకర్తయగు ఖరహరప్రియ జన్యము.

మూర్ఛన :

ఆరోహణ :- స రి గ మ ప ని ద ని సా

అవరోహణ :- స ని ద ప మ గ రి స !!

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, సాధారణ గాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కైశికి నిషాదమము, భాషాంగరాగము. శుద్ధధైవతము అన్యస్వరము చతుశ్రుతి ధైవతము, స్వకీయ స్వరము. షడ్జ గ్రహము, రక్తి రాగము, ఎల్లప్పుడు గానము చేయవచ్చును. దేశీయరాగము మధ్యమమ రంజనము నిచ్చెడి జీవ స్వరము. వక్ర సంపూర్ణము అన్యస్వర ప్రయోగమే ఈ రాగమునకు అందము చేకూర్చును. కోమలమైన రాగము భక్తి రస ప్రధానమైన రాగము.

## కొన్ని రాగ రంజక ప్రయోగములు

రిరిగరిగసారి రిగమ రిగసా రిగమపా పానిదామమగరి రిగసా రిగమరిగసరి రిగమాపమగరిగసా సస పా నిదామపానిదనిసా పానిదపపమగరిగసా రిగమప నిదాపాదపాదమపా పాపమగరిగసా సారిసనిదపా పాదపమాపా సనిరిసనిదపా పనిదనిసరి గమరిగ సా సనిసాపా పమగరిగసా!!

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | కృతి | రఘువీర | రూపకం | శ్రీత్యాగరాజు |
| 2. | " | రామానిన్నే నమ్మినాను | ఆది | శ్రీతాగ్యరాజు |
| 3 | " | సర్వలోక (దివ్యనామకీర్తన) | ఆది | శ్రీతాగ్యరాజు |
| 4 | " | రామరామ " | రూపకం | శ్రీ త్యాగరాజు |
| 5 | " | శ్రీకాళహస్తీశ " | ఝంప | ముత్తుస్వామి దీక్షితులు |
| 6 | " | శ్రీ రఘుకులనిధిం | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 7 | " | పదం | అలిగితే | చాపు క్షేత్రయ్య |

## ఆరభి

29వ మేళ కర్తయగు ధీర శంకరాభరణము యొక్క జన్యము

ఉపాంగరాగము.

ఆరోహన :- స రి మ ప ద సఀ

అవరోహణ :- సఀ ని ద ప మ గ రి స ॥

స్వరస్థానములు:- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధారము,శుద్ధ మధ్యమము, పంచమము, చతుశ్రుతి దైవతము, కాకలి నిషాదము. వర్జ్య రాగము. ఆరోహణము నందు గాంధార నిషాదములు వర్జ్యస్వరములు. ఔడవ సంపూర్ణ రాగము. అన్నిసమయములందును. గానము చేయవచ్చును. ఇది ఘన రాగములలో ఒకటి. ఈ రాగమునకు రిషభము మిగుల రంజనము నిచ్చు జీవ స్వరము. ఈ రాగమును, షడ్జ గ్రహము గల రాగముగా చతుర్దండి ప్రకాశికలో చెప్పిరి. ఈ రాగమందు గాంధారము ఎన్నిసార్లు ప్రయోగించినను దీర్ఘ స్వరముగా ప్రయోగించుటకు అవకాశము లేదు. ఏ విధమైన ప్రాధాన్యత లేదు. రిషభ, మధ్యమ, దైవతములు రాగచ్ఛాయా స్వరములు. నెమ్మదిగా పాడినచో దేవగాంధారి స్వరూపము వచ్చును. మంగళకరమైన రాగము. పురాతన రాగము. రిషభ, పంచములు న్యాస స్వరములు. రిషభము మరియు దైవతము కంపిత స్వరములు. మాగరిసరీ రంజక ప్రయోగము. రి,ప

మరియు ధ గ్రహస్వరములు. త్రిస్థాయి రాగము. సర్వస్వర గమక వరీక రక్తి రాగము. ఇందు జంట ప్రయోగములు అందమునిచ్చును. త్యాగరాజ స్వామి ఈ రాగములో ఘనరాగ పంచకములోనొకటి, శ్రీ రంగనాథ పంచరత్నములలో ఒకటి వ్రాసిరి. "ప్రహ్లాద భక్తి విజయము" నందు 2 కీర్తనలు, ఒక చూర్ణికను వ్రాసిరి. రాగరంజిక ప్రయోగములు మగరీ; మాగరిసరీ. అరభికి దేవగాంధారికి చాలా దగ్గరిపోలికలు కలవు.

## కొన్ని రాగ రంజక ప్రయోగములు

దాపా పామగరీ రీమా సరి మగరిసనిదా ధ్ధ ససరి రిమపదాప మపదపాద పమమాగరీ రిమపదపమమాగరీ రిమమపా దసదాప మపదరిసదానిదా దసరిమ రిసని దదరీ సనిద సరీ రి, సారిస నిద సరి రిమాగ రీ మాగ రిసరీ, సరిపపమమాగ రిసరీ మగరిమపా; మగరీ రిమ పాదప మమాగ రిస రిసనిదా దరిరీ, సనిదసదాపా మాగరిస రీరిమపద మపదపాద పమగరి రిమా గరీస దరిసరీ, రిదపదా దరిసరీ రిసనిదాప రిమపదా దపమగరీ రిమాగరీ రిగరీ సనిదపా మపదరిసా!!

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 | గీతము | రేరె శ్రీరామ | త్రిపుట | |
| 2 | వర్ణము | సరసిజముఖి | ఆది | పల్లవి దొరైస్వామి అయ్యంగార్ |
| 3. | పంచరత్న | కృతి సాధించెనె | ఆది | శ్రీ త్యాగరాజు |
| 4. | కృతి | అంబనిన్ను | ఆది | శ్రీ త్యాగరాజు |
| 5 | కృతి | నా మొరలను | ఆది | శ్రీ త్యాగరాజు |
| 6 | కృతి | చాలాకల్లలాడు | ఆది | శ్రీ త్యాగరాజు |
| 7 | కృతి | చాతామురారె | రూపకము | శ్రీ త్యాగరాజు |
| 8 | కృతి | నాదసుధారసంబిలను | రూపకము | శ్రీత్యాగరాజు |
| 9 | కృతి | శ్రీ సరస్వతి | రూపకము | ముత్తుస్వామి దీక్షితులు |
| 10 | కృతి | ఓరాజీవాక్ష | చాపు | శ్రీ త్యాగరాజు |

# బహుదారి

ఇది 28వ మేళ కర్తయగు హరికాంభోజి రాగము యొక్క జన్యము.

మూర్ఛన :

ఆరోహణ :- స గ మ ప ద ని సా

అవరోహణ :- స ని ద ని ప మ గ సా (సనిపమగసా)

స్వరస్థానములు :- షడ్జము అంతరగాంధారము, శుద్ధ మధ్యమము, చతుశ్రుతి ధైవతము, కైశికి నిషాదము ఉపాంగ రాగము. రిషభము వర్జ్యస్వరము. రక్తి రాగ ౦. త్యాగరాజస్వామి వారి వలన ఈ రాగమునకు ప్రతిపత్తి కలిగినది. ఇందు అన్ని స్వరములు జీవ స్వరములే. నిషాదము మినహా అన్ని స్వరములు గ్రహన్యాస్వరములే.

## సంక్షిప్త రాగాలపన

పదానీసా పామగసా నిసమాగాసా ఐదానీసా నిసగాస గమపమాగా పమగాసా నిసా నిపా దనిసాగాన దనిసా నిసగా గమపా గమపదనిపామాగా గమప దనిసా పా పమనిపపమమగగా మపదనిసాగాసా సనిసగాస సగమగ సగాసా సానీ పదనిస సనిపా గమనిప గమనిపమగసా సాగా నిసా నినిపాదానిసా సనిసగాన ॥

## కొన్ని ప్రసిద్ధ రచనలు

1 కృతి బ్రోవభారమా ఆది త్యాగరాజు

# ఖరహరప్రియ

ఇది 22 వ మేళకర్తయగు 4వ చక్రమగు వేద చక్రములో 4వ మేళకర్త. 72మేళకర్తల పథకము లో ఇముడ కొఱకు "ఖర" అనుపదము చేర్చబడి ఖరహరప్రియగా పిలువబడినది. మొదట ఇది "హరప్రియ"గా పిలువబడెడి. రాగాంగరాము.

మూర్ఛన :

ఆరోహణ : స రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స!!

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, సాధారణ గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కైశికి నిషాదము.

సంపూర్ణ రాగము. సర్వస్వరగమకవరీక రక్తిరాగము. రాగాంగరాగము. రి,గ,దని రాగచ్ఛాయా స్వరములు. అన్ని స్వరములు జీవ స్వరములే. అఖండమైన వ్యాప్తి చెందిన రాగము చాలాజన్యరాగములు కలిగిన రాగము. అన్ని వేళల పాడవచ్చును. మనోధర్మ సంగీతమును చూపుటకు మంచి అనువైన రాగము. త్రిస్థాయి రాగము. హిందూస్థానీ సంగీతములో దీనిని "కాఫీ" రాగమని అందురు. వాది స్వరములు స;ప;మ;లు.

సంవాదులు :- స-ప; రి-ద; గ-ని; మ-స.

## కొన్ని రాగరంజక ప్రయోగములు

రిగమా రిగామ గరిసరీ రీసా గరిరిస నిధని సారీ సనిద నిసరిసరిగారి రిగమాపా గరిసని రిగమాపా పానిద పమమా రీగపగారీ రిగమప దనీదపా రిగమప దనీద పమగా నీదాపా దానిదపా పాదపమా మాపమగా గరిస రీ రిగమపదనీ దనీసా పదనిస రిగారీసా సగరీ సనిస నిస రిగారిస రీగా గరిరీ రిగా గమపమగారి గరి రీమ గరిస రీగమ గరిస దనిసరి గరిరిసనిదనీ నిదదప మగపమ మగారి రిగమాపమమం గాగరిస గరిరిసనిధనీసా!!

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | కృతి | రామనీసమాన మెవరు | రూపకము | శ్రీ త్యాగరాజు |
| 2. | కృతి | చక్కని రాజమార్గము | ఆది | శ్రీ త్యాగరాజు |
| 3. | కృతి | కోరిసేవింప | ఆది | శ్రీ త్యాగరాజు |
| 4. | " | విడము సేయవే | ఆది | శ్రీ త్యాగరాజు |
| 5. | " | ప్రక్కల నిలబడి | చాపు | శ్రీత్యాగరాజు |
| 6. | " | చిత్రరత్నమయ | చాపు | శ్రీత్యాగరాజు |
| 7. | " | సంకల్ప మెట్టిదో | చాపు | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |

# పూర్వీకళ్యాణి

ఇది 53వ మేళ కర్తయగు గమనశ్రమ యందుజన్యము.

ఆరోహణ :- స రి గ మ ప ద ప స

అవరోహణ :- స ని ద ప మ గ రి స !!

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధ రిషభము, అంతరగాంధారము ప్రతి మధ్యమము, పంచమము, చతుశ్రుతిధైవతము, కాకలి నిషాదమము. ఉపాంగరాగము. వక్రషాడవ సంపూర్ణరాగము. గమక వరీక రక్తి రాగము, సాయంకాలమున పాడదగిన రాగము. సంవాదులు :-స-ప; గ-ద; గ-ని; మ-ని; జీవ స్వరములు. రాగచ్ఛాయ స్వరములు రి-మ-ద-ని. రక్తి రాగము. ప్రతిమధ్యమ రాగములలో ముఖ్యమయిన రాగము. అలాపనకు స్వరకల్పనకు మంచి అనువైన రాగము. ఇది 53వ మేళకర్తగా గమకక్రియ అనుపేరుతో దీక్షితుల వారి సాంప్రదాయములో ఉన్నది.

### కొన్ని రాగరంజక ప్రయోగములు

పాపమ గా; పమగరిసా సారిధ సారిగాగా రిగరిసనిధా గరీగ రిసనిధా ధాసా ఫధాఫసా సారిగా గమమరిగా పమగరిసా సారిధ సారిగా రిగమాదపపమగరీ పమగరీసా సరిసారిగా మారిగా నీదామాగారీ పమగరిసా గమమరిగామాపా పదాపసా సానిదపమగరీ గమదసానిదా సారిసారి పనిదా దసరిగరిసనిదా దసపదాపసా సారిగా గరిసనిదా సారిగా రిగమదమగరిసనిద సారిగా రిగరిసనిద పమగరి రిరిగగమమ దదరిరి గరిమాగారీసా; సాని దపమ పదాప పమగరి గమమరిగా రిగమాదపమాగరి రిగమాగ పామరీసా సారిధ పదాప సా!!

### కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | వర్ణము | నిన్నుకోరి | ఆట | కొంతివేంకటసుబ్బయ్య |
| 2. | కృతి | పరిపూర్ణకామ | రూపకము | త్యాగయ్య |
| 3. | కృతి | పరలోకసాధనమె | ఆది | త్యాగయ్య |
| 4. | " | మినాక్షి | ఆది | ముత్తుస్వామి దీక్షితులు |

| | | | | |
|---|---|---|---|---|
| 5 | " | నినువినాగమరి | మిశ్ర ఏక | శ్యామశాస్త్రి |
| 6. | " | పరమపావన రామ | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 7 | " | మరువనీకు తగునా | ఆది | పల్లవి శేషయ్య |
| 8 | కీర్తన | ఓరామ నీ నామ | ఆది | రామదాసు |
| 9 | జావళి | నీమాట లేమాయెనురా | మిశ్రలఘు | పట్టాభి రామయ్య |

# ధన్యాసి

ఇది 8వ మేళ కర్తయగు హనుమత్తోడి జన్యరాగము. ఉపాంగరాగము.

**మూర్ఛన :-**

**అరోహణ** :- స గ మ ప ని సఀ

**అవరోహణ** :- సఀ ని ద ప మ గ రి స !!

స్వరస్థానములు :- షడ్జము, శుద్ధరిషబము, సాధారణ గాంధారము, శుద్ధ మధ్యమము, పంచమము, శుద్ధ ధైవతము కైశికి నిషాదము ఆరోహణ యందు రిషభ, ధైవతములు వర్జ్యస్వరములు. ఔడవ సంపూర్ణరాగము. భక్తి, శాంతరస ప్రధానమయిన రాగము. వాది స్వరములు స-ప, స-మ; గ-ని; మ-ని; ప-స. గ్రహన్యాస స్వరములు స,గ,మ,ప,ని. త్రిస్థాయి రాగము. స్వర స్వర గమక వరీక రక్తి రాగము. తోడి జన్యములలో ముఖ్యమయిన జన్యరాగము. మనోధర్మ సంగీతమునకు మంచి అవకాశము గలిగిన రాగము.

## సంక్షిప్త రాగాలాపన

పమగరిసా సన్నిసా గామాపా గమపామగా గమపనిప పనిసరిసనీ రీసాదాపా నిసదాపా మాపా నీ రిపదాపా సానిసా పా మపా గమపని పనిసరిస నీ సా, పమగరిస నిసరిసారి నిసదాపా పనిసారిస నిదా,ప గమపని పనిసగా పమగరిసా సానిదపమ గమప రిసదాప పమగా మగపమ దీపమగరీసా సరిసారి నిస పనీసా !!

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | కృతి | శ్యామసుందరాంగ | రూపకం | త్యాగరాజు |
| 2 | " | సంగీతజ్ఞానము | ఆది | త్యాగరాజు |
| 3 | " | నీ చిత్తము నిర్మలమని | చాపు | త్యాగరాజు |
| 4 | " | మీనలోచనా | చాపు | శ్యామశాస్త్రి |

# ఖమాస్

ఇది 28వ మేళ కర్తయగు హరికాంభోజి జన్యరాగము.

మూర్ఛన :

ఆరోహణ : స మ గ మ ప ద ని సా

అవరోహణ : స ని ద ప మ గ రి స !!

స్వరస్థానములు : షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతర గాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము, కైశికి నిషాదము, కాకలి నిషాదము.

భాషాంగరాగము. వర్జ్యరాగము. కాకలి నిషాదము అన్యస్వరము ఆరోహణయందు రిషభము, వర్జ్యము. శృంగార రస ప్రధానమైన రాగము. ఇది ఒకప్పుడు ఉపాంగరాగమేనని పెద్దల ఉద్దేశము. హిందూస్థానీ సంగీతములో మేళకర్త. వాది స్వరములు స,ప. మంచి వ్యాప్తి చెందిన రాగము. జీవ స్వరములు స,మ,ప,గ,ని,ద,రి. అన్ని సమయములయందు పాడవచ్చును. మంద్రస్థాయి సంచారముల, క్రింది సంచారములు లేవు. వక్రషాడవ సంపూర్ణ రాగము.

## సంక్షిప్త రాగాలాపన

మా మగగా మపా మాగామానిదానిప నిదప మాగారి మగగరిసా ససమగమపా నిదని పదానీసా నీదా గామా మగామపా నిదదపమగమా గామాపా మపాదా పదనిదనీ గమపదనిసా దనీసాగారి మగసా దానీసారీ నిసా దనిస గమపదనిసా దనీసాగారి మగసా దానీసారీ నిసా దనిసా గారి మగరిసా సానిరిసనిదపా మగమా దపమగ మగారిసా మమగరిసా నిదని పదనిసా!!

### కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | స్వరజతి | సాంబశివాయనవే | ఆది | చిన్నకృష్ణదాసు |
| 2. | కృతి | సుజన జీవనా | రూపకము | త్యాగయ్య |
| 3. | " | సీతాపతే | ఆది | త్యాగయ్య |
| 4. | " | సారసముఖి | ఆది | స్వాతి తిరునాళ్ |
| 5. | " | బ్రోచేవారెవరురా | ఆది | వాసుదేవచార్యులు |
| 6. | " | ఎదురుగా వచ్చి | ఆది | పల్లవి శేషయ్య |
| 7. | " | పరమాత్ముని | రూపకము | వీణకుప్పయ్య |
| 8. | జావళి | కొమ్మరో | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 9. | " | మరులు కొన్నదిరా | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 10. | " | అపుడు మనసు | రూపకము | పట్నం సుబ్రహ్మణ్య య్యర్ |

## కురంజి

ఇది 29వ మేళకర్తయగు ధీరశంకరా భరణ రాగమునందు జన్యము.

మూర్ఛన :-

ఆరోహణ : స ని స రి గ మ ప ద

అవరోహణ : ద ప మ గ రి స ని స !!

స్వరస్థానములు : షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, పంచమము, చతుశ్రుతి దైవతము, కాకలి నిషాదము.

ఇది దైవతాంత్యరాగము. ఉపాంగరాగము. మంద్ర నిషాదము క్రిందగానీ, మధ్యదైవతము పైనగానీ, సంచారము లేదు. ఈ రాగమును మధ్యమ శ్రుతిలో పాడాలి.

వాది స్వరములు స-ప; సంవాదులు :- స-ప; స-మ; రి-ద; ని-గ; రి-ప; గ-ద; అన్ని స్వరములు జీవ స్వరములే. అన్ని స్వరములు గ్రహ న్యాసాదులే. ఇది జానపద సంగీతము నందు ఎక్కువగా కనిపించును. మనోధర్మ సంగీతమునందు ఈ రాగముపాడుటకు అవకాశము చాలా తక్కువ.

## కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | కృతి | శ్రీ వేణుగోపాల | త్రిశ్రరూపకం | దీక్షితార్ |
| 2. | " | శివదీక్షాపరురాలను | | |

# సామ

ఇది 29 మేళకర్తయగు ధీరశంకరా భరణ జన్యరాగము.

మూర్ఛన :-

ఆరోహణ :- స రి మ ప ద సా

అవరోహణ :- స ద ప మ గ రి స!!

స్వరస్థానములు :- షడ్జము, చతుశ్రుతి రిషభము, అంతరగాంధారము, శుద్ధమద్యమము, పంచమము, చతుశ్రుతి ధైవతము.

ఉపాంగ రాగము. రక్తి రాగము. సర్వస్వర గమక వరీక రాగము. ఆరోహణయందు గాంధారనిషాదములు, అవరోహణయందు నిషాదము వర్జ్య స్వరములు. ఔడవషాడ రాగము. భక్తి శాంతరస ప్రధానరాగము. శ్యామ అనికూడా దీనిని అందురు. సంవాదులు స-మ, స-ప, రి-ప, రి-ద, మ-స, ప-స, జీవ స్వరములు : సరిమగపద.

## కొన్ని రాగరంజక ప్రయోగములు

దాసరిగా మగగరిరీ సరీదసా మగరిసరిగారీరీదాసా దసరిమా పదసదాపామా మగగరీ సరీగరీ దాసాసా దసరిమా మగగరిరీ రిమాపదా పదరిసదాపా దాసరిమపద సా దసరీ సరిపమమగగరిరీ సాదాసారిస దాపా దసరి పపమగ గరిస రిగారిరీ రీదాసాదపమా పాదసా దపమా పమమగగరిరీ రిదసా!!

### కొన్ని ప్రసిద్ధ రచనలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | కృతి | అన్నపూర్ణే | ఆది | దీక్షితార్ |
| 2. | " | హరిభజన | ఆది | త్యాగరాజు |
| 3. | " | శాంతము లేక | ఆది | త్యాగరాజు |
| 4. | " | కీర్తన | ఆది | సదాశివ బ్రహ్మేంద్ర |

# రచనాలక్షణములు

## అష్టపది

అష్టఅనగా 8 అని అర్థము. ఒక్కొక్కదానికి 8 చరణములున్నవి. కాబట్టి దీనికి అష్టపదులు అని పేరు వచ్చెను. 12వ శతాబ్దమున జయదేవ కవి ఈ అష్టపదులను వ్రాసిరి. ఈ అష్టపదుల కావ్యమునకు "గీతగోవిందము" అని పేరిడిరి. ఇది సంస్కృము నందు రచింపబడినది. దీనియందు రాధా కృష్ణ మధుర ప్రేమను శృంగార కావ్యముగా జయదేవులు రచించిరి. సంగీత, సాహిత్యములు ఉన్నతమైన శైలిలో రచింపబడినవి. భక్తి పరమైనప్రేమ తత్త్వమును నాయిక, నాయక, సఖులచే పాడబడినట్లు వ్రాయబడినది. ఇవి రచనలు (అష్టపదులు) 24గా వ్రాసిరి. వీటిని 12 సర్గలుగా (భాగములు) విభజించిరి. ఒక్కొక్క భాగమునకు "సర్గ" అని పేరిడిరి. ఒక్కొక్క అష్టపది 8 పాదములుగా ఉండుటచే "అష్టపదులు" అని పేరిడిరి. ఒక్కొక్క అష్టపది 2 భాగములు కలిగియుండును. అవి (1) పల్లవి (2) చరణములు కొన్ని కొన్ని అష్టపదులు పల్లవి, అనుపల్లవి చరణములను కలిగియుండును. పల్లవికి అప్పటి కాలమున "ధృవం" అని కూడా పేరు కలదు. పల్లవి ననుసరించియే చరణముండును. ఒక్కొక్క రచన ఆరంభములోను, చివరిలోను ఒక్కొక్క శ్లోకముండును. ఈ శ్లోకముల మధ్య మధ్యన వచనములు ఉండును. ఈ వచనముల వల్ల కథను అర్థము చేసుకొనవచ్చును. జయదేవులు తమ అష్టపదులకు "తనపేరునే అనగా జయదేవ" అనే ముద్రనే వాడిరి. జయదేవుని తరువాత రచయితలు గీత గోవిందమును పోలిన అష్టపదులను రచించిరి. ఉదా :- వారు వేంకటమఖిః

(17వ, శ) త్యాగరాజాష్టపది శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి (18వ, శ) శివాష్టపదులను, శ్రీరామ కవి (19వశ) రామాష్టపదులను రచించిరి. జయదేవుల వారు ఈ అష్టపదులకు దాతువులను (నోటేషను) వ్రాయని కారణమున విద్వాంసులు వారి వారి ఇష్టముతో తమ కిష్టమైన రాగములందు పాడుదురు.

## తిల్లాన

ఇది దేశ్యమైనటువంటి "తిరితిల్లాన" నుండి గ్రహింపబడిన సంగీత రచన. ఈ రచనలు మంచి చురుకుగా (చలాకీగా) ఉండును. ఇందలి సంగీతము వినుటకు చాలా ఇంపుగా ఉండును. పల్లవి, అనుపల్లవి, చరణములను అంగములను కలిగి మధ్యమ కాలములో ఉండును. దీనియందలి సాహిత్యము జతులతో నూ, సాహిత్యముతోను, స్వరములతోనూ, కూడి యుండును. ఈ రచనలను (తిల్లాన) నాట్యము నందు ప్రదర్శింతురు. సాహిత్య భాగమును అభినయముతోనూ, జతులు గల భాగమును నృత్యము ద్వారాను ప్రదర్శింతురు. ఈ తిల్లానలు శృంగారపరమైనవిగా గానీ, భక్తి పరముగా గానీ ఉన్నవి. తిల్లానలు చాలామంది రచయితలు రచించిరి. వారిలో ముఖ్యులు :- శ్రీ స్వాతి తిరునాళ్, మైసూరు సదాశివారావు, పల్లవిశేషయ్య, శ్రీ పట్నం సుబ్రహ్మణ్యయ్యర్, రామ్నాడ్ శ్రీనివాసయ్యంగారు, అరయక్కుడి రామానుజయ్యంగార్ మొదలగు వారు ముఖ్యులు.

**కొన్ని ముఖ్యమయిన తిల్లానలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఉదరి నదీం | కాపి | రూపకము | పల్లవి శేషయ్య |
| 2. | తానోంతనన | పరజు | దేశాది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 3. | నదిర్ ధధీం | కదనకుతూహలం | ఆది | |
| 4. | ఉదన | అఠాణా | ఆది | పొన్నయ్య పిళ్ళె |
| 5. | ధీంతర | బిలహరి | ఆది | అరయక్కుడి రామానుజయ్యంగార్ |

## తరంగం

ఈ తరంగములు 16వ శతాబ్దికి చెందిన శ్రీ నారాయణ తీర్థులవారు రచించిరి. ఇది సంగీత నృత్య నాటకము. ఈ సంగీత నాటకమునకు "శ్రీకృష్ణ లీలాతరంగిణి" అని

పేరిడిరి. "శ్రీ కృష్ణలీలాతరంగిణి" లోని రచనలకే తరంగము" అని పేరు. కారణజన్ములుగా జన్మించిన నారాయణ తీర్థులు దైవ ప్రేరణచే, శ్రీ కృష్ణుని లీలలను ఈ తరంగములందు చూపిరి. ఇది నాయికా, నాయక లక్షణముననుసరించియే యుండును. ఈ తరంగములు, పల్లవి, అనుపల్లవి, మరియు చరణములను విభాగములు కలిగియుండును. దీనిని 12 సర్గలలో (భాగములలో) వ్రాసిరి. ఇది సంస్కృతము నందు రచింపబడినది. సంగీత సాహిత్య పాండిత్యముగలవారే. బాగుగా అర్థము చేసికొని పాడకలరు. నారాయణ తీర్థులు స్వకీయ ముద్రనే వాడిరి. కొన్ని తరంగములు, జతులు కూడా కలిగియున్నవి. ప్రతి తరంగమునకు మొదలు శ్లోకము, వాక్యము ఉండును. అచటచట చూర్ణికలు, సంభాషణలు దరువులు, ద్విపదలు, చతుష్పదులు మొదలగు నవి యుండును. తరంగములను, సంగీత కచేరీయలందు, నాట్యప్రదర్శనము నందు, భజన కాలక్షేపము నందును కూడా పాడుదురు. తరంగములు కృష్ణ లీలతో ప్రారంభించి, రుక్మిణీ కళ్యాణముతో ముగియును.

## జావళి

జావళి శృంగారపరమైన రచన. ఇది పదములను పోలియుండును. ఇది పురాతన రచన కాదు. జావళీలు మంచి ఆకర్షణీయముగా ఉండెడి రచనలు. వీటియందలి సాహిత్యము శృంగారముతో కూడియుండును. నాయికా, నాయక లక్షణములకు సంబంధించినదై ఉండును. మధ్యమ కాలినడకను కలిగియుండును. ఇందు పల్లవి, అనుపల్లవి, చరణములు ఒకటి గాని, కొన్ని చరణములు గాని కలిగియుండును. వాడుక భాష యందే రచింపబడిన రచనలు. కొన్ని జావళీలయందు మితిమీరిన శృంగారము కూడా కాననగును. ధర్మపురి సుబ్బరాయర్, పట్నం, సుబ్రహ్మణ్యయ్యర్, పట్టాభి రామయ్య, రామ్నాడ్ శ్రీనివాసయ్యంగారు, శ్రీదాసు మొదలగు వారు జావళీ రచయితలలో ముఖ్యులు.

**కొన్ని ప్రసిద్ధ జావళీలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 | మరులుకొన్నదిరా | ఖమాస్ | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 2 | అపుడు మనను | ఖమాస్ | రూపకము | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |

| | | | | |
|---|---|---|---|---|
| 3 | ఏమందునే | ముఖారి | ఆది | పట్నం సుబ్రహ్మణ్యయ్యర్ |
| 4 | కొమ్మరో | ఖమాస్ | ఆది | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 5 | నిరుపమాన | బేహాగ్ | రూపకము | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 6 | వేగనీవు | సురటి | రూపకము | రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ |
| 7 | ఆదినీపై | యమునా కళ్యాణి | ఆది | ధర్మపురి |
| 8 | ఏలరాదాయెనై | భైరవి | ఆది | ధర్మపురి |

# పదము

ఈ పదములు భక్తిరస ప్రధాన రచనలు. ఇది పల్లవి, అనుపల్లవి మరియు చరణములు అనువిభాగములు కలిగియుండును. ఒక్క చరణముగాని, లేదా పెక్కు చరణములుగానీ ఉండును. పాండితీ ప్రతిభ గలరచనలు ఈ పదములు. ఈ పదముల నడక విళంబకాలములో అనగా నెమ్మదిగా ఆకర్షణీయముగా ఉండును. కఠిన సంచారములుగానీ ఎక్కువ సంగతులు గానీ ఉండవు. రాగ భావము ఇందు ఉట్టిపడును. సాహిత్యార్థము వేదాంత పరముగానున్నను, నాయికా, నాయక లక్షణములతో శృంగారముగానే యుండును. కొన్ని కొన్ని పదములు ద్వందార్థములు గల సాహిత్యముతో నుండును. ఇందు అను పల్లవిలో కాని, చరణములో గానీ నాయక ముద్రయుండును. ఇందు ప్రతిభాగము రాగ భావములతో నిండి యుండును. చరణములన్నియు ఒకే ధాతు శైలిలో ఉండును.

క్షేత్రయ్య గారు తంజావూరి రాజుగారైన విజయ రాఘవ నాయకులపై "విజయరాఘవ పంచరత్నములు" అను ఐదు పదములు రచించిరి. క్షేత్రయ్య గారు 2000 పదముల వరకు రచించినట్లు తెలియచున్నది.

పదరచయితలలో ముఖ్యులు : క్షేత్రయ్య, పరిమాళ రంగ, ఘనం శీనయ్య, సారంగ పాణి, కస్తూరి రంగ, పెద్ద దాసరి, శోభనాద్రివారు, కవిమాతృ భూతయ్య, గోవింద సామయ్య, ఘనం కృష్ణయ్యర్, కవికుంజర భారతి, స్వాతి తిరునాళ్ మొదలగువారు.

### కొన్ని ప్రసిద్ధ పదములు

| | | | |
|---|---|---|---|
| 1. | అలిగితే | హంస్వని | చాపు |
| 2. | మంచిదినము | ఆనందభైరవి | త్రిపుట |
| 3. | ఏ మందు నమ్మా | కేదారగౌళ | త్రిపుట |
| 4. | ఏ రీతి | గౌళిపంతు | చాపు |
| 5. | చల్లనాయెను | శంకరాభరణం | ఆది |
| 6. | ఎవ్వడే | శంకరాభరణం | చాపు |
| 7. | ఏ రీతి బొంకేవు | గౌళిపంతు | చాపు |
| 8. | ఇందెందు | సురటి | త్రిపుట |
| 9. | మగ వాడని | దర్బారు | ఆది |

# దరువు

నృత్య నాటములలోనూ, సంగీతనాటకములోను వాడబడు రచన. పల్లవి, అనుపల్లవి, చరణములు కలిగియుండును. దరువులలో కొన్ని చరణములోను, కొన్ని, కొన్ని 2,3 చరణములతోను కూడి యుండును. దరువులలోని రకములు.

1) తిల్లానదరువు 2) పాత్ర ప్రవేశ దరువు 3) సంవాదదరువు 4) స్వగతదరువు 5) జక్కిణి దరువు 6) వర్ణన దరువు 7) కోలాటదరువు 8) ఓరడిదరువు.

1. తిల్లానదరువు :- స్వరసాహిత్యములతోనూ, జతులతోనూ, కూడియుండు నొక విధమగు రచననే తిల్లానదరువు అందురు, ఇందుపల్లవి, అనుపల్లవి, చరణములు విభాగములను కలిగియుండును. సాహిత్యము దైవస్తోత్రమునకు సంబంధించి నదిగా యుండును.

2. ప్రవేశ దరువు : సంగీతరూపకములలో ఇది సూత్రధారుడు ప్రవేశించునపుడు పాడనట్టి రచన. ఇందుగల, పల్లవి, చరణములు సాధారణముగా ఒకే ధాతుశైలిలో నుండును. ఉ: ఎన్నగమనసుకు రానీ - నీలాంబరి రాగం ఆదితాళం. శ్రీ త్యాగ రాజస్వామివారి ప్రహ్లాద భక్తి విజయములోని ఈ కీర్తన ప్రవేశదరువునకు చక్కని ఉదాహరణ.

3. సంవాదదరువు : సంవాద రూపములో నుండునట్టి ఒక ప్రత్యేక రచన. ఉదా : "ఏమని నెరనమ్మి కొందుము కృష్ణా! ఎందుకింత వాదు" అను సౌరాష్ట్రరాగము చాపుతాళములోని నౌకా చరిత్ర యందలి త్యాగరాజస్వామి రచన దీనిక చక్కని ఉదాహరణ: సంగీతము ద్వారా సంభాషించుట.

4. స్వగతదరువు : ఇది, ఒకరిని గురించి మరియొకరు చెప్పుచున్నట్లుగానుండు రచన ఉదా : శ్రీ గణపతిని సేవింపరారే సౌరాష్ట్ర రాగము - ఆదితాళములోని శ్రీ త్యాగరాస్వామివారి ప్రహ్లాద భక్తి విజయమందలి కీర్తన ఈ స్వగత దరువునకు మంచి ఉదాహరణ.

5 జక్కిణ దరువు : ఇది ప్రాచీన రచయితలచే రచింపబడిన ఒక ప్రత్యేక రచనకు చెందిన రచన. ఇందు పల్లవి, అనుపల్లవి, చరణములుండును. పల్లవి, అనుపల్లవులకు గల మాతు జతులతోను, చరణమునకుగల మాతు సాహిత్యముతోను కూడివుండును. దీని నడక అతిచిత్ర మార్గముగానుండి అచ్చటచ్చట మధ్య మకాల ధృతకాలములను కలిగియుండును.

6 వర్ణన దరువు : ఒక స్త్రీగాని, పురుషునిగాని, వనమును గాని మరిదేనినైనను వర్ణించునది.

7 కోలాట దరువు : కోలాటమునకు ఉపయోగించునది

8 ఓరడి దరువు : పల్లవి, అనుపల్లవి, పొడవైన చరణములుగల తమిళ రచన. ఇది పెద్ద పట్టణములుగాని, విపయవర్ణనలనుగా నివర్ణంచుచూ పెద్ద చరణములతో ఉండును.

**సాహిత్యము శృంగారముగనే లేక రాజపోషకుని స్తుతిగనే ఉండును.**

మొట్ట మొదటిసారిగా భరతుడు తన నాట్య శాస్త్రములో దరువును పేర్కొనెను. ఒక ప్రకరణ మంతయు దీనిని గురించే పేర్కొనెను. దరువు ధృవనుండి పుట్టినది. నృత్య గేయ నాటకములలో కనిపించును. సంగీతము మధ్యమ కాలములో ఉండును. ఇది ఒక అందమైన రచన. లౌకిక గానమునకు సంబంధించినది. అయా ఘట్టములకు సరిపోవు రాగములను (క్రియాంగ రాగములను) ఎన్నుకొందురు.

సంగతులు, గమకములు, చిట్ట స్వరములు ఉండవు. రక్తి రాగములే ఎక్కువగా ఉపయోగింతురు. సాయంత్రము మరియు రాత్రి ఉపాయోగించెడి రాగములనే ఎన్నుకొందురు.

ముఖ్యమయిన రాగములు : తోడి, కళ్యాణి, భైరవి, కాంభోజి, శంకరాభరణం, మొదలగు నవి ముఖ్యమైనవిగా కనిపించును. రసభావము చెడకుండా ఏ సమయము లోనైనను పాడవచ్చును.

ఒక పాటకు (కీర్తన) మరియు ఇంకొక పాటకు మధ్య ఉండే కథాగమనమను వర్ణించెడి వాక్యములు (వచనములు) ఆనందభైరవి, కేదార గౌళ, నాదనామ క్రియ, యదుకుల కాంభోజి మోహన మరియుసావేరి రాగములలో సాధారణముగా పాడుదురు. దరువులలో నడక నెమ్మదిగా నుండును. సంగీత రూపకములలో సయరాగములు (రక్తి రాగములు) ఉపయోగింపబడినవి.

తెలుగు, తమిళ, సంగీత రూపకముల యందు దరువు, కీర్తన మొదలగు నవి ఉపయోగింపబడును. తమిళ సంగీత రూపకముల యందు "చిందు"ను కూడా ఉపయోగించుదురు.

త్యాగరాజస్వామి సాహిత్యపరముగా సీస పద్యము, కందపద్యము, శార్దూలము, ద్విపద, చంపకమాల, ఉత్పలమాల, మరియుఉత్సాహమును ఉపయోగించిరి.

ధ్రువ : పురాణ, చారిత్రిక, మరియు అనురాగపరమైన కథాగమనమునకు ఉపయోగింతురు. ఈ దరువులు కీర్తనలనుపోలియుండును. ధ్రువలో సంగతులు కాని సంచారములుకాని యుండువు. సాహిత్యక్షరములు ఎక్కువగా ఉండును. సంగీతము మధ్యమ కాలములో ఉండును. చాలా వరకు చాపు తాళములో ఉండును.

వాక్యములు, వర్ణములు, అలంకారములు, యతులు, పాణులు, లయలు అనునది ఇందు అన్యోన్యబద్ధములకు స్థిరత్వము నందున్నవి. కాన ఇది ధ్రువ అనబడెను.

కూచిపూడి వారు మధ్యమ, ద్రుతకాలములోనూ, భాగవత మేళనాటకము వారు విళంబకాల మరియు మధ్యమ కాలములో పాడిరి. త్రిశ్రలేకరూపకం, ఆది

మరియు త్రిస్రత్రిపుట తాళములోనూ, రచించిరి. మెలట్టూరి వేంకటరామశాస్త్రి రచించిన అందమైన దరువులు గమకములతో భాగవత మేళనాటకములలో పాడెడివారు.

# జీవిత చరిత్రలు

## క్షేత్రయ్య

వీరు 17వ శతాబ్దమునకు చెందినవారు. "పదములు" అనే రచనలను వీరు తీర్చిదిద్దిరి. ప్రతిభావముపైన వాగ్గేయకారునిగా, అపూర్వరాగములతో, అయన పద సాహిత్యము వెలుగొందినది. నాయక, నాయిక భావములను చూపించెడి భక్తి "మధుర భక్తి" వీరి రచనలన్నియు "మధుర" భక్తి పూరితములై ఉండును. పద రచనలలో వారికి వారేసాటి ఉన్నత శృంగార భరితమైఉండును.

కృష్ణాజిల్లాయందలి, ఘంటశాల సమీపమునందున్న "మువ్వ" (మొవ్వ) గ్రామము నందు జన్మించిరి. తెలుగు బ్రాహ్మణులు చిన్నతనము నందే సంగీత సాహిత్యములయందు అభినయ అలంకారాది విద్యయందు పాండితీ ప్రతిభ పొందెను. క్షేత్రయ్య మువ్వలో ఉండిన రోజులలో సొంతకధనే పదాలలో చిత్రించినాడని, అపదాలలోని సంఘటనలను బట్టి క్షేత్రయ్య గారి కథ - సంగీత, సాహిత్య, నాట్య, అభినయ, అలంకారాది విద్యలను అభ్యసిస్తున్న రోజులలో, తన సహపాటియైన ఒక దేవ దాసిని ప్రేమించెను. ఆమెకూడా సామాన్య స్త్రీకాదు. క్షేత్రయ్యను పదరచనచేయుమని, అతని కవితను వ్రాయుచు, ఆ పదములను పాడెడిది. అమెగోపాల స్వామి "అలయంలో నర్తకి; వీరిద్దరూ అప్పుడప్పుడు అలయం వద్ద కలుసుకొనెడివారు. క్షేత్రయ్య గారు దక్షిణ యాత్రకు వెళ్ళిరి. ప్రేయసిని విడిచి దూర దేశం వెళ్ళుటచే అనేక విధములుగా, ఆమెను తలచుకొనుచూ పదములను వ్రాసెను. ఆమె ఈ విషయము తెలిసికొని, తానే బయలు దేరి క్షేత్రజ్ఞలను కలిసెను. క్షేత్రాటనలో 18 పుణ్యక్షేత్రాలు దర్శించి, అచట దైవముల మీద పదములను రచించెను. ఒకయోగివరులు "గోపాలమంత్రము" ఉపదేశించెను. మువ్వక్షేత్రమందున్న గోపాలుడు క్షేత్రయ్యగారికి ప్రత్యక్ష మయ్యెను. వారి పదములన్నియు "మువ్వగోపాల"

అనే ముద్రతో యుండును. వారి పేరు కూడా, పదమునందు, అనగా పల్లవిలోనో లేక, అనుపల్లవిలోనే లేదా చరణమందో కాననగును. ఆనందభైరవిరాగ - ఆదితాళ పదము "శ్రీపతి సుతుబారి" వారి మొదటి రచనగా పెద్దలు చెప్పుదురు.

వీరు, అపురూప రాగములైన ఆహిరి, ఘంట, సైంధవి, కాఫీ (కర్ణాటక) మరియు నవరోజు రాగముల యందుకూడా పదములను రచించిరి. అర్థపుష్టి, సాహిత్య పుష్టితో వీరి పదములు రచింపబడినవి. క్షేత్రజ్ఞులవారి పదములు పాడవలెనన్న సంగీత పాండిత్యము ఉండితీరవలెను. పదములను అభినయనమునందు ప్రదర్శించుదురు. కాని క్షేత్రజ్ఞులవారి పదములు సంగీత కచేరీలయందు పాడి పండితునిగా గుర్తింపు పొందెదరు. వీరి పదములలో పచ్చిశృంగారము మరియు లోకోక్తులు కూడా కనబడును.

తల్లిదండ్రులు పెట్టిన పేరు వరదయ్య. క్షేత్రజ్ఞులు అనేక క్షేత్రములను దర్శించిరి. కనుకనే వారికి క్షేత్రయ్యగా పేరు వచ్చినది. క్షేత్రయ్య గారి కాలము, రాజుల కాలము. రాజ దర్బారులలో ఆయన పదములు పదర్శింపబడెడివి. మధుర తిరుమలనాయకుని దర్బారులో రెండు వేల (2000) పదములను వారు పాడినట్లుగా, "వేడుకతో నడచుకొన్నవితరాయుడే" అనే వారి పదమునందు మనకు తెలియుచున్నది. తంజావూరి దర్బారు నందు వెయ్యి (1000); గోల్కొండ పాదుషా దర్బారునందు పదకొండు వందల (1100) పదములు వారు పాడినట్లు పెద్దవారు చెప్పుచున్నారు. పదములను బట్టి క్షేత్రయ్య గారు రచించిన పదముల మొత్తము 4500 కానీ 4100 కానీ అయి ఉంచవచ్చునని పెద్దల అభిప్రాయము. ఈనాడు మనకు 380 మాత్రమే లభించినవి.

వారు క్షేత్రములను దర్శించినప్పుడు అచటి దైవముల మీద కూడా వారు పదములను రచించిరి. తిరువళ్ళూరు వీర రాఘవస్వామి వారి మీద, కంచి వరదరాజస్వామి వారి మీద, చిదంబరం గోవిందరాజస్వామి మీద, శ్రీరంగనాధుడైన శ్రీరంగనిమీద, చెవ్వండి లింగేశ్వరుని మీద (కాంభోజిలోని అక్కరోమగవారి) సింహళమునందలి కందేశ్వరునిమీద, మువ్వగోపాల ముద్రతో పదములను చేసిరి.

కంచి దేవాలయమునందు విచిత్ర సంఘటన :- ఒకనాడు కంచి వరదరాజ దేవాలయములో పూజారులు, భక్తులు అమ్మవారి విగ్రహమును, ఆమె

ఆలయమునుండి వరదరాజస్వామి దేవాలయమునకు తెచ్చి, రాత్రిశయ్యానమును సమర్పించి, తలుపులు మూసి వెళ్ళిపోయిరి. చీకటిలో ఎవరును క్షేత్రయ్యను గమనింపలేదు. తెల్లవారు జామున క్షేత్రయ్య యోగనిద్ర మేల్కొని చూడగా, మెట్లనుండి దిగివచ్చుచున్న స్త్రీ కనిపించెనట. వెంటనే మోహనరాగములో "మగువతన కేళికా మందిరము వెడలెన్....... పరమాత్మముమ్వగోపాల తెల్లవారెననుచు" అని పదము పాడెనట.

తంజావూరి విజయరాఘవుని అతిథిగా ఉండి, వారి కోరికమేరకు, రాజాంకితముగా ఐదుపదములను క్షేత్రమఖ్ఖలు రచించిరి. వీటినే విజయ రాఘవ పంచరత్నములు (క్షేత్రయ్య పంచరత్నములు) అని కూడా అందురు.

రాజ దర్బారునందలి పండితులు అసూయతోని చూచి "ఏరా, రారా, పోరా", అనే పదములను క్షేత్రయ్యగారు ఉపయోగించుటను విమర్శించిరి. ఈ విషయము క్షేత్రయ్య గారికి తెలిసినది. కాంభోజిరాగము - త్రిపుట తాళమునందు "వదరకపోవే" అనే పదము యొక్క పల్లవిని, అను పల్లవిని రచించి, రాజు గారికి ఇచ్చి, చరణమును రాజాస్థాన పండితులను పూరింపవలసినదిగాకోరి యాత్రలకు వెళ్ళిపోయిరి. రాజాస్థానపండితులు చరణముతో పూరించుటకు సాయశక్తుల ప్రయత్నించిరి. కాని వారికి సాధ్యపడక, క్షేత్రయ్య గారి రాకకై వేచి యుండిరి. క్షేత్రయ్యగారు యాత్రలనుండి తిరిగి వచ్చిరి. పండితులందరు తమను క్షమింపవలసినదిగా క్షేత్రయ్యగారిని వేడుకొని, చరణమును పూరింప వలసినదిగా వేడిరి. మహా పండితులందరూ తనను ఆ విధముగా వేడుట క్షేత్రయ్యగారి మనస్సుకదలిపోయినది. వారి కోరిక మేరకు "రామరామయీమేనితో నికవానిమోము జూడవలెనా మొదటిపొందే చాలు" అనియు, 3వ చరణములో "భామరోశకునములడిగితి మువ్వ గోపాలుడు వచ్చునని" వ్రాసి పూరించిరి.

క్షేత్రయ్యగారి పదములలోని పల్లవి, అను పల్లవి మరియు పదములలోని సంగీత ఉన్నతస్థాయి మరియు సంగీతవేత్తలకు మార్గదర్శి:- చరణములతో క్రమముగా రాగము ఎట్లు అభివృద్ధి చేయబడినదో వ్యక్తమగును. ఒకే రాగమందలి వివిధ పదములలోని స్వరసంచారములు, గమక భేదములు, అలంకారములు, పదము యొక్క భావానుగుణముగా రసము ద్యోక్తమగును. (కనిపించును). ఎత్తుగడ, స్వర

సంచారములు, రాగముయొక్క జీవకళ ఉట్టి పడును. క్షేత్రయ్యగారి రాగ స్వరూపము పదములలో మోహన రూపము దాల్చినది. క్షేత్రయ్య గారి తరము వరకు రాగము, రాగము యొక్క సంపూర్ణ స్వరూపమును, ఉన్నత స్థానమును, రససిద్ధి ఎవరూ చూపిన వారు లేరు. తరువాతి వాగ్గేయకారులకు, సంగీతవేత్తలకు క్షేత్రయ్య గారు మార్గదర్శియైరి. ఎన్నో నూతన రాగములకు స్వరూపమును చిత్రించిరి. క్షేత్రయ్య, యుగళగేయములుగాపాడదగిన నాయికా నాయకుల సంవాద పదములు కూడా రచించిరి.

క్షేత్రయ్య గారి ప్రతి పదమునకు ముందర క్లుప్తముగా వివరణ యీయబడినది. ఎవరిచేత పాడబడినది. (నాయికా లేక నాయకుడా పాడినది) వివరింపబడినది. "మువ్వపురిధామ", "గోపాల" అనే ముద్రతో కూడా క్షేత్రయ్యగారి పదములు కలవు.

"పవిత్రప్రేమ" (మధుర భక్తి) తోజయదేవులు తమ "గీత గోవిందము"ను రచించి, తృప్తి చెందక నారాయణ తీర్థులై జన్మించి, ఇంకను కృష్ణ దేవుని యందు తీరని కోరికతో క్షేత్రయ్యయై జన్మించి "గోపాల పదము"లను రచించినట్లు పెద్దవారు జెప్పుదురు.

కొన్ని ప్రసిద్ధ రచనలు, ఎక్కువగా ప్రచారమొందినవి :-

"అలిగితే" (హంస్సని), "ఏరీతి వేగింతునే"

(గౌళిపంతు) "ఎవ్వడే" (శంకరాభరణం)

"అయ్యయ్యో వెగటాయెనె (నాదనామ క్రియ)

"నినుజూడ" (పున్నాగవరాళి) "ఎటువంటివాడే" (నీలాంబరి) "ఏమోతెలియదు" (సావేరి) "ఏ మందునమ్మ" (కేదారగౌళ).

## నారాయణ తీర్థులు

వీరు క్రీ.శ 1580 - 1680 కాలమునకు చెందినవారు వీరితండ్రిగారిపేరు నీలకంఠశాస్త్రి అనియు, మరికొందరు గంగాధర్ అనియు, తల్లిగారిపేరు పార్వతిఅనియు పెద్దవారు తెలుపుచున్నారు. స్మార్త తెలుగుబ్రాహ్మణులు. వీరిది కృష్ణా జిల్లాయందలి కూచిపూడి

అగ్రహారమని కొందరు, కృష్ణా జిల్లాయందలి శ్రీకాకుళమని కొందరు, గుంటూరు జిల్లాలోని కాజ అనికొందరు చెప్పుచున్నారు. పండితులు పరిశోధన ద్వారా కృష్ణా జిల్లా వారని నిర్ణయించిరి. నారాయణ తీర్థులు ఆంధ్ర దేశములోనే జన్మించి కొంతకాలమునకు దక్షిణ దేశమునకువెళ్ళినట్లు పండితుల అభిప్రాయము. ఇంటిపేరు తల్లావఝుల వారనియు, వీరి పేరు గోవింద శాస్త్రిఅనియు పరిశీలకులు తెలుపుతున్నారు. వీరిది పండిత వంశము. సంగీత సాహిత్యములందు, నృత్య వేదాంత శాస్త్రములయందు చిన్న తనమునందే ప్రతిభ గడించిరి. జయ దేవుల అష్టపదులను ఎల్లప్పుడూ పాడుకొనుచుండెడివారట. చిన్న తనము నందే భాగవత పారాయణ చేసెడి వారట. పారాయణ ప్రభావముతో వీరు శ్రీ కృష్ణ భక్తులయిరి. దశమస్కంధమందలి సారాంశమునే "శ్రీ కృష్ణ లీలా తరంగిణి"గా (తరంగములు) రచించిన ప్రతిభావంతులు శ్రీ నారాయణతీర్థులు. వీరికి శివరామానంద తీర్థులవారు ఉపదేశమునొసగిరి. వీరి మొదటి తరంగములో "శివ రామానంద తీర్థ పదసేవక" అని గురువు గారిని నుతించిరి. 8వ తరంగము (దేవదేవంకలయే) చివరి భాగములో "శివరామ తీర్థ పదాంబుజభ్రమరేణ" అని కూడా నుతించిరి.

వీరు గృహస్థులు. పరిస్థితుల ప్రభావము వలన సన్యాసా శ్రమమును స్వీకరించిరి; వీరు సన్యాసాశ్రమము స్వీకరించుటకు దారి తీసిన సంఘటన:- వీరు, భార్యను చూచి వచ్చుటకు అత్తవారూరు బయలు దేరిరి. కాని అత్త వారూరి వెళ్ళవలయునన్న, నదిని దాటవలయును. వీరి అత్తవారిఊరు తంజాఊరుయందలి వెన్నారు అనియు, కొందరు ఆంధ్రప్రదేశ్‌లోని వేదాద్రి అనియువ్రాసిరి. వీరు అత్తవారింటికి బయలుదేరు సమయమునకు నది ప్రవాహము ఎక్కువగా ఉండెనట. నదిని ఈదిదాటుటకు తీర్థులు నదిలోదుమికి ఈతప్రారంభించిరి, నది మధ్యకుచేరేటప్పటికి నది ప్రవాహము ఉధృతమయి వీరు కొట్టుకొని పోవుచూ, ఒడ్డుచేరే ఆశపోయినది. దైవభక్తి పరాయణులుగనుక బ్రతుకుదుననిఆశపోయి, ఆపద్ధర్మసన్యాసమును స్వీకరింపతలచి. యజ్ఞోపవీతము తీసిపారవైచి, నెత్తినుండి ఒకవెంట్రుకను తీసివేసి, మంత్రమును జపించి సన్యాసాశ్రమమునుస్వీకరించిరి. కాసేపటికి వరదతగ్గి, గట్టుకుచేరిరి. వీరు సన్యాసిఅయినట్లు ఎవరికి తెలియదు కనుక అత్తవారి ఇంటికి వెళ్ళుటకు నిర్ణఇంచుకొనిరి. అత్తవారిఇంటికిచేరిరి. కాని వీరి భార్యకు, మహాపురుషుడైన సన్యాసిగా,

కనిపింపసాగెను ఆమె ఈ విషయమును తల్లి, తండ్రులకు తెలిపెను' భార్యకు మినహా మిగిలినవారికి మామూలుగానే కనబడుచుండిరి. వీరు, భార్యకు మాత్రము సన్యాసిగా కనబడుట, ఎవరికి అర్థముకాక, నారాయణ తీర్థులనే విషయమును చెప్పవలసినదిగా కోరిరి' జరిగిన సంఘటనను వివరించి, శాస్త్రోక్తముగా సన్యాసాశ్రమమును స్వీకరించిరి' అప్పటి నుండి అనేక తీర్థ యాత్రలను చేసిరి' తీర్థ యాత్రలు చేయుచు వేదాద్రి నరసింహస్వామిని దర్శించి, రచనలను చేసిరి. "శ్రీ కృష్ణ లీలా తరంగిణి"ని రచించి సంగీత విద్వాంసులకి నేర్పిరి. కృష్ణా జిల్లాలోనుండగానే" శ్రీ కృష్ణ లీలా తరంగిణి" రచించిరి.

నారాయణ తీర్థులు భరింపరాని కడుపునొప్పితో బాధ పడెడివారు. దక్షిణదేశయాత్ర చేసిన కడుపునొప్పి తగ్గునని తలంచి తిరుపతి వెళ్ళిరి. అచట బాధ నివారణ కాదనియు, దక్షిణానఉన్న తిరువైయ్యారు వెళ్ళవలసినదని భగవదాజ్ఞగా వారికి వినిపించెను. వారికి ఒక సన్యాసితో యాత్రసాగించి, వరహూరు నందలి దేవాలయమునకు చేరిరి అచటి నుండి స్వామి అజ్ఞగాయతీంద్రులు, నడుక్కావేరి అనే పల్లెటూరి యందలి వినాయకుని గుడిలో రాత్రి విశ్రమించిరి. ఆ రాత్రి "ఉదయము నీ నిత్యానూష్ఠానములు అయిన తరువాత, రెండు వరహములను (పందులను) చూతువు. వానిని అనుసరింపుము. అవి ఎచట అదృశ్యమగునో, అచట నీ కడుపునొప్పిని వారణమగును" అని భగవంతుడు అనతిచ్చెను.

అదే విధముగా వారు రెండు పందులను చూచిరి. దేవాలయములోని వినాయకుని చూపుడు వేలు పందులను చూపుచుండెనట. ఇప్పటికి ఆ యూరు నందలి వినాయకుని వ్రేలు పడమర వైపు చూపుచుండును. నారాయణ తీర్థులు దైవాజ్ఞ ప్రకారము, వాటిని అనుసరించుచూపోయిరి ఆ వరాహములు (పందులు) భూపతి రాజపురమనుచోట, కడుంగాల్ అనుకాలవ దూకి, ఈది ఎదురు గట్టున ఉన్న వేంకటరమణస్వామి కోవెలకు ఎందురుగా కొద్ది సేపు నిలిచి అదృశ్యమయినవి. నారాయణ తీర్థులు, వేంకట రమణ స్వామి దేవాయలములో ప్రవేశించిన వెంటనే కడుపు నొప్పి పోయినది. తీర్థులు ఈ సంఘటనతో, అచటనే ఉండిపోవుటకు నిశ్చయించుకొనిరి. అవూరి వారికి ఒక మహాపురుషుడు వచ్చినట్లు కలలు వచ్చినవి.

వారు, తీర్థుల వారే ఆ మహాపురుషునిగా తెలిసికొని, వారిని పూజించిరి. తీర్థులు ఒక గుడిని నిర్మించి, లక్ష్మి నారాయణులను ప్రతిష్ఠించిరి. వారు పూజించిన, పూజా సామాగ్రి సాలగ్రామము ఇప్పటికి అచటనే యున్నవి. ఆ ఊరికి వరహూర్, వరాహ పురియని పేరు వచ్చినది.

నృత్య నాటకముగా తన "కృష్ణ లీలా తరంగిణి"ని, నాట్యాచార్యులుగా శిష్యులకు, తీర్థులు నేర్పిరి. "శ్రీకృష్ణలీలాతరంగిణి" ని ముగించిన వేంటనె, పెండ్లికూతురు - పెండ్లి కొడుకువలె శ్రీ రుక్మిణీ కృష్ణులు దర్శనమిచ్చిరట. నాటరాగములోని "జయ జయ రమానాధ' అనుమొదటి తరంగములో "జయ జయ వరాహపురి శ్రీ వేంకటేశ" అని వరాహపురి వేంకటేశ్వరుని తలచిరి. 12వ తరంగములో "కాంక్షేతవ ప్రసాదం" అని తన బాధ నివారణ గురించి తెలిపిరి. "శ్రీ కృష్ణలీలాతరంగిణి" ని సంస్కృతములో నృత్య నాటకముగా రచించిరి. ఇది 12 కాండలుగా (అంకితములుగా) రచించిరి. కృష్ణావతారముతో ప్రారంభించి రుక్మిణీ కృష్ణుల వివాహముతో ముగియును. వారి చేతిలో ఈ సంస్కృత నాటకము రూపు దిద్దుకొనినది. శ్రీ కృష్ణలీలలు వర్ణింపబడినవి. ఈ శ్రీకృష్ణ లీలాతరంగిణి యందు శ్లోకములు, వాక్యములు, వచనములు చూర్ణికలు, సంభాషణలు, దరువులు, ద్విపదలు, చతుష్పదలు, జతులు మొదలగునవి కలవు. ద్వితీయాక్షర ప్రాస వారి రచనల యందు కాననగును. కీర్తనలన్నియు 36 రాగములలో రచించిరి. "మంగళ కాపి" అనెడి క్రొత్త రాగము కూడా వ్రాయబడినది. 7వ తరంగము నందు జతులను కూడా వాడిరి. జయ దేవుని అష్టపదులవలె నారాయణ తీర్థుల తరంగములు దక్షిణ భారతమునందు వెలుగొందుచున్నవి.

వారి యొక్క మహిమల గూర్చి అనేక కథలు కలవు.

### తీర్థులు వారి రచనలు

1 సంస్కృతములో కృష్ణలీలాతరంగిణి.
2. శాండిల్య భక్తి సూత్ర వ్యాఖ్య.
3 భక్త్యధికరణ మాల్య.
4 సాంఖ్య కారికావ్యాఖ్య.

5 సాంఖ్య తత్వ కౌముది.

6 న్యాయ సుమాంజలీటీకి తర్కశాస్త్రానికి సంబంధించినవి.

7 న్యాయము క్తావళీటీక తర్కశాస్త్రానికి సంబంధించినవి.

8 భాట్టభాషా ప్రకాశము - పూర్వమీమంస గ్రంథము

9 యోగసూత్ర వ్యాఖ్య

10 సిద్ధాంత బిందు లఘు చంద్రిక

11 వేదస్తవటీక

12 వేదాంత విభావనాటీక

వీటిలో కొన్ని ముద్రితాలు, కొన్ని అముద్రితాలు అచ్చుకానివి కాశీ విశ్వవిద్యాలయ గ్రంథాలయములో ఉన్నవట.

వీరు "పారిజాతాపహరణము" అనే ఏకైక తెలుగు నాటకమును రచించిరి.

నారాయణ తీర్థుల శిష్యులు శొంఠివేంకటసుబ్బయ్యగారు. బోధేంద్ర సద్గురు స్వామి, వీరు తరంగముల కు మంచి స్థానము కలుగునట్లు ప్రచారము చేసిరి.

వీరు జీవన సమాధి పొందిరి. అనగా జీవించి యుండగనే సమాధిలోనికి వెళ్ళిరి. గుంటను త్రవ్వి, వారు అందులో కూర్చొని, పైన బండతో కప్పమని శిష్యులకు చెప్పిరి. అదే విధముగా శిష్యులు చేసిరి. ఇప్పటికి ఈ సమాధికి పూజలు జరుగుచున్నవి. మాఘ మాసము శుక్ల అష్టమి దినమున వీరు సమాధిలోనికి వెళ్ళిరి. నారాయణ తీర్థులు ఒక మామిడి చెట్టు క్రింద కూర్చొని యోగ నిష్టలో తపస్సు చేసికొనెడివారట. ఆ మామడి చెట్టుకొమ్మలు తీర్థులు సమాధికి నీడను ఇచ్చుచున్నవి. ఆ మామిడి పండ్లలోని టెంకలు చిన్న నాణెమువలె యుండును. ఆ టెంకలు ఎచట నాటినను మొలవవు ఇది విచిత్రముగా జనులు చెప్పుకొందురు.

"శ్రీ కృష్ణ లీలాతరంగిణి" ప్రతి ఏటా కృష్ణాష్టమి రోజున వరహూరులో ప్రదర్శింపబడు చున్నది.

# పచ్చిమిరియం ఆది అప్పయ్య

ఆది అప్పయ్యగారు క్రీ.శ. 1740 - 1833 కాలమునకు చెందినవాడు. వీరు చెప్పుకోదగిన విద్వాంసులు. తంజావూరు పరిపాలించిన ప్రతాప సింహతులజాజి కాలమునకు చెందిన వాడు. కర్ణాటక బ్రాహ్మణుడు. మధ్వమతస్థుడు. తెలుగు సంస్కృతము నందు అపారమైన పాండిత్య ప్రతిభ కలవాడు. 2వ తులజాజి ఆస్థాన విద్వాంసుడు. "విరిబోణి" భైరవి రాగ అట తాళము వీరి ప్రతిభకు తార్కాణము ఇది వర్ణములో ప్రత్యేకతను కలిగియున్నది. వర్ణ రచనలలో ఇటువంటి వర్ణము ఇంతవరకు రచింపబడలేదు. మెరట్టూరు వీర భద్రయ్య గారి సంగీత మార్గముల ననుసరించిరి. సాంప్రదాయ బద్ధముగా రక్తి రాగములలో పెక్కుకృతులను దేశీయ రాగములను, అపురూప గమకములను, వెలుగలోనికి తెచ్చిరి. వీరి వల్లనే రాగాలాపన, మధ్యమ కాలపల్లవి యొక్క పద్ధతులు ప్రత్యేకతను సంతరించుకొన్నవి. "వేంకట రమణ" వీరి ముద్ర.

త్యాగరాజస్వామి పుట్టే నాటికి అనగా 1767 నాటికి వీరువయోవృద్ధులైరి. శాస్త్ర విషయములను, సంగీత లక్ష్య, లక్షణ రచనా విధానములను తెలిసికొనుటకు, త్యాగరాజస్వామి మొదలుగా విద్వాంసులందురు వారినికలుసుకొని వారి సందేహములను నివృత్తి చేసుకొనెడివారు. సంగీతములోకమునకు వీరి సేవ ఎప్పటికీ కీర్తింప బడుచుండును.

# జయదేవుడు (1098 - 1153)

జయదేవులు 12వ శతాబ్దివారు ఒరిస్సా రాష్ట్రమునందలి "బిందుబిల్వ" గ్రామమున జన్మించిరి కొందరు "బిందుబిల్ల" మనియు వ్రాయుచున్నారు.

ఈ గ్రామము జగన్నాధక్షేత్రము (పూరీ)నకు సమీపమునందు గలదు. "అజయ" నదీ తీరమునగలదు. జయదేవులు ఈ విషయమును, అనగా వారి జన్మించిన స్థలము గురించి 7వ అష్టపదియందు "కిందుబిల్లసముద్ర సంభవ" అని వ్రాసికొనిరి. వీరు ఓరియా బ్రాహ్మణులు. బెంగాల్" లో నివశించెడివారు.

వీరి తల్లి తండ్రులు భోజదేవ, రమాదేవి. వీరు చిన్నతనమునందే సంగీత, సాహిత్యములలో పాండిత్యమును సంపాదించిరి. తన సమయమునంతను ధ్యానములోనే గడిపెడివారు. చాలా బీదవారు.

అదే గ్రామములో "దేవశర్మ" అనే బ్రాహ్మణుడు నివశించుచుండెను. వారి భార్య విమలాంబకి కుమారుడుకల్గెను. ఆ బాలుని భగవంతునికి, దేవాలయములో సమర్పించెరి. తరువాత ఒక కుమార్తె కలిగెను. ఆమెకు "పద్మావతి" అని పేరిడిరి. పద్మావతికి యుక్తవయస్సు రాగానే, ఆమెను భగవంతుడైన పురుషోత్తమస్వామికే కోవెలలో అర్పించిరి. ఆ రాత్రి ఆ గుడిలోని పూజారికి కలవచ్చినది. ఆ కలలో భగవంతుడు కనబడి, పద్మావతిని జయదేవుల వద్దకు తీసికొని వెళ్ళి, జయదేవునికిచ్చి వివాహము చేయవలసినదిగా చెప్పెను. జయదేవుడు తన అంశ అని కూడా చెప్పెను. జయదేవుడు తన దారిద్ర్యమును గురించి చెప్పి, వివాహమునకు సమ్మతించలేదు. అయినను పూజారులు జయదేవుని వద్దనే పద్మావతిని వదలి వెళ్ళిపోయిరి. కొంత కాలమునకు ఆమె సేవలకు సంతోషించి, ఆమెను పెండ్లి చేసుకొనెను. వీరిద్దరూ అన్యోన్యముగా హాయిగా ఉండిరి.

జయదేవులు "గీత గోవిందము" అను శృంగార మహాకావ్యమును రచించిరి. ఇది సంస్కృత నాటకము. ఇది 12 సర్గలలో రచింపబడినది 24 సంగీత రచనలున్నవి. ఒక్కొక్క రచనయందు 8 చరణములున్నవి. కనుకనే జయదేవ "గీత గోవిందము"నకు అష్టపదులని పేరు. భారతదేశమునందంతటను ఇవిప్రసిద్ధి గాంచినవి. వీటికి ధాతువు నేర్పరచియుండక పోయి ఉండవచ్చు. కనుకనే ఎవరికిష్టమయిన వారి రీతిలో పాడుచున్నారు.

ఈ గ్రంథము మధుర భక్తి పరముగా వ్రాయబడినది. అనగా నాయికా, నాయకభావము. జీవాత్మనాయకి, పరమాత్మ నాయకుడు. ఈ రచనల ద్విధాతు ప్రబంధములు రచన. 2 భాగములు. పల్లవి, చరణములు ఉండును. 17వ శతాబ్దమున తిరుమల్రాజన్ పట్టణమున రాముడు భావతార్ అనే సంగీత విద్వాంసులు ఉండెను. వారు ఈ అష్టపదులకు రాగములను, తాళములను కూర్చిరి.

జయదేవుల వారు, తన అష్టపదులకు స్వనామ ముద్రనే వాడిరి.

జయదేవుల వారి అష్టపదులలో కొన్ని అష్టపదులకు విశేషము కలదు. విచిత్ర సంఘటనలు:-

దర్శనాష్టపది :- గీత గోవిందమందలి 19వ అష్టపదికి ఈ పేరు. ఎంతో భక్తితో ఈ గీత గోవిందమును వ్రాయుచుండిరి. 10వ సర్గలోని 19వ అష్టపదిని వ్రాయప్రారంభించిరి. ఒకవిచిత్ర మగు భావనకల్గి "స్మరగళఖండనం, మమ శిరసిమండనం, దేహిపద పల్లవముదారం" అని అర్థము వచ్చునట్లు వ్రాసిరి. కృష్ణుడు రాధతో ఈ మాటలు అనినట్లు వ్రాసిరి. అనగా "రాధా! ప్రేమ అను విషము నాతలకెక్కినది. అందువల్ల నీ కోమలమైన పాదపద్మములను నా శిరస్సుపై నిడుము. అపుడు ఆ విషమంతయు దిగును" అని అర్థము వచ్చునట్లు వ్రాసిరి. కాని వెంటనే రాధ పాదములను కృష్ణుని తలపై పెట్టుట, ఘోరమైన అపరాధము ఇట్టు వ్రాయట మహాపచారము అని జయదేవులు అనుకొనిరి. ఆ పంక్తులను కొట్టివేసి నూనెను ఒంటికి, తలకు రాసుకొని స్నానమునకు నదికి వెళ్ళిపోయిరి. కొంతసేపటికి తిరిగి వచ్చి, ఆ వ్రాతప్రతిని తెమ్మని పద్మావతిని అడిగి, ఆ కొట్టి వేసిన పంక్తులనే మరల వ్రాసి వెళ్లి పోయిరి. స్నానము చేసివచ్చి జయదేవులు తానుకొట్టి వేసిన పంక్తులను మరల వ్రాసి ఉండుటను చూచి, ఆశ్చర్యపడి అవి ఎవరు వ్రాసిరని పద్మావతీ దేవిని అడిగిరట. ఆమె "మీరే కదా మరల వచ్చి వ్రాసి పోయితిరి. నూనెబొట్లు కూడా ఆ ప్రతిమీద నున్నవే" అని చెప్పగా, సాక్షాత్తు ఆ కృష్ణపరమాత్మ వచ్చిరని తెలిసికొని, పద్మావతి యొక్క పుణ్యముగా తెలిసికొని, శ్రీ కృష్ణపరమాత్మ తన భార్యకు దర్శన మిచ్చి నందులకు ఆ అష్టపదికి దర్శనాష్టపదియని పేరిడిరి. ఆ అష్టపది యొక్క 8వ చరణమున "జయతు పద్మావతీ రమణ జయదేవ కవిభార తీభణితమితిగీతం" అని వ్రాసిరి.

## సంజీవినీ అష్టపది :

లక్ష్మణ సేన మహారాజుగారికి, పద్మావతీ జయదేవులని చాలా ఇష్టము. పద్మావతి అనిన రాణిగారికి అసూయ ఎక్కువ. ఒకరోజు రాజుగారు, జయదేవ కవిని వెంటనిడుకొని వేటకై వెళ్ళిరి. అదే సమయమని ఎంచి రాణిగారు పద్మావతికి కబురంపి, పిలిపించి, జయదేవులు మరణించినట్లు తెలిపిరి. అది వినన తోడనే పద్మావతి మరణించెను. ఈ విధముగా జరుగునని తలచని రాణిగారు భయముచే,

వణికి పోసాగెను. కొంతసేపటికి రాజుగారు, జయదేవ కవి వేటనుండి తిరిగివచ్చి, జరిగినది తెలసికొని నిశ్చేష్టులయిరి. అపుడు జయదేవుడు, "వదిసియది" అనే 19వ అష్టపదిని పాడిరి. ఈ అష్టపదిలోనే భగవంతుడు తన స్వహస్తములతో వ్రాసిన పంక్తులున్నవి. ఈ అష్టపది పాడగనే, నిద్రనుంచి లేచినట్లుగా పద్మావతి దేవి లేచికూర్చొనెను. అందువల్ల ఈ అష్టపదికి సంజీవినీ అష్టపది అని పేరువచ్చెను.

**ఇంకొక విచిత్ర సంఘటన :-**

అప్పటి ఒరిస్సా పరిపాలించెడి రాజు పురుషోత్తమ దేవుడు ఆయన "అభినవ గీత గోవిందము" అను గ్రంథమును రచించెను. తను రచించిన గీతములనే పాడవలెనని ప్రజలను నిర్బంధించెడివాడు. కాని ప్రజలు జయదేవుని అష్టపదులనే పాడెడివారు. అది సహించలేని రాజుగారు తన గ్రంథముగొప్పదో, జయదేవుల గీత గోవిందము గొప్పదోతెల్సుకొనుటకు ఆ గ్రంథముల రెండింటిని జగన్నాథస్వామి సమక్షములో పెట్టి తలుపులు తాళము వేసిరి. మరునాటి ప్రొద్దునే తలుపులు తెరిచి చూడగా, జయదేవుల గీత గోవిందము జగన్నాథ స్వామి చేతిలోనూ, రాజుగారి గ్రంథము ఒక మూలనుండుట రాజుగారు గమనించి, గీత గోవిందము యొక్క గొప్పతనమును అనేక విధములుగా పొగడెను. అప్పటి నుండి పద్మావతి జయదేవులను చాలా గౌరవమర్యాదలతో చూచుకొనిరి.

శ్రీ జయదేవకవి శ్రీ ముఖినామసంవత్సరము మార్గశిర, కృష్ణపక్ష, ఏకాదశినాడు మరణించిరి. అనగా సోమవారం 28, డిసెంబరు 1153 ఎ.డి.

ఈ అష్టపదుల రచించినచోటు అప్పటి నుండి జయదేవుపురమని పిలువ బడిచున్నది. ప్రతి సంవత్సరము కిందులాలో ఉత్సవములు ఇప్పటికి జరుగుచున్నవి. అష్టపదులన్నియు పాడుదురు. కనుక ఈ గీత గోవిందము "జీవ ప్రబంధము"గా పేరొందినది.

పూరీ జగన్నాథములో ప్రతిరోజు అష్టపదిని పాడుదురు. ప్రతి అష్టపది చివర మంగళ శ్లోకముండును.

భక్త మీరాబాయి భర్త, మేవార్ మహారాజు కుంభకర్ణ (1433 - 1468) రసిక ప్రియ అను పేరున, గీతగోవిందము మీద వ్యాఖ్య వ్రాసెను. అనేక మంది ఆంగ్లేయులు గీత గోవిందము మీద వ్యాసములు వ్రాసిరి.

# గోటు వాద్యము

గోటు చూచుటకు వీణ వలెనే యుండును. కానీ దీనికి మెట్లుండవు. ఇది తత వాద్యమునకు (తీగ వాద్యము) చెందినది.

చూచుటకు వీణ వలెయున్నను, స్వరస్థానములు చూపించుటకు ఏర్పరుపబడిన మెట్లు ఈ వాద్యము నందు ఉండవు. ఫిడేలు వాద్యమువలె అభ్యాసముతో నేర్చుకొని వాయించవలయును. రెండంగుళముల పొడవు ఒక అంగుళము వ్యాసముగల గుండ్రని కర్రముక్కను ఎడమ చేతితో పట్టుకొని, తీగలపై స్వరములు ధ్వనించునట్లు జరుపుదురు. కుడి చేతి వ్రేళ్ళతో వీణను మీటినటులే మీటవలయును. గోటు వాద్యమునకు "మహానాటక వీణ" అనియు పేరు కలదు.

తంత్రుల వివరము :- ముఖ్యముగా 7 తీగెలుండును. 4 మీది తంత్రులు, క్రింది మూడు, ప్రక్క తంత్రులనియు అందురు. తంత్రుల శ్రుతి చేయు విధానము :- పై నుండి 1వ తంతిని అనుమంద్ర పంచమముగను, 2వ తంతిని మంద్రషడ్జమును, 3వ తంతిని మంద్ర పంచమముగను, 4వ తంతిని షడ్జముగను శ్రుతి చేయుదురు. ప్రక్క తంత్రులు :- 5వ తంతిని మధ్య షడ్జముగను, 6వ తంతిని మధ్య పంచముగను, 7వ తంతి తారషడ్జముగను శ్రుతి చేయుదురు.

గోటు వాద్యమును గురించిన మిగిలిన విషయములన్నియు వీణా వాద్యమునందు తెలిపిన విషయములే. కనుక వీణా వాద్యము నందలి విషయములు చూడవలెను.

# సదాశివ బ్రహ్మేంద్ర

సదా శివబ్రహ్మేంద్రుల వారు 18వ శతాబ్దమునకు చెందినవారు. వీరు "తిరువిశైనల్లూరు" గ్రామము నందునివశించెడి వారు. "తిరువిశైనల్లూరు" "కుంభకోణము" వద్దగలదు. తల్లి తండ్రుల పేర్లు తెలియ వచ్చుటలేదు. వీన తండ్రి

రామ భద్ర దీక్షితారు. రామభద్ర దీక్షితార్ వద్దనే సిద్ధ విద్యలను నేర్చుకొనిరి. భక్తి రస ప్రధానమైన అనేక కీర్తనలను రచించిరి. శివమానసిక పూజ, ఆత్మ విద్యావిలాసము, బహ్మసూత్ర వృత్తి మొదలగు గ్రంథములను కూడా రచించిరి. రోజుల తరబడి సమాధి స్థితియందుండెడి వారు. అమరావతీ తీరమందుగల కరువూరందునూ, కావేరీ తీరమయిన నెరూరు కొడముడి మొదలగు పుణ్యక్షేత్రములందును, 200సంవత్సరములకు మునుపు దిగంబరులై సంచరించుచూ జ్ఞాన పరులై ఉండిరి. బ్రహ్మానంద పరవశులైయున్న సమయములందు గేయవాగ్రూపముగా సంస్కృత కీర్తనలనేకములు చేసిరి. అవి ఇప్పటికి ప్రసిద్ధముగా నున్నవి. వీరి గురించి అద్భుత చరిత్రములు (కథలు) అనేకములు గలవు. క్రీ.శ. 1890 అక్టోబరు నెల 20వ తేదిన కొత్తకోట సంస్థానమున బ్రహదంబా విలాసయంత్ర శాఖలో సదాశివ బంహ్మేంద్రం గారి యొక్క జీవిత చరిత్ర ద్రావిడ వచన రూపముగా అచ్చువేయబడినది. ఆ పుస్తకము వలన వీరి మహాత్యములు మనకు తెలియును. ఆ మహాత్ముని అనుగ్రహము వలననే, కొత్తకోట సంస్థానము మిక్కిలి శ్రేయస్సును పొందినది. ఆ సంస్థాన రాజుల వలన నేటికిని నెరూరిలో సదాశివబ్రహ్మము గారిసమాధికి ప్రతి సంవత్సరము నిత్యపూజలు జరుగుచున్నవి. ప్రతి శుక్రవారము కన్యలకు స్వయంపాకము, ప్రతి సంవత్సరము నవరాత్రి పూజా సంతర్పణలు చాలా గొప్పగా, ఘనముగా జరుగుచున్నవి.

తన మరణ కాలమును ముందుగా తెల్పి అదే విధముగా కీ.శే 1887సం (మిధున మాసము) జేష్ఠ శుద్ధ దశమి నాడు సిద్ధి పొందిన తపస్సంపన్నుడు. వీరి వార్షికోత్సవములు నేరూరిలో నేటికిని జరుగుచున్నవి. వీరిచే సంస్కృతములో రచింపబడిన ఆధ్యాత్మిక కీర్తనలు "పరమ హంస' ముద్రను కలిగి యున్నవి. వీటిలో సామరాగములోని "మానస సంచరరే" "(బ్రుహిము) కుందేతి" మొ॥లగు కీర్తనలు మిగులు ప్రసిద్ధి పొందినవి.

# వేణువు (ఫ్లూటు)

వేణువు శుషిరవాద్యము (గాలి). రంధ్రములు గల వాద్యము. శ్రీ కృష్ణభగవానుడు "మురళి" (వేణువు) తో ప్రపంచమును సమ్మోహన పరచెను.

మొట్టమొదటి సారి వేణువు ధ్వని కనుగొనినది :- అడవియందు మానవుడు సంచరించుచూ, వెదురు గొట్టముల నుండి వచ్చు శ్రావ్యమైన ధ్వనిని వినెను. తుమ్మెదలు వాటి ఆహారము కొఱకు ఈ వెదురు గొట్టములకు చిల్లులు (రంధ్రములు) పెట్టెను. గాలి ఆ రంధ్రముల నుండి ప్రసరించుటచే, రకరకములైన ధ్వనులు ఏర్పడుట మానవుడు కనిపెట్టుట వలన వేణువు పుట్టుకకు దారితీసెను.

వేణువు నందలి సప్త స్వరముల నుత్పత్తి :- వెదురు గొట్టము నందుకొన్ని రంధ్రములతో కొన్ని స్వరములను తయారు చేసెను. కొంత కాలమునకు సప్త స్వరములకు రంధ్రములను చేసెను. ఈ 7 రంధ్రములను కుడివైపు నుండి ఎడమవైపున గల వక్ర రంధ్రమువైపు వరుసగా తెఱచుటచే సప్త స్వరముల ఆరోహణ క్రమమును, అట్లే ఎడమవైపు నుండి కుడివైపునకు ఒక్కొక్క రంధ్రమును మూయుటచే అవరోహణ క్రమమును ఏర్పడెను. వేర్వేరు స్థాయిల ననుసరించి, వేర్వేరు విధములగు వేణువులు తయారు చేసిరి. తరువాత కొద్ది కాలమునకు ఒకే గొట్టము నందు రంధ్రములను కొద్దిగా మూయుటచే స్వరము భేదములను పలికించు విధానమును కనుగొనెను. శ్రీ శార్ఙ్గదేవుడు తన సంగీత రత్నాకరమునందు వేణువు గూర్చి పేర్కొనెను.


వేణువు తయారు చేయుటకుపయోగించు పరికరములు (వస్తువులు) 1) వెదురు 2) కేదార 3) దంతము 4) శ్రీ గంధపు చెక్క 5) చందనపు కఱ్ఱ 6) రక్త చందనపు కఱ్ఱ 7) ఇనుము 8) కంచు 9) వెండి 10) బంగారము మొదలగునవి. వీటన్నింటిలో వెదురు శ్రేష్ఠమయినది.


పటమునందలి ఎ నుండి కె వరకు వివరణ :- "ఎ" గుర్తు = మూయడిన చివరి భాగము; "బి" గుర్తు ఊదునట్టి రంధ్రము (మౌత్ హోల్) "సి"- 1వ వ్రేలు; డి= 2వ వ్రేలు; "ఇ"=3వ వ్రేలు; "యఫ్" = 4వ వ్రేలు; "జి" = 5వ వ్రేలు; "హెచ్" = 6వ వ్రేలు; "ఐ"= 7వ వ్రేలు; "జె" = 8వ వ్రేలు; ఉపయోగించుదురు 'కె' గుర్తు గలది తెఱచి యున్న చివరి భాగములోని రంధ్రము.

రకరకములైన కొలతలతో చిన్న, పెద్ద వేణువులు తయారు చేయుదురు. ఈ వేణువునే "పిల్లన గ్రోవి" అని కూడా అందురు. సంగీత వ్యాదములలో మానవుని కంఠధ్వనికి అనేక విధముల సరిపోవునట్టి (పోల్చుటకు) వాద్యము ఈ వేణువాద్యము.

శిలప్పాది కార గ్రంథములో యీ వేణువు గూర్చి కూడా పేర్కొనబడినవి. "వేణువు" లో వేరు జాతికి చెందినదే "వంశము". వంశము గూర్చి ప్రాచీన గ్రంథములన్నిటిలోనూ పేర్కొనబడినది.

(1) వీణావాద్య వివరము.






మృదంగము.

43741


## తంబూర



వయొలిన్ (ఫిడేలు) వాద్య వివరము.




గోటువాద్య వివరము.



A B వేణువాద్యము C D E F G H I J K



*Dr. Kovela Santa,* M.A., M.A., Ph.D.